# శ్రీ రాధామాధవము

894.8271
YEL

రా ధా మా ధ వ

లపూడి యెల్లనార్య ప్రణీతము.

(I)

894.8271
YEL
N-11117

AUTHOR యెల్లనార్యుడు, చింతలపూడి

TITLE రాధామాధవము

Dr. B. R. AMBEDKAR
OPEN UNIVERSITY
LIBRARY
HYDERABAD-500 033

వెల రు ౧-౮-౦.

శ్రీకపిలేశ్వరపురాధినాయక ప్రకటితము

# శ్రీ
# రాధామాధవము

ప్రథమముద్రణము ౧,౦౦౦

౫,౦౩౬ యువ మాఘ శు ౭ గురువారము.

III
AOWA(05B10)

శ్రీ

# రాధామాధవము

DR. B.R AMBEDKAR OPEN UNIVERSITY
UNIVERSITY - LIBRARY
N11117

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA
D.P.R.I.
Acc. No.
11117

కవి

రాధామాధవబిరుదాంక

శ్రీ చింతలపూఁడి యెల్లనార్యుఁడు

మునిపలుకు

విమర్శాదర్శక

శ్రీ నడకుదుటి వీరరాజప్రణీతము.

T
894.8271
YEL

ముద్రాశాల

కాకినాడముద్రణాలయము

కాకినాడ.

# విజ్ఞాపనము

ఆంధ్రభోజుఁడను ప్రఖ్యాతిఁగని, కవిపోషకుఁడై, పండితుఁడై యలరారిన శ్రీకృష్ణరాయభూపేంద్రునికాలమున రచింపఁబడిన యీయాముక్తమాల్యద ప్రబంధరత్నమును ప్రకాశ మొనర్చు భాగ్యము నా కలవడినందులకు నే నెంతయో సంతసించుచున్నాఁడను.

పూర్వకవి విరచితములై, కాలగర్భమున దాఁగియున్న ఆంధ్రప్రబంధములఁ గొన్నిటినైనను యథాశక్తిని ప్రకటింపవలయునను నుద్దేశము నాకుఁ గలిగి, వానికై, తడవులాడుచుండఁ బ్రప్రథమమున మదరాసుదొరతనమువారి ప్రాచీనపుస్తకభాండాగారమున నీరాధామాధవముయొక్క మాతృక లభించినది.

దానినటనుండి తెప్పించి, ప్రతి వ్రాయించితిని. బ్ర॥ శ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారు చాలశ్రమపడి పరిష్కరించిరి. పిదప శ్రీపిఠాపురసంస్థానకవులగు బ్ర॥ శ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రులుగారు సరిచూచిరి. విమర్శాదర్శకులగు నడకుదుటి వీరరాజకవిగారు గ్రంథమునకు మునిపలుకును వ్రాసి యొసంగిరి. ఈవిధముగ నాయుద్యమమునకుఁ దోడుపడిన యీపండితత్రయమున కేనెంతయుఁ గృతజ్ఞుఁడను.

కవితల్లజులలో నొకఁడై ప్రశస్తిఁగనిన రాధామాధవుని కవితామృతమును ఆంధ్రపాఠకలోకమునకుఁ జవిచూపించు

సదృష్టము నాకుఁ గలుగఁజేసినపరమేశ్వరునకు వందనముల నర్పించుచున్నాఁడను.

ఇంకను నిట్టిగ్రంథమణులను బ్రకాశమొనర్పవలయునను నాశ నాకెంతయేని కలదు. కాని యట్టియవకాశమును నాకు లభింపఁజేయుభార మాజగన్నియంతమీఁదను, ఆంధ్రలోకము మీఁదను గలదని నావిన్నపము.

| | |
|---|---|
| కపిలేశ్వరపురము,<br>తూ॥ గో॥ మండలము.<br>యువ; మాఘ శు ౭. | శ్రీ బలుసు బుచ్చిసర్వారాయఁడు,<br>జమీందారు. |

శ్రీదేవాయనమః.

# మునిపలుకు

శ్రీమహావిష్ణుదేవుని యవతారములలో నెల్ల నెల్లవిధములఁ బరమోత్కృష్టమైనది శ్రీకృష్ణావతారమే యని యసంఖ్యాకు లగు భారతవర్షవాసులు విశ్వసించెదరు. కావుననే యమ్మహాత్ముని నిరతిశయమనోహర శైశవలీలలు, తదమేయదివ్యమహిమములు, తదీయాత్యద్భుతదుష్టశిక్షణ,శిష్టరక్షణాదిసచ్చారిత్రములు, నాతని యద్వితీయ రాజకీయ పరిజ్ఞానవిశేషములు మొదలగునవి యనేకములగు పురాణములయందును, నాటకములయందును, బ్రబంధములయందును, శతకములయందును, బద్యములయందును, పాటలయందును, వీథిభాగవతములయందును, గొల్లసుద్దులయందును, స్తోత్రములయందును, వేయేల?, బడిపిల్లలగిలకలపద్యములయందును భక్తి, నీతి, శృంగార, వైరాగ్యములఁ బ్రబోధించునట్లుగ, హృదయంగమముగ నభివర్ణింపఁబడి యున్నవి. అట్టిమహామహుఁడైన శ్రీకృష్ణభగవానునకును, శ్రీమహాలక్ష్మ్యపరావతార మని (ఈగ్రంథమునందు) పేర్కొనఁబడిన రాధామహాదేవికిని జరిగిన స్వయంవరవివాహమహోత్సవమును దెలుపు నీరాధామాధవప్రౌఢప్రబంధమును రచియించినమహాకవి చింతలపూఁడి యెల్లనార్యుఁడు. ఇక్కవిచంద్రుఁడు శ్రీవత్సగోత్రుఁడు; వల్లభరాయప్రపౌత్రుఁడు; కృష్ణభట్టారక

పౌత్రుఁడు; ఇతనితండ్రి కామనార్యుఁడు; తల్లి లచ్చమాంబ. ఇవ్వి షయము లీగ్రంథము ప్రథమాశ్వాసములోని (కవి, తనపితృ పితామహ ప్రపితామహ వర్గత్రయమును దెలిపికొనిన) 20 వ పద్యమునుబట్టి యెఱుంగనగును. మఱియు, నీగ్రంథములోని యాశ్వాసాంతగద్యములయందు గల 'కామయప్రభుసుపుత్త్రి' యను నీతనివిశేషణమునుబట్టి, యీతఁ డార్వేలనియోగిబ్రా హ్మణుఁ డనియు, నీతనివంశమువారు చింతలపూఁడి గ్రామము నకు నధికారులై యుండియుందు రనియు గ్రహింపవచ్చును.

ఇమ్మహాకవికులగోత్రాదులు తెలిసినవి గావున నీత నినివాసస్థలమునుగూర్చి కొంచెముగ నాలోచింపవలసి యున్న ది. మనదేశమున సామాన్యముగా గ్రామములనుబట్టియు, బిరు దాదులనుబట్టియు గృహనామములు వెలయు చుండును:—

"ఓలేటివారు, ఉప్పులూరివారు, నడకుదుటివారు, పాను గంటివారు..." ఇట్టిపేరులు గ్రామములనుబట్టి యేర్పడినవి; "ఘటకవివారు, నిమిషకవివారు, ప్రబంధకవివారు, ద్వివేదుల వారు, ఏనుఁగువారు..." ఇత్యాదులు బిరుదములనుబట్టి పుట్టి నవి; నేతివారు, నూనెవారు, జిడ్డువారు, పెసలవారు, కందుల వారు, వంకాయలవారు, పచ్చిపులుసువారు, తవ్వావారు, ఐదుసోలలవారు..." ఇత్యాదినామములు వర్తకవ్యాపారాదు లవలనఁ గలిగినవి. (మఱియు ననేకవిధవిచిత్రతరగృహనామము లింకను గలవు.)

ఇక్కవిచంద్రునియింటిపేరు చింతలపూఁడివా రని యీ గ్రంథముకడపట నున్న "సంతతభావశుద్ధియుత......, చింతల పూఁడి యెల్లకవిశేఖరు......" అనుపద్యమువలనఁ దెలియుచున్నది. ఇది 'చింతలపూఁడి' యనుగ్రామమునుబట్టియే యేర్పడి యుండె ననుట స్పష్టము.

బ్రహ్మశ్రీ మానవల్లి రామకృష్ణకవి, ఎం. ఏ. గారు, తమ చెన్నపురివిశ్వవిద్యాలయోపన్యాసములలో నొకదానియందీయెల్లయకవినిగూర్చి ప్రశంసించునప్పుడు, "ఈతనిది కడపజిల్లాలో పెన్నానదీతీరమున నున్న చింతలపూఁడి" యని చెప్పినట్లు * విష్ణుమాయానాటకగ్రంథోపోద్ఘాతము ౧౧ పుటయందు వ్రాయఁబడి యున్నది. కాని, కడపజిల్లాలో—చింతకుంట, చింతలచెఱువు, చింతలచెలిక, చింతలజూటూరు, చింతరాజుపల్లె, చింతలకుంట—అను గ్రామములుమాత్రమే యున్నట్లు తెలియవచ్చుచున్నది. మఱియు నాజిల్లాలో 'చింతలపూఁడి' యనునది యున్నట్లే కానరాదు. కావున మనయెల్లనార్యుఁడు కడపమండలస్థగ్రామనివాసుఁడై యుండఁడని యెన్నవచ్చును.

విష్ణుమాయానాటకప్రబంధమునకు నుపోద్ఘాతమును వ్రాసిన బ్రహ్మశ్రీ కోరాడ రామకృష్ణయ్య, ఎం. ఏ. గారిక్కవి నివాసమునుగూర్చి చర్చించుచు,.

---

* చెన్నపురి విశ్వకళాపరిషత్తునకుఁ (University of Madras) జెందిన ప్రాచ్యపరిశోధనాలయాంధ్రశాఖవారు (Oriental research Institute) ఎల్లనార్యవిరచితమే యగు విష్ణుమాయానాటకప్రబంధమును ముద్రింపించి ప్రకటించినారు.

"(విష్ణుమాయానాటకమున) గౌతమీతీరభూమినిగూర్చి యాతఁడు (కవి) చేసిన వర్ణనమునుబట్టి చూడఁగా, నీతఁడీ (గోదావరీమండల) ప్రాంతమువాఁడేమో యనుసందేహము బలపడుచున్నది. పుండరీకునిచరిత్రమునఁ జేయఁబడిన కృష్ణా గౌతమీతీరభూతలవర్ణనమునుబట్టియు, నైదవయాశ్వాసము లోని నారదునికథకుఁ బ్రధానరంగమైన సర్పనరక్షేత్ర (కాకి కాడసమీపగ్రామ)మును వర్ణించినరీతినిబట్టియు నాతనికీ (కృష్ణాగౌతమీతీరప్రదేశమునందు గల విశేషాభిమానమును, బరిచయమును జాటుచున్న వనవచ్చును... ...కావున సాధనాంతరములచే నీతనినివాసస్థానము వేఱుదేశమని నిరూపింపఁబడునంతవఱకు నీతఁడు గోదావరీకృష్ణామధ్యప్రదేశమువాఁడని, వేఁగిదేశీయుఁడని నిర్ణయింతముగాక."

అనునట్టి భావమును సూచించిరి. వీరినిర్ణయముసైతము కొంతవఱకు విమర్శింపఁదగినదై యున్నది. ఆంధ్రదేశమున, 'చింతలపూడి' గ్రామములు,

1. అమలాపురముతాలూకా,
   (వన్నెచింతలపూఁడి,
   కాఁపుచింతలపూఁడి.)
2. ఎల్లవరము డివిజను,
3. ఏలూరుతాలూకా,
4. గుడివాడ తాలూకా,
5. తెనాలితాలూకా,
6. దర్శితాలూకా,
7. రేపల్లెతాలూకా,
8. గొలుగొండతాలూకా,
9. గొలుగొండ ఏజెన్సీ,
10. వీరవల్లితాలూకా
   (8. 9, 10—ఇవి విశాఖపట్టనమండలములోనివి.)

ఇత్యాది భిన్నప్రదేశములయం దనేకములు గానంబడు చున్నవి. ఇం దేది కవినివాసగ్రామమో నిర్ణయించుట కష్టమే.

ఎల్లనార్యుఁడు, కవులచరిత్రములయందు చేరకపోయినను, కాలపురుషునియనుగ్రహమున నాతని గ్రంథములు మూఁడు (1 రాధామాధవము, 2 తారకబ్రహ్మరాజము, 3 విష్ణుమాయానాటకము- అనునవి) బయలుపడినవి. ఏతద్గ్రంథత్రయములో నొకదానియందును కవి తననివాసస్థానమును దెల్పికొని యుండలేదు.*

ఒక్కప్పు డిక్కవి శ్రీకృష్ణదేవరాయలయాస్థానమునకు నరిగి, యచ్చట, అల్లసాని పెద్దనార్యునిచే 'నగరు, తగరు, తొగరు, వగరు, అనుపదములు ప్రాసస్థానములయం దుంచి రామాయణపరముగాఁ బద్యముఁ జెప్పునట్లు ప్రశ్నింపఁబడి, యాశువున,

"చ. నగరు పగాయె నింక విపినంబుల కేఁగుఁడు రాజ్యకాంక్షుసం
దగరు కుమారులార! యని తల్లి వగల్ మిగులంగఁ దోఁపఁగాఁ
దొగరున రక్ష గట్టి మదిఁ దోఁపక గద్గదఖిన్నకంఠయై
వగరుచు చున్నఁ జూచి రఘువంశవరేణ్యుఁడు తల్లి కిట్లనున్."

అను రమ్యతరపద్యమును జెప్పి సభవారి నానందపఱిచెనఁట! పిమ్మట భారతభాగవతపరముగాఁ గూడఁ జెప్పునట్లు కోరఁబడి, యిక్కవి వానినిసైత మాశువుననే,

---

*విష్ణుమాయానాటకప్రబంధముఁ గవి వ్రాసినయవతారికాభాగ మింకను లభియింపనేలేదు. కవి తనపూర్వనివాసస్థానము నందు వక్కాణించి యుండెనేమో!

"చ. తొగరుచి కన్నదోయిఁ గడుఁ దోఁపఁగఁ గర్ణుఁడు భీమసేనుపైఁ
దగరు ధరాధరంబుపయిఁ దాఁకినభంగిని దాఁకి నొచ్చి తా
వగరుచుచున్ వెసం బరుగువాఱిన నచ్చటిరాజలోకముల్
నగరు సుయోధనాజ్ఞ మది నాటుటఁజేసి ధరాతలేశ్వరా ?"

"చ. వగరుపుమాత్రమే వరుఁడు వశ్యుఁడు కాఁడు సఖీసఖిత్వ మె
న్న గరుడవాహనుండు మము నాఁ డటు డించుట యెల్ల నుద్ధవా!
తగ రని కాక మోహపులతాతనువైన విడంగఁ జూతురే ?
తొగరుచి యోషధీశునకుఁ దోఁపఁగఁ జేయునె పీడనాడఁగన్ ?"

అని రచియించి చదివినట్లును, కృష్ణరాయ లాతనిని విశేషముగ మెచ్చుకొని బహూకరించినట్లును కవిజీవితాదుల వలనఁ దెలియుచున్నది.

మఱియు, మనకవి, తనరాధామాధవకావ్యమును శ్రీ కృష్ణదేవరాయలకు వినుపించినట్లును, నాతనిచే 'రాధామాధవ' బిరుదము నందినట్లును-ఈగ్రంథము ప్రథమాశ్వాసములోని 30 వ పద్యమునఁ జెప్పి యున్నాఁడు. ఎట్లన,

"శా. రాధామాధవ మచ్యుతాంకితముగాఁ బ్రౌఢక్రియం జెప్పి,త
న్మాధుర్యంబునఁ గృష్ణరాయవిభుఁ గర్ణాటేశు మెప్పించి,నా
*నాధాతృప్రతిమానసత్కవులలోనన్ భూషణశ్రేణితో
'రాధామాధవ'నామ మందిన జగత్ప్రఖ్యాతచారిత్రుఁడన్."

(ఏతద్గ్రంథమును సభలో వినుపించి సభవారి మెప్పును బడసినసమయముననే, యత్యంతసమర్థుఁడగు నిమ్మహాకవి,

---

* 'ధాతృప్రతిమాన'విశేషణముచే ఆంధ్రకవితాపితామహుఁ డల్లసాని పెద్దనార్యుఁడును స్ఫురించుచున్నాఁడు.

వినోదార్థము పై ప్రశ్నము లడుగఁబడి, పైరీతి నాయాపద్యము లను జెప్పియుండును.)

ఇవ్విషయములనుబట్టి యీతఁడు, కృష్ణరాయలయంతిమదివసములయందు దదాస్థానకవీంద్రుఁడుగాఁ బరిగణింపఁబడినట్లును, ఆరాజదేవేంద్రుని యాదరానుగ్రహములచే విజయనగరరాజధానీవాస్తవ్యుఁ డైనట్లును గన్పట్టుచున్నాఁడు. ఈతనినామ మష్టదిగ్గజకవులపట్టికయందు లేకపోవుటచే, నీతఁడు రాయల కడపటి దివసములలోనే తదాస్థానకవిగాఁ జేరినట్లు గ్రహింప నగుచున్నది. ఇఁక నీతఁ డక్కాలమున విజయనగరనివాసుఁ డై యుండినట్లు భావించుటకుఁ గలకారణమును దెలిపెదను:—

కృష్ణరాయలయనంతరము విజయనగరసామ్రాజ్యమును బరిపాలించిన యచ్యుతదేవరాయల మంత్రివర్యులలో నొక్కఁడగు నంజయ తిమ్మరుసు,† మనరాధామాధవకవి, తారకబ్రహ్మరాజకావ్యమును రచియించినాఁ డనియు, దానిని తనయిష్టదైవత మగు శ్రీరామవిభునకుఁ గృతిగా నిప్పింపవలయు ననియు సభవారితోఁ బలికి, యిక్కవిని "సబహుమానంబునం బిలుపించి, యీవిధముగఁ గోరినట్లు 'తారకబ్రహ్మరాజము' నఁ గలదు:-

"గీ. పరమహితుఁడవు తారకబ్రహ్మరాజ,
మనుప్రబంధంబు నీచెప్పినది మహాత్మ

† ఈతఁడు కృష్ణరాయలప్రధానమంత్రి యగు తిమ్మరుసు కాఁడు.

నాయకుం డగు శ్రీరఘునాయకునకు,
సంకితము సేయవలయు నా కభిమతముగ."

మఱియు, తారకబ్రహ్మరాజమునందే,

"ఉ. నావుడు నీకు సంకిత మొనర్పఁ దలంచినవాఁడ బాధుసం
భావన; నీకు నిష్టముగ బ్రహ్మమయుం డగు రామభద్రధా
త్రీవరమౌళి కంకిత మిదే యొనరించిన, మంచిపైఁడికిం
దావి ఘటిల్లె నేమి యన? సంజయతిమ్మ! వివేకభూషణా."

అని మనకవి యమ్మంత్రితో నుడివినట్లును గలదు.

పైసంగతుల నన్నిటినిబట్టియాలోచింపఁగా, నెక్కడనో గోదావరీమండలములో నున్న యేలూరు తాలూకాలోని చింతలపూఁడిగ్రామమునుండి, బళ్లారిజిల్లాకడపటి (పశ్చిమపు) సరిహద్దున నున్న విజయనగరమునకుఁ బోయి కృష్ణరాయలను సందర్శించియుండు ననుటకంటె, నచ్చటికి (ఏలూరికంటెను) సమీపమున నుండు (నెల్లూరుజిల్లా) దర్శితాలూకాలోని, లేక, (గుంటూరుజిల్లా) రేపల్లెతాలూకాలోని, 'చింతలపూఁడి' నుండియే, మనకవి, రాయలయాస్థాని కేఁగి యుండి, తనకవిత్వ ప్రజ్ఞాదికములఁ బ్రకటించి, తదాస్థానకవియై, యారాజధాని యందే నివాసమేర్పఱుచుకొని యుండు ననియు, అచ్యుతరాయల యనంతరము, విజయనగరరాజ్యము, రాజకుటుంబము లోని (యంతః) కలహములవలనను, మహమ్మదీయయుద్ధయాత్రాద్యుపద్రవములవలనను నల్లకల్లోల మగుస్థితియం దుండు టచే నాతఁడారాజధానీనివాసమునువిడిచిపెట్టి, కాలక్రమమున,

కృష్ణాగోదావరీనదులచే సుక్షేత్రము లై యున్న ప్రదేశములకు సకుటుంబముగ వలస వచ్చి యచ్చటఁ దగినకుటుంబజీవనో పాధిని సంపాది[illegible]ని, యచ్చటనే స్థిరనివాస మేర్పఱుచు కొని యుండు[illegible], పిమ్మట, ఏలూరితాలూకాలోని చింతల పూఁడిగ్రామము ఋనకవియింటిపేరితోనే వెలసియుండు*ననియుఁ దలంచుట సమంజసమై యుండునని తోఁచు చున్నది.

మఱియు నిమ్మహాకవి, యానాఁటికి వయస్సు మరలినవాఁడై యుండుటచేఁ గాఁబోలు, రాజాశ్రయాదిప్రయత్నములు మాని గోదావరీప్రాంతదేశము చేరినతరువాత- ఈప్రపంచమంతయు మహామాయాసమాచ్ఛాదిత మను నెఱుకతోఁ గడపటిదశయందు, విష్ణుమాయానాటక మనుప్రబంధమును రచియించి యాయుత్తమగ్రంథరాజమును రాధామాధవమువలెనే తన యభీష్టదైవతం బగుమదనగోపాలమూర్తికి నంకితము చేసి ధన్యుఁడయ్యె ననియుఁ దోఁచుచున్నది.

---

* సాధారణముగా, ఆఱువేలవారు మొదలగుపూర్వులలో ననేకు లనేకహేతువులనుబట్టి దక్షిణపుజిల్లాలనుండి గోదావర్యాదిమండలములకు వలసవచ్చి, యచ్చట స్థిరవృత్తులను సంపాదించుకొనినట్లును, వారివారిపూర్వపు గ్రామనామములనుబట్టి పుట్టినయింటిపేళ్లతోనే, యాయామండలములందు కొన్నికొన్ని గ్రామము లేర్పడినట్లును జెప్పుటకుఁ బెక్కునిదర్శనములు గలవు.

గోదావరీమండలములోని, ఈఁదరపల్లె (ఈఁదులపల్లె భవానీశకవి పూర్వులపేర వెలసినది.) పెదపూఁడి, చెల్లూరు, నడకుదురు, నేదునూరు మొదలగున వన్నియు ని ట్లేర్పడినవే. ఇవి మొదలగుగ్రామము లన్నియు దక్షిణపుజిల్లాలలో నున్నవియే.

(ఈపైనిర్ణయము, ముద్రింపఁబడిన విష్ణుమాయా నాటకమునందలి "కవి యొనర్చిన కృష్ణాగోదావరీమండలమధ్య గతభూతలవర్ణనావాలనుబట్టి, యాతఁడు వేఁగీదేశనివాసుఁడై యుండు"నను శ్రీకోరాడ రామకృష్ణయ్యగారి యభిప్రాయమునకు విరోధింపదు.)

### కవికాలము.

ఎల్లనార్యకవి కృష్ణరాయలకడపటిదశనాఁటికే యాంధ్ర గీర్వాణభాషాపాండిత్యసంపన్నుండై, యతిశయకవితాప్రౌఢుఁడై యామహారాజుమెప్పును గాంచెను గావున నీతఁడించుమించుగ, క్రీ. శ. పదునాఱవశతాబ్దిప్రారంభమునఁ బుట్టియుండు నని నిశ్చయింపవచ్చును.

### రాధామాధవకావ్యము.

కృష్ణరాయలనాఁటికి, ఆంధ్రకవితామతల్లిక, భాషాంతరీకరణపరాధీనతను వదలి ప్రబంధనిర్మాణస్వాతంత్ర్యమును వాంఛించుస్థితికి వచ్చినది. కావుననే ఆముక్తమాల్యద, మనుచరిత్ర, పారిజాతాపహరణము మొదలగుప్రౌఢప్రబంధము లామహారాజుకాలమున వెలువడినవి. అట్టిసమయముననే యీరాధామాధవప్రబంధరత్నమును సృష్టింపఁబడినది. ఏతద్గ్రంథావతారికయందు మనకవి, కవిస్తుతి నొనర్చుసందర్భమున,

"క. నుతియింతు వాగ్విశేష
స్థితి రాధామాధవంబు చెప్పిన విద్యా

చతురానను నీలాచల
పతిహితు జయదేవసుకవిపంచ ప్రదర్శ." (3 పుట)

అని జయదేవమహాకవి * రాధామాధవకావ్యమును జెప్పినట్లు సూచించియున్నాఁడు. అక్కవీంద్రుని (మూల)గ్రంథ† మిప్పుడు లభియించి యుండనికారణమున మనకవి దాని నెంతవఱకు ననుసరించి యున్నాఁడో చెప్పుటకు వలనుపడలేదు. బహుశః, ఇది దానికి భాషాంతరీకరణమై యుండదు. అట్లైయున్నచో నీతఁ డవ్విషయము నుగూడ నిందు వక్కాణించియే యుండును. అదియునుం గాక, యీరాధామాధవమున నాంధ్ర

* గీతగోవింద కావ్యమును రచించిన జయదేవకవియే యీజయదేవకవియై యుండవచ్చునని విష్ణుమాయానాటకోపోద్ఘాతమున వ్రాయఁబడి యున్నది గాని యీయిరువురు కవులు నొక్కరే యైనట్లు గాన్పింపదు. గీతగోవిందకారునిరాధ స్వీయ యైనట్లు తోఁపదు. రాధామాధవములోని రాధాదేవి కేవలము వివాహితమహిళారత్నము; లక్ష్మ్యంశసంభూతురాలు, కావున నీజయదేవు లిద్దఱును భిన్నులై యుందురు. మఱియు, వేఱొకజయదేవుఁడు 'శృంగారమాధవీయ' మను చంపూప్రబంధమును రచియించి యున్నట్లు గానవచ్చుచున్నది. మనకవియుదాహరించిన రాధామాధవ మాశృంగారమాధవీయమునకు నామాంతరమే యైనచో మనకవి స్తుతియించినజయదేవుఁ డాతఁడే యై యున్ననుండవచ్చును. ప్రసన్నరాఘవనాటకమును వ్రాసిన జయదేవుఁడు పైవారిలో నొకఁడో, అన్యుఁడో!

† ఉత్తరపశ్చిమదేశములయం దున్న వంగ, సంస్కృతలిపులు గల గీర్వాణభాషాగ్రంథవిక్రేతలకు జయదేవకృత 'రాధామాధవము'కొఱకనేక లేఖలు వ్రాసితిని గాని యాగ్రంథ మున్నట్లే తెలియరాలేదు!

రచనాజాతీయత విశేషించి కానంబడుచున్నది గాని, సాంస్కృతికగ్రంథరచనాపద్ధతి గోచరించుట లేదు. మఱియు నిందు మన కవీంద్రుఁడు పెక్కుచోటుల స్వతంత్రరచనమును మిక్కుటముగఁ జూపియున్నాఁడు.

### కవికవిత్వము.

రాధామాధవకవి కవిత్వము సహజధారావిలసితమై, మృదుమధురపదగుంఫితమై, ప్రౌఢమై, హృదయంగమమై యాతనికిఁ గలయాంధ్రగీర్వాణభాషాపాండిత్యవిశేషమును బ్రకటించుచున్నది. హృదయాకర్షక మగు నత్యంతభావసౌందర్యమును పిక్కటిల్లఁజేయు నపూర్వకల్పనలు గలపద్యరాజము లిందు లెక్కకు మిక్కిలినవి చూపట్టుచున్నవి. మనోజ్ఞపదభావవిలసిత మగు గ్రంథరచనమున నిమ్మహాకవి, కవిరాజశిఖామణి యగు నన్నిచోడమహారాజు, 'కవిబ్రహ్మ' బిరుదవిరాజి యగు తిక్కనసోమయాజి, 'సాహిత్యరసపోషణ సంవిధానచక్రవర్తి' యగు నాచనసోమనాథుఁడు మొదలగువారితోఁ దులఁదూఁగఁ గలిగినవాఁడు గాని సామాన్యుఁడు గాఁడు. ఈగ్రంథమునందు కవి తనకవితామాధుర్యమును గూర్చి,

"చ. సరసులు చిత్తగింపుఁ డని చాటను; మామకవాణి సన్మో
హర యగునేని వారిహృదయంబుల కిం పొనరింపకున్నె? యె
వ్వరుపిలువంగవచ్చియళివర్గములాత్మలఁ జొక్కుఁ, దేనియల్
గురియుప్రసూనగుచ్ఛపరికుంచితమల్లిమతల్లి కావనిన్ ?"

అని వ్రాయుచు, ప్రదర్శించుకొన్న యాత్మగౌరవము నకుఁ దగినట్లుగానే యీమనోహరగ్రంథరాజము రసవత్తరమై పరిఢవిల్లుచున్నది.

కవిబిరుదము

కవిత్వము-అను నిరుపమానమనోజ్ఞకళ యుదయించినది మొదలుకొని నేటివఱకు బయలువెడలినగ్రంథములు సాధారణముగా,

"పరాశరస్మృతి, మనుస్మృతి, ...;* భారవికావ్యము, మాఘకావ్యము, ...; భాస్కరరామాయణము, సోముని హరివంశము, ...; అప్పకవీయము, రంగరాట్ఛందము, ...; బద్దెననీతులు, వేమనపద్యములు..."

ఇత్యాదులు, కవినామమే భూషణముగా వెలసినవి పెక్కులు గలవు గాని, గ్రంథనామమే బిరుదభూషణముగాను, ఆబిరుదమే నిజనామముగాను, ధరింపఁగలిగిన కవిచంద్రుఁ డీరాధామాధవకవి యొక్కఁడే కానవచ్చుచున్నాఁడు. తారకబ్రహ్మరాజమునఁ దనపూర్వనామమునకు బదులుగ, "రాధామాధవుఁడు సుకవిరత్నము చెప్పెఁ." "రాధామాధవుని సుకవిరత్నముఁ బలికెఁ" అని మంత్రియైన సంజయతిమ్మరుసు పలికినట్లు కవి రాధామాధవనామమే వ్రాసికొని యున్నాఁడు; ఆగ్రం

* కిరాతార్జునీయమునకు 'భారవి'యనియు, శిశుపాలవధమునకు 'మాఘ'మనియు వ్యవహారము గలదు.

థము గద్యమున, "ఇది శ్రీ మదనగోపాలచరణ... కామయ ప్రభుసుపుత్ర శుద్ధసారస్వతవిభవ రాధామాధవప్రణీతంబైన... ఆశ్వాసము" అనియు వ్రాసికొనినాఁడు.

అష్టదిగ్గజములవంటి సుప్రసిద్ధకవివృషభులకుఁ బోషకుఁడై, ఆనాఁటికిఁ బ్రచారముననున్న యనేకమహాకవుల కావ్యనాటకాద్యగ్రంథములను బెక్కింటిని పఠించి, తత్తద్రసవాహినుల నోలలాడినచిత్తముగల విష్ణుచిత్తీయ (ఆముక్తమాల్యదా) ప్రౌఢప్రబంధమునకుఁ గర్తయై యున్న యాకవిరాజశిఖామణి, యారాజరాజేశ్వరుఁడు, ఆ శ్రీకృష్ణదేవమహారాయ లీరాధామాధవసరసకావ్యమును శ్రోత్రపేయముగ నాకర్ణించి, యానందించి "నానాధాత్రప్రతిమానసత్కృతులలోనర్ఘ భూషణశ్రేణితో" ననన్యలబ్ధమును, నపురూపము నైన 'రాధామాధవ' బిరుదమును (గ్రంథనామాంకిత మైనదానిని) బ్రసాదించుట, యా కవితారసజ్ఞశేఖరుని యౌదార్యాతిశయమును, మనకవితల్లజుని కావ్యనిర్మాణకౌశలమును వేనోళ్ల ఘోషించుచున్నది. మఱియు, కావ్యరసతాదాత్మ్యముం గాంచిన యమ్మహారాజకవి, కవితాతాదాత్మ్యముం గాంచిన యిక్కవిపురందరునిఁ గనుంగొని, 'అతని కతండె సాటి' యని భావించినట్లుగా, విద్వత్కవి,రా,జామాత్య,పురోహితాదిమహాజనసంకీర్ణం బగునానిండుసభయందు, "సెబాస్! కవిచంద్రమా! నీవు నిక్కముగ రాధామాధవుఁడవే!" అని బహూకరించి పలికినపలుకే మన

కవికి సాటిలేనిబిరుదభూషణమై, బిరుదములకెల్లఁ బరమావధిని బొందినబిరుద మైనది!

ఏతాదృశమహారాజ ప్రసాదితబిరుదగౌరవమే మనకవిరాజునకు నమూల్యాలంకార మై, యాతనిపురోభివృద్ధికిఁ గారణమై, యిత్యధిక కావ్యనిర్మాణమునకు మార్గదర్శక మైనది. కావుననే మన రాధామాధవకవి, రాను రాను జానుమీఱినకవితాకళాకౌశలముతో 'తారకబ్రహ్మరాజము'ను, తన బిరుదమువలెనే (కవిత్వమున, పరమావధిం గాంచిన 'విష్ణుమాయానాటక' ప్రబంధరాజమును సృజియించి సమానులలో నుత్తమశ్లోకుఁడై శాశ్వతకీర్తిని గడియింపఁగలిగెను.

రసగ్రహణపారీణు లైన మహారాజుల యాదరాతిశయాదులు సరసకళల కెంతటిప్రోత్సాహకరము లైన నై, యాచంద్రార్కయశస్సంపాదకము లగునుగదా!

రాధామాధవము నాలకించి నిరవధికానందరసనిమగ్నుఁడై యిట్టిపరమబిరుదము ననుగ్రహించి యిచ్చిన 'కవితా శ్రీలోలుఁ' డాశ్రీకృష్ణరాయమహారాజకవివతంసము, ఏతత్కవివిరచితమే యగు విష్ణుమాయానాటకకావ్యమును చిత్తగించుటయే తటస్థించి యున్నచో మనకవిసింహు నెట్లు గౌరవించి యెంతగా నానందించి యుండునో నిర్వచించుట యూహామునకును, లిఖంచుట లేఖినికిని గూడ నందనివై యుండి యుండును.

ఎల్లనార్యుని రాధామాధవకావ్యమును వీనులార విని, మనసార నామోదించి శ్రీకృష్ణదేవరాయ లాతనిని 'రాధామాధవుఁ' డనియే ప్రశంసించినాఁడు ! ఇట్లే రాధామాధవుఁడును, కృష్ణరాయని 'కవితా శ్రీలోల' త్వాదివిశిష్టగుణపరిపూర్ణతను మెచ్చుకొని రాధామాధవకావ్యమునందు,

"క. మఱచిరి గృహకృత్యంబులు,
మఱచిరి లజ్జాభయములు, మఱచిరి మగలన్,
మఱచిరి సర్వము గోపిక
లఱిముఱి శ్రీకృష్ణరాయఁ డాత్మఁ గరంపన్." (35పుట)

అని తనయిష్టదైవతమును, శ్రీకృష్ణదేవుని శ్రీకృష్ణరాయనామమున వ్యవహరింపకుండ నుండఁజాలకపోయెను.

ఆహా ! ఎక్కడి ద్వాపరయుగ ఘూర్జరదేశకృష్ణుఁడు ? ఎక్కడి యాంధ్రదేశి 'రాయ' శబ్దము ?-తనప్రభువు తనకు నభీష్టదేవతార్థబోధక మగుబిరుదము నీయఁగా, తన యిష్టదైవతమునకుఁ దనప్రభువునామమే బిరుదమగునట్లు చేసినాఁడు గుణగ్రహణపారీణుఁడు, స్వామిభక్తుఁడు నైన మనకవీశ్వరుఁడు !

పైవిషయములనుబట్టి చూడఁగా, రాధామాధవునికవితావైదగ్ధ్యమునుగూర్చి శ్రీకృష్ణదేవరాయలకును, కృష్ణరాయల రసగ్రహణపారీణతనుగూర్చి రాధామాధవునకును గల గౌరవప్రపత్తులు సామాన్యములు గావని చెప్పుట కెట్టిసంశయమును గోచరించుట లేదు.

### కవియిష్టదైవాదికము

ఉపలబ్ధము లైన యెల్లనార్యుని రాధామాధవ, తారక బ్రహ్మరాజ, విష్ణుమాయానాటకకోశములను బరీక్షించి చూడ, నిమ్మహాకవి, 'ప్రసన్నమదనగోపాల, రాధాకృష్ణకవచాది' మహామంత్రోపాసకుఁ డైన నిష్ఠాపరుఁడును, మహావిష్ణుభక్తుఁడును నై యుండినట్లు తోఁచుచున్నాఁడు. ఈగ్రంథము ప్రథమాశ్వాసము 17 వ పద్యము మొదలుకొని 27 వ పద్యము వఱకుఁ గలయవతారికాభాగమును బరికించినచో నివ్విషయము కొంతవఱకు విశదము గాఁగలదు. (మహాత్ములు మనస్సంకల్పబలంబున నభీష్టదేవతా సాక్షాత్కారమును బొందఁగలుగుదు రనుటకు సనాతనాధునాతనదృష్టాంతము లనేకములు గలవు.)

రాధామాధవకవి తనగ్రంథమున నిష్టదేవతాస్తుతియందు దేవీసహితు లైన విష్ణు, శంకర, బ్రహ్మలను గ్రమముగా వినుతించి, పిమ్మట గణనాయకుని స్తుతియించినాఁడు. అనంతరము వాల్మీక్యాదిసంస్కృతమహాకవులను, కవిత్రయ మని పేరుగాంచిన నన్నయ, తిక్కన, శంభుదాసులను, శ్రీనాథునిని మాత్రమే కీర్తించినాఁడు.

### గ్రంథవిమర్శము

రాధామాధవము – ప్రభావతీప్రద్యుమ్నము.

ఇంచుమించుగ సమకాలపువా రైనకవివర్యులచే రచియింపఁబడిన రాధామాధవ, ప్రభావతీప్రద్యుమ్న కావ్యములను

బాగుగఁ బరిశీలించుచోఁ బ్రధానవిషయములయందు రెంటికిని విశేషించిన పోలికలు గానవచ్చుచున్నవి. ఏతద్గ్రంథకర్త లిరువురును, ఒకరినొకరు మించినకవులే; విద్యాపారంగతులే. కావున నేతత్కవిద్వయవిరచితగ్రంథవిషయములను సంగ్రహముగ నిచ్చుటఁ బరామర్శించుచున్నాను.

కృష్ణదేవరాయల యాస్థానకవిశేఖరుఁ డగు 'అల్లసాని పెద్ద'నామాత్యునకుఁ బ్రభావతీప్రద్యుమ్నకావ్యకర్త యగు పింగళి సూరనార్యుఁడు (దౌహిత్రీభర్త) సమీపబంధుఁడును, అప్పటికిఁ బిన్నవయసువాఁ డయ్యుఁ గవితానైపుణ్యము గల వాఁడునునగుటచే నాతనికిఁ గృష్ణరాయలవిద్వత్కవిపరిషత్తుతో విశేషపరిచయము గలిగి యుండును. ఆమహారాజు రాధామాధవప్రబంధము నాలించి తత్కవికి సర్వాతిశయబిరుదప్రదానము గావించుటను సూరనార్యుఁడు స్వయముగ సందర్శించియే యుండును. అప్పటికి విద్యాగర్వము గల యాబాలకవి, ఆనిండుసభయం దనన్యసామాన్యగౌరవమును గాంచిన యీబాలకవి యగు రాధామాధవునికవిత్వమును లోలోన మెచ్చుకొని యుండును. అప్పుడట్టిమనోహరగ్రంథమును నిర్మింపవలయు ననుదృఢసంకల్ప మాతనిహృదయక్షేత్రమున నావాపిత మై యుండును. (ఆయుద్దేశమును) సఫలపఱుచుకొనుటకే పింగలి సూరనార్యుఁడు రాధామాధవమునకు బదులుగా నారీతి నామమే కలప్రభావతీప్రద్యుమ్నమును గాలక్రమమున రచి

యించి కృతార్థుఁ డయ్యెను. అప్పటికి నాయికానాయకుల నామములతో నొప్పు నాంధ్రప్రబంధము రాధామాధవ మొక్కటియే యై యుండుటయు, అట్టిపేరితోనే విలసిల్లు రెండవయాంధ్రగ్రంథము ప్రభావతీప్రద్యుమ్న మై యుండుటయుఁ బైయూహమును స్థిరపఱుచు చున్నవి. ఇంతియ కాక యీయుభయ కావ్యములలోను- పాత్రసృష్టియందును, తత్పోషణమునందును గూడఁ బెక్కుసామ్యములు గానవచ్చుచున్నవి :—

రాధామాధవమునందు దౌత్యము నడపినమధురవాణి, సాక్షాద్వాణీదేవి; ప్రభావతీప్రద్యుమ్నదూతిక యైనశుచిముఖి, వాణీదేవిచే నాదరింపఁబడిన హంసి. మధురవాణీశుచిముఖీ శబ్దములు గూడ గ్రంథనామములవలెనే కొంతసామ్యమును జెందుచున్నవి. రాధామాధవములోని కథానాయికకు 'వినుకలి'వలనను, ప్రభావతీప్రద్యుమ్నములోని నాయికకు, 'కనుకలి'వలనను తమతమనాయకులపైఁ బ్రేమోదయ మైనది. ఉభయకవులును తమతమపాత్రములలోని దూతికలను సమయోచితముగ నితరులచేఁ బొగడించి యానెపమున నాత్మవిద్యాప్రావీణ్యమును బ్రకటించుకొన్నారు. ఎట్లన,

"సీ. సద్వివేకనిరూఢసౌజన్యశీలవు
సుస్నేహసౌహార్దసులభమతివి
శ్రవ్యశక్త్యుక్తికౌశలకథాసరణివి
నిన్ను వర్ణింపంగ నేర్తు మెట్లు ?

* * * * *

అతివ! మధురవాణి యనుపేరు సార్థంబు
నీకు; నిన్నుఁ బోల నీవె నేర్తు
గాక! యొరుల సాటిగాఁ జెప్పవచ్చునే?
చెప్పనెడల వాణిఁ జెప్పవలయు!"

రాధామా. (82 పుట).

"సీ. శబ్దసంస్కార మెచ్చటను జాఱఁగనీక
పదమైత్రి యర్థసంపదలఁ బొదలి
తలఁపెల్ల నక్లిష్టతను బ్రదీపితముగాఁ
బునరుక్తిదోషంబుపొంతఁ బోక

* * * * *

ఒకటఁ బూర్వోత్తరవిరోధ మొందకుండఁ
దత్తదవయవవాక్యతాత్పర్యభేద
ములు మహావాక్యతాత్పర్యమునకు నొనరఁ
బలుక నేర్చుట బహుతపఃఫలము గాదె?"

ప్రభా. ప్ర. ద్వితీ. 3 ప.

"క. నీ వెవ్వరికొలఁదియుఁ గా
వో వరటామణి! విహంగయోషవె? భాషా
ప్రావీణ్యము చూడఁగ వా
గ్దేవతవో కాక యాంక దిద్దినకవివో!"

ప్ర. ప్ర. ద్వితీ. 4 ప.

మఱియు, మధురవాణీశుచిముఖులు తమతమకథానాయికలహృదయములను బరీక్షింపఁ జిత్రతరముగఁ బ్రయత్నించినారు. (ప్రయత్నము సమానమే.)

రాధామాధవము (83, 84 పుటలు)

"గీ. అనిన మధురవాణి హర్షించి యాయింతి
తలఁపు నిశ్చయంబుఁ గొలుపఁబూని
సందియంబు గలుగ సరసోక్తినైపుణి
నెఱేఁగి యొఱుఁగనట్టు లిట్టులనియె.

"ఉ. వాక్యము లిట్లియా! హృదయవాసన యెట్టిదొ కాని! శౌరితో
నైక్యము గల్గెనేని వినవమ్మ! సువర్ణకలాపయుక్తమా
ణిక్యశలాకవోలె రమణీయతఁ దాల్పవె నీవు? నవ్యచం
ద్రికవ్యధిరాజబర్హసమతాభరణత్వచ కేశమంజరీ!

"వ. అని సంశయంబుగాఁ బలికిన,

"క. ఏఁటికి ననుమానించెదు?
బోటీ! యామేటిఁ గవయఁ జూడక యొరునిం
గీటసమానుని మదిలోఁ
బాటింతునె? హరిణి వృకముపైఁ బడఁజనునే?"

పై పద్యములయందు, దూతిక యగుమధురవాణి, రాధాదేవిహృదయమును బరీక్షింప నెంతనేర్పు చూపినదో, రాధ తనహృద్గతాభిప్రాయము నెంతయమాయికముగా రూఢిపఱిచినదో యారయ నగును.)

## ప్రభావతీ ప్రద్యుమ్నము

(శుచిముఖి ప్రభావతితో నిట్లు పలుకుచున్నది.)

"మ. అతివా! నీకు వినుపించు వేళఁ బ్రతివాక్యం బేమియుంలేమిఁ ద
ద్రతికాంతుఁడు వేసఁ డెత్తుఁ బంపుమని పంతం బాడుకోరాదు; గా
ని తగం దెచ్చెద నిశ్చలం బయినపూన్కిన్ సిద్ధగంధర్వదై
వతదైత్యాదికులంబులం దొకని నెవ్వానిన్ మదింగోరినన్."

త్రుతీ. (94 ప.)

(ప్రద్యుమ్నునిదక్క నింక నెవ్వరిఁ గోరినను దెచ్చెద నన్నది!)

ఏతత్పరీక్షకు నిర్వురునాయికలును దమతమ దూతికలకు నేకవిధప్రత్యుత్తరము నే యిచ్చినారు:—

"గీ. తల్లియును దండ్రియును నీదు తలఁపుకోలఁది
జాగనిత్తురె? యంటివా! జలజనేత్ర!
కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కించిరేని,
కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కింపఁగలరె? (రాధామా. 84 పుట)

"క. విను! ప్రద్యుమ్నుని దక్కన్
మనమున నే నొరు వరించుమాట విఘువు; మా
ఘనుఁ డొల్లకున్నఁ జెందుదు
మనసిజశిఖిఁ దనువు వేల్చి మఱుసటిమేనన్."

(ప్ర. ప్ర. తృ. 102 ప.)

ఉభయకవులును తమతమ గ్రంథనాయికలు బ్రహ్మదేవునిసృష్టిలోనివారు గానియట్లే చెప్పియున్నారు:—

(రాధామాధవములో వాణిమైనమధురవాణి రాధను జూచి యిట్లనుకొనినది.)

"ఉ. ఈతరళాయతాక్షి రచియించెడిచాతురి యెట్లు గల్గెనో
ధాతకు? ధాతచేత రచితం బగునే యిటువంటిరూపు? నేఁ
జూతున కాదె యక్షసురసుందరులన్ సృజియించువేళలం?
దేతదనూనవిభ్రమము లెక్కడి వాచిగురాకుఁబోండ్లకున్?"
(73 పుట)

మఱియు, తనసుహృజ్జనబంధుసమక్షంబున సహస్రగో పుఁడు రాధాజననవృత్తాంతంబును జెప్పుచు, వ్యాసుఁడు తనకొకదివ్యమంత్రం బుపదేశించినట్లును, తన్మంత్రసమాకలనంబువలన వరప్రదాత యగుశివుండు రాధాదేవిని బ్రసాదించినట్లును జెప్పియున్నాఁడు.

(ప్రభావతీ ప్రద్యుమ్నములో, శుచిముఖి, ప్రద్యుమ్నునితో
బ్రభావతింగూర్చి చెప్పుపట్టున,)

"క. ఆ త్తరుణీమణిరూపముఁ
జి త్తరువున వ్రాయునేర్పు సేకుఱునేనిం
దత్తుల్యవనిత నెందే
నత్తొలువేలుపు సృజింపఁడా తనసృష్టిన్?"
"ఆ. అజుఁడె యొకప్రసంగమై చెప్ప వింటి న
క్కాంత యతనిసృష్టి గాకునికియు,
నాదిశక్తి, శివుమహాదేవి తనదైన
చిత్రమహిమచే సృజించుటయును."

ఇత్యాదిగ నుగ్గడించినది. ఇప్పట్టున నుభయకావ్యముల యందును, కథానాయికలను- బ్రహ్మదేవుఁడు, రచియించుట కైనఁ జతురుఁడు గాఁ డని యొకకవియు, వ్రాయుటకైనను నేర్పరికాఁడని యొకకవియు నొకరీతినే వ్రాసియున్నారు.

రాధామాధవుఁడు రాధ "నీశ్వరుని"చే సృష్టింపఁజేయఁగా, సూరనార్యుఁడు ప్రభావతిని "ఈశ్వరి"చే సృజియింపఁజేసినాఁడు !

రాధికకు నిజసోదరుఁడైన భద్రకునివలనను, ప్రభావతికి నిజజనకుఁడైన వజ్రనాభునివలనను తమతమ యభిమతనాయకులను బడయుటకుఁ గలిగినయడ్డంకులయందును, కథానాయకులు తమతమప్రియురాండ్రను బరిగ్రహించుపట్టులను గూడ రెండుకావ్యములయందును సంవిధానసాదృశ్యము గనఁబడుచున్నది. (మొదటిది స్వయంవరవ్యాజము; రెండవది నాటకప్రదర్శనకైతవము.) మఱియు రాధామాధవమున స్వయంవరాగతులగు రాజేంద్రులను వివరించిచెప్పుటకై, వాణీదేవి, తనపెంపుడుచిలుకను బంపినది; ప్రభావతీప్రద్యుమ్నమున మఱియొక దూతికగా నొకచిలుక గల్పింపఁబడినది.

ఇట్టి కథాసంబంధమునకుఁ జేరినపోలికలే కాక యచ్చటచ్చట భావైక్యము సూచించు పద్యములును, సమానరచనలు గలవచనములును బెక్కులు రెంటను గానవచ్చుచున్నవి.

నాయికానేత్రవర్ణనము

"క. వాలికచూపులు గలయా
బాలికకన్నులు దనర్చు, బలువడి ద్రింగం
జాలక పుక్కిటివెన్నెల
లాలితగతి నుమియు వెన్నెలపులుఁగులగతిన్."

(రాధామా. 49 పుట)

"ఉ. ఎప్పుడు భక్తభావమున నింపడరన్ ద్విజరాజుపాదముల్
దప్పక సేవచేయు సుకృతంబునఁ గాంచె జకోరయుగ్మమి
యొ ప్పననొప్పుఁ గన్నుఁ;లవి యొలిసక్రోలిన తేటవెన్నెలల్
చిప్పిలినట్లు మించు సతిలేసగవుల్ వెలినిగ్గుఁజూపులున్."

ప్ర. ప్ర. ద్వి. 73 ప.

(ఇందుభావ మించుమించుగ నొకటే.)

"సీ. జలజాయతాక్షువక్షస్స్థలిఁ జేర్పని,
కుచములు కుచములే కోమలాంగి!

(రాధామా. 79 పుట.)

* * * * * * *

"సీ. ఆరతికిఁ గరంబు లైతిరే సవ్విభుఁ,
గౌఁగిలింపఁగ నబ్బుఁ గరములార!
ఆయింతికిఁ గుచంబు లైతిరే సతనివ,
క్షోనిపీడన మబ్బుఁ గుచములార!

* * * * * * *

ప్ర. ప్ర. తృ. 105. ప.

ఇందు మొదటిపద్యము, మధురవాణి రాధికకు బోధించినది ; రెండవది నాయిక తనలో భావించుకొన్న పద్యము.

"సీ. కలికియొయ్యారంపుగతుల వ్రేతలఁ గన్నులార్చి యిక్కువలకుఁ దార్పఁ డయ్యె,
సహచరగోపాలచయముతో నెప్పటి
యట్ల సంప్రీతి మాటాడఁ డయ్యె,
మణికుండలప్రభామండితగండస్థ
లుల హాసచంద్రికల్ నిలుపఁ డయ్యె
నారదవాక్సుధాపూరంబు కడు నాని
చెవి కొంకుపలు కింపు సేయఁ డయ్యె
త్రిజగతీవిభ్రమశ్రీలఁ దేజరిల్లు
నాదిలక్ష్మికి నీడు జోడైనరాధ
మీఁదికూర్మి మనంబులో మిక్కుటముగ
మాధవుం డొక్క కేవలమర్త్యునట్లు." రాధామా. 54పు.

ఇందు కవి శ్రీకృష్ణుని కేవల మానవునిఁ జేసినాఁడు. కాని వెంటనే-,

"సీ. విరహతాపంబున విహ్వలుం డయ్యును
భక్తులతాపంబు పరిహరించు,

*  *  *  *

గీ. కామసుఖసక్తుఁ డయ్యును ఖలుల కెల్లఁ
గామసుఖసక్తతలఁ బాపుఁ గమలనేత్రుఁ
డాత్మసంపూర్ణకాముండు నగుటఁ జేసి,
యఖిలలోకైకకర్తయు నగుటఁ జేసి."

(రాధామా. 55 పుట.)

అని మరల నాతనిదేవత్వమును సైతము ప్రదర్శించి నాఁడు !

"సీ. కనఁ డొద్ద నున్న వారిని వీరు వారని
కనినఁ దదర్థ వర్తనలు మఱచు,
వినఁడు చెప్పినపల్కె వేమఱు చెప్పక
విని నే మే మంటి ? రనుచు నడుగు,
చనఁ డెత్తు లిడక మజ్జనముఖ్యవిధులకుఁ
జనినఁ దబ్బిబ్బుగాఁ జలుపుఁ గ్రియలు
కొనఁడు నానాసేవకులసేవ లెవ్వియుఁ
గొనిన వీడ్పాటుగాఁ బనులు పనుచు
శుచిముఖీవాక్యదర్పణస్ఫురితనిరుప
మానదనుజేంద్రకన్యకామణిమనోజ్ఞ
రూపరేఖావిలాససంబాధ మైన
యాత్మ మరలింపనేరక హరిసుతుండు."

ప్ర. ప్ర. ద్వితీ. 108 ప.

ఇంక సూరనార్యుఁడు ప్రద్యుమ్ననిఁ గేవలమర్త్యునే చేసినాఁడు.

"...ప్రాణసఖులకు దాఁచెడు పనులు గలవె...?"

అని మధురవాణి రాధతోఁ బలికినది.

"అరయఁగఁ దల్లి కక్కసెలియండ్రకు...
......దోఁచురహస్యములు...
......చెలికిఁ బ్రాణము లిచ్చిన నప్పు దీఱునే?"

ప్ర. ప్ర. తృతీ. 98ప.

ఇది ప్రభావతి హంసితోఁ బలికినది.

రాధామాధవుని భావమును సూరన ప్రపంచించినాఁడు. ఇట్టిసాదృశ్యము లీరెండుగ్రంథములయందును బెక్కులుగలవు.

పై సందర్భములు మొదలగువానినిబట్టి యాలోచించువారికి రాధామాధవకావ్య మాదర్శకమును, ప్రభావతీప్రద్యుమ్న మనుకరణమును నై యుండినట్లును, కావుననే సూరనార్యునకుఁ బ్రభావతీప్రద్యుమ్నమున జిలుగుమెఱుంగులు పెట్టుకొనుట కవకాశము గలిగియుండినట్లును బోధపడక మానదు.

నేర్పరి యగుచిత్రకారుఁడు తనబుద్ధివైశద్యముచే నేదియే నొకచిత్రమును వినూత్నపద్ధతిని మనోహరముగఁ జిత్రించి మెప్పొందఁగా, నట్టిసమర్థుఁడే యగు వేఱొకచిత్రకారుఁడు తన ప్రజ్ఞావిశేషమున నట్టిదే యగు మఱియొకచిత్రమును రచియింప సమకట్టి క్రొత్తక్రొత్త చిన్నెలను, వన్నెలను నచ్చటచ్చటఁ జేర్చి దిద్ది తీర్చి, కృతకృత్యుఁ డగుటకుఁ జాలినంతయవకాశ మొందును గదా!

చిన్ననాఁడు కృష్ణరాయలసభయందు రాధామాధవము వంటి యుత్తమకావ్యమును రచియింపవలయు నని పింగళిసూరనార్యుని హృదయక్షేత్రమున నాటుకొనిన సంకల్పబీజమే, కాలక్రమమున నంకురించి, రేకెత్తి, తరుణవృక్షమై, యభివృద్ధిం గాంచుచున్న కవితాశక్తిదోహదముచే దృఢమహీజమై, తుదకు బ్రభావతీప్రద్యుమ్నమువంటి మధురఫలమును లోక మాస్వాదించునట్లు చేయఁగలిగినది!

ప్రభావతీప్రద్యుమ్నమునకు రాధామాధవమే యాదర్శక మైనను, సూరనార్యుఁడు, కథాసంవిధానచాతుర్యమున నేమి, అభినవపాత్రసృష్టియం దేమి, జాతీయపదప్రయోగనైపుణ్యమునం దేమి, సమయోచితవచఃప్రాగల్భ్యమునం దేమి రాధామాధవకవిని మించునట్టి మేలిమెఱుంగులను జూపఁగలిగెను. కాని, మృదుమధురపదప్రయోగసారళ్యమునందును, విషయవర్ణనవైదగ్ధ్యమునందును, నిరర్గళధారాసమారూఢియందును, పాకఋజుత్వ శయ్యాసౌకుమార్యాదులయందును మన రాధామాధవకవికి దీటు గాఁజాలఁ డయ్యెను.

శ్రీకృష్ణరాయేంద్రప్రదత్త మగు నెల్లనార్యుని రాధామాధవ బిరుదగౌరవమువంటి గౌరవమును వాంఛించి దృఢసంకల్పుఁ డైన సూరనార్యుఁ డీవిధముగ, ప్రభావతీప్రద్యుమ్నకావ్యరాజమును సృజియించి, శుచిముఖికి బ్రహ్మాణి యగువాణిచేఁ బ్రసాదింపఁబడిన 'ఉపమాతిశయోక్తికామధేను' బిరుదమునకు భంగ్యంతరముగఁ దానే లక్షీభూతుఁడై, చరితార్థుఁడై నాఁడు. ఈవిషయమునుబట్టి, బాగుగఁ బరిశీలింపఁగా, నింకను నిగూఢమైన పరమార్థ మొక్కటి స్ఫురించి, యేతదుభయకవుల సౌహార్దసామరస్యములను దృఢపఱుచు చున్నది. ఎట్లన,

ఎల్లనార్యుఁడు, తనరాధామాధవమునందు, మధురవాణీరూపమున (తాను) వాణి యై యున్నట్లును, సూరనార్యుఁడు, తనప్రభావతీప్రద్యుమ్నమునందు శుచిముఖీరూపమున (తన్ను)

వాణీదేవి దిద్దితీర్చినహంసియై యున్నట్లును ధ్వనిప్రధానకావ్య కర్తలైన యీయిరువురుకవుల రచనలను బట్టియు ద్యోతక మగుచున్నదిగదా! మఱియు, ప్రభావతీప్రద్యుమ్నమునందు వాణీదేవి శుచిముఖికి నొసగిన 'ఉపమాతిశయోక్తికామధేను' బిరుదము, అద్వితీయబిరుదాభిరాముఁ డగు రాధామాధవక విచే, ననన్యసామాన్యకవిప్రతిభానిధి యగు సూరనార్యు నుద్దేశించి చేయఁబడినయభినందనమే యై యున్నట్లు ధ్వనించుచు న్నది. అట్టిరాధామాధవునిచే మెప్పునొందుటయే సూరనార్యుని పరమోద్దేశమై యుండి, యట్టిసంకల్పము సిద్ధించుటచేతనే యా తఁడు (సూరనార్యుఁడు) ప్రకారాంతరమున నవ్విషయము నిట్లు ప్రదర్శించి యుండును. దీనివలన సమకాలికు లైన యీ కవిద్వయములో నొకరియం దొకరికి నీర్ష్యాసూయలు లే వని యు, నుభయులును బరస్పరగౌరవాభిమానములు గలవారై యుండు రనియు నిర్ధారణ మగుచున్నది.

ఈసందర్భమున నొక్కమాటను జెప్పకుండ నుండఁ జాలము.

"శ్రీకృష్ణరాయయుగ"మని ప్రసిద్ధిని గాంచిన యాప్రబంధ యుగమునందు కావ్యరచనా ప్రావీణ్యమున నున్నతోన్నతస్థా నము నలంకరించిన కవిసింహు లీమెల్లనసూరనార్యులిరువురే!"

## రాధామాధవులు

రాధామాధవుల ప్రేమవిలాసములనుగూర్చి వ్రాసిన కవులలోఁ జాలమంది, తమతమగ్రంథములయందు రాధను స్వ

ష్టముగానో, గూఢముగానో పరకీయ మైననాయికగాఁ బ్రద ర్శించి యున్నారు. ఈపద్ధతిమీఁద నే రాధామాధవవిలాసము, రాధికాసాంత్వనము మొదలగుగ్రంథములు రచియింపఁబడినవి. వీథిభాగవతములలోఁ గూడ రాధ పరకీయయే! విశేషించి రాధనుగూర్చిన సామెతలును, జనప్రవాదములును గూడ నిట్లే యున్నవి! ఇది మిక్కిలి యన్యాయ్యము!

విష్ణుకథాసంకలితము లైనపురాణాదులలో—భాగవ తమునందుగాని, విష్ణుపురాణమునందు గాని, శ్రీకృష్ణప్రాధా న్యమును బ్రకటించుభాగము గలభారతమునందు గాని రాధా నామము గానరాదు. కాని, బ్రహ్మవైవర్తపురాణమున రాధా దేవీపరమాత్మ్యము వివిధవిశేషమహిమములతో వర్ణింపఁ బడి యున్నది. అప్పురాణమునందు విష్ణుదేవునకు లక్ష్మీదేవివ లెనే త్రిమూర్తులకును మూలకారణుఁ డైన శ్రీకృష్ణదేవునకు నీరాధాదేవి నిత్యానపాయిని యైనదేవిగా నభివర్ణింపఁ బడి యు న్నది. మఱియు నందు, రాధయే మూలప్రకృతిగను, శ్రీకృష్ణుఁడే యాదిపురుషుఁడుగను గీర్తింపఁబడిరి. అట్టిరాధాకృష్ణులు కార ణాంతరములచే వారి గోలోకమునుండి భూలోకమున నవతరిం చుటయు, వారిలో రాధ శాపవశమున జన్మించి రాయణపత్నీ మాత్రముగ నుండవలసివచ్చుటయు నాపురాణగ్రంథముననే వక్కాణింపఁబడి యున్నది. రాధను పరకీయగా వర్ణించినకవు లకు నీవిషయమే యాధారమై యుండవచ్చును. దీనింబట్టి కొం

దఱుకవులు రాధాకృష్ణుల విలాసమును 'గోరంతలు కొండంత లు'గాఁ జేసివ్రాసి యున్నారు.

పరమభక్తాగ్రేసరుఁ డగుమనరాధామాధవకవి, బ్రహ్మవైవర్తపురాణములోనిరాధాతత్త్వమును సంపూర్ణముగ గ్రహించి యాదివ్యప్రకృతినే లక్ష్మీదేవిగా భావించి, యీరాధామాధవకావ్యమునందు రాధాదేవిని శ్రీమహాలక్ష్మియపరావతారముగాఁ గల్పించి ప్రశంసించి యున్నాఁడు. కవి యిక్కల్పనయందు మాత్రమే కొంచెము స్వాతంత్ర్యమును వహించెను. కాని, విశేషించి బ్రహ్మవైవర్తపురాణతత్త్వమునే యనుసరించినాఁడు. మఱియు, రాధ పరకీయ యను నయథార్థకల్పితమగు నపస్మృతికిఁ దనహృదయమునందువోలె నిక్కావ్యమునం దెచ్చుటను జోటియ్యలేదు.

భగవంతునియెడ భక్తునికిఁ గల యెడతెగని ప్రేమము, స్వైరిణికి నుపపతియందు గలుగు నిరంతరదృఢతరానురాగము వంటి దను ననుభవసాధ్యదృష్టాంతమును రూపకముగాఁ బ్రదర్శించుటకుఁగాను, బ్రహ్మవైవర్తపురాణకారుఁడు శాపమిషంబున మూలప్రకృతిస్వరూపిణి యైన రాధాదేవిని భూలోకమునకుఁ దెచ్చి, యామెకుఁ బరకీయాభూమికను గల్పించి, యాత్మభర్త యైన శ్రీకృష్ణునినే యుపభర్తగాఁ జేసి, యామెకు నాతనినియెడఁ గల నిరతిశయానురాగవ్యాజమునఁ బరమభక్తినే (లోకమునకై) ప్రబోధించినాఁడు. ఇక్కథలోని బహిర్భావ

మును మాత్రమే కావ్యవస్తువుగాఁ బరిగ్రహించిన యితరక వులు, రాధికను కేవలజారిణిగనే ప్రదర్శించి, తమతమగ్రంథ ముల నతివేలశృంగారరసవాహినులలోఁ దేల్చివైచినారు. భక్తి ప్రబోధమునకై పురాణకర్తచేఁ గల్పింపఁబడిన యిక్కథ, యి క్కవులచే వ్యత్యస్తముగాఁ బరిణమించినది. మనరాధామాధవ కవి, యట్టిమార్గము ననుసరింపక లక్ష్మీనారాయణులనే రాధా మాధవులనుగాఁ జేసికొని యిమ్మనోహర కావ్యరాజమును శృంగారరసానుప్రాణితమైన భక్తిరససుధాసాగరముగాఁ జేసి వైచినాఁడు. మఱియు, వల్లవనాయకుఁడైన సహస్రగోపవనిత నయ యగు రాధను దేవీమూర్తిగనే భావించి, యామెను వర్ణించుపట్టునఁ (గవిసంప్రదాయానుసారము) బాదాదిగ శిరః పర్యంతము నవయవవర్ణనము నొనర్చి యున్నాఁడు. ఇట్టిభక్తి తాత్పర్యముచేతనే యీతనికిఁ గవితాతాదాత్మ్యము గలిగి, రాధామాధవత్వము ప్రాప్తించినది !

ఇక్కావ్యమునం దంతటను బవిత్రమైన రాధామాధవ తత్త్వమే ప్రతిపాదితమై యున్నది.

సీతారాములవలెనే విష్ణుభక్తులకు రాధాకృష్ణులు నభీ ష్టదైవతములై యున్నారు. రాధాదేవి గాక, రుక్మిణ్యాద్యష్ట మహిషులు శ్రీకృష్ణునకు ధర్మపత్నులై యున్నట్లు పురాణాను లయం దున్నను, భక్తులెల్లరు రాధాకృష్ణనామమునకే ప్రియ పడెదరు. మఱియు, వారు, తక్కిన యేదేవేరులనామములతో

డను శ్రీకృష్ణనామమును జేర్చి సంస్తుతించుచున్నట్లు (రుక్మిణీకృష్ణ, సత్యభామాకృష్ణ......ఇత్యాదిగఁ) గానరాదు !

కవిమతము

రాధామాధవకవీంద్రుని కావ్యములను బరిశీలింప, నీతఁడు విష్ణుభక్తాగ్రేసరుఁడుగాఁ గానవచ్చుచున్నాఁడు. కాని, మతాభినివేశపరతంత్రులై, శివనామోచ్చారణమాత్రముననే భాగవతాపచారము సంఘటిల్లు నని భావించు వీరవైష్ణవులవలెను, విష్ణునామాకర్ణనమాత్రముననే స్వమతాచారభ్రష్టతాదోషము సంభవించు నని తలంచు వీరశైవులవలెను నీతఁడు, మతవైషమ్యమును బరిగణింపక, హరిహరాద్వైతతత్త్వమును విశ్వసించిన సత్యతత్త్వజ్ఞానిగాఁ దోఁచుచున్నాఁడు. కావుననే, వైకుంఠనగరమునకు "పార్వతీవల్లభుండు, దైవదుందుభి జయజయధ్వనులు చెలఁగ, మైత్రిని" వచ్చినప్పుడు, "మాధవుండు, కాంచి, వికసించి, యెదురేఁగి, కౌఁగిలించి, సంభావించి,"...విరూపాక్షుని కేలు కేలం గీలించి......తోడ్కొని వచ్చి, తమ కిద్దఱకును భేదంబు లేదని తెలుపుచు, నతంఁడును, దానును నొక్కదివ్యమణిసింహాసనంబుననే యధివసించె" నని చెప్పి, మనకవి, హరిహరాభేదతత్త్వమును విష్ణుదేవునిచేతనే సిద్ధాంతపఱిపించినాఁడు.

మఱియు నీతఁడు, ఈగ్రంథము 130 వ పుటలోని 55 వ పద్యము మొదలుకొని 69 వ పద్యమువఱకు నున్నపద్య

ములలోఁ, బారము ముట్టునట్లు, శివమహిమ నభివర్ణించి, (సహ స్రగోపముఖంబున) శివసంస్తుతిని గావించినాఁడు. ఇంతియ కాక, కథానాయిక యగు రాధాదేవియవతారమునకు శివునినే కారణభూతుఁడై నవరప్రదాతగా నొనర్చి హరిహరాభిన్నత్వము నందు దనకుఁ గలవిశ్వాసమునకుఁ బ్రాధాన్యమునిచ్చినాఁడు.

ఇక్కావ్యమునందు గోచరించు "వల్లవీవల్లభా," "అంబి కాధవా" అను మకుటములు గల పద్యములనుబట్టి చూడఁగా, నిక్కవిచంద్రుఁడు చిన్ననాఁడు హరిహర స్తవరూపములగుశతక ములను గూడ రచియించెనా యనుభావమును గలుగుచున్నది.

ఛందోవ్యాకరణవిశేషములు.

రాధామాధవకావ్యములోని ఛందోవిశేషములలో 'రే ఫద్వయ' మైత్రివిశేషముతప్పఁ జర్చింపవలసినది వేఱొకటి గా నరాదు.

రేఫద్వయమైత్రినిగూర్చి లాక్షణికులలోనే భిన్నాభిప్రా యములు గలవు. యతియందుగాని, ప్రాసమునందుగాని రేఫశ కటరేఫములకు మైత్రిని సంఘటింపరా దని కొందఱు, వానిని బ్రాసమునఁ గూర్పరాదు గాని యతికిఁ గూర్పవచ్చు నని కొం దఱు (లాక్షణికులు) నందురు. బాగుగఁ బరిశీలించినచో నీలా క్షణికుల కెవ్వరికిని శకటరేఫత త్త్వము పట్టువడినట్లు గానరాదు. శకటరేఫోచ్చారణము నన్నియభట్టారకునకుఁ బూర్వకాలము నందే శిథిలమైపోయినట్లు దెలుపుశాసనదృష్టాంతములు పెక్కు

లు గలవు. పురాతనశాసనములలోనే యొకదానియందు శకట రేఫముతోఁ గూడినపదము వేఱొకదానియందు రేఫయుక్తమై యగపడుచున్నది. వాని నెల్ల విమర్శించుట వ్యర్థము. ఉచ్చారణభేద మున్నకాలమందు- అనఁగా నన్నియకుఁ గడుంగడుఁ బూర్వమైనకాలమునందు రేఫద్వయమునకుఁ గలయిక నింద్యమనునిబంధన ముండియుండును. కాలక్రమమున నాశకటరేఫమునకు రేఫోచ్చారణము ప్రాప్తించి పురాతనోచ్చారణ మస్తమించినను, నారెంటికిని మైత్రి కూడ దనునియమముమాత్రము (నేఁటికిని!) నిల్చియున్నది! ఇట్లుండుటయే కాని రేఫద్వయమునకు మైత్రినిగూర్పని లక్షణగ్రంథకారుఁడు గాని, కవి గాని కానరాఁడు. ఏదైన నిట్టికలయిక గలప్రయోగము నెవ్వరేని యేగ్రంథముననైనఁ జూపినచో నప్పదము ద్విరూపములలోనిదని మనవారు సమాధానము సెప్పెదరు! ఈద్వైరూప్యనిర్మాణ మేఁటికో!

పై వివరణమువలన మనకవి వైన "కఱకుఁదనము మాని యురలిపడక" (48 పుట. 163 పద్యము.) ఇత్యాదిప్రయోగములు గ్రాహ్యము లగుచున్నవి.

ఇఁక వ్యాకరణవిశేషములలో విశేషముగ విమర్శింపఁదగినవి యంతగా లేవు. ముఖ్యము లగువానిని రెండుమూఁడిటినిమాత్రము సంగ్రహముగఁ జర్చించెదను.

(1) క్త్వార్థకేకారసంధి,

"ఉ. నెయ్యపుబోటికత్తియల నేర్పునఁ గన్మొఱఁగొక్క..."

(97 పుట-141 ప.)

(కన్నొల్లఁగి + ఒక్క = కన్నొల్లఁగొక్క)

ఈసంధి నింద్య మని కొందఱయభిప్రాయము. ప్రాచీన కవులలో సామాన్యముగా నందఱు నీసంధిని గూర్చినవారే యనియు, నది సాధువు గావుననే పెక్కురుకవులు దానిని వాడినా రనియు, "క్త్వార్థేతోనభవేత్సదా" యను సూత్రము (బాలసరస్వతికాలమున*) బయలుదేఱినతరువాత నది నన్నియనిబంధన మని భయపడి లేఖకులును, ముద్రితగ్రంథపరిష్కర్తలును పూర్వపాఠములను దిద్దివేసినా రనియు మఱికొందఱందురు. దీనింగూర్చి పత్త్రికలలోఁ బూర్వ మనేకవాదప్రతివాదములు జరిగినవి !

ఈవాదములలో దేనినిగాని ఖండించుట మనయిప్పటి పని గాదు. పూర్వగ్రంథములయందు పరిష్కర్తలు విడిచిపెట్టినవియుఁ (క్త్వార్థేత్సంధి గలవి) బెక్కులు గలవు. ఒకటిరెండుదాహరణము లిచ్చుట నిచ్చెదను:—

శా. ఆలో భీమునిపైఁ బుత్రత్రితయసంహారంబు గావించు న
  ప్పాలాత్మజుండన నేఁగి మాధవుఁడు శుంభల్లీలతో బాహులం
  గీలించెం బగునాల్గుతూపు; లది వీక్షించి చక్రునుం డాహరిం
  దూలించెన్ విశిఖంబులన్ సురలుసంతోషించిభూషింపఁగన్."

---

* ఈసూత్ర మాంధ్రశబ్దచింతామణిలోనిది. ఈవ్యాకరణమును బాలసరస్వతియే నన్నియపేరితో రచియించి ప్రకటించినాఁ డని విమర్శకుల యాశయము.

(చరిగొండ ధర్మనామాత్యుని చిత్రభారతము, అష్ట. ౨౮ ప.)

క. "...,..., ఎఱిఁగెఱిఁగి యుండి యకటా
కొఱవిం దలఁ గోఁకికొనుటకుం దలపెట్టెన్."

(మాదయగారిమల్లన రాజశేఖరచరిత్రము, ద్వితీ. ౨౩ ప.)

ఇట్టిప్రయోగములను జాలమంది ప్రౌఢకవు లాంధ్రకవిత్వము పుట్టినదాదిగఁ గ్వాచిత్కముగనైనఁ బ్రయోగించియున్నట్లు కానంబడుచునే యున్నది. కావున మనకవీంద్రుని ప్రయోగములును నట్టివే.

ఇత్వసంధి,

"త్రొల్కరని, (త్రొల్కరి + అని—94 పుట 133 ప.)
"వెండొర, (వెండి + ఒర—95 పుట. 136 ప.)

ఇత్యాదులు.)

అనేకహేతువులచే క్త్వార్థకేకారసంధియే సురక్షితమగుచున్నపుడీయిత్వసంధినిగూర్చి విశేషముగఁ జర్చింపనక్కఱ యుండదు. కాని, మహాకవుల యిట్టిప్రయోగములు రెండుమూఁడుమాత్రము చూపెదను:—

"క. ఇతని...,...,...కనుదోయొలయన్." (తిక్కనభార
భార. శల్య. ఆ 1. 273 స.) (కనుదోయి + ఒలయన్.)

ఇట్లే కవిబ్రహ్మవి-ఇట్టితఁడు, పొయ్యెడుదు-ఇత్యాదులు గలవు.

“చిన్నిపైఁ డందెలు...” రాజశేఖరచ. ౧ ఆ. ౬౩ ప. వెండుంగరము; తిత్తొల్చి. శ్రీనాథుఁడు; మోవిచ్చు=మోవి+ ఇచ్చు, మొ॥- తెనాలిరామకృష్ణుఁడు...ఇత్యాదులు. (చూపఁ బూనినచో నిట్టివి పరస్సహస్రములు !)

* * * *

ఈగ్రంథరాజమున నపురూపములును, ననన్యసామాన్యములును, మనోజ్ఞకల్పనావిలసితములును, సుకుమారపదభావసమన్వితంబులును, సహృదయహృదయంగమములును నగుపద్యములు రత్నాకరమునం దమూల్య మణిరాజములుం బోలె విరాజిల్లుచున్నవి. దిక్ప్రదర్శనముగఁ గొన్నిటినిమాత్ర మిచ్చుట నుదాహరించుచున్నాను:—

## ప్రథమాశ్వాసము

సీ. కపటదానవకోటి కాలంబుదరిఁద్రొక్క-
దుష్టమార్గులకు దుందుడుకు పుట్టె
సంయములకుఁ దపస్సంపద గొనసాఁగె
సాధులమది సంతసంబు పొడమె
సుప్రసాదశ్రీలఁ జూపట్టె దిక్కులు
జగతి నెల్లెడల నుత్సవము లొదవెఁ
బుష్పఫలాభిసంపూర్తి వృక్షము లేచె
సదమలసలిలలై నదులు దనరె

నఖిలలోకైకనాయకుం డాదిపురుషుఁ
డచ్యుతుఁడు లోకసంరక్షణార్థలీల
నవని నుదయింప సమ్ముఖుఁ డగుటఁ జేసి
యరయ నాతఁడు సర్వాత్ముఁ డగును గాదె?" (93 ప.)

(సూర్యోదయమునకు ముందు కనువెలుఁగువలెనే యిందు భావిశ్రీకృష్ణావతారచరిత్ర మంతయు సూత్రప్రాయము గ సూచింపఁబడినది.)

సీ. రమణికి మోహాంకురము సముద్భవ మయ్యె
వెలఁదికి మమతలు వేళ్లు వాఱె
రాజీవనయనకు రాగంబు కొనసాఁగె
సీమంతినికిఁ గోర్కి చిగురులొత్తె
లలనామణికి ముచ్చటలు చాలఁ బెనఁగొనెఁ
బడఁతికిఁ దమకంబు ప్రబ్బికొనియె
నలినీలవేణికి నాశలు బరువయ్యె
గురుకుచయుగళకుఁ గూర్మి ననిచె
హృదయ మనుప్రమదావని నేచు కలికి
జవ్వనం బనునామనిసమయమునను
గుసుమసాయకవనపాలకుండు పెనుప
లేమ కిఁక శౌరికరుణ ఫలించు ననఁగ. (128 ప.)

(ఇందు రాధాదేవి ప్రేమాంకురము, వనస్పతిబీజాంకురముం బోలె, ఫలప్రాప్తిపర్యంతరము, ఎట్లు క్రమాభివృద్ధి నందినదో రమ్యతరముగఁ జిత్రింపఁబడినది.)

ద్వితీయాశ్వాసము

సీ. అబలవేనలిలోని యర్ధభాగము గాదె
పరగఁ జూచినఁ గృష్ణపక్షతమము ?
హరిమధ్యగతిలోని యష్టభాగము గాదె
తక్కినద్మైరావతంపునడక ?
సుదతిఫాలములోని షోడశాంశము గాదె
హరుమౌళిశశిఖండ మరసిచూడ ?
లోలాక్షిచూపులలోని వేయవపాలు
గాదె శంకింపంగఁ గమలదళము ?
కోకములు, పాటలాధరగురుకుచములు
వియ్యములు గావె? వెడవిల్తువింటినారి,
కామినీమణినూఁగారుఁ గవలు గావె ?
యెట్లు వర్ణింపవచ్చు నీయిందుముఖని? (58 ప.)

(ఇందు రాధాదేవిలోకోత్తరసౌందర్యము, పరమోత్కృష్టమును, దివ్యతమము నైనట్లు, అత్యద్భుతముగను, అతిప్రౌఢముగను, అనుభవగమ్యముగను నభివర్ణిత మైనది.)

సీ. ఉడుగని వేఁడినిట్టూర్పులు, వడగాలిఁ
గదిసి కయ్యమునకుఁ గాలుద్రవ్వ,
నడరుకంపంబున నంగవల్లిక, మేఘ
సమయతటిల్లతఁ జౌకళింపఁ,

ఉత్సవ పాండిమఁ జెక్కుటద్దంబులు
శారదశశిలక్ష్మి జాఱఁద్రొక్కఁ
బుంఖానుపుంఖమై పొడమెడుగరుపాటు
మించి హేమంతర్తు మేలుకొలుప,
మలయుచెమ్మట నెమ్మోము మంచువడ్డ
తమ్మి నెలయింప, దృగ్రాగతరళదీప్తి
పల్లవంబులు మధువేళఁ బరిహసింపఁ
జూడరే! యింతి వెడచూపుచూపె నేఁడు! (196 ప.)

(ఇందు విరహప్రతప్త యైననాయిక సాత్త్వికావస్థలకు ఋతుధర్మముల నారోపించి, కవి, కల్పనాచమత్కారమును మెఱయించినాఁడు.)

తృతీయాశ్వాసము

చ. బలువగునారిపై శరము, బాణముపై నరదంబు, తేరిపై
విలు, విశిఖాసనంబుపయి వీరభటాళియు నొప్పు చిత్రభం
గుల నిజజూటదేశమునఁ గ్రుమ్మరుకూటపురాసురేంద్రులన్
గెలిచినయోధవర్య! నినుఁ గీర్తన సేయుదు నంబికాధవా!
(62 ప.)

(ఈపద్యము విచిత్రకల్పనాసమంచితమై, యంబికాధవుఁ డగు త్రిపురాంతకుని యఘటనఘటనా సామర్థ్యమువలెనే యప్రతిమానమై యున్నది.)

చ. కమలజముఖ్యసన్మునులు గాఢవివేకులుసైతమున్ మనః
కమలతలాభిగమ్యములు గావని చెప్పుదు రేనియంఘ్రిప
ద్మము? లటువంటినందసుకుమారునిపాదముఁద్రొక్కఁజూచెదన్
బ్రమద! మదీయసాహసముభంగి యెఱింగితె? చిత్ర మయ్యెడిన్!

(121 ప.)

(ఈపద్యము దుర్లభానురాగముచే, ఆశానిరాశలనడుమ నల్లాడుచున్న హృదయము యథాతథముగఁ జిత్రింపఁబడినది.)

## చతుర్థాశ్వాసము

సీ. నెలఁతవేనలిపింఛు నీలిదట్టివచీర
సుదతి లేనగవులు చొక్కుమందు
ముదితక్రొన్నెలవంకనుదురు కన్నుపుఁగత్తి
మెలఁతకన్దోయి తుమ్మెదలక్రోవి
*కలకంఠకంఠికీలంటు తాళపుఁగొంకి
పడఁతుకగోరు† బల్లెంపుఁదునుక
జలజాక్షిమణితముల్ శకునంపుఁబలుకులు
మగువనితంబంబు మఱుఁగుతావు

---

* "కలకంఠిజడయల్లికసరు" అని వ్రాతప్రతి. "కలకంఠి జడయల్లిక సుద" ‡ అని కవి వ్రాసియుండెనా యని తోఁచెడి. జడయల్లికతుద, తాళపుఁగొంకివలెనే వంకరగా (వంగినరీతి) నుండును. 'కీల్గంటు' కొంకివలె నుండదేమో!

† ఇచ్చట 'గోరు' అనుపదము సాదృశ్యమునకుఁ బొందుపడదు. 'ఆరు' అని కవి వ్రాసియుండును. లేఖకప్రమాదమున "యారు" "గోరు" అయినదేమో!

చేసికొని పాంథహృత్కుడ్యసీమ లగలఁ
ద్రవ్వి నిద్దంపుసన్మానధనము దిగిచెఁ
గిక్కు మనకుండ నేఁటికిఁ జిక్కువడక
సూనశరుఁ డను జగదేకచోర గురుఁడు. (89 ప. వ.)

(ఇందు లోకమోహనకరములగు కామినీమనోహరాంగ విలాసాదులు చోరపరికరములుగాఁ గల్పించి, కవి, తనకళానైపుణ్యమును వెల్లడించినాఁడు!)

సీ. తోరమై సారమై తొరఁగు చంద్రికలును
జలజలనై రాలు చంద్రికలును
వలిగాలి తెరలపై ప్రాలు చంద్రికలును
సడలి తుంపర చిందుచంద్రికలును
వఱలి మీఁగడ గట్టి వడియుచంద్రికలును
జాఱక తొట్టెడు చంద్రికలును
నురువులు గ్రమ్ముచుఁ బొరలు చంద్రికలును
జడికట్టి ప్రవహించు చంద్రికలును
దిశల వెల్లివిరిసి దివిముట్టి కడు నిట్టి
ద్రోచి జగము ముంచి తోలఁకియాడె
మాధురీధురీణమదనగోపాలలో
చనదయాసుధారసంబువోలె. (97 క.)

(ఈయాశ్వాసములో నీఘట్టమునఁ గల *చంద్రికా వికాసవిలాసములును, చకోరవినోదవిహారాదులును నత్యంత మనోహరములై, విచిత్రకల్పనావిలసితములై, యమృతరస తరంగితములై యపురూపములై, యచ్చున గుద్దినరీతిని మనో నయనములకు గోచరించునట్లు కవి ప్రదర్శించియున్నాఁడు. ఇవ్విషయము నీవిధముగాఁ బారము ముట్టున ట్లభివర్ణించిన కవికావ్యము వేఱొండు మృగ్యము.)

పంచమాశ్వాసము.

సీ. పసిఁడిపావలమీఁద నొసపరి మువ్వంక
బాగున దివ్యరూపంబు దనర,
డాపలికర్ణకుండల మొకించుక వ్రాలి
యంసదేశంబున నత్తమిల్లఁ,
దిర్యక్కృతంబులై తీగవెన్నెలమించు
తళుకుఁజూపులు కెలంకుల నటింప,
లాలితోదంచితభ్రూలతాయుగళి నే
ర్పడినవళిత్రయీఫాల మలర
రాధికాభుజనిహితదోర్దండుఁడై స
మంచితాంగుళిపల్లవ న్యాసములను
రంధ్రముఖముల సప్తస్వరములు గూర్చి
మురళి వాయించె నాజగన్మోహనుండు. (192 ప.)

---

* చతుర్థాశ్వాసము 95 వ పద్యనుమొదలుకొని 102 వ వచనముకడవఱకుఁ జూడుఁడు!

(అమృతోపమానమైన యిమ్మనోహర పద్యరాజమున నీరాధామాధవకావ్యసర్వస్వమును మూర్తీభవించి, మధుర మోహనమురళీగానానందము భువనంబులనుంబోలెఁ బాఠక లోకసర్వాంతః కరణములను తన్మయీభావనములుగఁ జేసివైచు చున్నది !)

సీ. బ్రహ్మాదిసురముని ప్రకరంబులకుఁ బర
బ్రహ్మస్వరూప మన్ భావశుద్ధి
ఆరూఢయోగక్రియా శుద్ధిబుద్ధుల
కానందరసపూర మనెడు తెలివి
సహచరగోపాలజనులకు నిజసుహృ
ద్వరుఁ డనువత్సలత్వంబుకలిమి
రాధికాప్రముఖనీరజలోచనలకును
ప్రాణవల్లభుఁ డనుప్రణయభంగి
గలుగఁజేయుచుఁ గారుణ్యకలితలీల
దృష్టి భక్తుల కమృతంపువృష్టి గురియ
నలరుశృంగారి నటిమోహనమురారిఁ
దగిలి వర్తించు ధన్యులతలఁపు తలఁపు. (268 ప.)

(పరమభాగవతోత్తముఁడైన యిక్కవిచూడామణి, తనకావ్యరచనోద్దేశసాఫల్యము నీపద్యరూపమునఁ బ్రదర్శించి, భక్తితత్త్వపరమావధిని లోకమునకుఁ బ్రబోధించి, ధన్యుఁడైనాఁడు.)

ఈదృశమనోహరపద్యరాజములే కాక,

"ఎడమపిరి; బొమ్మ నెట్టుట; సందులఁ దూఱుట; గోరుచుట్టుపై రోఁకటిపోటు; ఒక్క కన్ను కన్నుగాదు, ఒక్క కొడుకు కొడుకు గాఁడు;... ..."

ఇత్యాదిలోకోక్తులతోఁ గూడిన సమయోచితము లగు చక్కనిపద్యరత్నలును నిక్కోశమున విరాజిల్లుచున్నవి.

మఱియు, భక్తి, శృంగారరసనిధానం బగు నేతత్కావ్యములోని యుపక్రమోపసంహారాదులు రాధామాధవలీలామయములై గ్రంథనామమును సార్థకపఱచుచున్నవి.

మొత్తముమీఁదఁ గావ్యమంతయుఁ బ్రౌఢమై, ద్రాక్షాపాకలలితమై హృదయంగమమై యొప్పారుచున్నది.

మొన్న మొన్నటివఱకు లోకమున కజ్ఞాతములై పడియున్న రాధామాధవకవికావ్యములలో నొక్కటి యగు నేతాదృశరమణీయప్రబంధము కాలవశమున విలుప్తమై పోకుండ సముద్ధరించి, బ్రహ్మశ్రీ శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రిగారిచేతను, శ్రీపీఠికాపుర సంస్థానాస్థాన విద్వత్కవీశ్వరులును, శతావధానులు నగు బ్రహ్మశ్రీ ఓలేటి వేంకటరామశాస్త్రిగారిచేతను బరిష్కరింపించి, ముద్రింపించి యాంధ్రభాషాయోషామణికి వినూత్నరత్నాలంకారముగాఁ బ్రకాశింపఁజేసి, కాలగర్భమున డాఁగియున్న యిక్కవిచంద్రుని యశశ్చంద్రికలను శాశ్వతముగ దిగంతములయందు వెలయించుటయే కాక, యిట్టికవిశేఖరుని కవితాసామర్థ్యమును మెచ్చుకొని, తదర్హబిరుదమును బ్రసా

డించి మించిన శ్రీకృష్ణదేవమహారాయల రసజ్ఞశేఖరత్వము గూడ నేతద్గ్రంథమూలముగ లోకమున విశదపడుట కవకాశమును గలిగించిన దేశభాషాభిమానులును, కవితాప్రియులును, నుదారచరిత్రులును, సత్కార్యనిరతులును, విద్యావినయసౌశీల్యాదిసుగుణగణవిరాజితులును, కపిలేశ్వరసంస్థానప్రభువులును చిరంజీవులును నగు మహారాజరాజశ్రీ శ్రీరాజా బలుసు బుచ్చిసర్వారాయనృపవరేణ్యుల యీపరమోపకారమునకై యాంధ్రులెల్లరును శ్రీయుతు లగువారికిఁ గృతజ్ఞతాభినందనముల నందింపవలసియున్నది. సర్వేశ్వరుండగు పరమేశ్వరుని పరిపూర్ణానుగ్రహమున, శ్రీ ప్రభువువారింకను నిట్లే, దేశభాషాపోషకము లగు సత్కృతులను వెలయింపఁజేయుచు, దిగంతాక్రాంతయశస్వంతులై, యితోధికాయురారోగ్యైశ్వర్య సంపన్నులై వర్ధిల్లుదురు గావుత మని జగదీశ్వరునిఁ బ్రార్థించుచున్నాను.

పిఠాపురము,<br>3—1—1936.

ఇట్లు విబుధవిధేయుఁడు,<br>నడకుదుటి వీరరాజు.

శ్రీరస్తు.

# శ్రీరాధామాధవము.

## ప్రథమాశ్వాసము.

V. R. NARLA MEMORIAL LIBRARY
D. P. R.
Acc. No.

శ్రీలావణ్యరసాధిదేవతలు నాఁ జెన్నొందు రాధాదిగో
పాలస్త్రీలఁ బదాఱువేల వివిధప్రేమంబులం గూడి బృం
దాలీలావనకేళి సల్పుతఱి నేతత్త్వజ్ఞుఁ గందర్పగో
పాలస్వామి మదీయచిత్తవికచాబ్జస్థాయిఁ గావించెదన్.

చ. పసగల నీకుచద్వయము పోటిగఁ జేయ మదీయకుంభముల్
[1]మసలెడు నన్ను మాడ్కి మదమత్త[2]మధువ్రతఝంకృతిస్తుతుల్
పొసఁగఁగ డాసి మత్తకరిపోతము లభ్రనదీజలంబులం
బసిఁడిగలంతులం[3]దిడఁ గృపంగొని మెచ్చుసిరిం దలంచెదన్. 2

ఉ. కైకొని మేల్మిమై నగజఁ గౌఁగిటఁ జేర్చినఁ దత్కుచద్వయీ
కోకయుగంబునన్ దనరు కుంకుమరాగము మేన నెల్లెడన్
సోఁకి నవోదయార్కరుచిసొంపున నొప్పెడికల్పకంబులా
గై కనుపట్టు శంకరుఁ డనర్గళసంపద మాకు నీవుతన్. 3

---

1 పసలఁగ } అని మూలము.
2 సక్త }

3 గలంతులందు = గలంతులతో అందు=తో అనుటకు చూ. దశకుమారచరిత్ర, నన్నెచోడకుమారసంభవము. ౨ స్వాగతవృత్తము.

చ. పరిణయవేళయందు నిజభర్తృవిభూషణశేషఫూత్కృతి
స్ఫురణఁ దలంకి కన్మొగిచి చూడఁగ నోడి నమశ్శివాయయం
చరనుడి వాత సిగ్గువడి యాననకోమలమందహాసముం
దరవదనారవింద యగు తన్వి మహీధరకన్యఁ గొల్చెదన్. 4

చ. అమలశిరఃకిరీటనిచయంబులు శృంగములట్లు మీఱఁగాఁ
బ్రమదమనస్కుఁడై తెలివిభారతిఁ గౌఁగిటిలోననించి య
య్యమరనదీసమేతకనకాద్రియుఁ బోలె వెలుంగుచుండు బ్ర
హ్మ మహితకావ్యసంపదలు మాకొసఁగున్ గరుణాసమగ్రతన్. 5

సీ. చలనఖాంశువులఁ దంత్రులు జాజుచేసిన
పసిఁడితీఁగెలలీలఁ బ్రజ్వరిల్లఁ
గరవల్లికారత్నకంకణఝణఝణ
త్కారచాతురి తాళగతులు చూప
నొసపరి తలయూఁత నొరసి పైఁ జిల్కు మా
ధ్వీకసుధాబిందు లిం పొసర్ప
మృదునాదమూర్ఛనామీలితదృష్టిత్వ
మానందలహరి సొం పనువు దెల్ప

తే. చంద్రకాంత... ... ... ... ... ... ... ...
... ... ... ... ... ... ... ... ... ... ... ...
... ... ... ... ...పొగడంగఁ గిన్నెర మీటి పాడు
వాణి దయచేయు నాకు వాగ్వైభవములు. 6

చ॥ అలికులఁ.........గండయుగంబు.........
............................................
.........గ ముదంబున నుండుగజాననుండు నా
తలఁపునఁ జింతితార్థఫలదాయకుఁడై విహరించుఁగావుతన్. 7

క. శ్రీరామాయణచారి
త్రారామవసంతు సంతతాగమపదవీ
పారాయణు సాత్త్వికగుణ
నారాయణుఁ గొలుతు మనమున న్వాల్మీకిన్. 8

క. వేదాగమ బహుశాస్త్రక
ళాదులు నిర్మించి లోక మంతయు విజ్ఞా
నోదయ పదముగఁ జేసిన
వేద వ్యాసుని మహాకవిం దలఁతు మదిన్. 9

క. నుతియింతు వాగ్విశేష
స్థితి రాధామాధవంబు చెప్పినవిద్యా
చతురానను నీలాచల
పతిహితు జయదేవసుకవిపంచప్రదరున్. 10

సీ. వాణీవధూపాణి వీణాకలక్వాణ
కలితవచస్స్ఫూర్తిఁ గాళిదాసు
భారతీమంజుమంజీరఝులంఝుల
శబ్దవాఙ్మాధురీ సార్వభౌము

శారదాహాస్తకంజాతకీరాంగనా
గంభీరవాక్ప్రౌఢిఁ గవి మయూరు
భాషాబలా[1]కటి పరిమిళత్కలకల
కాంచీనినాదోక్తి గరిమ మాఘు
తే. నమృతధారాళవాచాల విమలవాక్య
గతుల నన్నయభట్టుఁ దిక్కనకవీంద్రు
సన్నుతింతు నశేషభాషావిశేష
కావ్యరచనాధురీణుల భవ్యమతుల. 11
క. నానావిధ [2]పటునటదీ
శానశిరస్సరిదభంగ సలిలోర్మిఘటా
నూనధ్వని మృదుమధురవ
చోనిధి శివదాసుఁ గొలుతు సుకవిశశాంకున్. 12
శా. సూనాస్త్రప్రమదామదస్ఫురితవక్షోజాతకాఠిన్యమున్
బూనంజాలువచోవిలాసముల నేర్పుల్ చూపి కర్ణాటక
క్ష్మానాథేంద్రుసభన్ గవిత్వవిజయోత్సాహంబుఁ గైకొన్నమా
శ్రీనాథుం గవిసార్వభౌముఁ గొలుతున్ సేవాంజలుల్ గీల్కొనన్.
ఉ. ప్రౌఢలసత్కవిత్వముల పొంకములకున్ మతిదూల నేదియుం
గూడదటంచు దుర్మతులు గొందఱు భావరసార్థరీతులన్
జాడ లొనర్ప లేక తమజాడలు గామినిఁ దప్పు లంచుఁ దా
రాడుచునుండ్రు మాఘు లవు నౌనని మెచ్చ మహాప్రబంధముల్.

1 భాషాబలోపరిపరిమళకలకలత్. మూలము. 2 నటనటీ- మూ.

చ. సరవి నొనర్చుసత్కవుల చక్కనికావ్యకలాపమర్మముల్
నిరుపమకోవిదుల్ దెలియ నేర్తురు గాని యెఱుంగఁజాలరొం
డొరులు చకోరకప్రకర ముజ్జ్వలపూర్ణసుధాంశుచంద్రికో
త్కరముచవానునట్టులుగఁ దక్కిన పక్షికులంబెఱుంగునే.

చ. సరసులు! చిత్తగింపుఁడని చాటను మామకవాణి సన్మనో
హరయగునేని వారిహృదయంబులకింపొనరింపకున్నె? యె
వ్వరుపిలువంగవచ్చి యళివర్గములాత్మలఁజొక్కదేనియల్
గురియుప్రసూనగుచ్ఛ[1]భరకుంచితమల్లి మతల్లికావనిన్. 16

వ. ఇట్లభీష్టదేవతాపదపంకజసంకీర్తనం బొనర్చి పురాణకవివ్రజ పాణులం గొనియాడి మఱియును నద్యతనసుకవికందర్పుల నేర్పు లేర్పరించి తదశేషప్రసాదలబ్ధమృదుమధురగంభీర వాచావిశేషభావరసగర్భితవివిధపదబంధబంధురంబుగా నొక్కప్రబంధంబు రచియింపం గోరి వితర్కించుచున్నసమయంబున. 17

సీ. మంజీరనీలాలిమాలికాసంశోభి
తాంఘ్రిపంకేజద్వయంబుతోడఁ
గౌస్తుభమాణిక్యగగనమణిప్రభా
కలితవక్షోగ్రభాగంబుతోడ

---

1 పర-మూ.

శంఖఫలోపేత సమధికదీర్ఘ భు
జాకల్పభూరుహ శాఖతోడ
నాసికామౌక్తిక నవసుధారసబిందు
భాసితాస్యేందుబింబంబుతోడ

తే. రత్నకాంచన పీతాంబరంబుతోడ
నంబురుహరాగమణికిరీటంబుతోడ
నగవుఁ గరుణయుఁ గలలోచనములతోడ
గంటి నామది నొక నీలకంధరంబు. 18

క. ఆనందకరము ముక్తిని
ధానం బభిరామ మతులితము దళుకొత్తెన్
శ్రీ నీలకంధరం బిదె
మానసమునఁ జిత్ర మనుచు మఱియుం జూడన్. 19

సీ. సహచరగోపాలసంఘంబు ముందట
మురళికాకలనాదములఁ గరంగఁ
జరమదేశంబున సురధేనుబృందంబు
లానందరసమున నఱ్ఱు లెత్తఁ
బార్శ్వదేశముల గోపస్త్రీలు కంకణ
రవముల మణిచామరములు వీవ
శంఖచక్రములు నైక్షవశరాసనపుష్ప
శరములు నాల్గుహస్తముల వెలుఁగ

గీ. కల్పకమునీడ రత్నాలసోగద్దెమీఁద
నంబుదచ్ఛాయ మువ్వన్నెకై నై ప్రసన్న
మదనగోపాలమూర్తి సమగ్రకరుణ
నంత రాధయుఁ దానుఁ బ్రత్యక్షమయ్యె. 20

వ. ఇట్లు డెందంబునకు వాక్కునకు నందరాని యమృతచిదానందరసస్వరూపనిష్కళంకజ్యోతిర్మండలం బగు పుండరీకాక్షుండు చక్షుర్గ్రాహ్యం బగుప్రసన్నరూపంబునం బ్రత్యక్షంబై నాపైఁ గటాక్షకమలదళయంత్రంబులఁ గృపారససుధాపూరంబు వెదచల్లి సజలజలధరధ్వానగంభీరమధురాలాపంబులఁ బ్రబోధించి సాధుశ్రోత్రపేయంబును స్వర్గాపవర్గసౌఖ్యసంధానకరణోపాయంబును మదీయలీలారూప కేళీవిహారణలక్షణ క్షమంబును సరసహృదయంగమంబును నగు రాధామాధవం బస్మన్మనోహరం బగుశృంగారకావ్యం బది మదంకితంబుగాఁ జెప్పుము. సుఖసంపదాస్పదం బైనమధురపదంబిచ్చెద నని వరం బొసంగి కవితాకల్పవల్లి యను ద్వాదశాక్షరకలితం బగుతనదివ్యమంత్రరాజం బుపదేశించిన సానందంబును సవిస్మయంబును సకంటకసర్వాంగంబును సబాష్పధారలోచనంబును సభక్తిమానసంబును సకౌతుకంబును ససంభ్రమంబునుం గా నాదివ్యభవ్యమూర్తికి నేటి కోళ్ళు సమర్పించి ఫాలతలంబునఁ గేలుదోయిఁగీలించుకొని జయజయేతిపురస్సరంబుగా నిట్లని స్తుతియించితి. 21

మ. విలసన్నీలపయోదమండలగళద్విద్యుల్లతారేఖయున్
బలె మాయాపటలంబు వెల్వడి భవద్భక్తాత్మదేశంబులన్
సులభస్ఫూర్తి నితాంతనిర్మలపరంజ్యోతిస్స్వరూపంబవై
నలినాక్షా! పొడచూపుచుండుదువు కృష్ణా! వల్లవీవల్లభా.

మ. స్థిరవిజ్ఞానవిశేషనిశ్చలితదృష్టిం దుష్టిఁ జూడంగ సా
గరకల్లోలఘటాపరంపరలలోఁ గన్పట్టునర్కాకృతిన్
బరమబ్రహ్మవిలోకనాత్ములకు శుంభద్దివ్యతేజస్స్థితిన్
శరణత్వంబును జూపుచుండుదువు కృష్ణా! వల్లవీవల్లభా. 23

శా. నీవే యజ్ఞములుం దదీయఫలముల్ నీవే కులాచారముల్
నీవే మంత్రము నీవె తజ్జపములున్నీవే మనోవాంఛయున్
నీవే మోక్షము నీవె చిద్విభవమున్నీవే వితర్కింప నా
నావర్ణాశ్రమధర్మమార్గులకుఁ గృష్ణా! వల్లవీవల్లభా. 24

వ. అని సంస్తుతించిన భక్తసులభుం డగునప్పరమపురుషుండును
భక్తిఁ గైకొని మన్మనఃకమలచంద్రశాలికం గేలిసలుపువాఁ
డయ్యెఁ దదాజ్ఞాప్రసాదంబున నేనును; 25

క. బోధించి యిష్టదైవము
రాధాసతిఁ గూడి సౌమ్యరమ్యాకృతి హృ
త్సౌధమునఁ దోఁచి కృష్ణుఁడు
రాధామాధవము చెప్పరా యని పలికెన్. 26

తే. ఇష్టదైవంబు పొడకట్టి హృదయవీథిఁ
దనకుఁ గృతిఁ జెప్పు మని ప్రసాదంబు సేసె
నింతకంటెను సౌభాగ్యమేమి చెప్ప
దైవకృప గల్గెనేని వింతలె శుభములు. 27

వ. అని సంతోషించి. 28

సీ. శ్రీవత్సలాంఛనశ్రీముఖాంబుజమున
శ్రీవత్సమునికులశేఖరుండు
ప్రభవించె నామహాభాగువంశాంబుధి
దివ్యరత్నంబులఁ దెలుఁగు మీఱఁ
బుట్టి రనేకులు పురుషార్థపరులైన
వారు వారలలోన వంశకర్త
వర్ణితసత్కీర్తివల్లభుఁ డొప్పారె
నతనికి శ్రీకృష్ణుఁ డవతరించె

ఆ. నతనియందుఁ గామనాద్యుండు జన్మించె
నతని కేను లచ్చమాంబ యందు
జననమైతి నెల్లసత్కవిచంద్రుండ
సరసహితచకోరసఖ్య మలర. 29

శా. రాధామాధవ మచ్యుతాంకితముగాఁ బ్రౌఢక్రియం జెప్పి త
న్మాధుర్యంబునఁ గృష్ణరాయవిభుఁ గర్ణాటేశు మెప్పించి నా
నాధాతృప్రతిమానసత్కవులలో నన్ భూషణశ్రేణితో
రాధామాధవనామ మందినజగత్ప్రఖ్యాతచారిత్రుఁడన్.30

ఆ. నన్నుఁ గన్నఫలము నాతల్లిదండ్రుల
వంశమునకు మిగుల వన్నె గలుగ
సకలపితృగణంబు శాశ్వతబ్రహ్మలో
కైకసుఖము లందుకొనట్లుగాను. 31

క. [1]నాయకరత్నము లక్ష్మీ
నాయకు హరినిష్టదాత నాకృతికిఁ బతిం
జేయుదు భూముల కగుభూ
నాయకులను బరులఁ గైకొనక పటుబుద్ధిన్. 32

వ. ఇట్లు కృతనిశ్చయుండనై. 33

మ. మకుటోద్యన్నవరాజకందళముతో మందస్మితోదారర
మ్యకపోలస్థలదర్పణద్వయముతో మాణిక్యవీణాస్వర
ప్రకటోన్మీలితలోలపక్ష్మములతోఁ బ్రత్యక్షమై భారతీ!
సకృపా! తోడగుమమ్మ యియ్యెడల నస్మత్కావ్యబాధాళికిన్.

వ. అని వాగ్దేవికిం బునఃప్రణామం బాచరించి. 35

క. శ్రీకాంతాజఘనమణి
వ్యాకీర్ణసువర్ణమేఖలాకర్షణకే
ళీకుశలకరాంబుజునకు
స్వీకృతరతిరాజరాజ్యచిహ్నకృతికిన్. 36

---

క. 1నాయకరత్నము లధి
నాయకు హరినిష్టదాత నాకృతికిఁ బతి
జేయ......మలకగు
నాయక.........పరులగై......మూలము.

క. అంకురితరతికళాహృ
త్పంకజగోపీకపోలపాళీకేళీ
కుంకుమరేఖారచనా
హంకారనిశాతకరరుహాంకూరునకున్. 37

క. త్రిజగన్మోహనమూర్తికి
వ్రజరాజకుమారికాప్రవర్ధితనవచి
త్తజపారిజాతలతికా
వ్రజమూలాలవాలహృదయునకున్. 38

క. ధ్యానారూఢమునీశ్వర
మానసవైకుంఠకేళిమందిరునకు వి
ద్యానిష్కళంకతేజ
శ్శ్రీనిధి కాభీరసుందరీదయితునకున్. 39

క. ముక్తివధూటీచూడా
సక్తసురద్రుప్రసూనసౌరభకలనా
యుక్తాంఘ్రియుగళునకు స
ద్భక్తమనోభీష్టదానధౌరేయునకున్. 40

క. మందరధరునకుఁ గరుణా
కందళితకటాక్షమాలికాజాలునకున్
సందీప్తశంఖచక్రా
స్పందితభుజునకు భుజంగపతిశయనునకున్. 41

క. వాగ్వల్లీకందమునకు
దిగ్వరచూడాకిరీటదేశమణిశ్రీ
రుగ్విమలచరణునకు స
మ్యగ్వంశీబ్రహ్మగానమధురిమనిధికిన్. 42

క. రాధావృత్తోత్తుంగప
యోధరరంభోరుకాండయుగసుఖనిద్రా
మాధుర్యనిధికి మన్మథ
బోధరహస్యాగమప్రబుద్ధాత్మునకున్. 43

క. రాధామాధవునకు ధా
రాధరనిభవిగ్రహునకు రాజద్గోప
స్త్రీధైర్యదళనశాలికి
గోధనలోలునకు మదనగోపాలునకున్. 44

వ. త్రైలోక్య విజయంబుగా నా యొనర్పం బూనిన రాధామాధవం బను శృంగారప్రబంధంబునకుం గథాక్రమం బెట్టి దనిన. 45

సీ. ఏరాజు జన్మించి యిందువంశాంభోధిఁ
గౌస్తుభరత్నంబుకరణి మెఱసె
నేరాజుతాత దేవేంద్రుండు సకలసు
రాసురార్చితచరణారవిందుఁ

డేరాజుతండ్రితం డ్రెల్లలోకములందు
విజయుఁ డై విలువిద్య వినుతి కెక్కె
నేరాజునకుఁ జుట్ట మిహపరసౌఖ్యప్ర
దాయకుఁ డైన నారాయణుండు
తే. నిలిపె నేరాజు కీర్తులు నిఖిలదిశల
నాపరీక్షిన్న రేంద్రుండు హస్తినగరిఁ
గొలువు గూర్చుండె నొకనాఁడు గురుజనంబు
హరికథామృతరసవీచికలందుఁ దేల్ప. 46

వ. అయ్యవసరంబున. 47

చ. అరుణజటాకలాపము లహర్పతితేజము మీఱ మింట ని
ర్జరవరసిద్ధసాధ్యమునిచారణకోటులు మ్రొక్కుచుండ శ్రీ
హరియపరావతారము మహర్షివరేణ్యుఁడు కర్మసింధుమం
దరధరమాత్మతత్త్వగుణధాముఁడువచ్చెశుకుండుచయ్యనన్.

క. కమలాప్తదర్శనంబునఁ
గమలంబును బోలె మోముగడుఁ జెలువారెన్
శమదమభూషితశుకసం
యమిచంద్రాలోకనమున నవనీశునకున్. 49

ఉ. భూవరుఁ డమ్మహర్షికులపుంగవు సాత్యవతేయపుత్రు వి
ద్యావిమలాత్ము వైష్ణవకథామణికాంచనవేదిఁ గ్రూరపా
పావళికాననానలు మహాత్మునెదుర్కొని తోడి తెచ్చి పూ
జావిధులాచరించి వరుస న్మణిపీఠము వెట్టె భక్తితోన్. 50

క. మునిలోకమౌళి యుచితా
సనమునఁ గూర్చుండి వినయసన్నమ్రకిరీ
టిని నభిమన్యుతనూజుని
ననఘునిఁ గూర్చుండ నప్పుడనుమతి సేసెన్. 51

వ. అమ్మహామునియానతి నా మానవపతియు నిజసింహాసనాసీనుం డై యుండె నప్పు డాశుకయోగీంద్రునిచేత సభామండపంబు భానుమండలంబుచేత నభోమండలంబునుం బోలెఁ బ్రసన్నం బై ప్రదీపాంకురంబుచేత నంతర్భవనంబునుం బోలెఁ దమోవరణవిరహితం బై సందర్శనీయం బయ్యె నయ్యవసరంబునఁ బరీక్షిన్నరేంద్రుండు కరంబులు మొగిడ్చి పరమభాగవతశ్రేష్ఠుం డై నయమ్మునిగరిష్ఠుం జూచి యిట్లనియె.

మ. ఫలియించెన్ మునినాథ! పూర్వజననప్రారబ్ధపుణ్యావళుల్
వెలిఁగెన్ మామకవంశరత్న మఖిలోర్వీపాలలోకంబులో
పల ధన్యాత్ముఁడ నైతి బోధకలికాప్రవ్యక్తికి వర్ధిల్లె మీ
రలవైకుం[1]ఠునిఁబోలె వచ్చుటను దివ్యజ్ఞానచంద్రోదయా!

సీ. సమధికబ్రహ్మవిజ్ఞానసంపద నీకు
నఱచేతిమాణిక్యమనఘచరిత!
కమనీయలోకైకకైవల్యసిద్ధి స
త్కులవర్య! నీకు ముంగొంగుఁ బసిఁడి

---

1. వైనికయును- / వ్యాసుండును- } మా

యుపనిషదర్థబోధోత్పత్తికళ నీకు
ధన్యాత్మ ! ముంజేతిదర్పణంబు
కాలత్రయజ్ఞానకలనావిశేషంబు
బయటికెత్తిన దివ్య ప్రాజ్ఞ ! నీకు

తే. వ్యాసనారదపుండరీకాంబరీష
ముఖ్యహరిభక్తవరులలో మొదటిపేరు
నీదె నీవంటిసద్గుణనిధియుఁ గలఁడె
శుద్ధసాత్త్వికగుణసాంద్ర శుకమునీంద్ర. 54

వ. అని కొనియాడి సుప్రసన్నునిం జేసి శ్రీకృష్ణప్రసంగంబు దిగిచి
మహాత్మ ! యవధరింపు మని వెండియు నిట్లనియె. 55

తే. సత్యభామయు భద్రయు జాంబవతియు
రుక్మిణియు నాదియగువరారోహవతుల
లలితయౌవనలీలావిలాసవతుల
బెరయుఁ బదియాఱువేల గోపికల [1]నతఁడు. 56

క. వీరలకంటెను మిక్కిలి
యారాధాదేవియందు నబ్జాక్షునకున్
గూరిమి నిలిచినచందం
బేరీతియొ రాధహృదయమెట్లో హరిపై. 57

---

1 నట్లు—మూ.

వ. తజ్జననప్రకారంబును నాజగదేకసుందరిని ముకుందుండు వరించిన తెఱంగును దదన్యోన్యానురక్తిలక్షణంబును మొదలైన తత్తద్విశేషంబు లెఱింగింపవే యని పలికినఁ గర్ణభూషణంబులును గైవల్యప్రాప్తికారణంబులును నగునప్పలుకులకు నుల్లంబున సంతసిల్లి మునివల్లభుండు మదనగోపాలవల్లభు దివ్యలీలలం దలంచి పులకించి పులకించి హర్షాశ్రుజలలవంబులు తెప్పలతుదల నప్పళించుచు నొక్కింతతడవు పరమానందలహరి నోలలాడి శిరఃకంపంబు సేయుచు నతనిం జూచి యిట్లనియె. 58

క. [1]జ్ఞానశమితాఘముని సం
తానసుగోచరము విష్ణుకేతత్త్వకథాసం
ధానాకృతిత్వ పుణ్యాని
ధానము నీ తెలివి మిగుల కే ధన్యత కెక్కెన్. 59

వ. అపూర్వకథాసంయోగవి[2]భవంబుఁ గలిగెఁ దత్క్రమంబు నవిస్తరంబుగాఁ జెప్పెద సావధానమతివై యాకర్ణింపుము.

---

క. 1జ్ఞాన నమిత ఘనపచసం
తాననగోచరము విష్ణు॰తత్వకథాసం
ధానాకృతి పుణ్యాని
ధానము నీ తెలివి మిగుల ॰ ధన్యత కెక్కెన్-మూ.

2. భాగ- మూ.

మ. సిరికిం దండ్రి మురారిమామ జలదశ్రేణీప్రపాభూమి భూ
ధరసంఘంబులప్రాపు కల్పతరుజాతస్థాన మార్యావధూ
వరు వంటి ల్లమృతంబుకందువ సరిద్వాంఛాఫలావాస మం
బరలక్ష్మీమణిదర్పణంబు కలశీపాథోధి యొప్పుం గడున్.

ఉ. ఆకలశాంబురాశి గగనాంగణచుంబితతుంగభంగమా
లాకణపంక్తి దూలి మరలంబడు టెంతయుఁజూడనొప్పు ల
క్ష్మీకమలాయతాక్షులకుమింటి సమర్పణ సేయుదేవభా
మాకరపద్మకల్పకుసుమప్రకరం బన రాత్రివేళలన్. 62

క. నెలపొడుపున జలనిధితరఁ
గలపెంపున నాగకన్యకలకును వేల్పుం
బొలఁతులకు గగనవీథిం
గలుగుం దమతమవిశేషకథ లెఱిఁగింపన్. 63

వ. వెన్నునకుం బాన్పై యున్నపన్నగేంద్రుని సము
న్నమద్విపులఫణామండలంబులుం బోలె మరుత్ప్రయుక్తంబు
లై తెరలెత్తి వియత్తలంబున నత్తమిల్లు నుల్లోలకల్లోల
పరంపరాసందోహంబులక్రమ్మును, విలంబమానకాదంబినీ
జాలంబు ఘుళఘుళాయమానంబు గాఁ గ్రోలుపయఃపూరం
బున దొరలక మరలి తెరలి జల్లనం జెల్లాచెదరై క్రేళ్లుఱికి
పాఱుజలచరబృందంబులసందడియును, నట్టనడుమ నిట్ట ద్రో
చిన తేటనీటిలో నంతర్మగ్నవిద్రుమద్రుమలతావితానంబు

లుం బోలెఁ గానవచ్చునంబరకేళీసంచరద్విమానదివ్యమాని
నీజనకూటంబులవ్యాపకత్వంబు నంతర్ద్వీపలీలావిహారసుఖ
పరాయణు లగు లక్ష్మీనారాయణులం బూజింప సమకట్టి
కట్టాయితం బై సురతరుకుసుమకోరకనికరంబులు కేలు
దోయిం గీలించి వచ్చుక్రీడాప్సరస్త్రీనికదంబంబునుం బోలెఁ
గిసలయపుటంబులలోన ముక్తాఫలంబులు నించి [1]మరు
త్తరలితంబు లై పొల్చు లేమెఱుంగుఁబగడంపుఁదీఁగెల
బాగును వియద్గంగాతరంగిణీసలిలపానకేళీసమయంబునదాన
ధారాళం బగునింద్రదంతావళంబు దిగిచి వైవఁ జెదరిపడు
వికచపుండరీకషండంబులుం బోలె నాడకాడకుఁ గరాళబడ
బానలశిఖాముఖంబుల నుడుకెత్తి పయఃపూరంబులు పొం
గిన క్రొన్నురువుందండంబులు వాతూలసముద్ధూతంబు లై
యుడువీథికిం దూలిపడునోడికంబును బహుముఖంబుల నా
నావాహినీనివహంబులు బహులతరళలహరికావర్తడిండీర
ఖండమండితప్రవాహంబులతో మహారయంబున నొక్కు
మ్మడిఁ బ్రతిఘటితతరంగత్తరంగసంఘంబులు దిరుగుడువడఁ
బాయంగొని ప్రవేశించు మహాసంభ్రమవిజృంభణంబునుం
గలిగి దుర్వారగర్వారంభభీకరదర్వీకర కరి మకర [2]డుం
డుభ ఘులీ కుళీర మత్స్య కచ్ఛప ముఖానేకవాశ్చరఘోర
పరిభ్రమణ ధావన సముల్లంఘన సంకులాభీలకోలాహల

---

1 మరుత్తారళితంబు లై—మూలము. 2 డిండీరధు

ద్విగుణితవిజృంభమాణగంభీరఘుమఘుమధ్వాన బధిరీకృతది
గంతరాళదంతావళకర్ణగోళం బై యొప్పు నప్పయోనిధాన
మధ్యంబునందు. 64

శా. ఖ్యాతం బై పదివేలయోజనములన్ గన్పట్టి బ్రహ్మామర
వ్రాతారాధిత మై శుభాభ్యుదయ మై రాజత్కళావంత మై
జ్యోతిర్లీల సహస్రకోటిశశిసూర్యాద్రిం బ్రకాశించుచుగ్
శ్వేతద్వీపము చెప్ప నొప్పెసఁగు లక్ష్మీకేశవావాస మై.

సీ. సప్తపాతాళవిష్కంభఁబు మోచిన,
పాథోనిధానంబు పరిఖ గాఁగఁ
గనకమాణిక్య సంఘటితంబు లై మీఱు,
కోటలు నేడును గోమరు మిగుల
సమధికమణికుంభసౌధగోపురరాజి,
యుడుమండలంబు నుల్లిఖింప
మరకత స్తంభసంభారంబు లై పది
యాఱువాకిళ్ళు సొంపారుచుండఁ

తే. జంద్రకాంతశిలాచంద్రశాలికలును
మహితమణికుట్టిమస్థలీ మండపములుఁ
గలిగి త్రైలోక్యమోహనాకార మై య
కుంఠలీలల నొప్పు వైకుంఠపురము. 66

క. అమృతాంబురాశి వీచీ
విమలపయోబిందువితతి వెలయ నిలుచు నం
దముగా నప్పురికోటన్
గమనీయాబద్ధమౌక్తికప్రకరముగన్. 67

క. చక్రి మొగసాల నంబర
చక్రంబునఁ బ్రజ్వరిలుచు సమ్యగ్జ్యోతి
శ్చక్రప్రకటీకృతది
క్చక్రం బై యొప్పుచుండుఁ జక్రం బెపుడున్. 68

చ. అవిరళదివ్యతేజముగ నాఁడఁగ నేటికి నప్పురంబు పై
రవిశశిమండలంబులు నిరంతరముం జరుచుండుఁ దత్ప్రభా
[1]ప్రవిహతదీప్తి మాఁగునవి వావిరి నద్దపుబిళ్ళలట్లయై
దివమున, రేపు మాపు నరదేవశిఖామణి చూడఁజిత్రమై.

సీ. బలభేదిపురములోపల నొక్కటియ యుండుఁ
గలవు లక్షలసంఖ్య కామగవులు
విబుధలోకాధిపు వీట నైదే యుండుఁ
గల వనేకంబులు కల్పతరులు
పురుహూతపట్టణంబున నొక్కటియ యుండుఁ
గల వెన్నియైనను దలఁపుటాలు
హరిప్రోల నొకకుండియమృత మింతియ యుండుఁ
గలవు సుధాకుండికాశతంబు

1 వవి—మూ.

తే. లెన్నఁ ద్రిదివంబులో నొక టింతె కాని
కలవు వెలియేనుఁగులు వేలకొలఁది నిందు
వజ్రి యొక్కఁడె కాని యావజ్రికంబుఁ
గలరు విభవాఢ్యులైన కింకరులు నిందు. 70

తే. మోక్షలక్ష్మీమనోహరమూర్తు లచటి
వార లెల్లను వినుపాండవకులచంద్ర!
కనకకలధౌతమణిమయాంగంబు లచటి
కీటపక్షిసరీసృపక్రిమికులములు. 71

తే. లక్షకోటులు బ్రహ్మకల్పములు చనినఁ
దలఁక రచ్చోటిసద్భక్తదాసజనులు
సరవి వేవేలు దివ్యవర్షములు చన్న
గడియ తడవును జెల్ల దక్కడిజనులకు. 72

క. కోరుదురు హృదయముల జం
భారిముఖామరులు వేడ్క నచ్చో సుఖసం
చారక్రిమికులమునఁ బెం
పారఁగ జన్మింపఁ బడయుదమని నిరతంబున్. 73

సీ. ప్రతిభ మెఱుంగని బాలకులును బోలె
వర్తించు బ్రహ్మర్షివరగణంబు
మెఱుఁగుడుఁ[1] బ్రువు వోలె మిన్కుమిన్కు మటంచుఁ
గీడ్పడి తిరుగాడుఁ గృష్ణవర్త్మ

---

1 ప్రువు—పురువు—రూ.

పేదవాఁడును బోలెఁ గెంపేమియును లేక
చరియించు సురలోకచక్రవర్తి
కాంతి లేక దినేశుకరమాలికలు వోలె
విహరింతు రప్సరోవితతు లెపుడు
తే. నచ్యుతునిఁ గొల్వఁ గాఁ బోయి యచటితత్త్వ
మతులలో నుజ్జ్వలప్రభాన్వితులఁ గాన
శాశ్వతైశ్వర్యనిధులలో సమదయావ
వతులలోఁ దమ తేజముల్ కుతిలపడిన. 74
క. హరిదాసులకును దక్కం
బరువడి గోచరము గాను బ్రహ్మనులక
స్ఫురవరము తేజ మననే
వరుస న్వర్ణింపవచ్చు వసుధాధీశా. 75
శా. లీలాకిన్నరు లప్పుడిన్ నికట మల్లీకుంజమధ్యంబులన్
గేళీశైలదరీగృహాంగణములన్ గృష్ణప్రబంధావళుల్
వేళాజాతు లెటింగి వెన్నెలఁ దగన్ వీణాశ్రు[1]తుల్ సాగఁగా
నాలాపంబులు చేసి పాడ హరితల్పాహీంద్రమూఁచున్ దలల్.
సీ. తటరుహసంతానతరుఫలరసఝరీ
పూర్ణసరోవరాంబువులఁ దోఁగి
మధురసాలోలాళిమాలికాభవ్యవా
సంతీలతానికుంజములఁ దూలి

2 శ్రుతుల్ జారఁగా—మూ.

జలరాశివీచికాంత చలచలన్నాగవ
ధూదంతపఙ్క్తిసంధులను జాఱి
కమనీయకర్పూరకదళికాకాంతార
వీథీతలంబులవిశ్రమించి

తే. మెల్ల మెల్లన పసిఁడికీల్మేడ లెక్కి
వలపు చిలుకుచు రతికేళికలసి యున్న
దంపతులకుఁ బునస్సురతప్రసక్తి
గలుగఁ బొలుపారుఁ జల్లనిగాడ్పు లందు. 77

వ. ఇవ్విధంబున నొప్పునవ్వైకుంఠపుటభేదనంబున కధినాయకుం
డగునాదినారాయణదేవుండు సముద్దండమణిదండమండిత
బాహాదండచండప్రచండప్రముఖప్రతీహారనాయక సహస్ర
దుర్వారనయనవిన్యాసనిగుద్ధమహేంద్రముఖ్యదిక్పాలక గ
రుడగంధర్వసిద్ధవిద్యాధరకిన్నరకింపురుషలోక సంకులద్వార
దేశంబును,గర్పూరహరిచందనాగురుగుగ్గులుమహిషాక్షిశక
లక్షోదపాఙ్క్రప్రకల్పితధూపవాసనావాసితాభ్యంతరాళంబును,
మరకతమహేంద్రనీలముక్తాఫలకురువింద వజ్రవైడూర్యపు
ష్యరాగాద్యశేషమాణిక్య పుంజమంజరీపుంజకలితలలితపారి
జాతప్రసవవందనమాలికా గంధ విహారమాణపుష్పంధయవి
తానవిచిత్రవితానరమ్యంబును,వివిధరూపపాంచాలికాశ్రేణీ
జలయంత్రధారా మార్గవలభీ స్తంభవిటంకకపోతవాతాయన

పరంపరానూనవస్తువిస్తారమనోహారకనకమాణిక్యకేళీసౌధసమావృతంబును, గల్పపాదపలతాకుంజక్రోడవిరచితపుష్పశయ్యాసూచితమీనకేతనక్రీడాగారవిభ్రమలీలారామవాటికాప్రాంతంబును, గనకచిత్రితమత్స్యకచ్ఛపక్రోడాదివైష్ణవదివ్యలీలావతారరూపవిభ్రాజితనిర్మలస్ఫటికకుడ్యభాగంబును, నారాయణమంత్రకథార్థతత్త్వచింతారహస్యవ్యాఖ్యానచతురవజ్రపంజగస్థశుకశారికానికరప్రబోధితమునిసహస్రగోష్ఠీమహితముక్తిమండపశతంబును, మదాలసవిలాసినీకరకమలలీలాముహుర్ముహురాందోళనసమావేల్లద్రుచిరధవళచామరచామీకరమణివలయఘులఘులాత్కారమనోహారంబును, నగణ్యపుణ్యాకరంబును, నగుదివ్యభవనంబున సనకసనందనసనత్కుమారవామదేవాదిపరమయోగీంద్రబృందంబును, బ్రహ్లాదనారదపరాశరపుండరీకవ్యాసాంబరీషశుకశౌనకప్రముఖనిఖిలపరమభాగవతవర్గంబును, విష్వక్సేనవైనతేయాదులును, బుణ్యశీలసుశీలాదికింకరనికరంబులును, విధాత్రాదిదేవతలు నుచితప్రకారంబునఁ గొలువ లీలావిలాసంబున నొకనాఁడు.

సీ. బొడ్డుఁదామరలోనఁ బొదలుచు నలిఁ బోలె
    నలువ శ్రుతిధ్వనుల్ గులుకు చుండఁ
బెన్నురంబున మించు పెద్దమానికముఁ
    బెనఁగొన్న ముత్యాల పేరు మెఱయ

నయన[1]సరత్కృపాకమయవీచు లన వజ్ర
కుండలద్యుతులు చెక్కుల నటింప
శార్ఙ్గగదాశంఖచక్రాయుధంబులు
మూర్తిమంతంబులై ప్రోల వెలుఁగ
తే. నడుగుఁ దమ్ములు భూదేవితొడల నిలిపి
లక్ష్మికుచముల మకరికాలాపలతలు
దగ లిఖించుచు వేయువిధముల నొప్ప
పాపపాన్పున సుఖలీలఁ బవ్వళించి. 79

సీ. ఒకమాటు సకలలోకోపద్రవక్రియా
కరదైత్యవధకాలగతులు దలఁచు
నొకమాటు సాధుజీవకదంబపరిరక్ష
ణోపాయనిపుణతలుగ్గడించు
నొకమాటు మహనీయయోగీంద్రతత్త్వని
శ్చయతపశ్శక్తికిసంతసించు
నొకమాటు చిత్పద్మ మకరందరసపరం
పరలఁ జేతోమధుపాయిఁ దనుపు
తే. నాత్మమాయాప్రకల్పితమగుప్రపంచ
మంతయును నొక్కమాటు సమాకలించుఁ
ద్రిగుణమయుఁడు ప్రకీర్తితదివ్యతేజుఁ
డతులితానందకందళితాత్ముఁ డగుచు. 80

---

1 సరత్కృపారస—మూ.

క. నారదవీణానాద సు
ధారసమున సంతసిలుచుఁ ద్రైలోక్యకళా
పారాయణుఁ డగునా శ్రీ
నారాయణుఁ డున్న వేళ ననిచిన కూర్మిన్. 81

సీ. జడలలోఁ జదలేటి చల్లగాడుపు లాని
మెలమి భూషణఫణు లెదఁ గొనంగ
నవచకోరములకు నవతంసమండన
విధురేఖ వెన్నెల విందు వెట్ట
సాంబాలు మేఁ గొన్న సతిచూపు మాటికిఁ
బెనఁచి ధైర్యస్థితుల్ బెల్లగింపఁ
బులితోలు జిలుఁగుదువ్వలువ సోఁకునఁ బాణి
జలజసారంగంబుఁ జలదరింపఁ

తే. గంఠకాళిమమును దేహకాంతి దిశల
నీలమౌక్తికమాలికాలీల నిగుడ
నంది తాండవగతులు మిన్నంది హృదయ
పద్మ మలరింపఁ బ్రమథులు బలసి కొలువ. 82

తే. వచ్చె శంభుండు పార్వతీవల్లభుండు
దైవదుందుభి జయజయధ్వనులు చెలఁగ
మైత్రి నచ్చోటి కప్పుడా మాధవుండు
కాంచి వికసించి మెదు రేగి కౌఁగిలించె. 83

వ. ఇట్లు సంభావించి యంభోరుహాక్షుండు విరూపాక్షు కేలు కే
లం గీలించి నర్మగర్భాలాపంబులం బ్రస్తర లాడుచుం దో
డ్కొని వచ్చి తమ కిద్దఱకు భేదంబు లే దని తెలుపుచు
నతండునుం దాను నొక్క దివ్యమణిసింహాసంబున నధివసిం
చె నాసమయంబున జగన్నాటకసూత్రధారులును లీలావి
భూతిమూర్తులును జిత్రమాయాసంచారులును నిరంతరధ్యే
యస్వరూపులును బరమపురుషులు నగునాహరిహరులం
జూచి విష్వక్సేననారదాదులు పరమానందంబునుం బొంది
బద్ధాంజలు లై యుండి రంత నయ్యుమావల్లభుండు రమా
వల్లభున కి ట్లనియె. 84

క. త్రిభువనపాలన కేళీ
విభవంబున హృదయ మలరఁ విహరింపుదువే
యభయప్రదానమహిమన్
సభయులరక్షింతువే ప్రసన్నతఁ గృష్ణా! 85

క. ప్రాపై మాయాలీలా
రూపంబులు దాల్చి సురవిరోధుల యేపుల్
మాపి జగంబులఁ గాచుట
లోపద్మదళాక్ష! నీకు నుత్సవకలనల్. 86

క. జగములు వెలి నిడి యొకమఱి
జగములు లో నించి సర్వజగదీశుఁడ వై

జగములు నిలుపుట కాచుట
తెగఁ జూచుట నీకుఁ గ్రీడకే దితిజధ్వంసీ. 87

వ. అని పలికి సమక్షంబున నున్నలక్ష్మిం జూపి నీవు లోకాభిరామం బగు శ్రీరామావతారంబు నూనిననాఁ డీరాకేందువదన నాకు రామచంద్రునిం జూడవలయుఁ జక్కనివాఁడట, యిటకుఁ దెమ్మని నన్నుం బ్రార్థించిన నొక్కబ్రాహ్మణవేషంబున శంభుభట్టారకనామధేయుండ నై నిన్నుం గొనివచ్చినం జూచి మోహించి పట్టుకొనిన నేకపత్నీవ్రతవిఘ్నభయంబున సమయంబు గామిఁ దలంచి యెట్టకేలకుఁ బట్టువడక వచ్చుటం జేసి యింతకాలంబు నిష్ఫలోద్యోగంబున లతాంతశరశరాసారమథిత యయ్యు గంభీరనాయిక గావున నొక్కభంగిఁ దాలిమిఁ గీలించి యుండి నేఁడు నీవు దుష్టజననిగ్రహంబును శిష్టజనానుగ్రహంబు నొనర్పఁ గోటికందర్పలీలారూపవిభ్రమంబునఁ గృష్ణావతారంబున విహరింప నుద్యోగించుట యెఱింగి యీవ్రీడావతి నీతోడం గూడి కామోపభోగంబు లనుభవించుటకు భూతలంబున నవతరింపం గోరి నీకుం జెప్ప సిగ్గు వడి నన్నుం దలంచిన నే తదర్థంబు వచ్చితిం గావున నంగీకరింపుము వింతచెలువు కాంతలకుం బ్రియంబు కాదె యని పల్కి హరి నొడంబఱచి పీడ్కొని పయోధికన్యకకుం గార్యంబు సఫలం బయ్యె నని యల్లనఁ జెప్పి శివుండు తారాద్రికిం జనియె నప్పుడు.

క. దరహాసరుచులు నిగుడఁగ
సిరిఁ గౌఁగిటఁ జేర్చి ప్రేమ చిలుకుచు శృంగా
రరసాంభోనిధి కృష్ణుఁడు
సరసమధురఫణితిఁ బలికెఁ జాతురి మెఱయన్. 89

క. చంద్రికఁ బాయఁగఁ గలఁడే
చంద్రుం డెందైన నట్ల సంపూర్ణకళా
సాంద్రానురాగహృదయవు
చంద్రముఖీ! నిన్నుఁ బాసి చనుదునె నేనున్. 90

క. నీకోరికయును శంభుని
రాకయు నెఱుఁగుదును మున్నె రజనికరకళా
లోకన! జనియింపుము భూ
లోకంబున వల్లవీవిలోలేక్షణవై. 91

వ. మదనగోపాలవేషంబున ననేకవిధంబు లగుక్రీడలఁ బ్రవర్తిం
పవలయు నని తనయుద్యోగం బెఱింగించి సంతసింపం జేసి
యింద్రాదిదేవతలం బిలిచి మీరు మీయింతులును మత్సే
వార్థంబు వల్లవీవల్లవరూపంబులం బ్రభవింపుఁడు. శేషుండు
బలభద్రనామంబున మదగ్రజుండై యుదయించు నని యా
జ్ఞాప్రసాదం బొసంగి యంతర్ధానంబు సేసెఁ దత్పుణ్యసమ
యప్రారంభంబున. 92

సీ. కపటదానవకోటి కాలంబు దరి ద్రొక్క
దుష్టమార్గులకు దుందుడుకు పుట్టె
సంయములకుఁ దపస్సంపద గొనసాఁగె
సాధులమది సంతసంబు వొడమె
సుప్రసాదశ్రీలఁ జూపట్టె దిక్కులు
జగతి నెల్లెడల నుత్సవము లొదవె
పుష్పఫలాభిసంపూర్తి వృక్షము లేచె
సదమలసలిలలై నదులు దనరె
తే. నఖిలలోకైకనాయకుఁ డాదిపురుషుఁ
డచ్యుతుఁడు లోకసంరక్షణార్థలీల
నవని నుదయింప సమ్ముఖుఁడగుటఁ జేసి
యరయ నాతఁడు సర్వాత్ముఁ డౌను గాదె. 93

తే. శ్రీమహాలక్ష్మియును దాను శేషఫణియు
విబుధులును గోరుచుండి రుర్వీతలమున
మదనగోపాలమూర్తి నా మాధవుండు
లీల నవతారమును బొందువేళ మదిని. 94

వ. అంతఁ గొంతకాలంబునకు. 95

క. ఆనెలవున నల్లంత
ర్ధానంబును బొంది హరి ముదంబున లోకం
బానందకందముగ ధర
ణీనాయక! దేవకీవనిత కుదయించెన్. 96

తే. హరికి నగ్రజుఁడై శేషుఁడటకు మున్న
రాముఁ డనుపేర లోకాభిరామమూర్తి
సంభవం బొందె రోహిణీసాధ్వియందు
నుల్లమునఁ జాల వసుదేవుఁ డుల్లసిల్లె. 97

క. అం దంద మలయమారుత
కందళములు పొలయఁ బ్రాణిగణము పొదలె నా
నందరసామృతలహరీ
స్యందంబున రామకృష్ణసంభవవేళన్. 98

వ. ఇట్లవతరించిన యప్పరమపురుషుం డగుకృష్ణునిరూపంబునందు నిజాంశభేదంబులఁ జరణనఖరరాజులై తారకానికరంబును, పదతలంబులఁ జక్రచాపకులిశధ్వజాతపత్రరేఖలై నిధానాదిదేవతలును, సమున్నతకటీరమండలంబై యాధారశక్తియును, విశాలవక్షస్స్థలంబై ధరణీమండలంబును, చతుర్బాహుదండంబులై ధర్మార్థకామమోక్షంబులును, ముఖమండలంబై త్రైలోక్యసామ్రాజ్యవిభవంబును, విలోచనంబులై చంద్రసూర్యులును, కటాక్షమాలికలై [1]కరుణాశాంతిరసాధిదైవతంబులును నధరంబై [2]సుధాసవంబును, దంతపంక్తియై కళలును, దరహాసంబై చంద్రికలును, జిహ్వయై భారతియును, మృదుమధురసత్యవచనంబులై మలయపవనంబులును, శ్రవణరూపంబులై రత్నాకరంబులు

---

1 కరుణా—మూ. 2 సుధాభవంబు.

ను, ఫాలఫలకం బై దిక్పటలంబును, కేశమంజరి యై యామవతియును, దేహచ్ఛాయయై కాదంబినియును, లావణ్యపరిణతియై కుసుమబాణుండును, యౌవనవిలాసం బై మోహనవిద్యయును, భజింప నతండు కపటనాటకసూత్రధారుండు గావున మాయామానుషరూపంబున కనురూపంబుగాఁ దల్లిదండ్రు లగుదేవకీవసుదేవులయనుమతి నందయశోదలకుం గూర్మినందనుం డనంబరగి బలభద్రసమేతుం డై గోపాలకుం డై జన్మించి సురలును సహచరు లై వర్తింప వ్రేపల్లెయం దమందక్రీడల విహరింపుచుండె. 99

క. తల్లికి ముద్దులు చూపును
వల్లవకులకామినులకు వలపులు చూపున్
గొల్లలకుఁ గూర్మి చూపును
వల్లవుఁడై బాహ్యనటనవైఖరి మెఱయన్. 100

సీ. ఉఱవడిఁ బ్రాణవాయువులతోఁ గూడఁగఁ
బట్టి పూతన చన్నుఁబాలు ద్రావె
సుడిగాలిరక్కసుకసాం పణఁగించె మ
ద్దులఁ గూల్చె వృషభదైత్యునిఁ దెరల్చె
బకవత్సదానవభంజనం బొనరించె
కాలవానకు నెత్తె వ్రేల నగము
ధేనుకాసురుని మర్దించె నశ్వదనుజు
వధియించె దావపావకము మ్రింగె

తే. నుగ్రకాళియఫణమండలాగ్రరంగ
భూమిఁ దాండవం బాడె నపూర్వమహిమ
మఱియుఁ దక్కిన దుష్కృతమతుల నెల్ల
నుక్కడంగించె శౌరి బాల్యోత్సవమున. 101

వ. ఇవ్విధంబునఁ జిత్రవిహారంబుల శైశవక్రీడ లొనరింపుచు సితపక్షనక్షత్రవల్లభుండునుం బోలె నిరుపమకాంతికలాపంబులం బ్రతిదినప్రవర్ధమానమనోహరావయవుండై సర్వజగన్మోహనంబును సర్వలోకలోచనాహ్లాదకరంబును నగు నవయౌవనారంభంబు రతిరాజు విజయలీలాసంరంభంబునుం బోలె విజృంభణంబుఁ జూప నయ్యంభోరుహాక్షుండు సర్వలక్షణసంపన్నుండై విభ్రమాతిశయంబున నిబ్బరపుగబ్బిజవ్వనంబున నుల్లసిల్లుగొల్లపూఁబోండ్ల యుల్లంబులఁ గామకళాశంక యంకురింపం జేయుచుఁ గన్నులపండువై యుండి.

సీ. ఇంద్రనీలములతో నెనయు దేహచ్ఛాయ
సరసఘనస్ఫూర్తిఁ బరిహసింప
రాకేందుమండలి జోక మీఱెడుప్రస
న్నాననం బంభోరుహంబు నొరయఁ
జంద్రికసరివచ్చు సరసమందస్మిత
కళ మౌక్తికాంశులఁ గ్రచ్చఱింపఁ
గుందకోరకదీప్తిఁ గొనసాగుపదనఖ
పఙ్క్తి యుడువ్రజ ప్రభలఁ దెగడ

తే. దివ్యతేజోబలంబులు దేజరిల్ల
భూరిసౌందర్యసంపద పొదలుకొనఁగఁ
గలికితనమును వేడుక ల్గడలుకొనఁగఁ
జాల నొప్పారె గోపవేషమున శౌరి. 103

మ. చెలు వొప్పారఁ బసిండిచేల మణికాంచీదామధామావళీ
కలితోత్తుంగకటీరమండలమునన్ గై సేసి చంచచ్ఛిఖా
వళపింఛావృతమౌళిభాగుఁ డయి లావణ్యస్ఫురద్భూషణో
జ్జ్వలమూర్తిన్విహరించెనందజుఁడు ఘోషస్త్రీజనాహ్లాదుఁడై.

సీ. కమలాక్షి నొక్కతెఁ గడకంట నెలయించు
బింబోష్ఠి యొకతెకుఁ బ్రేమఁ జూపు
నొక్కపాటలగంధి నొయ్యారములఁ దేల్చు
లలితాంగి నొకతె లీలలకుఁ దార్చు
మత్తకాశిని నొర్తు మాటలఁ గరఁగించు
నొక్కసీమంతిని నొరసి నడచు
మందస్మితం బొక్క మానిని పైఁ జిల్కు
మోవితేనియనొక్క ముదిత నడుగు

తే. నొక్కగుబ్బెత చనుఁగవ యొఱపు మెచ్చు
నిందువదనకు నొకతెకు నెత్తుఁ గఱపు
వలపు నెరపుచు వ్రేపల్లెవాడలోని
వల్లవస్త్రీలలోన శ్రీ వల్లభుండు. 105

క. మఱచిరి గృహకృత్యంబులు
మఱచిరి లజ్జాభయములు మఱచిరి మగలన్
మఱచిరి సర్వము గోపిక
లతిమఱి శ్రీకృష్ణరాయఁ డాత్మఁ గరంచన్. 106

ఉ. శ్రీయుతమూర్తి గోపకులశేఖరు నందకుమారు రూపనా
రాయణుఁ జూచియున్ జనపరంపరచే వినియు న్మనంబులన్
బాయనివంత వేఁగిరి నృపాలక! సర్వజగంబులందుఁ బ
ద్మాయతనేత్ర లెల్ల మదనాశుగసంప్రభవానలార్చులన్.

తే. శారదయు గౌరియును దక్క సకలలోక
వామలోచన లెల్లను వలచి రాత్మ
మహితలావణ్యనిర్జితమన్మథునకు
మాధవున కయ్యశోదాకుమారునకును. 108

తే. రూపు లేనిమనోజాతు రూఢిఁ దలఁచి
హృదయములయందుఁ జాల మోహించుసతులు
మన్మథునితండ్రి యై రూపమహిమ మెఱయు
కృష్ణునకు వలచి రనఁ దర్కింప నేల? 109

శా. పాతాళంబున నాగకామినులు సర్పస్వామి వేడ్కన్ శిరో
వ్రాతంబు ల్గదలింప రాగరస మార న్నామసామ్యంబునన్
జాతుర్యంబున [1]నొయ్యమెట్లలయ మోజన్ గిన్నెరల్ మీటుచున్
బ్రీతిం బాడి రనంత! చక్రి! యనుచున్ శ్రీకృష్ణు నాశేషుఁ గాన్.

---

1 నొయ్యమిట్టిదయ—మూ.

సీ. నవనిధానము లిచ్చు * నలకూబరునిమీఁది
మంచితనంబు చా * లించె రంభ
సురలోకనాయక * సుతుని జయంతుని
నూర్వశి * సేవఁగూడ * నొల్ల దయ్యెఁ
బదియాఱుకళలఁ జూ * పట్టి కరంగించు
నమృతధాముని బొందు * హారిణి విడిచె
ననుపుకాఁడై కూర్మి * ననిచి ప్రవర్తించు
మదనుని [1]వర్జించె * మంజుఘోష
తే. తక్కఁ గలదేవకాంతలు * [2]తమకుఁ దామ
తమకములఁ బొంది కందిరి * తలఁపులందు
మదనగోపాలకృష్ణుని * మహితదివ్య
మోహనాకారలీలలు * మించి పాఱ. 111
తే. గరుడగంధర్వకిన్నరాం * గనలు కేళి
సైకతంబుల గిరులఁ గుం * జముల నాత్మ
వల్లభులఁ బాసి వల్లవీ * వల్లభునకు
వలచి తత్కీర్తి వాడిరి * వర్ణసరణి. 112
సీ. సకలదిగ్దేశరా * జన్యకన్యకలు పు
ష్పాస్త్రాస్త్రజర్జరి * తాంగు లగుచు
గుత్తపుఁ దమచన్ను * గుబ్బలఁ గస్తూరి
హరి వ్రాసి చెలిఁ జూడు * మనెడువారు

1 దర్శించె—మూ. 2 తమకతమక—మూ.

సఖులతో నోరు నొల్ల । శౌరినే గాని నా
ప్రతిన యిట్టిద యని । పలుకువారు
తల్లిదండ్రులు చక్ర । ధరున కీకున్న నీ
దేహంబు లే లని । తెగడువారు

తే. సృష్టిలోపల వల్లవీ । స్త్రీల సుకృత
ఫలము భాగ్యంబు నెట్టిదో । పాయ రెపుడుఁ
దగిలి కృష్ణుని కని-మదిఁ । దలఁచువారు
నగుచు నేగింపుచుండిరి । యహరహంబు. 113

వ. ఇవ్విధంబున మూఁడులోకంబులం గలకామినీమణులహృద యంబులు మదనగోపాలకృష్ణమయంబు లై యుండె. వెం డియు, 114

క. బృందావనంబు । కేవన్
మందయొకటి గలదు నిరుప । మానం బై గో
బృందసహస్రంబులతో
నం దుండు సహస్రగోపుఁ । డనువాఁ డెలమిన్. 115

క. ఆవల్లవనాయకునకు
శ్రీవనితారత్న మవత । రించి సమంచ
ల్లావణ్యా । రేఖ రాధిక
నా వెలసెన్ సర్వలక్ష । ణశ్రీయుత మై. 116

వ. అక్కన్యారత్నంబు జగన్మోహనాకారంబునఁ దుషారకరరే ఖయుం బోలెఁ గాంతియుఁ, బారిజాతలతికయుం బోలె నవ

కంబును, మాణిక్యశలాకయుం బోలె మెఱుంగునుం గలిగి దినదినప్రవర్ధమాన యై మాననీయ యై యుండఁ జంద్రమండలంబునకుం గళాపూరణంబును, జలజంబునకువికాసంబును, సంభవించినచందంబునఁ జ్యోత్స్న యైనచక్కఁదనంబునకు నలంకారం బై మవ్వంపుజవ్వనంబు సంప్రాప్తం బయ్యె మఱియును. 117

తే. సృష్టి నిలుపును మొదల రాజీవభవుఁడు
చెలువ మెల్లను నొకప్రోఁకఁ జేసి డాఁచి
ముజ్జగంబును రాగాబ్ధి ముంప నేర్పు
మెఱసి యాచంచలాక్షి నిర్మింపఁ బోలు. 118

ఉ. ఆలలితాంగిమైసొబఁగు నాతరలాక్షికటాక్షలీల లా
బాలమనోజ్ఞ మార్దవముభంగియు నాయలివేణికుంతల
శ్రీల తెఱంగుఁ జెప్పి మఱి[1] చెప్పఁగ నేటికి నొప్పు చున్న యా
నీలశిరీషపుష్ప, సితసారసజవల్లుల మాటిమాటికిన్. 119

ఆ. చక్రపాంచజన్య సమకటిగ్రీవయు
విమలశిఖికలాపవేణి యయ్యు
వింతచెల్వుతో ననంతమోహాస్పద
లీలఁ జాల నొప్పు నాలతాంగి. 120

---

1. చెప్పకుమిందఱు—మూ.

చ. కనకరజంబుఁ జిల్కఁ దొలుకారుమెఱుంగుల బిత్తరించునా
వనితశరీరయష్టియును వాలికచూపులుఁ జంద్రికారుచిం
జెనకుఁ దమిస్రజాలములఁ జిల్కెడునావిమ లేందుమండలా
నన రసవంత మైనచిఱునవ్వుఁ గుచప్రచయంబు నెంతయున్.

వ. ఇవ్విధంబున నొప్పునప్పల్లవాధర ముదంబున మదనగోపాల
లీలారూపలావణ్య తేజోగుణంబులు కర్ణభూషణంబులు గా
బోటికత్తియలవలన వినియె నట్టియెడ. 122

శా. ఆలోలాలిపరంపరాకృతధనుర్జ్యావల్లరీఝల్లరీ
హేలాఝుంకృతులుల్లసిల్ల మదనుం డెంతే విజృంభించి యా
బాలారత్నము తాల్మి దూల హృదయాబ్జం బేసె లీలన్ జగ
జ్జాలంబా క్షటమూర్ఛముంపఁగలయాసమ్మోహనాస్త్రంబునన్.

క. హరిమీఁది మోహ మనుసా
గరమున మరుఁ డనెడునెసరు గాడ్పున ధైర్య
స్ఫురణ మనునోడ వగిలిన
గురుకుచమన సనెడువర్తకుఁడు వడి మునిఁగెన్. 124

తే. చపలలోచనహృదయంబు సపరివేష
భానుమండలలీలను బట్టుకొలుప
భావజుఁడు చిత్రమోహనపాశ మనయ
బెట్టిదము గాగఁ దిరిగి రాఁ జుట్టె నపుడు. 125

సీ. ధవళాంశుకిరణల తావితానముల న
ల్లడల బెట్టగువలల్ గా నొనర్చి

రూపించి మలయమారుతసారమేయ[1]
విసరంబుఁ దేఁటిగోలసులఁ బట్టి
విపులమోహాటవీవీథిఁ గ్రుమ్మరు చున్న
మెలఁతచిత్తం బనుమృగముఁ గదిసి
లీలమై మదనగోపాలకృష్ణుం డను
మందారభూజంబు మఱుఁగుఁ జొచ్చి
తే. సరసిరుహనిర్మితాక్షయశరధివలనఁ
జతురగతి వాఁడిపూనారసములఁ దిగిచి
చిత్తజుం డనుమృగయుండు చెఱకువింటఁ
దొడిగి యురవడి నెఱకులు దూఱ నేసె. 126

క. తరుణీమణిహృదయంబున
హరి యుండఁగఁ బూజలయ్యె నలరులతూపుల్
మరుఁ డేయు చూడ నతనికి
నరయఁగ జాజులుఁ బ్రసాదమయ్యెఁ దలంపన్. 127

సీ. రమణికి మోహాంకురము సముద్భవ మయ్యె
వెలఁదికి మమతలు వేళ్లు వాఱె
రాజీవనయనకు రాగంబు గొనసాగె
సీమంతినికిఁ గోర్కి చిగురు లొత్తె
లలనామణికి ముచ్చటలు జాలఁ బెనఁగొనెఁ
బడఁతికిఁ దమకంబు ప్రబ్బి కొనియె

---

1. జాలంబులఁ దేఁటిగోలసుల—మూ.

నళినీలవేణికి నాశలు బరువయ్యె
గురుకుచయుగళకుఁ గూర్మి సనిచె
తే. హృదయ మనుప్రమదావని నేచి కలికి
జవ్వనం బనునామని సమయమునను
గుసుమసాయకవనపాలకుండు వెనుప
లేమ కీఁక శౌరికరుణ ఫలించు ననఁగ. 128

వ. ఇవ్విధంబున నారాధ సంతతప్రవర్ధమానవిరహసంతాపభా
రంబున విగతబోధ యై యయ్యవిధంబుల మనోనురాగంబు
నిగూఢంబు గా నొక్కభంగిఁ గాలంబుఁ గడపు చుండె నంత
నొక్కనాఁడు. 129

మ. నిరవద్యున్ హరిఁ జూడ నారదమహానీవారముష్టింపచుం
డరుదెంచెన్ శరదిందుబింబనిభదేహచ్ఛాయ లం దంద పు
ష్కరవీథిన్ ఘనసారఖండములు చిల్కన్ గేలుదమ్మి న్నిరం
తరనారాయణశబ్దము ల్పలుకువీణాదండ మొప్పారఁగన్.

క. ఈవిధమునఁ జనుదెంచిన
యావాచంయమవరేణ్యు నర్ఘ్యాసనపూ
జావిధులఁ బ్రీతుఁ జేసిన
శ్రీవల్లభుఁ జూచి నుతులు సేయుచుఁ బలికెన్. 131

క. వనజాక్ష! నిన్నుఁ జూచుట
యనుప మగుబ్రహ్మపదము నందుట గాదే
నినుఁ గనుఁగొంటిని నాచే
సినపుణ్యఫలంబు లింకఁ జెప్పఁగ నేలా. 132

శా. నీనామామృతపేచిక ల్చెవులకు న్విందయ్యె నీరూపతే
జోనీరేజమునందు దృఙ్మధుపముల్ శోభిల్లె నీసత్కృపా
శ్రీనిండారినమానసంబు దనిసె న్సేవింప నీవంటి ని
త్యానందోజ్జ్వలమూర్తియుం గలఁడె కృష్ణా! వల్లవీవల్లభా!

క. నందయశోదలు చేసిన
ముందటిపుట్టువులసుకృతములకొలఁది శతా
నందునకుఁ జెప్పవశమా
యందము గా నీవు సుతుఁడ వై యుండ హరీ! 134

శా. బాలక్రీడలఁ గన్నతల్లికి మనఃప్రహ్లాదముం జేయుచున్
హేలామైత్రి ఘటించి గోపకులలో నేపారవర్తింపుచున్
గేలిం జారుఁడ వౌచు గోపికలకౌఁగిళ్ల న్వినోదిం[1]చుధీ
శాలిత్వంబులు నీకె యొప్పు నవుఁగృష్ణా! వల్లవీవల్లభా!

వ. అని ప్రస్తుతించి యొక్కవిశేషంబు విను మని యిట్లనియె.

సీ. అరవిందనయన! సహస్రగోపకుఁ డను
వాఁడు గలం డొక వల్లవుండు
వీరమహేశ్వరాచారపారీణుండు
బృందావనము క్రేవ మంద నుండు
నిన్ను దర్శింపను నే రాఁగ నేఁ డాతఁ
డెదురుగాఁ జనుదెంచి ముద మెలర్ప

1. పుచున్ శాలి—మూ.

నింటికిఁ గొనిపోయి యెన్నేనివిధములఁ
బూజలు చేసె నపూర్వనిష్ఠ

తే. నేను సంతస మంది యొక్కింత తడవు
దాఁక యాతనిభక్తి కంగీకరించి
యున్నయెడ హంసయాన మహోత్పలాక్షి
వచ్చెఁ దత్పుత్రి సౌవర్ణవర్ణగాత్రి. 137

ఆ. కలికిమెఱుఁగుఁదీఁగ పొలఁతియై నిలిచెనో
యనఁగ నేమిచెప్ప నంబుజాక్ష!
యరుదుకొలిపెఁ జూడ్కి కాయింతి కెన సేయ
లలన లెందు లేరు లక్ష్మిఁ బోలు. 138

వ. ఇట్లు వచ్చినముద్దుంగూఁతు నావ్రేతలపెద్ద పెద్దయుం గార
వించి నిజాంకతలంబున నిడుకొని నాతో నిట్లనియె. 139

ఆ. ఇష్టదైవమైన యీశ్వరు గుఱియించి
విపులనిష్ఠఁ బూని తప మొనర్చి
యీకుమారిఁ గంటి నీకన్య కిఁకఁ బెండ్లి
సేయుఁ దగినవరునిఁ జెప్పవయ్య. 140

వ. అనిన పలికిన నే నక్కుమారికారత్నంబుశుభలక్షణంబు లుప
లక్షించి సర్వలక్షణసంపన్నం గా నెఱింగి యతనితోడ.

క. అనుపమగుణ నీపుత్రిక
విను నందసుతుండు దక్క విశ్వంభర నీ
వనితకుఁ దగినవరుఁడు లేఁ
డనినం బొంగారెఁ గన్య కంగము లెల్లన్. 142

క. ఇంతికి నప్పుడు వొడమిన
సంతోషం బేమి చెప్ప సన్నపునగ వే
యంతర్గత మై కూరిమి
నెంతయు నీమీఁదఁ గలుగు నెఱిఁగించెఁ జుమీ. 143

శా. నీలావణ్యము నీవిహారకలనల్ నీమోహనాకారమున్
నీలీలావిభవంబు నీకరుణయున్ నీవిక్రమస్ఫూర్తి నీ
యాలాపంబుల నుగ్గడింప జను లత్యానందవారాశిక
ల్లోలశ్రేణులఁ దేల్పరే హృదయమాలోకింతు రేయన్యమున్.

వ. ఇట్లు నీయం దనురాగంబు గలిగి యున్నక న్నెఱింగి యత
నితోడ నిశ్చయంబుగాఁ గృష్ణుండు దక్కఁ దక్కిన వాఁడీతరుణి
వరియింప నర్హుండు గాఁ డని చెప్పి యాతెఱంగు నీకెఱిం
గింప వచ్చితి నప్పద్మలోచనయొప్పు చెప్పనరిది వినుము.

ఆ. వేయి[1]కనులదేవవిభుఁడును నాయింతి
సొబగు చొప్పుఁ గలయఁ జూడ లేఁడు
వేయునోళ్ల నాగవిభుఁడును నాపువ్వుఁ
బోఁణి సద్గుణములు వొగడ లేఁడు. 146

చ. మెఱుఁగు దనర్చు నున్నడరు మెత్తని క్రొత్తచిగుళ్లపై జిగు
ల్నెఱసిన మొల్లమొగ్గగమి నిల్చినయేని దదీయలీల చూ
పఱకుఁ బొసంగుఁ దన్నఖరపఙ్క్తివిభాసితకాంతిసంతతిం
దఱలక యొప్పు రాధపదతామరసంబుల[2]తోడ సాటియై.

---

1. కండ్ల—మూ. 2. తోటి—మూ.

క. రాజనపుఁ బొట్టకజ్జల
యోజం బూవిలుతుదొనల ÷ యొఱికంబున నా
రాజముఖి జంఘ లమరున్
భ్రాజన్మణికాహళీవి÷పాటనమహిమన్. 148

క. సిరిపట్టికిఁ గ్రీడార్థము
మురువగు నూయాలకంబ÷ములు గా రంభా
తరుయుగము నిలిపి రన నా
తరుణీమణి మెఱుఁగుఁదొడలు ÷ దగ విలసిల్లున్. 149

తే. రతిరసాలశరాసదం÷పతుల కెలమిఁ
జన్ను లను కేళిగిరు లెక్కఁ ÷ జక్కనిడిన
పసిఁడితళుకులసోపాన÷పఙ్క్తి యనఁగ
నెంతయును జూడ నొప్పు న÷య్యింతివళులు. 150

క. బంగారుకొండశిఖరము
లంగనకుచములుగ నలువ ÷ హత్తించెఁ జుమీ
యంగభవకేళిగతులకు
నంగుగఁ గాకున్నఁ జన్ను ÷ లంతలు గలవే. 151

క. సతిదోర్వల్లిమతల్లులు
రతిదర్పకు లొక్కమాటు ÷ రయమున జగముల్
ప్రతినగొని గెలువ దర్పో
న్నతిఁ బట్టిన కుంతయుగమునాఁ ÷ జెలువారున్. 152

చ. అరయ జగత్త్రయంబునకునై దలరమ్ములు చాలవంచుఁ బం
కరుహాభవుండు గన్గొని జగంబున కైదిటిలెక్కఁ గావలెన్
మరునకునంచుఁ బైగ దశమార్గణముల్ సృజియింపఁ బోలునాఁ
గరరుహముల్ దనర్చు సితకంజదళాక్షికిఁ దీక్ష్ణధారలన్.

క. వల్లవిగళమును బోలఁగఁ
జెల్లదు నీ కనుచుఁ గవులు చెడనాడ వగన్
గ్రుళ్ళి తనలోనె గుల్లై
పెల్లుగ శంఖంబు మొఱ్ఱఁ బెట్టుచు నుండున్. 154

క. నవక మయి మెఱుఁగు లొదవెడు
పవడంబున నమృతరసము ప్రభవించిన నా
నవబింబాధర చక్కెర
చవిఁ బూనెడుమోవితోడ సరి యనవచ్చున్. 155

క. పలువరుస పక్వదాడిమ
ఫలబీజావళుల వజ్రపంక్తుల ముక్తా
ఫలములఁ గురువిందంబుల
గెలి చరవిందాయతాక్షి కిం గడు నొప్పున్. 156

ఆ. తెలివనాసతోడఁ దిలపుష్ప మెన యగుఁ
గాని చంపకంబు గా దటంచుఁ
గవులు రోసి మానఁగాఁ జంపకము మానెఁ
గాక ముట్టకున్నె కలికితేఁటి. 157

క. యౌవనవిభ్రమసంపద
ప్రోవులుగాఁ బోసి నలువ పొలిపోకుండన్
భావించి శ్రీలముద్రలు
గావించె ననంగ నింతి కర్ణము లమరున్. 158

చ. కలువలుదమ్ములున్మణుఁగుఁగారుమెఱుంగులుసంచలించుశ
కులుమునుఁగెంజకోరములుకుంటుచునుండునభంబునందువె
న్నెల వెలవెల్లఁ బాఱు హారిణీతతికానలఁగ్రుమ్మరున్ బ్రసా
దలలితకాంతులం దనరు తన్వికనుంగవఁ బోల కెప్పుడున్.

మ. హరి[1]నీలాలకఫాలపట్టికకు నీడైయుండు నే నంచు శం
కరునింగూర్చి తదీయజూటవని గంగాతీరదేశంబునం
దరుదారందపమాచరింపుచుఁద్రియామాధీశుఁడున్నాఁడనన్
మఱి తత్తుల్యము లింక నెన్నఁ గలవే క్ష్మామండలిన్ వస్తువుల్.

తే. పాంథపక్షికులముఁ బట్ట నమిలిపురి
గూఁడు నిలిపి యురులు గూడఁ దీర్చె
నలరువిలుతుఁ డనఁగ నెలవంకకురులతోఁ
గీరవాణి కొప్పుఁ గీలు కొప్పు. 161

సీ. తోరంపుఁగ్రొత్తలకత్తుకదూదిఱేకుల
నెనయ ముత్తెపుఁ జేరు లిడ్డయట్లు
సైకతస్థలమున శరలక్ష్యముగఁ జేసి
వలరాజు పూఁదీఁగె నిలిపి నట్లు

1 నీలాలకి—మూ.

నెలకొని బిలములో నిద్రించి ఫణిరాజు
వడి మేల్కొని వెడలివచ్చి నట్లు
పరిపక్వబింబికాఫలము పై నందంద
తుహినబిందుశ్రేణి దొరఁగి నట్లు
తే. త్రిజగతీమోహనాకార రేఖ కలిమిఁ
జాల నొప్పారు నాపూర్ణచంద్రవదన
యడుగులుం గోళ్ళుఁ బిఱుఁదు నె న్నడుము నాభి
యూరుఁగెమ్మోవి లేనవ్వు నంద మొందు. 162

సీ. కందక తఱుఁగని కళలఁ గ్రుంకకయున్న
సవతు చేయఁగ వచ్చుఁ జందమామ
భ్రమణంబులేక యేర్పడి చాలుపై యున్నఁ
దులఁ దూఁపఁగా వచ్చుఁ దుమ్మెదలను
వ్రాలక పొత్తువిడ్వక కదలక యున్న
సాటి సేయఁగ వచ్చుఁ జక్రములను
గఱకుఁదనము మాని యురలిపడక యున్నఁ
బురుడు వెట్టఁగ వచ్చుఁ బులినతలము
తే. కాక యవి పోల్పవచ్చునే కవివరులకు
వర్తులత్వంబు మేచకత్వము సమత్వ
మును గురుత్వంబు గలమాత్రమునన యట్టి
సుదతివదనాలక స్తన శ్రోణులకును. 163

క. వాలికచూపులు గలయా
బాలిక కన్నులు దనర్చు ♦ బలువడి మ్రింగం
జాలక పుక్కిటివెన్నెల
లాలితగతి నమియు వెన్నె ♦ లపులుఁగులగతిన్. 164

ఆ. పగలు ఱేయు ఱేయుఁ ♦ బగలును గెడమాల
కునికిఁ గేలి గతులు ♦ నొదవె నేని
కన్నెచన్నుఁగవకుఁ ♦ గన్నుంగవకు నీకు
కోకయుగము నవచ ♦ కోరయుగము. 165

క. ఆకిసలయారుణాధర
యాకైరవపత్త్రినేత్ర ♦ యామదవతి యా
రాకేందుమండలానన
నీకుం దగు వేయు నేల ♦ నీరజనయనా ! 166

వ. అని తద్రూపలావణ్యగుణకందళంబులు రాగరసార్ద్రం బగు గోవిందుడెందంబున నాఱువోసి దుష్టజననిగ్రహబుద్ధియు సమ్మహాత్మునిచిత్తంబునఁ గొనసాగునట్లుగా నిజాభిలాషం బుఁ బ్రకటించుచు నిట్లనియె. 167

క. తిరిగితి నారకఫణిని
ర్జరగుహ్యకయక్షరాక్ష ♦ సభువనముల నీ
సరి కెక్కడ జగడము లే
దరసితి నేత్రముల దప్పి ♦ యాఱదు కృష్ణా ! 168

ఉ. వారక పోరికిం గదియు వారలఁ జూచిన మేను పొంగు న
వ్వీరులు పోరిపోరి మొగవిచ్చిన ఱిచ్చవడున్ మనంబు క్రో
ధారభటుల్ చెలంగినఁ బ్రియం బగు నా కుపవాసమున్న య
ట్లారయఁ బోరు లేనిదిన మంబుజనేత్ర! జగత్త్రయంబునన్.

చ. చలమున బెట్టు బాహుబలసంపద మీఱఁగ నస్త్రశస్త్రని
ద్యలఁ జలియింప కాహవములందు మదేభభటాశ్వసంఘముల్
పొలియఁగ రౌద్రమూర్తులయి పోరుచునుండెడు వారుగల్గినన్
జలరుహనేత్ర! నాకుఁ గల సౌఖ్యము బ్రహ్మకు నైనఁ గల్గునే.

క. ఇక్కన్నియ కై యిచ్చం
బెక్కండ్ర వీరవరులఁ బెల్లుగ ననిలోఁ
ద్రెక్కొనఁగల వవ్వేళకు
నెక్కడ[1]నుం డైన వత్తు నేఁ జూచుటకున్. 172

వ. అని కలహసంధానవిద్యావిశారదుం డగునారదుండు హరి
నామంత్రణంబు సేసి యెం దేనియుం జనియెఁ దదనంతరంబ.

శా. కాళిందీకుచమండలాగ్రనఖరాంకన్యాసనిష్ణాత! భ
ద్రాలోలాలకజాలకగ్రహణసారస్యజ్ఞ! రుక్మిణ్యపాం
గాలోకాంబుజపూజనాకలిత దివ్యాకార! రాధారహః
కేలీవ్యత్యయనిక్వణద్వలయ లక్ష్మీమ్రపద్రవన్మానసా! 173

1. నుండినను అని పఠింపవచ్చును.

క. మురళీకలగానకళా
తరళీకృతసమదగోపతరుణీచేత
స్సరసీరుహా! పుత్త్రాయిత
సరసీరుహగర్భ! లోకసంకులగర్భా! 174

మాలిని. చరణకమలసేవాసక్తదేవేంద్రముఖ్యా
మరగణమకుటోద్యన్మాల్యసమ్యఙ్మరంద
స్ఫురదళికులగానోద్భూతరంగత్సుధాశీ
కరలలితమణి శ్రీకర్ణభూషాకపోలా! 175

గద్య. ఇది శ్రీమన్మదనగోపాలచరణకమలసేవ ధురీణ సత్కళా
పారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయప్రభు
సుపుత్ర సుకవివర్య రాధామాధవయెల్లనార్య
ప్రణీతం బైన రాధామాధవం బనుశృం
గారప్రబంధంబునందుఁ
ప్రథమాశ్వాసము.

శ్రీరస్తు.

# శ్రీరాధామాధవము.

## ద్వితీయాశ్వాసము.

శ్రీరాధాధరమధురసు
ధారసధారాప్రశాంతదారుణనిశిత
స్మారశరానల ధీరో
దార గుణావాల నవమదనగోపాలా. 1

తే. అవధరింపుము దేవ సంయమివరుండు
సకలవేదాంతవిద్యావిశారదుండు
శుకమహాయోగి పలికె నుత్సుకత మఱియు
నింపుగా నాపరీక్షిన్నరేంద్రునకును... 2

వ. అట్లు నారదుండు చెప్పిన గుణంబులవలన నప్పొలంతుక
రూపంబు మనంబున సాక్షాత్కరించినట్లైన యశోదాసూ
నునకు నచ్చెరువును భ్రమయునుం బొడమె నప్పుడు. 3

ఉ. ఇక్షుశరాసనం బెలమినెక్కిడి యెక్కటివీరుఁ డంగజుం
డక్షతమూర్తియై జగములన్నియు మాయలఁగప్పు పుండరీ
కాక్షుమనోబ్జ మొక్కయలరమ్మున నాటఁగనేసి కప్పెనే
కక్షణమాత్రరాధపయిఁ గ్రమ్మెడు మోహపుఁజిమ్మచీఁకటిన్

ఆ. అజునిగర్వ మణఁచె నగ్రజుం డనక స
ర్వజ్ఞుఁడనక శివుని ప్రజ్ఞ చెఱచెఁ
దండ్రియనక శౌరి తాలిమి దూలించెఁ
జిత్తజునకు నొరులఁ జెప్పనేల? 5

ఉ. ఎన్నఁడు నేవికారము వహింపని యోగివరేణ్యుఁడైన యా
వెన్నుఁడు రాధికారుచిరవిభ్రమలీలలఁజిక్కి మోహసం
పన్నతతో దురంతతరమన్మథచింత వహించె నింక ధై
ర్యోన్నతి మాయబారిఁ బడకుండెడువారును గల్గనేర్తురే.

క. ఎక్కడఁ జూచిన జగముల
నక్కడనే తోఁచునట్టి హరి కామదనుం
డెక్కడఁజూచిన నక్కడ
నక్కడనే తోఁచుచుండు నతనుండయ్యెన్. 7

సీ. కలికి యొయ్యారంపు గతుల ప్రేకలఁ గన్ను
లార్చి యిక్కువలకుఁ దార్పఁడయ్యె
సహచరగోపాలచయముతో నెప్పటి
యట్ల సంప్రీతి మాటాడఁడయ్యె
మణికుండలప్రభామండితగండస్థ
లుల హాసచంద్రికల్నిలుపఁడయ్యె
నారదవాక్సుధా పూరంబు కడునాని
చెవి కొంఢుఫలు కింపు సేయఁడయ్యె

తే. త్రిజగతీవిభ్రమశ్రీలఁ దేజరిల్లు
నాదిలక్ష్మికి జోడు నీడై నరాధ
మీఁదికూర్మి మనంబులో మిక్కుటముగ
మాధవుం డొక్క కేవలమర్త్యునట్లు. 8

సీ. విరహతాపంబున విహ్వలుండయ్యును
భక్తులతాపంబుఁ బరిహరించుఁ
గందర్పతమమును జెందియు సుజనుల
యజ్ఞానతమము పెల్లణఁపుచుండు
భామినీగుణపాశబద్ధుఁడయ్యును సాధు
జనులదుష్కర్మ పాశంబులూడ్చు
మహనీయరాగాబ్ధి మగ్నుఁడయ్యును దపః
కలితులరాగాబ్ధిఁ గడపుచుండుఁ

తే. గామసుఖసక్తుఁడయ్యును ఖలులకెల్లఁ
గామసుఖసక్తతలఁ బాపుఁగమలనేత్రుఁ
డాత్మ సంపూర్ణకాముఁడు నగుటఁ జేసి
యఖిలలోకైకకర్తయు నగుటఁ జేసి. 9

క. తెలిగన్నుఁ గొనలఁ గెంజా
యలు దేరఁ దదేకచింత హరి యుండ మదిన్
గలఁగును కృష్ణుఁడు దనపై
నలిగెనొకో యనుచు గోపికావళి భీతిన్. 10

వ. ఇట్లు దుర్వారశౌర్యరోషారుణితనేత్రాంతలతాంతశరనితాం
తనిశితబాణంబులచేత సమాందోళాయమానమానసారవిం
దుండై గోవిందుండు కాంక్షలపెల్లునఁ బెల్లగిల్లినధైర్యంబు
తో నందంద మనోరథంబులు గందళింప నిట్లనియె. 11

ఉ. అందెలు ఘల్లుఘల్లుమన హంసగతిం జెలువొప్పఁ జేరినా
డెందము ఝల్లనం గటితటీమణికాంచనకాంచిసూత్ర మం
దంద కరారవిందమున నానుచు సిగ్గులనిగ్గు చూపుతో
నిందునిభాస్యనన్ను వరియింపఁగ రాఁగనుగొంటయెన్నఁడో.

ఉ. బాలిక చెక్కుటద్దముల పైనునులజ్జఁ బెనంగునవ్వు గై
వ్రాలఁ బయోధరద్వయి నవారణ వేఁబులకల్ జనింపఁగా
వ్రాలనివాఁడిచూపు రతివాంఛ వచింపఁగ మోమువంచినం
గేలఁ దెమల్చి త్రిప్పి రతికేళి యొనర్పఁగఁ గల్గు టెన్నఁడో.

మ. మరుతాపం బధరామృతంబున హరింపం జేసి గాఢోపగూ
హరతిన్ మైగరు పాఱఁగా సురతసౌఖ్యశ్రీ వినోదించి యా
హరిణీలోచన నూరుకాండముల నెయ్యంబారఁగా నించి నే
ర్పరినై చన్నులఁ బత్త్రవల్లులు రచింపన్నాకుఁ జేకూరునే.

చ. తనియనికాంక్ష నర్తకివిధంబున లేనగుమోముతో ఘన
స్తనమణిహారమర్మరితశబ్దములుం గరకంజకంకణ
ధ్వనులు నితంబకాంచిపద వారిజహంసకరావముస్మనో
జని నెలయింపఁగం దనొకొ సుందరిచూపెడుపుంస్క్రియార
తుల్.

చ. కనుఁగవఁగెంపుదోఁపనలుకం గయిసేయక వింతచెన్నుతోఁ
జనుఁగవ వేఁడియశ్రువులు జాఱఁగఁ దప్తసువర్ణహార వై-
చనవోకభంగి నున్నసతిఁ జయ్యన మ్రొక్కనఁ దేర్చి ప్రీతి న
క్కునఁగదియించి తల్పమునకుం గొనిపోయి రమింపఁగల్గునో.

చ. పొలఁతుక బిత్తరించి మగపోఁడిమి సల్పెడు వేళఁ దద్దృగం
చలములనవ్వుఁ దగ్రుచిర చంచలకుండలగండపాళి ద
ద్వళిజఘనోరు కాండయుగ వర్తులచారుకుచాంతరంబులన్
గలుగునెనర్ని మేషముగఁ గాంచి శిరంబుఁ గదల్చి మెచ్చఁగాఁ.

సీ. కురులు చిక్కులు దీర్చి కుడివంక కొకయింత
వీఁగఁ గొప్పిడి కమ్మవిరులు ముడిచి
నిటలభాగంబున నెలవంక బాగుగాఁ
గస్తూరిచేఁ దిలకంబు దిద్ది
నిద్దంపు లేఁజెక్కుటద్దంపుదోయిఁ గుం
కుమమునఁ బత్త్రిభంగములు వ్రాసి
మహనీయగురుకుచ మాజీద్వయమునఁ
గర్పూరగంధపంకంబు మెత్తి

తే. కల్పములనీడ రత్నాలగద్దెమీఁద
మొలఁత కాంచీగుణంబున మేలిమైన
మానికంబులు గ్రుచ్చుచు మన్మథునకు
[1]నెసఁగి యొన్నఁడు నే బొమ్మ యిడుదునొక్కొ. 18

---

1. బిగిసి యొన్నఁడు నే బొమ్మ పెట్టు నొక్కొ. (మూలము)

సీ. పణఁతిచన్నులమీఁది పన్నీటఁ గాక యె
బ్బంగిఁ జల్లారు నీ భావజాగ్ని
నెలఁత కెమ్మోవి తేనియఁ గ్రోలుకొనక యీ
మన్మథదాహంబు మాను టెట్లు
పొలఁతుకయవయవంబుల మేను గదియింప
కీదర్పకాయాస మెట్లుమాను
భామినీమణికరస్పర్శలీలలఁ గాక
యీకంతుశరహతు లెట్లుమాయు
తే. నబ్జలోచననేత్రచంద్రాతపమునఁ
గాక విచ్చునే కామాంధకారపటలి
యబలమృదుభాషణములఁ గాకలకువిలుతు
నించువిలుద్రోఁత [1]చేడ్పాటు లెట్లు లుడుగు. 19

చ. పటుదహనార్చులట్లమృతభానుమరీచులు; పుష్పమాలికల్
చటుల నిశాతబాణములచందమునన్; మలయాచలేంద్రది
క్తటమృదువాయుకందము లుదారదవాఃకణరాజియట్లులె
కుటిలవిచారుమన్మథునిఁగూడి మనోవ్యథఁ జేసె నేమనన్.

ఉ. ఎప్పగిది న్వరింతు దరశేక్షణ; నేగతిఁ బెండ్లియాడుదున్
గప్పురగంధి; నేకరణిఁ గంజనిభాననఁ జెట్ట వట్టుదున్
నిప్పులువోని దర్పకుని నిష్ఠురశాతశిలీముఖావళుల్
గుప్పనఁ గూరచొచ్చెఁ గలగుండువడెన్మదియింక నెట్లొకో.

1. చేడ్పడు పేల? జడ్పడకేల (మూ)

వ. అని యిట్లు పుండ్రేక్షుకోదండధనుర్గుణటంకారఝంకారానుకారిశుకపికానీకసముత్కంఠకలకలనినాదంబులకుఁ గలంగుచుఁ, దుషారకిరణకందళనికర సహచరమలయశిఖరిమరుదంకురపరంపరలకుఁ దొలంగుచు, నంతర్నిరంతరజాజ్వల్యమానవిరహజ్వలనజ్వాలావళీవిస్ఫులింగంబులకు మలంగుచుఁ, బ్రతిదినప్రవర్ధమానచింతాభారంబున నలంగుచు, నవీనమందారతరు సుమనోమాల్యమరందబిందునిష్యందంబుల ననవరతహిమవారిధారాభిషేకంబుల ఘనసారగంధసారపంకచర్చల సరసకుసుమవిసరవిరచితమృదులశయ్యాతలంబుల నాళీకనాళకాండఖండపరికల్పితాకల్పంబుల నెట్టకేలకుఁ గాలంబు జరుపుచు, దూతికాముఖంబునఁగాని యేతత్కార్యంబు సంఘటింప సమర్థంబుగాదని తలంచి సకలమనోవిజ్ఞానవతి భారతి దక్కఁ దక్కినవా రెఱుంగ రని నిశ్చయించి చక్రపాణి వాణిం దలంచె నప్పుడు. 22

క. హరి తనకు నవసరము లే<br>
కరయఁగ ననుఁ దలఁచునొక్కొ । యాయినాకున్<br>
హరిచరణదర్శనము పని<br>
వెరవున సమకూడె ననుచు । వికసితముఖి యై. 23

సీ. హరినీలమాణిక్య । సురుచిర రుచు లీను<br>
కబరిపై నమృతాంశుకళ వెలుంగ

మృదుగండతలముల మెత్తనిసిందూర
కర్దమచ్ఛాయయుఁ గ్రమ్ముకొనఁగ
దక్షిణేతరహస్తతలకీరరమణికి
వలకేల బింబికాఫల మొసఁగుచు
వలిచన్నుఁగవ వీణెయలవరింపుచుఁ బాణి
జలజద్వయమున నంజలి ఘటించి
తే. దేహకాంతి శశిప్రభల్ దీటుకొనఁగ
వేదవేదాంతశాస్త్రాది విద్యలెల్ల
నోడలఁ దోడవులచందాన నడర వచ్చి
నిలిచెఁ గృష్ణునిమ్రోల నప్పలుకుఁ బడఁతి. 24

వ. ఇట్లు నిలిచి యప్పరమకళ్యాణి నందకపాణికిఁ బ్రదక్షిణంబు వచ్చి మకరందంబులు చిలుకు మందారదామంబులఁ దచ్చరణారవిందంబు లర్చించి యమ్ముకుందు ముందట నిల్చి పరమానందంబున నిట్లని స్తుతించె. 25

మ. విలసద్గోపవధూచకోరములకున్ విందై ముఖేందుద్యుతుల్
దిలకింప న్యమునాసరిత్పులినధాత్రీమండలి దీపికా
వళి శ్రీనిండఁ ద్రిభంగివై మురళిరావశ్రీల గోరాజి ని
చ్చలు మోదాంబుధిఁ దేల్చునిన్ గొలుతుఁ గృష్ణా! వల్లవీవల్లభా.

సీ. భూకాంత వెలిపట్టుపుట్టంబుపైఁ దమ్మి
పువ్వింటిపోలఁతి తో నెవ్వఁడుండుఁ
జలికొండరాచూలి సవతి కెవ్వనిపదాం
భోజాంగుళిస్థలి పుట్టినిల్లు

కడుపులో బంగారు ౯ గల భాగ్యవంతుని
గారాన నెవ్వఁడు ౯ గన్నతండ్రి
నెలపువ్వు ముడుచు వ౯న్నెలకాని వతక మె
వ్వని తేజిముందట ౯ వన్నెమాయుఁ
తే. బర్వినల్లమొ ఋళ్లఁ బో౯ల్పంగఁజాలి
దిక్కులందెల్ల నెవ్వని ౯ దేహకాంతి;
కరుణ మెవ్వనికన్నులఁ ౯ గందళించు
నట్టినీకు నమస్కార ౯ మబ్జనేత్ర! 27
సీ. శ్రుతివధూటీరత్న౯చూళికా పుష్పగం
ధాన్వితం బెవ్వని ౯ యంఘ్రియుగము
మహనీయముక్తిపే౯మంతవతీ కేళి
పల్లవు లెవ్వని ౯ భక్తవరులు
పరమయోగీంద్ర హృ౯ద్భవనమధ్యములకు
మణిదీప మెవ్వని ౯ మహితమూర్తి
బ్రహ్మాదు లెవ్వని ౯ పట్టపుదేవి కృ
పాకటాక్షమున సం౯పన్నులైరి
తే. భువనపద్మంబు మొణిగింపఁ ౯ బొదలఁజేయఁ
గలిగి మిన్నందు నెవ్వని౯కన్నుదోయి
మూఁడుమూర్తుల కెవ్వఁడు ౯ మూలకంద[1]
[2]మట్టినీకు నమస్కార ౯ మబ్జనేత్ర! 28

1. దుంప. 2. యా. (మూ)

సీ. జలజగదాసుదర్శనపాంచజన్యముల్
వెలుఁగు నెవ్వనిహస్తజలరుహముల
గగనమండలిఁ బ్రభాకరుభంగి నెవ్వని
యురమునఁ గౌస్తుభ మొప్పుచుండుఁ
బన్నగగ్రామణిపటుఫణామండలి
దనరు నెవ్వనికి వితానలీలఁ
బదియాఱువన్నెల పసిఁడికెంబట్టు గై
సేయు నెవ్వఁడు కటిసీమ మెఱయ

తే. మూఁడుజగముల రాగాబ్ధి ముంపఁ గోరి
ముదమెలర్పఁగ నెవ్వని ముద్దుఁగొడుకు
సర్వజీవుల నెమ్మది[1] సంభవించు
నట్టినీకు నమస్కార మబ్జనేత్ర! 29

మధురగతి రగడ.

1. జయజయ లక్ష్మీ వక్షోరుహాకల
శద్వయ కుంకుమపంకస్థాసక
సందర్భకళాకేళిపరాయణ
చారునిశితధారానఖరాంకుర

1. స్త్రీల నెవ్వఁడు...(మూ)

జయజయ శతమఖముఖనిఖిలామర
సందోహకిరీటతటమణిప్ర
స్ఫార మయూఖ శిఖావిమలపయ
స్సంకాశితచరణాంభోజద్వయ

2. జయజయ పదపద్మద్వయసేవా
సక్త ప్రహ్లాదపరాశరశుక
శౌనకసనకసనందన ముఖవై
ష్ణవ నికరసమాకీర్ణ గృహాంగణ
జయజయ దుగ్ధపయోనిధివీచీ
జాలకలీలాడోలాందోళన
సంరింఖత్ఫణినాయకభోగా
స్తర కేళీనిద్రారసతత్పర

3. జయజయ పన్నగనాయక దీర్ఘభు
జాలోహార్గళ దివ్యసుదర్శన
చంచద్ధారా ఖండితవిక్రమ
శాలిమదాభీలాసురమస్తక
జయజయ కోటిసుధాకర మండల
సంకాశ మహాశంఖ ఘుమఘుమ
స్వానవిఘూర్ణిత సద్బ్రహ్మాండా
సంబాధక శాత్రవహృన్మండల

4. నీనాభీకమల పరాగములో
ని సహస్రాంశంబున జన్మించిన
నీరజగర్భునిఁ ద్రిభువనఘటనా
నిపుణకులగ్రామణిఁగాఁ జేసితి
నీనయనోజ్జ్వల దృగ్జాలంబుల
నిశ్చలభక్తి పరాయణసన్ముని
నికరంబులకును ముక్తివధూటీ
నిరుపమసౌఖ్య పరంపరలొసఁగితి

5. నీవిక్రమ తేజఃకీర్తికళా
నిరతదీప్తి శతాంశంబులు గడు
నెగడి దివాకరహిమకరమూర్తుల
నింగి వెలుఁగుచునున్నవి సతతము
నీవదన సుధాకరబింబంబున
నిర్మలకరుణా జ్యోత్స్నలహరీ
నిష్యందంబుల సురలు చకోరా
నీకముక్రియఁ జవిగొని విహరింతురు

6. నీపదరాజీవమున జనించిన
నిర్జర గంగామృతపూరంబులు
నెలకొని ముల్లోకంబులఁ గల జన
నిచయంబుల పంకము గరఁగించును

నీపటుశౌర్యము నిష్ఠురదనుజా
నీకవధూటీ మంగళసూత్ర వి
నిర్భరసౌభాగ్య కళాలక్షణ
నిర్మూలన కారణమై వెలయును

7. నీగర్భదరీక్రోడంబున స
న్నిక్షిప్తములై సకలచరాచర
నీరంధ్రములగు నీలోకంబులు
నెఱినొప్పుఁ దొంతుల చందంబున
నీగుణముక్తాఫలసంతానము
నిఖిలోరగగరజనీచరకిన్నర
నిర్జరగంధర్వ మహామునివర
నీరజగర్భులు నెన్నఁగఁజాలరు.

8. నీనామామృత రసపానంబున
నిత్యత్వంబును గొనియాకల్పము
నిశ్చయమతితో భవమరణాదులు
నిరసనమొనరింతురు ధీమంతులు
నీనవమోహనసల్లీలలు వ
ర్ణింపఁగ నోపినపటువాచాలురు
నిక్వణ దస్మత్కరమణివీణా
నినద లలితకవితల రచియింతురు

9. నీ సంస్మరణము సేయుమనీషా
నిధులకు నితిహాసపురాణకథా
నిగమాగమతత్త్వకళార్థంబులు
నిజకరమాణిక్యములై యుండును
నీసౌందర్యకళాకందంబులు
నెమ్మనమునఁ గనుఁగొనఁ గలవారలు
నీరజనయనామోహనమంత్రా
న్వితులై కంతునిరూపము మింతురు

10. నీవే చిన్మయమూర్తివి తలఁపఁగ
నిన్నుం గొలువ శుభము సేకూరును
నీచేతఁ దమోవరణము విరియును
నీకై నుతివాఙ్మణు లొడఁగూర్చుట
నీవలనఁ గృతార్థత్వము నొందుట
నీకుఁ సరిగా రేవేలుపులును
నీయందుఁ దలంపులు నిలుపందగు
నీరేజాక్షా! రక్ష నమస్తే. 30

క. అని యిట్లు సన్నుతించిన
వనరుహసంభవునిరాణి వాణీదేవిఁ
గనుఁగొని శ్రీకృష్ణుఁడు గనుఁ
గొనలం గారుణ్యరసముఁ గురియుచుఁ బలికెన్. 31

చ. కలఁడు సహస్రగోపుఁ డనఁగా నొకవల్లవనాథుఁ డాతఁడ
త్యలఘుతపంబొనర్చి తుహినాంశుకిరీటువరఁబు పేర్మి సొం
పలవడ నొక్కకూఁతుఁ గనెనాసరసీరుహనేత్ర రాధ నా
వెలయుఁ దదీయరూపనవవిభ్రమలీలలు నామనంబునన్.

ఆ. నాటు కొలిపిపోమె నారదమునివరుం
డదియ మొదలుగా లతాంతశరుఁడు
నాటుకొలిపెఁ బుష్పనారాచసంహతి
నేమిచెప్పవాఁడ నిందువదన. 33

తే. వేఁడిపిడుగుల గమికైన బాడబాగ్ని
హేతులకు నైనఁ జెదర కొక్కింత యోర్వ
వచ్చుఁ గాని యపారదుర్వారదర్ప
కోగ్రనారాచవృష్టికి నోర్వరాదు. 34

క. సుందరి మఱుఁగునఁ గా కీ
కందర్పుఁడు నన్ను నేఁచఁగలఁడే నే నా
సుందరిఁ జేకొనఁ దానే
సందులు దూఱెడునొ యిట్టి చలమరి పిదపన్. 35

క. పాయదు నామది సుమన
స్సాయకశరతాప మొందు చందంబులఁ బ
ద్మాయతలోచన రాధిక
నేయుపమలనైనఁ గూడ కిది నిజము సుమీ. 36

సీ. ప్రతిబింబితంబైన పగిది లిఖించిన
గతి వజ్రలేపసంఘటితమైన
కైవడి నంతర్నిఖాతమైనవిధాన
లీనమైనట్లు కీలించినట్లు
పొందునఁ గలయఁగఁ బోఁతవోసిన రీతిఁ
బ్రత్యుప్తమైనట్టి భంగిఁ బుష్ప
కాండశిలీముఖ కలితచింతాదీర్ఘ
సూత్రసంహతులసంస్యూతమైన
తే. చందమును జెంది యయ్యరవిందగంధి
నూతనప్రాయకలనామనోజ్ఞమైన
రూప మనురూపమై మేలురూపు రూపు
సేయుచున్నది మన్మనస్స్తోమజమున... 37

వ. కావున నీవు సందేశహారిణివై యగ్గోపాలిపాలికిం జని పెక్కు చందంబుల నందంబుగా నారూపలావణ్యమాహాత్మ్యంబులు ప్రకటించి మనంబుఁ గరంబు గీలించి యన్యంబు మఱపించి యంగీకారంబు పుట్టించి తదీయహృదయప్రకారంబు నా కెఱింగింపవలయు నది యస్మన్మనోరథంబైనకార్యం బవశ్య కర్తవ్యంబు. 38

ఉ. నావుడు సంతసిల్లి నలినప్రభవాంగన యిట్లనుఁ ద్రిలో
కావనశీల! మన్మథసహస్రవిలాస! మనోజ్ఞమంత్రవి

ద్యావిభవాత్మ! నీకు నొకఁడైన నసాధ్యము గల్గునే ననుం
బ్రోవఁదలంచితికాక పనిపూనెద నీకృప తోడునీడగన్. 39

క. నను బోఁటి వారితరమా
యొనరింపఁగఁ గృష్ణ! నీప్రయోజన మైనం
జని నాచతురత వెలయఁగ
వనితామణి నీకుఁ గూర్మివలఁతిం జేతున్. 40

ఆ. అని పునఃప్రణామ మాచరించిన దేవి
వీడుకొలిపి గోపవిభుఁడు దన్మ
ఖమునఁ దలఁపు నిలిపి కార్య మానని యుండె
నలరి యచటు వాసి యజునిసతియు. 41

వ. తనమనంబున. 42

తే. అమ్మహాదేవి వివరింప నాదిలక్ష్మి
యాదినారాయణుం డితం డరసి చూడఁ
బరమకళ్యాణహేతువై పనియొనర్పఁ
గలిగె భాగ్యంబు నా కింతకంటెఁ గలదె. 43

వ. అని పరమహర్షోత్కర్షంబునఁ జనుతలంపున. 44

క. తలఁచె నిజస్యందన మ
ప్పులుకులపూఁబోఁణి యభ్రపథమున నదియున్
గలహంసీరథ్యంబులు
గలిగి నిజప్రభలు నిగుడఁగాఁ జనుదెంచెన్. 45

వ. ఇట్లు వచ్చిన. 46

క. జలజాతముపై నిలిచిన
కలహంసయుఁ బోలె రత్నకలితరథముపై
నలువసతి వొల్చె నిర్జర
లలిత జయధ్వనులు దిక్కులం గడుఁ జెలఁగన్. 47

మహాస్రగ్ధర.

తనదీప్తుల్ చంద్రకాంతిం దడఁబఱుప సురోత్తంసముల్ మ్రొక్కు
చుండన్.
వినువీథిం దేరిమీఁదన్ వికసితముఖయై వేడుకల్ తొంగలింపన్
దనచేతోవీథిఁ గామోదరుని నిలిపి తత్కార్యమూహించుకొంచున్
జనుదెంచెన్వాణి లీలాసరభసగతి ఘోషంబు డాయన్ గడంకన్.

వ. ఇట్లు వచ్చి సహస్రగోపునిముంద కనతిదూరంబున నంత
రిక్షంబునఁ దనదివ్యయానం బదృశ్యంబై యుండ నియమిం
చి భూమండలంబునకు డిగ్గి నిజస్వరూపంబు జనుల కదర్శ
నీయంబని సుదర్శనీయం బగునొక్క మానుషీ రూపంబు
పూని మధురవాణి యని పేరు నిర్దేశించుకొని నిలిచి పొలు
చుటకు సంతసించి సురకాంతలు పుష్పవర్షంబులు గురిసి
రనంతరంబ. 49

సీ. గండద్వయంబునఁ గలికి లేనగవులు
రాజిల్లి వెన్నెలరసముఁ గురియ
వెడఁదలై తెలుపారు కడకంటిచూపుల
వెలిదమ్మి రేకులు వెల్లివిరియఁ

బద్మరాగంబుల పసమించు మృదుపద
చ్ఛాయ సంధ్యారాగ శంకఁ గొలుపఁ
జెవిదోయిఁ జెరివిన చెంగల్వవిరులకు
జుమ్ము జుమ్మని తేంట్లు గ్రమ్ముకొనఁగఁ
తే. గ్రొత్తముత్యాలకెంబట్టు కుచ్చు లమరు
పసిఁడివీణె కరంబునఁ బట్టి యుండె
లోలి మ్రోయంగఁ బారకురా లనంగ
మంద కొయ్యన వచ్చె నమ్మధురవాణి. 50

క. బెడఁగుం జనుఁగవ వ్రేఁగున
నడు మసియాడంగ నంచనడ నొయ్యారం
బడర నడువీథిఁ జనియెన్
బడిబడి నిలు వెడలి గొల్లపడుచులు చూడన్. 51

వ. ఇట్లు నిజవిభ్రమవిలాసంబుల ఘోషంబులు విభూషింపుచు మందయానంబునం జని యమందానందంబు డెందంబునఁ గందళింప న య్యరవిందలోచన యుచితప్రకారంబున సహస్రగోపునిమందిరద్వారంబు దఱియం జొచ్చి తదంతరాళంబున నొక్కయేకాంతగృహంబునఁ బద్మరాగవేదికామధ్యంబునఁ గనకలతాకీలితరత్నడోలికాసనంబునఁ బద్మదళోపధానంబున నొత్తగిలి చిత్తజాయత్తంబై యుత్తలపడుచిత్తంబున నిరంతరచింతాతంతుసంతానంబు చిక్కువడఁ గ్రొక్కారుమెఱుంగునుం బోలె నాభీలమదనకరవాలధారకు జలద

రింపుచు జాగరణోద్భూతరాగంబునఁ గోకనదదళోదరకాం
తి నపనయింపం జాలు వెడఁదకనుదోయి నెడ తెగక విభిన్న
సూత్రముక్తాఫలంబులం బోలెఁ దొరఁగు నశ్రుధారాలవం
బులఁ గుచకుంభంబు లలంకరింపుచు నిశాంతరజనీకాంత
బింబంబుపగిదిం గానవచ్చు పరిపాండురగండమండలంబునం
బాణిపంకజంబు హత్తించి వదనపద్మగంధంబునకుం గ్రందు
కొనునలిబృందంబులకు డగ్గఱ రాక మొగ్గరంబైనక్రొవ్వేఁ
డినిట్టూర్పులచేతఁ బరిమ్లానసహకారకిసలయంబు చందం
బునఁ గంది బిఱుసువారినవాతెఱయును ననంగజ్వరదాహ
భారంబునఁ దప్తకాంచనశలాకాకృతి ముట్టురాక వేఁడియై
కృశంబైనమేనుఁదీఁగెయు నింద్రనీలమాణిక్యతేజఃపుంజంబు
లు విడంబింప వెడవెడజాఱి వెన్నునం దూలు వేనలియును
నవస్థాంతరంబులు దెలుప, దూరీకృతాంగుళీయకహారకేయూ
రముఖనిఖిలపరిష్కారయు వివర్జితమృగమదకాశ్మీరఘనసార
గంధసారపంకచర్చయు విరహితసరసకుసుమమాలికానేప
థ్యరచనయు సఖీజనపరివృతయు నిరాలాపయుఁ గృష్ణలా
వణ్యగుణమణిగణనాతత్పరయు నైయున్న రాధాకన్యకం గ
నుంగొని తదాయల్లకోల్లాసంబుగా నెఱింగి మందస్మితా
పాంగరుక్చంద్రికలు కెలంకుల నలంకరింప నరవిరియొయ్యా
రంపుబాగున డాయంబోయె నట్టియెడ... 52

క. రతిదేవియొ కాక సర
స్వతియో గా కిట్టిరూపసంపద గలదే
క్షితి సతుల కనుచుఁ బరమా
ద్భుతమతులై సఖులు వేడ్కఁ బొదలుచుఁ జూడన్. 53

శా. ఆరాధాసతి యంతఁ గొంత మది ధైర్యంబూఁది తెల్వొంది గం
భీరప్రక్రియఁ గొంత మన్ననయు సత్ప్రీతి న్వివేకంబు బెం
పారం బీరము చూపఁ జేరువఁ దదధ్యాసీనయై వేడ్క న
న్నీరేజాక్షివిలాసముల్ మధురవాణీకాంత చూచి ట్లనెన్.

ఉ. ఈతరళాయతాక్షి రచియించెడిచాతురి యెట్లు గల్గెనో
ధాతకు ధాత చేత రచితం బగునే యిటువంటిరూపు నేఁ
జూతునకాదె యక్షసురసుందరులన్ సృజియించు వేళలం
దే తదనూన విభ్రమము లెక్కడి వా చిగురాకుఁబోండ్లకున్.

శా. సాక్షాత్పూర్ణసుధాంశుబింబమె ముఖాబ్జంబై నదీయింతికిన్
చక్షుల్ గావు చకోరదంపతులు జ్యోత్స్నాపూరముల్ గ్రోలనై
యక్షీణోత్సవలీల డాసినవి లేదా యీప్రసన్నత్వమున్
వీక్షారోచులు నొప్పునే సతులకు న్నెమ్మోమున న్గన్నులన్.

చ. అలికులవేణి మధ్యలత యాకసముం బుతరంగము ల్వళుల్
మలయసమీర మూర్పులు సమగ్రనితంబభరంబు సైకత
స్థలము దృగంచలప్రభలు చంద్రమరీచులు గాఁగఁ బంచత
త్త్వలసితమన్మథాంబుజభవప్రతిసృష్టియుఁ బోలెనొప్పెడున్.

సీ. అబల వేనలిలోని । యర్ధభాగము గాదె
పరఁగఁ జూచినఁ । గృష్ణపక్షతమము
హరిమధ్యగతిలోని । యష్టభాగము గాదె
తక్కినయైరావ । తంపునడక
సుదతి ఫాలములోని । షోడశాంశము గాదె
హరువహాళిశశిఖండ । మరసిచూడ
లోలాక్షి చూపుల । లోని వేయవపాలు
గాదె శంకింపంగఁ । గమలదళము

తే. కోకములు పాటలాధర । గురుకుచములు
వియ్యములు గావె వెడవిల్లు । వింటినారి
కామినీమణినూగారుఁ । గవలు గావె
యెట్లు వర్ణింపవచ్చు నీ । యిందుముఖిని. 58

సీ. కలికిసౌదామనీ । ఖండముల్ పసిఁడినీ
ర్వోసి మెత్తఁగ నూఱి । ప్రోవుచేసి
పరిపక్వబింబికా । ఫలరసంబులలోన
నవ్యవిద్యుల్లతల్ । నానవైచి
దాడిమీఫలబీజ । తతులలో నవ్యపం
కజరాగరత్నముల్ । గలయగ్రుచ్చి
కనకరంభాగర్భ । కాంతికలాపముల్
హస్తిహస్తమ్ముల । యందు నిలిపి

తే. యొడలు నధరంబు దంతంబు లూరుయుగము
నజుఁడు నిర్మింపఁబోలు నీ యబ్జముఖికిఁ
గాని నాఁ డిట్టిజిగియు రాగంబు వరుస
నున్నఁదనమును గల్గునే యెన్నిచూడ. 59

తే. లలనగళమును గటిమండలంబుఁ జేయ
నజుఁడు మదిఁ గోరి యన్యము లరసిచూచి
యొండ్లుగా వని హరియాజ్ఞ నుత్సహించి
నేర్పుతో శంఖచక్రముల్ నిలుపఁ బోలు. 60

సీ. ముఖచంద్రబింబంబు ముక్తాతపత్రంబు
చారుదృగ్జాలముల్ చామరములు
కటిమండలముగన కమయోరుపీఠంబు
మేనిమెఱుంగులు మేలుకట్లు[1]
పాదోష్ఠకరములు పంచపల్లవములు
పాలిండ్లు పూర్ణకుంభద్వయంబు
మృదులోరుకాండముల్ కదళికాస్తంభముల్
కంఠంబు విజయశంఖంబుఁ జేసి

తే. లలితసౌందర్యసామ్రాజ్యలక్ష్మి మెఱయ
సకలలోకైకవిజయదీక్షాధురీణ
గరిమ రతిరాజుఁ బట్టంబుఁ గట్ట నజుఁడు
నేర్పుతో నింతిరూపున నిలుపఁ బోలు. 61

1. గులమరినట్లు (మూ.)

వ. అని ప్రస్తుతించి యాశ్చర్యకౌతూహలాయత్తచిత్తయై శిరః
కంపంబుచేసి యాజగన్మోహనుం డగుపుండరీకాక్షునకు
నివ్విలాసవతి ప్రతి యౌ నని తలంచి తదభిమాన యాటయు
నిశ్చయించి తనవచ్చినకార్యంబునకు నిదియ యవసరం బని
పద్మాసనబంధంబునం జక్కనై వీణెయందలిపట్టుగవుసెన
వాయం దట్టి చేలాంచలంబులం గాయలు దుడిచి దేవీ!
యాకర్ణింపు మని పలికి యప్పుడు. 62

చ. కొలఁదిగ రాగభేదములకుం దగుసారెలు సారెకొత్తి తం
త్రులుకొనగోళ్ల మీటుచుఁజనుంగవ దండెయు మర్చికృష్ణలీ
లలు ప్రకటించి పంచమకలశ్రుతిమ్రోఁకు లిగుర్పరాధకున్
వలపులు చిల్కఁగ[1] న్మధురవాణి ప్రవీణతఁబాడె వీణతోన్.

క. సరసమృదుగానకళలం
గరఁగిన తచ్చంద్ర శాలికా స్తంభసము
త్కరమణిపుత్రిక లమరెన్
బురుషుల కౌఁగిళ్లలోని పొలఁతులవోలెన్. 64

చ. వికసితపంచమశ్రుతి నవీనరసస్థితిఁ బాడఁ దద్విపం
చిక చిగురొత్తఁగా దనరెఁ జిత్తజుఁ డుత్తలపాటుతోడిరా
ధిక నదరంట నేయఁగ ధృతిప్రమదామణియందియిచ్చు సా
యకనికరంబు నాఁగ నయనాభిరతిం గొనియాడఁ జిత్రమై.

1. చిల్కుచు (మూ.)

వ. ఇట్లు నిజప్రాణవల్లభాంకితంబు లగుగీతంబులు శ్రుతిభూషణం
బులుగాఁ బాడిన యచ్చేడియకు నపూర్వమనోహరరత్న
భూషణాంబరంబులు గట్టనిచ్చి గారవించి ప్రియవచనంబుల
రాధ యిట్లనియె. 66

ఉ. ఎక్కడనుండి రాక తరళేక్షణ! యెయ్యడ నునికి లీలమై
నెక్కడ కేఁగఁగాఁదలఁచి యిక్కడకుంజనుదెంచితొంటిమై
నిక్కము నేత్రపర్వమయి నీవు విలాసము మాకు నెంతయుం
మక్కువ గొల్పెఁ గైరవవనంబున కైందవబింబముం బలెన్.

వ. అని యడిగిన మధురవాణి యాకీరవాణి కిట్లనియె. 68

ఉ. ఎక్కడఁజెప్పుదానఁజరి యింపుకు నాల్గుముఖంబులందు నేఁ
ద్రొక్కనిచోటు లేదొకటి తోయజలోచన! మెల్లవారలుం
జక్కనిదాన వంచు నిను సన్నుతి సేయఁగఁ జూడవచ్చితిం
దక్కక యుండుదున్ దఱచు నందతనూజుని మందలోపలన్.

సీ. అప్పటప్పటికి వీ ణాభ్యాస మొనరింప
నను గూడి వాయించు నారదుండు
పంకజాక్షుఁడు నన్ను భారతీదేవి [illegible]
మన్నించు నాపేరు మధురవాణి
యే నెఱుంగని విద్య లెవ్వ [illegible]
పలుకుల మెప్పింతు బ్రహ్మనైన
నింగితాకారంబు లివి యని [illegible]
బరులచిత్తము నాకు [illegible]

V. R. NARLA MEMORIAL LIBRARY
D. P. R. I.
Acc. No.

తే. పురుషులును గామినులు నాకుఁ బొందుగాని
వారు లే రెవ్వరును విను వనజనేత్ర
యైన మిక్కిలి నామాట కాత్మ మెచ్చి
యెందుఁ బోనీరు నందజు మంద సతులు. 70

శా. బృందారణ్యకదంబవీథి సుమనోహృద్యంబుగా గోపగో
బృందంబుల్ దనచుట్టునుం దిరిగిరాఁ బెల్లుబ్బి శ్రీకృష్ణుఁడిం
పొంద న్వేణువుఁ బట్టినప్పుడు కృతప్రోత్సాహలై గోపికల్
మంద న్వెల్వడి రాఁగఁ జూడవలదా మా [1]పందులీలాగతిన్.

క. అటువంటివేళఁ జేతః
పుటముల నానందరసము పొంగఁగ లీలా
నటమోహనమూర్తిఁ గృపా
కటాక్షు హరిఁ జూడలక్షు కన్నులు వలదే. 72

శా. శ్రీకృష్ణుం డొకవేళ వల్లవకులస్త్రీరాజిపై లీలమై
నాకర్ణాంతదృగంతవీక్షలలవో కల్లార్ప నొప్పెం జుమీ
రాకాచంద్రమరీచులై యమృతధారాశ్రేణియై శ్వేతనా
ళీకానీకములై సురద్రుమనవవల్లీజాలమై బాలికా! 73

సీ. వారిజనేత్రు తేజోరాశిలో నణు
మాత్రంబు భానుమన్మండలంబు
నందకపాణిదృగంజలినాంతరంగత్కృ
పాసుధారసవీచి పాలకడలి

---

1. మాత్రోద్దు (మూ.)

మదనగోపాలుని మధురమందస్మిత
    బింబము పున్నమచందురుండు
నందనందను పాదనఖవిభ్రమంబు లో
    పలి పదాఱవపాలు భావసూతి

తే. యతులితైశ్వర్య శుభలక్షణాన్వితుండు
మాయినీతత్త్వవిద్యానిధానమూర్తి
ఘోషకాంతాపయోధర భూషణంబు
తరమె బ్రహ్మకు నైన మాధవునిఁ బొగడ. 74

సీ. జలజాయతాక్షువక్షస్స్థలిఁ జేర్పని
    కుచములు కుచములే కోమలాంగి
నందజుసౌందర్యకందళుల్ చూడని
    కన్నులు కన్నులే కలువకంటి
పద్మనాభుని పాదపద్మముల్ సోఁకని
    కరములు కరములే కంబుకంఠి
దేవకీసుతుని వా తెఱచవిచూడని
    నాలుక నాలుకే నాగయాన

తే. యచ్యుతున కెప్పుడునుగొల్ల లాడనీని
జవ్వనము జవ్వనమె పూర్ణ చంద్రవదన!
గోపకులసార్వభౌముని గోష్ఠిఁ గనని
పడఁతి జన్మంబు జన్మమే పల్లవోష్ఠి. 75

ఉ. భావజమంత్రశాస్త్రపదభంగు లెఱుంగఁగఁ జెప్పి సత్కళా
భావరసస్థితు ల్దెలిపి పైకొనుసిగ్గు నెడల్చి గోపక
న్యావళిఁ బెక్కుచందములనందముగాఁగయిసేసి తెచ్చి [1]యా
దేవకిపట్టిఁగూర్తు మదిఁ దియ్యము నెయ్యముఁ దొంగలింపఁగన్.

క. ఉల్లమాలయందు నిబిడా
యల్లకభారములు వెలుఁగునప్పుడు నేనా
వల్లవకాంతల వల్లవ
వల్లభునిం గూర్తు నేర్పు వైఖరి మెఱయన్. 77

క. ఏతలఁపైనను దాఁపక
నాతోడం జెప్పు మన్న నంగృష్ణుఁడు దా
రేతలఁపైనను దాఁపక
నాతోఁ జెప్పుదురు ప్రియము నను గోపసతుల్. 78

గీ. నన్నుఁ బ్రాణంబకాఁ జూచు నందజుండు
గోపికలు నల్లచూతురు కువలయాక్షి
వారికే యేల నినుబోఁటివారి కెల్ల
నేను వశ్యను జువ్వె మన్నించిరేని. 79

వ. ఒక్కనాఁడు వ్రేపల్లెలోనం గథానుకథనంబున యశోదా
నందులముందఱ నీప్రసంగంబు వడినసమయంబున మున్న
నిన్నుంజూచిన బంధుజను లక్కుమారి సర్వలక్షణసంపన్న
యని సన్నుతింపఁ గ్ణానందంబుగా విని వారు మనకృష్ణు

1. తాల్చి (మూ.) తార్చి?

నకుఁ బెండ్లిసేయుదుమా యని పలికినమాటలకుఁ దదా
సక్తచిత్తలైన గోపాంగనలు గలంగంబాఱి లేతమొగంబు
లైరి. అట్లు నిజమైన నేమగువారలో కాని నినుబోఁటి
బోటిగదా మాకృష్ణునకుం బ్రాణేశ్వరి యయ్యెనేని యేమి
చెప్ప. రతిమన్మథులచందంబునఁ బ్రీతివసంతులకైవడి శచీ
దేవేంద్రుల లక్షణంబున రోహిణీచంద్రులపగిదిఁ బార్వతీపర
మేశ్వరులరూపున మనోహరదాంపత్య సౌభాగ్యంబున విల
సిల్లెద రటువంటిప్రయోజనంబులు దైవికంబునఁ గాక యేల
సిద్ధింపనేర్చు, మీయిద్దఱకు నొద్దిక యయ్యెనేని బ్రహ్మ
దేవుని శిల్పప్రయాసంబు సఫలంబు గాదె; తగినకన్యకుఁ
దగినవరుండు గల్గినఁ బసిండికిఁ బరిమళంబు వచ్చినయట్ల
కాదె! యిప్పని సంఘటింపవచ్చు. నీహృదయంబుకొలంది
వింతవార మెఱుంగ మెవ్వరితలంపు లెవ్వరి కెఱుంగవచ్చుఁ
బ్రసంగవశంబున నిట్లాడంబడెఁ గాక యీతలంపులకు మా
కుఁ గారణంబేమి? యది యట్లుండెఁ ద్రైలోక్యసుందరీ
రత్నంబ వగునిన్నుఁ గన్నులపండువుగాఁగఁ జూడంగలిగె
నింతియచాలు; నీవంటి యువతి నెందునుం జూడము. నిన్నుం
బాసి చనుటకు మనం బొప్పకున్నయది- నీవు చేసినప్రియం
బును నీచెలువంబును మాగోపికలముందట ముకుందుండు
వినం జెప్పుకొనం గలిగె. జరాసంధశిశుపాలాదిరాజుల యా
స్థానంబులకుంబోయి మరలివచ్చుచున్నదాన ననేకదినంబు

లాయెఁ గృష్ణావలోకనంబు లేదు. శీఘ్రంబుగం బోవలయు
నని సరసనిపుణభావంబునం బలికిన— 80

చ. అమృతరసోపమానమధురాక్షరతద్విశదోక్తుల న్మదిన్
భ్రమదరసప్రపూరములు పైపయిఁ బొంగఁగ నింగిముట్టియ
య్యమృతమరీచిచంద్రికల నంబుధివీచియుఁ బోలె రాధికా
రమణి దనర్చె నప్డు రతిరాజధనుష్కళ వన్నెకెక్కఁగన్.

వ. ఇట్లు హర్షోల్లాసంబున నుల్లంబు మల్లడిగొన వల్లవి మధుర
వాణి కిట్లనియె. 82

గీ. ఎవ్వరోయని యిందాఁక నెఱుఁగనైతి
ని న్ననాదరభంగి నో నీరజాక్షి
వింతదానవె నాకు సద్వినయమూర్తి
చాలఁ గూర్చిన నాప్రాణసఖివిగాక. 83

సీ. సద్వివేకనిరూఢ సౌజన్యశీలవు
సుస్నేహసౌహార్ద సులభమతివి
శ్రవ్యశకోక్తికౌశలకథాసరణివి
నిన్ను వర్ణింపంగ నేర్తుమెట్లు
నీమంచితనమును నీప్రియంబును నీప్ర
వీణత్వసరణియే వెలఁదికైనఁ
గలుగునె మఱి నీకె కాక లోకంబున
మాననీయవు నీవె మధురవాణి.

ఆ. యతివ మధురవాణి | యనుపేరు సార్థంబు
నీకు నిన్నుఁ బోల | నీవె నేర్తు
గాక యొరుల సాటి | గాఁ జెప్పవచ్చునే
చెప్పనెడల వాణిఁ | జెప్పవలయు. 84

క. దీపితభంగాతనుసం
తాపౌర్వానలభరమునఁ | దలఁలెడు మోహా
కూపార మీఁద నిపుడు
నాపాలికి నోడ వైతి | నలినదళాక్షీ. 85

వ. అది యెట్లంటేని మన్మనోభిప్రాయం బెఱింగించెద నాకర్ణింపుము. 86

ఉ. సందడిఁ బర్వు కోరికలు | సారెకు సారెకు నబ్ధివీచికా
బృందము లట్లు డెందమునఁ | బెల్లయి యుబ్బఁగ బాల్యవృత్తిమై
నందనిమ్రానిపండులకు | నఱ్ఱులు సాపఁగఁ బోవుభంగి నో
యిందునిభాస్య! శౌరి వరి | యింపఁ దలంపున నున్నదాననేఁ.

క. సులభముగాని ప్రయోజన
మలవడునే నీకుఁ జేయ | నంటివ యేనిన్
గలకంఠి! యతఁడు సేవా
సులభుండవుఁ గాఁడో! యరసి | చూడుము మదిలోన్.

ఆ. అనిన మధురవాణి | హర్షించి యా యింతి
తలఁపు నిశ్చయంబుఁ | గొలుపఁ బూని

సందియంబు గలుగ * సరసోక్తి నైపుణి
నెఱిఁగి యెఱుఁగ నట్ల * యిట్టులనియె. 89

ఉ. వాక్యములిట్లు సూహృదయ * వాసనయెట్లొకొ కాని, శౌరితో
నైక్యము గల్గె నేని వినవమ్మ సువర్ణకలాపయుక్తమా
ణిక్యశలాకవోలె రమణీయతఁ దాల్పవె నీవు నవ్యచం
ద్రక్యధిరాజ బర్హసమతాభరణక్షమ కేశమంజరీ. 90

వ. అని సంశయంబుగాఁ బలికిన, 91

క. ఏటికి ననుమానించెదు
జోటీ యామేటి గవయఁ * జూడక యొకనిం
గీటసమానుని మదిలోఁ
బాటింతునె? హరిణి వృకముపైఁ బడఁజనునే. 92

వ. అని యుల్లాసంబున, 93

శా. దోరాందోళనలోలకంకణమణి * స్తోమాభిరామ ప్రభా
గారంబై తమురస్థలంబు మెఱయంగాఁ గంఠదేశంబునన్
గారామారఁగఁ బువ్వుదండ లిడి లోకంబెల్ల వీక్షింప నే
సారోదారమతి న్వరింతు హరి సాక్షాదైక్షవాస్త్రాసనున్.

గీ. తల్లియును దండ్రియును నీదు * తలఁపుకొలఁదిఁ
జాగనిత్తురె యంటివా * జలజనేత్ర
కృష్ణవర్త్మాభిముఖతఁ దక్కించిరేనిఁ
గృష్ణవర్త్మాభిముఖతఁ దక్కింపఁగలరె. 95

వ. కావున నింకఁ గాలక్షేపంబు సేయక చని యస్మత్ప్రియంబు
గాఁ గాంతునితో నేకాంతగోష్ఠి నిష్టవాక్యసరణి నానా
విధంబుల మద్వ్యథం బెఱింగించి తుది నిట్లనుము. 96

సీ. చంద్రమరీచిసం ॰ చయబాడబానల
జ్వాలాముఖములకు ॰ వచ్చుననుము
బాలరసాలద్రు ॰ పల్లవతీక్ష్ణకా
క్షేయోగ్రధారకు ॰ డాయుననుము
రాజీవమకరంద ॰ రసఘోరవిషపూర
పానంబు సేయంగఁ ॰ బూనుననుము
కలకంఠకంఠహుం ॰ కారనిర్ఘాతపా
తములకు నెదురెక్కఁ ॰ దలఁచుననుము.

తే. మండలీభూతకోదండ ॰ చండబాహు
దండకందర్పకాండ ప్ర ॰ కాండవృష్టి
మునుఁగు ననుము కృపాదృష్టి ॰ మనుప వేని
నీకుఁ బ్రాణంబు లర్పించు ॰ నిక్కమనుము. 97

వ. అని యిట్లు మన్మథోద్రేకంబున విగతలజ్జాభిమానయై యను
మానింపక తెంపుకలిమిఁ బ్రౌఢవచనంబులు పలికిన విని
యప్పల్లవాధర రాధ కిట్లనియె. 98

గీ. నిక్కముగఁ దెల్పితివి నాకు ॰ నీతలంపు
దాఁచ కెంతయు; నీక నాకు ॰ దాఁచరాదు

ప్రాణసఖులకు దాఁచెదు పనులు గలవె
వెలఁది! చెప్పెద వినవమ్మ వీను లలర. 99

చ. త్రిభువననేత్రపర్వభవ దీయమనోహరరూపసత్కళా
విభవము లెల్ల నారదుఁడు వేయివిధంబుల మున్నె చెప్పినాఁ
డభినవలీలఁ గృష్ణునకు నంబుజలోచన దాన నా జగ
త్ప్రభుఁడునునీకునై మదనబాణపరాజితుఁ డయ్యె నేమనన్.

క. జలజాక్షుని విరహాగ్నికిఁ
గొలఁదేమని చెప్పవచ్చుఁ గోమలశయ్యా
కలితనవకుసుమములు ని
ప్పులు బోలెన్ రాఁజుమడుఁ బూర్ణేందుముఖీ. 101

క. కంతుశరానలకీలా
సంతప్తస్వాంతుఁ డగుచుఁ జల్లని నీదో
రంతరముఁ జేర్చుమని య
త్యంతము హరి నన్ను నభయహస్తము వేఁడెన్. 102

వ. ఇవ్విధంబున భవద్వియోగభారంబునఁ గొందలపడు డెందం
బున ముకుందుండు మన్నించి నన్ను నీపాలికిఁ బుత్తేర వచ్చి
నీహృదయాభిప్రాయం బెఱింగితిఁ; దలంపు తలంపునం గలి
సె. నీవు చేసినపురాకృతపుణ్యంబులు ఫలించె; నింక నొండు
తలంపకుము; మీయిద్దఱయుద్యోగంబు శీఘ్రంబుగ సఫలం
బయ్యెడు మని పలికి తగు తెఱంగున నక్కుమారి వీడుకొని
మందవెడలి యథాస్థానంబున నిజరూపంబు దాల్చి విమా

నం బెక్కి గగనమార్గంబున మరలి వచ్చి తద్వృత్తాంతం
బంతయు సవిస్తరంబుగాఁ గృష్ణునకు విన్నవించి వెండియు
నిట్లనియె. 103

సీ. ప్రాణముల్ గనుపట్టు మాణిక్యపుత్రియో
నడయాడ నేర్చిన నవ్యలతయొ
లావణ్యరసము బాలారూపమొందెనో
మాటాడ నేర్చిన మరునిశరమొ
సిరిపట్టి విజయలక్ష్మీకళాగర్వమో
యజునృష్టివిద్యారహస్యగతియొ
భావజుమంత్రాధిదేవతయో జగ
ద్విదితసమ్మోహనవిద్య పెంపొ
తే. కల్కిరాయంచయో చంపకప్రసూన
మాలికయొ యంచుఁ దలఁచి నామనములోన
నరుదువడి కంటిఁ దద్రూప మంబుజాక్షు
రాధసరి లేదు సతి జగత్త్రయము నందు. 104

వ. అదియునుం గాక నిన్ను వినుకలిం దగిలినయది మొదలు,

మ. మరులావణ్యకళామహత్త్వములు యుష్మద్విభ్రమశ్రీలలో
బరమాణ్వంశము నీపదాబ్జనఖశోభం బోలఁడా చంద్రుఁడం
చరవిందానన నీవిలాసములు చిత్తాంభోజమం దెప్డు సం
స్మరియించున్ గవగూడు వేడుకలఁ గృష్ణా! వల్లవీవల్లభా!

శా. పుష్పం డేసియు వోసి మాధవుఁడు సంపూర్ణేందుఁడన్ సానపై
మవ్వం బొప్పఁగఁ గప్పురంబిడుచుఁ బ్రేమందీసి గంధద్రవం
బవ్వారిన్ మెయినిండ మెత్తియును జల్లార్పంగ లేఁడన్న చో
నవ్వామాక్షికిఁ దాప మేమనఁగఁ గృష్ణా! వల్లవీవల్లభా !

వ. అని తదవస్థా విశేషంబు విన్నవించి తత్ప్రసాదంబు వడసి భారతీదేవి బ్రహ్మలోకంబునకుం జనియెఁ గృష్ణుండును దద్వచనంబులఁ గొంత యూఱడిల్లి సమయంబు వేచి యుండె నంత. 108

గీ. ప్రాణవల్లభ సత్కథార్ణవము నందుఁ
దెఱివ హృదయాంబుజాతంబు దేలి తేలి
నిగుడు వాంఛాతరంగముల్ నింగి ముట్ట
మోహరసపూరములలోన మునిఁగె నపుడు. 109

ఉ. అక్షయబాణతూణధరుఁడై విజయుండయి సవ్యసాచియై
మైక్షవధన్వి రాధహృదయం బదరంటఁగ నేయఁ జొచ్చెఁ బ్ర
త్యక్షముగాఁగ డాకొని మదాలి గుణధ్వని సోడుముట్టఁగా
నక్షుభితోగ్రకోకిలభటారభటుల్ చెలఁగ న్మహోద్ధతిన్.

ఉ. నవ్వులు మాలె విచ్చె వదనంబు వికాసము గన్నుఁగోనల
న్నవ్వుఁ జూపు గుంటువడె మాసెఁ దనుద్యుతి వేఁడి యూరుపుల్
నివ్వటిలెం గపోలయుగళిం దెలుపెక్కెఁ గృశించె నంగముల్
పువ్వులవిల్తు బారిఁబడి పొక్కెడు నమ్మదకీరవాణికిన్.

క. తరుణికిఁ గళ దినమయ్యెన్
బరికింప దినంబు నొక్కపక్షం బయ్యెన్
మఱి పక్షం బేఁడయ్యెను
గర మరుదుగ నేఁడు బ్రహ్మకల్పం బయ్యెన్. 112

శా. నాఁడు న్నాటి కవస్థ లెక్క మదిలోనం గోర్కు లంతంతకున్
గూడం ద్రోయుచు నివ్వెఱం దగిలి దృగ్గోళంబుల న్వేఁడినీ
రోడన్ వాడినమోముతోడ హృదయం బూటాడ వేధించుపూ
బోఁడిన్ రాధికఁ జూచి నెచ్చెలులు నేర్పుల్మీఱ బోధింపఁగన్.

క. తలఁచి తమలోన నిట్లని
రలివేణిన్ ముగ్ధ దీని నారామములో
పలికి నెలయించి క్రీడల
మలయుచు నీచింతఁ గొంత మాన్పద మనుచున్. 114

క. పల్లవసుమనః ఫలసం
పల్లలితము నవ్యపుష్పమధుకరకీర
ప్రోల్లాసమునై మన దృ
గ్వల్లుల కింపొసఁగుఁ బ్రమదవనము మృగాక్షీ! 115

వ. అని మెలయించుకొని పోయి యుద్యానంబుఁ బ్రవేశించి రప్పుడు. 116

సీ. రాజీవభవుఁ డహోరాత్రంబు నొక్కంత
సేసి తూఁపఁగ నిడ్డ త్రాసనంగ

విరహిణీవిరహుల ప్రీడాభిమానము
లోలఁగించి కవగూర్చు చెలియనంగఁ
గోకిలశుకచంచరీకబృందములకు
లబ్ధమైన తపఃఫల మ్మనంగఁ
త్రిజగతీవిజయసిద్ధికి సమ్ముఖుండైన
కంతుయాత్రాలగ్న కాలమనఁగ

తే. మిహిరశశిమండలములకు మెఱుఁగు లిడుచు
సకల దిఙ్మండలములఁ బ్రసాదలక్ష్మి
నెలవు కొలుపుచు సర్వజీవులును వేడ్క
నుల్లసిల్లంగ వచ్చె మధూత్సవంబు. 117

సీ. యోగబలమునఁ గర్మంబులూడ్చి పొల్చు
పరమయోగీంద్రవరులకుఁ బాటియగుచుఁ
గ్రమముతోడఁ బురాణపత్త్రములు రాల
నవనిజంబులు వొల్చె వనాంతరమున. 118

క. హరి దూఱనేసి రక్తము
దొరఁగెడు నస్త్రముల మన్మథుఁడు రాధిక రా
కరయుచు నీరార్చెడుగతిఁ
గరవాఁడి చిగుళ్ళు మెఱసెఁ గాననవీథిన్. 119

క. కుసుమజ్యోతిర్జాలక
కిసలయరాగప్రభావి కీర్ణాంబరమై

పొసఁగె వనపఙ్క్తి ద్విజరా
జసమాశ్రిత యగుచుఁ జరమ సంధ్యయుఁ బోలెన్. 120

చ. ఉరుకుచహేమకుంభముల నూఁదికృశోదరిగాఁగిలించినన్
గురవకధారుణీరుహము కోరకకంటకపంక్తులన్ మరం
దరసపరంపరాశ్రుజల ధారలఁదేతఁ గృతాపరాధియై
చిరసమయంబు వాసి కవ చేరినవేడుకకాని కైవడిన్. 121

క. నారీమణులు గటాక్ష సు
ధారసము వసంతకేళిఁ దనపైఁ జిమ్మన్
వారిపయిఁ దిరుగఁ బ్రియుగతిఁ
గోరి తిలకతరువు గురిసెఁ గుసుమరసంబుల్. 122

క. రాకేందువదన పదము ల
శోకవికాసప్రసాద సుముఖములు క్రియా
నీకముల కగుట యరుదె య
శోకము వికసించె నడుగు సోఁకినమాత్రన్. 123

క. వలరాచవాని కేళిన్
గులికెడు మణితముల వెట్టి గొనరే దయితుల్
కలవాణుల వెడవెడ పలు
కులసైతము తత్క్షణంబ గోఁగులు పూచెన్. 124

క. ననిచె నవసిందువారము
వనితలు నిశ్వాసగంధ వాయువు లొసఁగన్

మొనసి యళు లూర్పఁ దావులు
గొనుచుం బూదావిఁ గొనుచుఁ గ్రొవ్వలఁదేలన్. 125

క. నవకనకచందనద్రుమ
మువిదలు కరవాఁడిగోళ్ళ నొత్తినఁ బూచెన్
బువ్విలుతుఁ డేయుతూఁపులు
తవిలి విరహిఱొమ్ము దాఁకి తల వెడలుగతిన్. 126

క. సుందరి ముట్టిన నవమా
కందము సుమనస్తబక విగళితమరంద
స్యందమునఁ దోఁగెఁ బురుషులు
కందర్పాతురులు కళలఁ గరఁగుట లరుదే. 127

క. కేళిన్ గురుకుచపాళిక
లాలతు లొనరింప సంగతాళియు రసధా
రాళలసత్కుసుమస్తబ
కాళిపరాగాళియును బ్రియాళువు దనరెన్. 128

గీ. అధరమధురసుధాపూర మహరహంబుఁ
గ్రోలువారివికాసంబు తేల చెప్ప
భామ గండూషహాలమైఁ బడ్డమాత్రఁ
బొగడఁ జిత్రంబుగాఁ బూచెఁ బొగడమ్రాను. 129

గీ. ననిచి వికసించి పొదలెఁ బున్నాగతరువు
బింబికాధర దను ముద్దుపెట్టుకొన్న

నదియు విరహాగ్ని శోషించి నట్టిప్రియునిఁ
దెప్పిఱిలఁ జేయునమృతంపు తెప్పగాదె. 130

సీ. సిద్ధయోగీంద్రుని చెలువున నొకచోటఁ
జాలఁబుప్పొడిభూతి చల్లిచల్లి
మద్యపానాసక్తు మాడ్కి నొకచోటఁ
గుసుమరసంబులు గ్రోలి గ్రోలి
పాటచ్చరునిభంగి బరిమాటి యొకచోటఁ
జులుకనఁ బూవరిండ్లఁ జొచ్చి చొచ్చి
సూత్రధారివిధాన సొంపార నొకచోటఁ
గలికితీఁగెలకాట గఱపి కఱపి

తే. పాంథుకైవడి డస్సి భూపాలుకరణి
దిశలఁ గైకొని తలవరి తెఱఁగుమీఱ
నన్నిచోటుల నరసి పుష్పాస్త్రుపగిదిఁ
దనువు దోఁపక వనమారుతంబు వొలసె. 131

సీ. సూర్యేందురశ్మలఁ జొరనీక జొంపము
లీనిటి కెంపారెడు లేఁ జిగుళ్ళఁ
జిగుళులు గబళించి పొగరుగుత్తుకలతోఁ
గొమ్మల నెలిఁగించు కోకిలములఁ
గోకిలమ్ములఁ గ్రమ్మి కొనితేనెలానఁబూ
గుత్తులపైనాడు కొదమతేంట్లఁ

దేఁటిమొత్తములకుఁ దెలిపీక పరిపక్వ
          ఫలరసంబులఁగోరులు చిలుకమూఁకఁ

తే. జిలుకతెక్కలఁ బుప్పొడుల్ చిలికిపువ్వు
గుత్తు లెగవైచి చిగురుటాకులు విదిర్చి
కలయఁ దిక్కులఁ దావులు గ్రమ్మఁగొలుపు
తెమ్మెరల నొప్పెఁ జూతపోతమ్ము లెల్ల. 132

ఉ. మీఁజినకీరపోతములు మేలిమిపండుల వాఁడిచంచులం
జీరిన జాటి తద్రసము శీకరపఙ్క్తులు దూలి నల్గడన్
జోరున గుర్వఁదొల్కరని చూచిమదోత్కటనీలకంఠముల్
గేరుచుఁ దాండవించి తిలకించు రసాలసమీపభూములన్.

ఉ. కోరికమల్లికాకుసుమకోరకహారయు భృంగవేణికా
భారయు మంజరీస్తనయుఁ బల్లవపాణియునై విలాస మే
పార వనాధిదేవత ఝుషాంకునకీయ ధరించినట్టి వె
య్యారతులో యనంగఁజను హాటకచంపకకోరకావళుల్.

క. ఘనఫలభారంబున జ
క్కని నవఫలపూరలతిక గనుపడె నునుగా
డ్పునఁ దూఁగాడుచుఁ గుంభ
స్తనభరమున విఱ్ఱవీఁగు జవ్వనివోలెన్. 135

గీ. అగ్రసంస్థితమధుకరం బగుచు నేత్ర
మోహనస్థితి నగిసెపూ మొగ్గయొప్పె

నీలమాణిక్యమునఁ గుప్పె నిలిపినట్టి
కంతు వెండొఱ వంకిణి కత్తివోలె. 136

గీ. చంచుపుటమునఁ గోయిల సగము గఱచి
పట్టనొప్పారె సహకార పల్లవంబు
పూని మధుకర్మకారుండు సానఁబట్ట
యంత్రమున నిడ్డ మదనుని యలుఁగువోలె. 137

వ. మఱియు నచ్చటచ్చటఁ గన్నిచ్చవచ్చినపచ్చిక విచ్చలవిడి మేసి నిర్మలంబులైన యాలవాలపయఃపూరంబులం గ్రోలి క్రొవ్వి యథేచ్ఛంబుగా నిధువనక్రీడ లాచరించి పారవశ్యంబునుం బొంది సుస్నేహానుబంధంబునం బాయక యొండొంటికి నఱ్ఱునం జేర్చియున్న మృగీమృగంబులచేత నొప్పుచు నీరంధ్రంబులైనపూఁబొదరిండ్లను బువ్వుఁదేనెలం దేలి తూలి చంచరీకజాలంబు పుష్కరపదం బాచ్ఛాదించినం జూచి కారుకాలంబని చెలంగి యంగభవసామంతబిరుద చిత్రాతపత్త్రంబులు గ్రందుకొనె ననుటకుఁ దావలంబైన సముద్ధృతకలాపజాలంబు సొంపారఁ గేరుచుఁ దాండవంబులు చూపుమదశిఖండిపోతంబుల కేకాస్వనంబులును దరుకోటరక్రోడంబులు నీడంబులు సేసికొని నలుదిక్కులం బక్వంబులైనఫలంబులు తినివచ్చి మదించి సురాళంబునఁ గరాళింపుచు మరుసాహిణంబు లివియని తెలుపుకలికి చిలుకమూఁకలును గలహంససారసక్రౌంచాదిశకుంత సంత

తులు బిసకిసలయచ్ఛేదామోదకషాయకంఠంబుల నుత్కం
ఠం జెలంగుచుఁ జేయుమదకలకేంక్రియారవంబులుం గలిగి
వికచకమలకహ్లారషండమండితంబులై యగాధపాథఃపూరం
బులైన కాసారంబులను సముత్తుంగ విలసితకాదంబినీజాలం
బు లగుమణిమయ క్రీడాశైలంబులను నలరి వైకుంఠనగరం
బునుం బోలె హరిప్రియాస్పదంబును, బ్రహ్మపదంబునుం
బోలెఁ బున్నాగవర్జితంబును, శంకరు వామభాగంబునుం బో
లె హైమవతీమనోజ్ఞంబును, స్వర్గలోకంబునుం బోలె నైరా
వతశోభితంబు, నప్సరోభువనంబునుం బోలె రంభావిలసితం
బును, శబ్దశాస్త్రంబునుం బోలెఁ ద్రిలింగసంగతంబును, వార
వనితాకుచమండలంబునుం బోలెఁ గరజలేఖాలంకృతంబును
నై విడంబించు నయ్యారామంబున నవ్వధూమణులు రాధా
కన్యహృదయంబున కింపు పుట్టింపఁ బుష్పాపచయక్రీ
లొనర్పం దొడంగిరి. 138

క. కొందఱు పొన్నలుఁ గొందఱు
కుందకములు చంపకములుఁ గొందఱు మల్లెల్
కొందఱు కోసిరి పైమక
రందస్యందంబునుం బరాగముఁ దొరుఁగన్. 193

గీ. తొయ్య లొక్కతె తనచన్ను దోయిఁ గప్పు
కొన్నపుష్పాళ్లు పూఁదేనె గ్రొచ్చిపాఱఁ
గొమ్మ చేపట్టి పొన్నలు గోయ నొప్పె
నించువిలుకాని కేలి మత్తేభ మనఁగ. 140

ఉ. నెయ్యఁపుబోటికత్తియల నేర్పునఁ గన్నొఱఁగొక్కఁ పూఁబొదన్
బయ్యెద జాఱ వేగమునఁ బైదలి యోర్తు ప్రసూనసంహతిన్
గొయ్యఁగ దానిచన్ను లొకకోమలి దాఁబువుగుత్తులంచునో
య్యెయ్యన వచ్చిపట్టె నది యుల్కిపడన్ దనరెండుచేతులన్.

గీ. పైఁటయెడలి యురోజముల్ బయలువడఁగఁ
గోలన నొకకొమ్మ తామరల్ గోయుచుండఁ
గలికి తరఁగల నీఁదు జక్కవలు వోదివెఁ
దమకొలము విందు లని వచ్చి తత్కుచములు. 142

క. బాలామణు లొక్కొకయెడ
నాలోలైలాలతాగతాళులు నలి నే
చ్ఛాలీలల వ్రాలఁగఁ గే
ల్ద్రోలు చలాచలత దాఁపు రెదురు పయ్యెదలన్. 143

గీ. క్రొత్తగురివెందపూసల గుబ్బసరము
రాధకుచములఁ గూర్చి గారాన నొకతె
యది దనర్చె సువర్ణశృంగాంతరమునఁ
జాల నొప్పారు ధాతునిర్ఝరము వోలె. 144

గీ. ఆరఁ బండిన దొండపం డనుచుఁ బ్రేమఁ
జిలుక గఱచె నొకర్తు కెంజిగురు మోవి
దానిఁ జోపఁగ లేమావి తలిరు లనుచు
కొఱుకఁ గరములఁ బఱతెంచెఁ గోకిలములు. 145

సీ. కొలఁకుల క్రేవ నం|చల దూరమునఁ జూచి
చెలు లని యొకయింతి | చేయివీచెఁ
గాంత యొక్కతె బోటి|కత్తె చీఱినఁ గల
కంఠకూజిత మని | కదలదయ్యె
బాలిక యొకతె త|మాలగుచ్ఛంబు పై
నలిపంక్తి సఖికురు | లనుచుదువ్వె
నలరు లేఁదీఁగె వ|యస్యయనుచు నొక్క
చెలువ యొయ్యొయ్యనఁ | జేరఁబోయె

తే. ముదిత యొక్కతె మోదుగు|మొగ్గఁ గాంచి
యెలమిఁ జిలుకని దొండపం | డిడఁగఁ జనియె
గమనవాగ్వక్రతావిభ్ర|మములు ముఖము
నీడుపడఁ దోఁటలోఁ గ్రీడ | లాడునెడల. 146

సీ. గురివెందపూవుఁ బం|దిరుల దట్టనిచల్ల
నీడల నలపాఱి | నిలిచి నిలిచి
పొదరిండ్ల కెలఁకులఁ | బొంచి మయూరపో
తంబులఁ బట్టంగఁ | దారి తారి
మృగశాబములఁ బట్టి | తగిలి యన్యోన్యదృ
గ్విలసనస్ఫురణల | వెదకి వెదకి
కర్పూరకదళులఁ | గర్పూరఖండముల్
పొడిసేసి మైనిండఁ | బూసిపూసి

తే. చిలుకలకు ముద్దు పలుకులు చెప్పిచెప్పి
యింపుపలిగాడ్పులకు నెదు రెక్కి యెక్కి
పికములకు మావిచిగురాకు వెట్టి పెట్టి
ప్రమదవనకేళి సలిపిరి పద్మముఖులు. 147

వ. మఱియు నవ్వాలుఁగంటు లంటువాయక బోటికత్తె మెత్త
మెత్తన మేలాటలకు నూలుకొలిపి యంచెలంచెలై కలికిరా
యంచలక్రించుటెలుంగుమ్రోఁతలకు నూఁతలై వలుఁదపి
ఱుందుల ప్రేఁగునఁ దూఁగక జడనుపడునడల నల్లనల్లన
మ్రోయురవళియందియల మొరపంబులు మాటిమాటి కొ
య్యారంపు సయ్యాటలవలన జాఱుకట్టుకొంగు చెఱంగుల
రారాపునం జేసి చెలంగు కట్టనిమాసికంబుల మొలకట్టుచ
ప్పుళ్ల కుప్పరం బెగసి సిరిపట్టి బింకపుఁ జన్నులుగలమగటి
మిచాటి చెప్పుచొప్పునఁ గ్రొవ్విరిదండలకు దండలై గ్రాలు
వాలికనిడుదజడపొల్లెంబులు సరపూలమెత్తునం బెనంగొని
చిలుకవారువంబులవానికిం బలువన్నె కుచ్చు లచ్చుకట్టి
కట్టాయితంబు సేసి కానుకవెట్టిన నల్లపట్టు కీలుసమ్మెట
లనులాగున బాగుమీఱు వాలికమీనుపిల్లల నుల్లసం
బాడు నిడువాలుఁ జూపులు కాటుకకనుచాయలం బెసర
నలువంకల వలరాచవానిగెల్పుఁ దెల్పుటకై కలువఱేకులు
గలయఁగ్రుచ్చి కట్టిన వెలిదమ్మిఱేకుల కలువడంబుల పగిది
నిగుడుచుండఁ బసిండికుండలచందంబున నందంబు లైనమె

ఱుంగుఁ జన్నులు క్రొత్తముత్యాలపేరులం గూడి వలతేని చేతిప్రోదులం బెరఁగి క్రొవ్వుల నివ్వటిల్లుచుఁ గవ వాయక పాయనిమచ్చికల విచ్చలవిడి నింపుసొంపులఁ గలసి యలసి దప్పిదెప్పరంబుగ వలసినట్టు వెలిదమ్మిదూండ్ల ఫ్వళించు కలికి వలజక్క వలమూపున నేపుఁజూప నేలఁ దోలంకు తొడవులై మేనిమెఱుంగులు తుఱంగలిగొని బంగరుతళుకులు వెదచల్లి, బెల్లుబ్బి గబ్బిజవ్వనంబున నదటెక్కి యెక్కడఁ జూచినఁ దారమై నిలువుటద్దంబులు వేర్చినట్లు నిండుచందురుల నచ్చొత్తిన తెఱంగున నెయ్యెడలం దెలిమొగంబులు వెలుఁగుచుండఁ దీఁగమెఱుంగులకైవడి లేళ్లపిండుచందంబున నమిలికొదమలపగిది రాయంచలమురిపెంబున మగకంపు లేక తమ యింపున నీరంబుల డాఁగుచుఁ దీఁగ యుయ్యెలలనూఁగుచుఁ బూఁదేనె లాని చొక్కుచు లేమావికొమ్మ లెక్కుచుఁ బువ్వుగుత్తుల నొండొరుల వ్రేయుచు మొఱంగి డాఁగినచెలులరోయుచుఁ జెంగలువబావులఁ దేలుచు నిసుకతిప్పల నుప్పరంబులందూలుచు వింతవింతవాలకంబుల చెన్నులాని యాడుచు యశోద (తనయు) మదిం బాడుచుఁ బెక్కుజాడలం దగిలినలాగున మెలంగుచుండిరి. తదనంతరంబ

ఉ. పాటలగంధు లిట్లు బహుశోభంగుల న వ్వనవాటిలోనమే
లాటలకెల్లఁ దార్చిన వశోయస్య మనఃపరితాపభార మె
ప్పాట నడంగఁ బోవక యశోపథ్యము సోఁకిన రోగము న్బలెన్
గాటము చూపఁ జిత్రరసశోకంపితలై భయ మందిరందఱున్.

వ. ఇట్లగ్గలం బగు వేఁడిమి బెగ్గలపడిన చెలులం జూచి. 150

క. వారలలో నొకప్రౌఢచ
కోరాయతనేత్ర వలికె గురుకుచ మదినిం
డారినవగకున్ మారుఁడు
గారణ మటుగాన వలయుఁ గంతుని నోమన్. 151

చ. కలువల బావిక్రేవ వలిగాడ్పులు చల్లనితుంపురుల్ పయిన్
జిలుకఁగ నేపునం బెఱిఁగి చెన్నున లారెడు లేఁతమామిడిం
గలయఁబెనంగఁ బ్రబ్బికొని కమ్మని తేనెలుచిల్కుతీఁగెయి
ల్లలరులతోఁ బులోనిజలయాత్రగృహంబునుబోలెనొప్పెడిన్.

చ. ఇది కనుఁగొంటిరమ్మ! మనమిందఱ మిందువసించి ప్రీతి న
మ్మదవతి బుజ్జగింపుచును మన్మథపూజకు నైనవాని నే
ర్పొదవఁగఁ గూడఁబెట్టి వ్రతమొప్పఁగఁ జేయుచు వేఁడుకొందమ
మ్మదనునిఁ బ్రార్థితుం డెచట మన్ననసేయకమాననేర్చునే.

వ. అనినఁ జెలిపలుకులు చెవులకుఁ జవులు చిలికిన నుల్లంబున సంతసిల్లి సకలహృదయధైర్యకంచుకంబులు చించి చెండాడి మరలి వచ్చి పచ్చవిలుకానితూణీరంబు చొచ్చు నమోఘాస్త్రజాలంబునుం బోలె లీలావతు లా లతాగృహంబుఁ బ్రవేశించి. 154

ఉ. సజ్జకమైనవాసనలు చల్లెడుజాడలఁ దేంట్లు వాఱ న
ప్పజ్జనయేఁగియయ్యళులఁ బాయగఁ జోపుచుఁ బువ్వుదొప్పలన్
గొజ్జఁగనీరు దెచ్చె నొకకోమలి సీధురసంబుఁ గొంచుఁ దా
వెజ్జయి రాధహృజ్జ్వరము విప్పఁగ వచ్చిన దానికైవడిన్.

చ. నలినమృణాలజాలములు నాతి గొలంకునఁ గొంచువచ్చెలా
గలవడెఁ బద్మవాసిని ప్రయత్నముతోడ నిజాంశభేదమై
యిలఁ జరియించురాధ మదిసినినచిత్తజవహ్నిఁ ద్రోయున
వ్వలినునుగాడ్పుఁ గ్రోలఁగొని వచ్చు ఫణీశ్వర బాలలో యనన్.

చ. మగువయొకర్తు దెచ్చెఁ జెలి మర్మమునొవ్వఁగఁ జూచుచుండగా
నగునె యటంచుఁ గోపము సనంగజపూవిలు నారిఁ ద్రెంచియొ
ప్పుగఁ గొనివచ్చెనో యనెడి పోల్కి సఖీజననేత్రపర్వమై
తగ నొకనల్లగల్వపువుదండ యమర్చి ససంభ్రమంబుగన్.

ఉ. నారి యొకర్తు కప్రపుటనంటులు చొచ్చి తదీయగర్భక
ర్పూరరజఃప్రకాండములు ప్రోవులుగాఁ గొని తెచ్చి పోసె న
న్నీరజవల్లభుం డరుగ నెచ్చెలి[1] యొండొకనోము నోచునో
ధీరత నంచుఁ బట్టుకొని దెచ్చిన వెన్నెలముక్కలో యనన్.

ఉ. గాదిలిబోటి యొక్త నవకం బగు పుప్పొడిఁ గొంచువచ్చె న
య్యాదిమలక్ష్మి రాధఁ గుసుమాయుధభూతము సోఁకియున్నదం
చాదట సిద్ధయోగిని ప్రయత్నముతో వరమంత్రభూతి సం
పాదనఁ జేసి తెచ్చెనను భావము దోఁపుచునుండఁ జయ్యనన్.

వ. మఱియుం దగినపదార్థంబు లొనఁగూర్చుకొని. 160

క. విరివియు నందము నగు న
వ్విరియులు కస్తూరి నల్కి విరులలికి పొందిం
బూరి నయ్యెడ నెడఁ గర్పూ
రరజంబు విదిర్చె నొక్క రామామణి దాన్. 161

1. "నొండొక గాము నొంచు నో" అనిన సరిపడును

శా. గంభీరద్విపయాన యోర్తు విలసత్కర్పూరరంభాతరు
స్తంభంబు ల్నలుదిక్కులన్నిలిపెఁబుష్పస్రగ్వితానంబు సం
రంభం బొప్పఁగఁగట్టె నొక్కచెలి సారంగాక్షి యొక్కర్తె హే
మాంభోజంబులఁబూర్ణకుంభములడాయం బెట్టె నొండొంటికిన్.

ఉ. ఇందునిభాస్య యొక్కతె నవేందుశిలామణివేదికాగ్ర సీ
మం దననేర్పునన్ మెఱసి ముచ్చిక నెచ్చెలులెల్లఁజూచి య
ర్థిం దగునంచు మెచ్చ వెయిఱేకుల తామరపువ్వుకుంకుమన్
బొందుగ వ్రాసియన్నడుమఁ బువ్వులగద్దియఁ బెట్టె సొంపుగాన్

సీ. ఆపుష్పపీఠమధ్యప్రదేశమున నం
దంపుఁ బసిండికెందమ్మిఱేకు
పఱచి యాఱేకుపైఁ బరమకళ్యాణదం
పతులైన రతీమనోభవుల వ్రాసి
వారికి మకుటమంజీరాది మణిభూష
ణములుగాఁ దగినవర్ణములు నించి
పుష్పధనుర్బాణములు దత్కరంబుల
విలిఖించి యయ్యిరుగెలఁకులందుఁ

తే. బ్రీతి మధుపుల నిల్పి సంప్రీతితోడ
హస్తకౌశలవిభవ మేపార నొక్క
ప్రౌఢముద్దియ చూపె నప్పొలఁతిగమి
నఖిలనయనాభిరామలీలాకరముగ.

V.R. NARLA MEMORIAL LIBRARY
V.R.NARLA D.P.R.I. Acc. No. 164

చ. ఎలపువుఁబోణి యొక్కరిత యెఱ్ఱనితామరమొగ్గ గుబ్బగా
నలవడ నించి చూతలతికాంకురదండ మమర్చి తెచ్చె నే
ర్పలవడ నొక్కపువ్వుఁబోఁడు యొయ్యెడఁ గుందకకోరకావళుల్
నెలకొని మౌక్తికాంశువులనింపున వెన్నెలవెల్లిముంపఁగాఁ.

సీ. విశదంబు లగుగుండ్ర వెండ వింజామరల్
దాల్చి రిద్దఱు సుధాధామముఖులు
తరుణరంభాగర్భదళతాళవృంతంబు
ధరియించె నొకతటిత్తరళనేత్ర
వింతచందంబున విరచించి చెంగల్వ
పూఁబావజో డొక్కపొలఁతి వెట్టెఁ
గాశ్మీరమృగమద ఘనసారచందన
కలితపాత్రిక యొక్కకాంత పూనెఁ

ఆ. బువ్వఁదేనె జున్నుఁ బూరించి బంగారు
కోర లోలి నిల్పెఁ గొమ్మ యొకతె
శర్కరేందుమిళిత చారు ఫలము లొక్క
రమణి వెండిపళ్లెరములనించె. 166

గీ. వీనులకుఁ జల్లఁగా నొక్క వెలఁది పాడెఁ
గాంతయొక్కతె కరతాళగతులు చూపె
నంగవిన్యాసలీలల హస్తగతుల
మించి నటియించె నొక మించు మెఱుఁగులాఁడి. 167

వ. ఇట్లందఱు నన్నివిధంబుల సేవింప నంత ముకుందిని యను
ప్రియసఖి షోడశోపచారంబుల భక్తితాత్పర్య సంపన్నంబు
గాఁ గామదేవు నర్చించి కోకిలశుకచంచరీకభూతంబులకు
బలి చల్లి యంజలిపుటంబునఁ బుష్పంబు లిడుకొని, 168

క. మదిరాక్షి[1] మంత్రకళా
సదనాయ మనోభవాయ సంసారసుఖా
భ్యుదయనిదానాయ నమో
మదనాయ యటంచుఁ జెలి సమర్పించె విరుల్. 169

చ. అరుణపయోజమధ్యమున నంగరుచుల్ నవకుంకుమప్రభాం
కురముల నీనఁ బుష్పమయకుండలహారకిరీటకర్ణప
త్త్రరుచిరమూర్తితోడ రతితోరామకుఁ బ్రేమలు చూపుచుండు భా
సురతరపుష్పచాపశరశోభితహస్తునిఁ గొల్తు మన్మథున్.

వ. అనితదేకధ్యానంబున నమస్కరించి యయ్యబల చేమోడ్చి,

గీ. తరుణి రక్షింపుమని పల్కి తత్ప్రసాద
మెలమి రాధికశిరమున నిలిపి యింకఁ
జంచలింపకు మరుఁడు ప్రసన్నుఁ డయ్యె
ననుచు బోధింపుచున్న యయ్యవసరమున. 172

క. ఆ పువ్వుటింటిమాటునఁ
బాపపుఁ బిక మొకటి చిగురుఁ బండెఁడు దిని క్రొ

(1) సమంత్రి ...(మూ)

వ్వేపారఁ బ్రియముఁ జలముం
జూపుచు నెలిఁగించెఁ గర్ణశూలము గాఁగన్. 173

క. వీను లను స్రుక్స్రవంబుల
నా నినదం బాజ్యధారయై పడ రాధా
మాఃసవేదీమధ్య
స్థానంబున నెగసె నసమశరదహనార్చుల్. 174

వ. నిర్ఘాతపాతంబునుం బోని యకర్కజితంబున గోరుచుట్టు మీఁది రోఁకటిపోటుచందంబునఁ గొందలపడు డెందంబు ననున్న సంభ్రమంబునం దోడ్కొని యమ్మా! కలంగం బాఱకుమీ యని పలుకుచు నక్కునం జేర్చుకొని తెచ్చి యొయ్యనఁ బల్లవశయ్య నొందించి మందలింపుచున్న ముకుందిని యిట్లనియె. 175

మ. కలపుంస్కోకిల గర్వదుర్వహకుహూకారానుకారి స్మరా
స్ఖలితప్రాభవదోర్విశంకట ధనుష్టంకారఝంకారముల్
గలఁచెం గోమలిఁ గర్ణశూలములవిఁకందాఁకి [1]యీశబ్దకో
కిల మాధాహ్వయమైనఁగా కవిరహుల్లీడ్పాటునుం బాతురే.

క. ప్రతితనువున నవకిసలయ
తతుల న్విలిఖింపుఁ డేఁగి తరుణులు రాను
క్షితిపతిఁ దొల్లిటి శాపో
ద్గతిఁ దలఁచి పోకాలిపోవుఁ గాని పికంబుల్. 177

---

(1) నిశబ్దకో... మాధాం హ్వ (మా)

క. నలువంకల సంపెంగల
కలువడములు కాంతలార! కట్టుఁడు దాన౯
బొలుపఱి తుమ్మెదమూఁకలు
తలపీడులఁ బొఱుఁ గాని తల్లడపడుచు౯ 178

ఉ. ఏమిటి నోములమ్మ! మనకెంత పెనంగిన శాంతిఁబొందు నే
కామునిఁజూచి బూచియనికంపమునొందఁగ నింతవుట్టెనిం
కేమనవచ్చుఁ గ్రూరజనుఁ డెవ్వనికైనను మేలొనర్చునే
భూమిఁ గృతఘ్నుతం గుటిలబుద్ధులు కీడెయొనర్త్రుగాకిల౯.

వ. అని మన్మథు నుద్దేశించి, 180

చ. కటకట యించుకేని నుపకార మెఱుంగవు దీముఁడింటి పీ
విటువలె నింతి నేఁచఁ దగునే తరళాక్షికటాక్షవీక్షలు
త్కటనిశితాశుగావళులుగాఁ గొని లోకములెల్లఁ బూనిగె
ల్చుట విదితంబుగుట్టుచెడుఁజూమఱునాఁడిఁకనీకుమన్మథా.

ఉ. ఏల రతీశ! చాలు శమియింపుముపౌరుష మాఁడువారిపై
మేలగునయ్య! లోకమునకెమెత్తనిచోటికిఁ [2]గుంచెగాక కు
ద్దాలము వాడనొప్పునె మనంబునఁ బేర్చినరౌద్రిమక్రియా
శాలివి ఫాలలోచనుని సన్నిధి నేమయితో యెఱుంగవే.

మ. సిరిపుత్రుండని తేజమిచ్చి జగతి౯ శృంగార సంపత్కళా
కరరూపంబున నిల్పి స్త్రీపురుష సౌఖ్యప్రాప్తికి న్మూలమై

(2) చోటికి... ంఁడి గాక కుద్దాలము వేఁడికోర్చునె (మూ)

పరఁగంజేసి యయోయనాథవనితాప్రాణాపహారక్రియా
పరుఁగావించెనెనిన్నుదైవముమదిఁభావింపనాత్మోద్భవా!

సీ. నీవికారముగాదె నిర్జరాధిపుఁ గోడి
గాఁ జేసహల్యను గల్లువఱచె
నీ దుర్మదముగాదె నీరజాప్తుని ధృతి
గలఁచి మానిపెఁ గుంతికన్నెతనము
నీకోడిగముగాదె నిటలలోచను దిగం
బరుఁజేసి మాని దాంపత్య మెడపె
నీచేఁతగాదె వెన్నెలరాజు మదిఁగందఁ
జేసి తారాదేవి సిగ్గుమాల్చె

తే. నెందఱెందఱు మగవారలెందఱెంద
ఱాఁడువారలు నీచేతఁ బోఁడి చెడరు?
యౌవనోన్మాద [1]పూర్ణగర్వాంధు లెంచు
బుణ్యపాపంబు [2]లెఁతురే పుష్పబాణ. 184

క. బహుగతుల నీ వనాథల
నహహా! కారించి రూపమణఁచెద వఘముల్
మహిలోఁ బాపం పాపే
న హన్యతే యనెడు లక్షణంబున మదనా. 185

---

(1) చౌర్య (మూ)

(2) అరతురే? చేయునకు చేతురే అనినట్లు అరయునకు అరతురే అని కవిప్రయోగించి యుండును. చేతున్ అని ప్రయోగించుట యీకవికివాడుక.

వ. అని నిందించి. 186

గీ. అనిలవశమునఁ జేసి యౌర్వాగ్నిశిఖల
నుప్పర మెగసివచ్చిన నిప్పువోలెఁ
బొడుపుగుబ్బలిఁ బొడతెంచు పూర్ణచంద్ర
మండలమునకు బెగ్గిలు మగువఁ జూచి 187

ఉ. రూపము లేకయుండిన మరుండఁట చక్కెర విల్లుచేసి పూ
దూఁపులు తేఁటినారిఁ దొడిత్రొక్కనిచోటులుద్రొక్కుమానసం
బేపఱ నేసెనంచుఁ జలియించెదు ముద్దులబాల యక్కటా
రూపముతోడి వేఁడిశశిరోచుల సోఁకున కోర్వఁగల్గునే. 188

ఉ. అచ్చపువెన్నెల న్నిగిడి యంగనయంగము లగ్నికీలలై
క్రచ్చఱ వెల్గఁగా ననరుగాచి కృతాంతదిగంతవాయువున్
వచ్చి సహాయ మయ్యె నిదెవర్ధిలెఁ దాపభరంబు మిక్కిలిం
జిచ్చును గాలిగూడెనఁట చెల్లరె! యేరికి నార్పవచ్చునే.

వ. అని నభోమండలంబున నదరులు గ్రక్కుచుక్కలరాజుం
గనుంగొని. 190

చ. సరవి సుధామయంబు లగుచంద్రికలెల్లెడ నెల్లవారిపైఁ
దొరఁగఁగ శీతలప్రకృతిఁదోఁచెదు నీవు చకోరనేత్రపై
గరళమయాంశువు ల్నెరపికాఁగినలోహపుముద్దరూపమై
పరఁగితిచంద్ర! నీదుమురిపంబుదయించినమోముదాఁచునే?[1]

---

(1) మురిపంబులు దాఁచిన మోము దాఁచునే?...(మూ)

క. నిరుపమభవదంశుపరం
పర లనునిప్పుకల వేఁగు | బాంధజనుల యు
స్సురు దాఁకి కాదె మలినత
పొరసెన్ నీవిశదబింబ | మున హరిణాంకా! 192

క. నిప్పులవలె నున్నాఁడవు
చెప్పం జిత్రంబు నిన్ను | శివుఁ డౌదల నే
చొప్పునఁ దాల్చెనొ గరళం
బొప్పగఁ జవి గొనియె నతఁడు | నుగ్రుఁడు గాఁడే 193

వ. అని యాడి యచ్చేడియ పరిమృదితమృణాలలతికయుంబోలె వాడియున్నకన్నెం జూచి సఖీజనంబులకుఁ దద్దురవస్థ యెఱింగించి యచ్చెరువందుచు నిట్లనియె. 194

గీ. పొరలుచున్నది యారాట | మునఁ దపించి
కిసలయాధర వేఁపుడు | గింజ వోలెఁ
జెలువ మైపొక్కి మనచేయు | చలువ లెల్ల
దహనుముఖమున నిడు నాజ్య | ధార లయ్యె. 195

సీ. ఉడుగని వేఁడి నిట్టూర్పులు వడగాలిఁ
గదిసి కయ్యమునకుఁ | గాలుద్రవ్వ
నడరు కంపంబున | నంగవల్లిక మేఘ
సమయ తటిల్లతఁ | జౌకళింపఁ
జేకొన్న పాండిమఁ | జెక్కుటద్దంబులు
శారదశశిలక్ష్మి | జాఱఁ ద్రొక్కఁ

బుంఖానుపుంఖమై - పొడమెడు గరుపాటు
మించి హేమంతర్తు - మేలుకొలుప
తే. మలయుచెమ్మట నెమ్మోము - మాచువడ్డ
తమ్మి నెలయింప దృగ్రాగ - తరళదీప్తి
పల్లవంబులు మధువేళఁ - బరిహాసింపఁ
జూడరే యింతివెడరూపు - చూపె నేఁడు. 196

వ. అని యిట్లు తనయభిప్రాయం బెఱుంగక యనుచితోపచారం
బులఁ బ్రవర్తిల్లు ముకుందినీప్రముఖచంద్రముఖులంజూచి
యా చపలలోచన యిట్లనియె. 167

క. ఈచలువల నీ మోముల
నీ చంద్రానంగ నింద - నీవెడ ప్రోదిక
నాచిత్తభావ మాఱునె ?
యా చక్రాయుధునికరుణ - నందక తరుణీ. 198

సీ. కుచకుంభములమీఁద - గుఱికొని నాఁటిన
వెడవిల్తునమ్ములు - వెడలునమ్మ
తలఁపునఁ గలయంగ - దరికొన్న కామజ్వరా
నలశిఖలు చల్లారునమ్మ
సూనాస్త్ర భూతంబు - సోఁకున నడరు కం
పమును నివ్వెఱపాటు - వాయునమ్మ
కన్నుల ముసుఁగిడ్డ - కంతునిమాయాంధ
తమసపటక్రాంతి - దరలునమ్మ

తే. తెలిసి హరి గోళ్ల నొత్తి రాఁ ఽ దిగువఁ డేని
శౌరి కరుణామృతము మీఁదఁ ఽ జల్లఁ డేని
యచ్యుతుఁడు నిండుకౌఁగిట ఽ [1]నదుమఁ డేని
గోపచంద్రుండు తనరూపుఁ ఽ జూపఁ డేని. 199

చ. తుదపద మైనకోరికలు ఽ తోరపుసిగ్గుల సూత్రబంధముల్
వదలుపఁగంతుదండఁగొని ఽ వాలికచూపులఁబూవుదండ సొం
పొదవఁగ వైచి నందతన ఽ యు న్వరియించెడుభాగ్యసంపదన్
బొదలఁగ నోఁచనైతిమదిఁ ఽ బూనితదీయపదాంబుజంబులన్.

వ. అట్లు సిద్ధించె నేని. 201

ఉ. నీలపుమేనిక్రొమ్మెఱుఁగు ఽ నింపులు నల్లమొయిళ్లతండమై
వ్రాల దయాసుధారసము ఽ వర్షముగా మురళీనినాదగ
ర్జాలలితధ్వను ల్నిగుడ ఽ సారసనేత్రుఁడు కారుకాల మై
గ్రాలఁగ నేను జాతకము ఽ కైవడిఁ గోర్కుల నింగి ముట్టనో.

వ. అదియునుం గాక, 203

సీ. వనమాలికయు నేను ఽ వనమాలి వక్షస్స్థలం
బపూర్వముగా న ఽ లంకరించి
వంశంబుతోఁ గోప ఽ వంశవల్లభు మోవి
జొబ్బిలు నమృతంబు ఽ చూఱలాడి
శ్రీవత్సమట్లునే ఽ శ్రీవత్సలాంఛను
శ్రీయంగమున నొక్క ఽ చిహ్నానిలిపి

---

(1) నలువఁ డేని (మూ)

పీతాంబరము లీల | పీతాంబరుని హేమ
రుచిరాంగవల్లికాకారుచులఁ గప్పి

తే. వల్లవస్త్రీలు చూడఁగా | వల్లవేంద్రు
నగుచు వెడయల్క వన్ని యా | సతునిఁ జేసి
నామహత్త్వముఁ జూపిన | నాఁడు గాక
వెఱచి పోవునె యీపువు | వింటివాఁడు. 204

వ. అని యిట్లు కోరికలతోన దీనవదనయై తెప్పలతుదల నశ్రు
కణంబు లప్పళించుచు. 205

శా. అంతర్బాష్పవిలోచనాగ్రములపై | నత్యాదుదైన్యంబుహ్రా
చ్ఛింతాతంతువుఁ జిక్కువెట్టవగల | న్జేవంతయుం దూలిదు
ర్దాంతానంగభుజంగవక్త్రమునకుం | దప్పింప రాకున్న న
న్నింతీకృష్ణుఁడు గాపఁడే కరుణ నీ | కేవీ చందముల్చెప్పినన్. 206

వ. అని సంభ్రమోత్సాహవ్యళీకసమాకులం బగుచిత్తంబున
నుత్తలపడి యయ్యేణీలోచన ప్రాణేశ్వరుం బేర్కొని పలికి
వెక్కసంబుగా లోనం బిక్కటిల నాటి దూఁటి వెలి కుతి
కినకలికి వలరాచవాని పువ్వుములుకుల ననుకరించి మించు
గుబ్బలకెలంకుల పులకాంకురంబులు వెల్లివిరియ సమ్మో
హసంభ్రాంతయై శతసహస్రకందర్పసౌందర్యకందం బగు
నానందనందనుండు ముందటఁ దోఁచినట్లైనఁ బట్టనుంకించి
భయలజ్జాభిమానంబులు ముప్పిరిగొన నప్పూనికకు నంకించి
కించిదాకుంచితవదనపద్మయై మదనోన్మాదంబున నెట్టకేల

కు దిట్టతనంబు దెచ్చుకొని పట్టెదంగాక యని బిట్టు బట్ట బయలు కౌఁగిటంజేర్చి విఫలమనోరథ యై హస్తప్రాప్తం బగు ధనంబు గోలుపోయిన పేదయుంబోలెఁ జీకాకువడి శోకపావకదందహ్యమానమానస యై చేయునది లేక యీవలావల నాసామార్గనిర్గతనిశ్వాసధూమమాలికావ్యాకులితదిగ్వలయంబుగాఁ బొగులుచుఁ బొరలి చండమార్తాండమండలంబు విడంబించు నంబరాంచలంబు ప్రాఁకు రాకేందుబింబంబువలనం దొరఁగు సాంద్రచంద్రికాపూరంబు తోరంబై కుసుమశరనవయశస్సుధాలహరీపరంపరయునుం బోలెఁ దదీయలతాగృహంబు ముంచి మించి కుసుమకిసలయమంజరీపుంజంబుల సంకులరంధ్రంబుల నిస్తంద్రంబులై జాతీతప్తరాజతరసబిందుబృందంబులచందంబునఁ జుజ్ఞనం బై పయింబడిన మిట్టిపడి యిట్టట్టై గుట్టుచెడి యుమ్మలించి యించుకేని నిలుపోపక మూర్ఛిల్లిన, 207

క. ఆరమణిఁ జూచి హాహా
కారము లెసఁగంగ బోట్లు కళవళపడుచున్
వారికి వారికి సంభ్రమ
మారఁగ వడిఁ బొదివి భయ సకంపాకులమతితోన్. 208

సీ. కోమలియొక్కతె గొజ్జంగపూనీరు
సంభ్రమంబునఁ దెచ్చి జలకమార్చె

జలకమాఱిక మున్న సతియొకర్తు సకలాంగ
కంబుల గంధపంకంబు మెత్తె
గంధ మింకకయుండఁ గర్పూరరజ మొక్క
కమలాయతేక్షణ కలయఁజల్లెఁ
గ్రపంబుపై నొక్క కన్నె పూజంత్రానఁ
బన్నీటితుంపరఁ బరఁగఁ జేసెఁ

తే. గాంతయొక్కతె బిసకాండఖండమండ
నంబు లలరించెఁ గదళీదళంబు వీచె
మగువ యొక్కతె చెంగావిమడుఁగు గట్టె
రామ యొక్కతె వల్లవీరత్నమునకు. 209

క. అంతయు నంత విషంబై
యింతికిఁ గ్రొవ్వేఁడి మిగుల నినుమడియయ్యెన్
శాంతిం బొందునె రోగము
చింతించి తగినచికిత్స సేయకయుండన్. 210

వ. మఱియుం బెక్కుతెఱంగుల నుచితకృత్యంబు లొనర్చి యొ
కవిధంబున నవ్వధూమణులు రాధాకన్యఁ గొంతసేదదేర్చి
యతిప్రయత్నంబునఁ దత్కేళీమందిరంబుఁ జేర్చి వలయును
పచారంబులు నడపుచుఁ దత్ప్రకారంబు సహస్రగోపున కె
ఱింగించిరి. తదనంతరంబ. 112

శా. కందర్పానల యత్త్రిభంగయుత శృంగారోజ్జ్వలాకార! గో
బృందాభీరవిలాసినీజనమనోభీష్టప్రదా! విస్ఫుర
న్మందారద్రుమమూలసారణితశుంభద్వేణునాదామృత
స్యందాందోళితకుండలస్తబకభాస్వద్గండపాళిద్వయా! 212

క. కాళియఫణాభృద్గురుతర
చూళీపాళీత్రిలోక శుభనటనకళా
కేళీ విలోలకృతగో
పాలీసాహస్రవివిధభావజతంత్రా! 213

మాలిని. సితజలరుహమాలా స్నిగ్ధదృగ్జాలలగ్న
కృతమదభరగోపప్రేయసీమానసాబ్జా
తతమరకతరత్నోద్యత్ప్రభాబాహుమధ్యా
న్వితతులసిదళస్రగ్విస్ఫురత్కౌస్తుభాబ్జా. 214

గద్య. ఇది శ్రీమన్మదనగోపాలచరణకమలసేవాధురీణ సత్కళా
పారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయప్రభు
సుపుత్ర సుకవివర్య రాధామాధవయెల్లనార్య
ప్రణీతంబైన రాధామాధవం బనుశృం
గారప్రబంధంబు నందు
ద్వితీయాశ్వాసము.

117

శ్రీరస్తు.

# శ్రీ రాధామాధవము.

## తృతీయాశ్వాసము.

శ్రీకరరాధావదనసు
ధాకరబింబప్రసన్నదరహాసరుచి
వ్యాకోచదృగుత్పల! వి
ద్యాకేవలమూల! నవమదనగోపాలా! 1

గీ. అవధరింపుము దేవ! సంయమివరుండు
సకలవేదాంతవిద్యావిశారదుండు
శుకమహాయోగి పలికె నుత్సుకత మఱియు
నింపుగా నాపరీక్షిన్నరేంద్రునకును. 2

క. విని యాసహస్రగోపుఁడు
దనమది నారదునిమాటఁ దలపోసి రయం
బునఁ గూఁతు నిత్తుఁ గృష్ణున
కనసినదాంపత్య మనుచుఁ గృతనిశ్చయుఁడై. 3

వ. సుహృజ్జనంబులఁ జుట్టంబులఁ బిలిపించి భద్రకుం డనుతన కుమారుని రావించి సముచితసంభావనాపురస్సరంబుగాఁ దగుతెఱంగుల సుఖాసీనులం జేసి యర్చించి యంత నందఱి నాలోకించి యిట్లనియె. నే నొక్కనాఁడు బదరికాశ్రమంబు

నకుఁ బోయి మాఱటనారాయణుం డగుపారాశర్యమునీ
శ్వరు నర్చించి కృతాంజలినై యిట్లంటి. 4

సీ. కలవు నామందలోఁ గామధేనువుతోడ
వెలవచ్చుగోవులు వేలసంఖ్య
కల్పవృక్షము నాకుఁ గైవడి నున్నది
వర్ధిల్లు నాయింటి వంగడంబు
గొల్లవాఁడని చూడ కెల్లరాజులు నన్నుఁ
దమలోన నొకనిగాఁ దలఁచుచుండ్రు
నల్లదెల్లలు లేక నాసరివారిలో
మంచివాఁ డనఁగ వర్తించినాఁడ

తే. వెలితిగల దింక నొకఁడది విన్నవింతు
నొక్క కొడుకును గొడుకుగా డొక్క కన్ను
కన్నుగాదండ్రు నాకు నొక్కరుఁడె కొడుకు
వరద ! యిఁక నొక్కపుత్రుండు వలయు నాకు. 5

మ. అని నే విన్నప మాచరించిన మదీయాస్యంబు వీక్షించి యం
తన కన్మూసి ముహూర్తమాత్ర మచలధ్యానక్రియారూఢుఁడై
దినసుప్తోత్పలపూర్ణపల్వలము భాతిం దోఁచి యమ్మౌని స
య్యనరప్పించి ప్రసన్నవాక్యములఁ డాయంబిల్చి నాకిట్లనెన్. 6

క. ఫలియించు న్వేగమ నీ
తలఁ బాకసన్మంత్ర మిత్తుఁ దన్మంత్రసమా
కలనమున వరదుఁడై శివుఁ
డెలమిన్ సాక్షాత్కరించి యిచ్చున్ గూఁతున్. 7

ఆ. ఈశ్వరుండు మెచ్చి | యీకూఁతు నిచ్చుటా
యనుచు మనసు చివురు | మనిమె నాకు
నాతలం పెఱింగి | నవ్వుచు నప్పరా
శరసుతుండు వలికెఁ | గరుణతోడ. 8

క. కూఁతుఁరని చూడవలవదు
నీతలఁపున నక్కుమారి | నీవంశము ప్ర
ఖ్యాతికి నెక్కఁగఁ జేయున్
బ్రీతిం బొందెదవు శుభస | మృద్ధియుఁ గలుగున్. 9

వ. అని యానతిచ్చి మంత్రోపదేశంబు సేసి కృతార్థుండవై తి
పొమ్మని వీడుకొలిపినఁ దత్పదప్రణామం బొనర్చి మరలి
యట్ల యమ్మహామంత్రరాజంబు పెంపునఁ బరమేశ్వరుని కృ
పాకటాక్షంబువలన రాధాకన్యకం గంటి నిక్కుమారి జన్మిం
చిన యది మొదలు మునివచనప్రమాణంబున నంతకంతకు
మదీయసౌభాగ్యంబును దినదినప్రవర్ధమానమై కొనసాగు
చున్నయది. ఇక్కన్నెయుఁ బ్రాయవతియయ్యె నింక వివా
హంబు సేయవలయు నొకపిన్నవాని విచారింపుఁడు. 10

క. అనిపలికిన వారందఱు
విని సంతోషమునఁ బొదలి | వినుతింపుచు ని
ట్లని రాసహస్రగోపుని
ననఘ! కృతార్థుండ వీవ | యాద్యులకంటెన్. 11

సీ. ఎవ్వానితరము మాహేంద్రుల మెప్పించి
తడయక దివ్యమంత్రములు వడయ
నెవ్వరి కలవి యర్ధేందుకళామౌళిఁ
దలపోసి కాంచి సంతాన మడుగ
నెవ్వరికొడఁగూడు నీమహోద్యోగని
శ్చలతపస్సంపద సవదరింప
నెవ్వఁడు గలఁడు మాహేశ్వరాచారశు
ద్ధాత్ముండు భూమి నీయంతవాఁడు

ఆ. నీకు నీవె సాటి నీసాటివాఁడెందు
నెఱయ లేఁడు భాగ్యనిధివి నీవె
చన్నమన్నవంశజాతుల సత్కీర్తి
కలశజలధి కమృతకరుఁడ వైతి. 12

చ. అమృతపయోధినాయకున కాదిమలక్ష్మి జనించినట్టు లా
హిమగిరిసార్వభౌమునకు నీశ్వరి సంభవమొందినట్లు పు
ణ్యమతికి నీకు రాధ యుదయంబయి కీర్తిలతాలవాలమై
యమరె భవత్పురాకృతమహాఫలసంపద చెప్ప నొప్పదే.

క. తలఁచితివి మంచితలఁపే
తలఁపునకున్ సమయ మిదియ తగినవరుఁడు గా
వలయుఁ గుమారికిఁ జక్కని
మెలదీఁగెకు మావిమోక మెసనినభంగిన్. 14

వ. శీఘ్రంబున శోభనంబుఁ గావలయు నుచితవరుండు మనకులం
బున నెవ్వండు గలఁడొకో యని యొండొరుల మొగంబులు
సూచుచు వాఁడు వీఁడని లెక్కవెట్ట గుట్టుసేయక యుత్సా
హంబున నాసహస్రగోపకుం డి ట్లనియె. 15

చ. వినుఁ డిఁక దాఁపనేల కడు వేడుకతో మదభీష్టదైవభా
వన లనుకూలరూపముల వర్తిలుచున్నవి కూడి నందనం
దనునకుఁ గూఁతు నిత్తునని నామదిఁ జూడఁగ నక్కుమారి నె
మ్మన మటమున్నె యా దనుజమర్దనుపై నెలకొన్న దెంతయున్.

వ. అని తేటతెల్లంబుగాఁ బలికిన నయ్యిష్టబంధుజనంబు. 17

క. ఆహా! కర్ణామృతమై
వ్యాహారం బింత యొప్పె నాసురమాని
వ్యాహార మభిమతము విను
మా హరియ వరుండు గాక యన్యుండగునే. 18

సీ. నిండార విరిసిన నెత్తమ్మివిరియందు
నెలకొని రాయంచ నిలిచినట్లు
మధురరసాపూర్ణ మందారఫలముపై
నొప్పార రాచిల్క యున్నయట్లు
క్రొందేనె నూనిన గొజ్జంగపువ్వున
లీలమై నెలదేఁటి వ్రాలినట్లు
నవసహకారపల్లవగుళుచ్ఛంబున
నెలమిఁ గోయిల వసియించినట్లు

తే. కాదె నందజుసౌందర్యకందళమునఁ
దన్విచిత్తంబు గాంక్షమైఁ దగిలియుంట
రాధ దగు మాధవునకు నమ్మాధవుండు
రాధ కెనవచ్చు నిది మహారంభసరణి. 19

వ. అని నిశ్చయించి, 20

శా. పాపన్ గృష్ణున కిచ్చుటొప్పు నవగోపాలాన్వయశ్రేణిలోఁ
జూపంజెప్పఁగఁబోఁడునందుఁడుజగత్స్తోత్రైకపాత్రుండనన్
గోపాటోపవిలాసమత్తుఁడయి చక్షుల్ జేవురింపంగ గ
ర్వాపూర్ణోక్తుల భద్రకుండు వెసహాస్యంబొప్పఁగానిట్లనున్.

గీ. మేలుమే లయ్యలార! చుట్టాలు మంచి
వారు గలిగితి రిటువంటి వారితోడఁ
గూడ మనబాంధవుల కేమి కొఱంత గలదు
తలఁప నీయయ్యకును మీకుఁ దగును దగును. 22

శా. బంధుశ్రేష్ఠులు గూడినారె నిపుణుల్ భావించియూనంనుసం
బంధంబెల్లను గూడె నాకు నిది చెప్పన్ రాదె కృష్ణుండు గ
ర్వాంధత్వంబున జారచోరగతులన్ వ్యాపించుట ల్వించునీ
సంధానంబు లొనర్పమీమతులకున్ జాతుర్యమెట్లబ్బెనో.

క. తనవారిఁ బూతనాదుల
వనజాక్షుఁడు దుర్మదమున వధియించినవాఁ
డని కాలాహీంద్రము గతిఁ
గనలుచునున్నాఁడు వినరె కంసుఁడు మదిలోన్. 24

గీ. ఈవిచారంబు మదిఁ గొంత ఽ యెఱిఁగెనేని
చేటు ప్రాపించుఁ గంసునిఽచేత మాకుఁ
[1]జాటువాంధ్రకు మీకేమి ఽ సంఘటించు
నది వృశో! యాఁచు జాఱును ఽ రవలమీఱు. 25

వ. చాలుఁ జాలు నీప్రసంగంబు మఱచి తప్పియు వలదు. విడువుం డని వారించి తగుఁ దగదనక మఱియుం బరుషవచనంబులఁ బెద్దలని చూడక, బంధుజనంబుల దూఱనాడు కొడుకుం జూచి కోపించి సహస్రగోపకుం డిట్లనియె. 26

చ. కటకట ప్రాణబంధువులఁ ఽ గాదని యీక్రియధిక్కరించి ప
ల్కుట దగునయ్య! వీరు మనఽకుంగలకర్తలు వీరు చెప్పిరే
యిట మనపాపఁ గృష్ణునకు ఽ నిచ్చినఁ దప్పని నిన్నుఁ బట్టనే
మిటిపని కంసభూపతికి; ఽ మిన్నక నీమది వైర మేటికిన్.27

క. భూజనులు దామెఱుంగక
రాజులు పెండిండ్లు సేయఽరాదన్నారే
యోజచెడి ప్రుచ్చిలించుట
[2]యో, జారత్వమునఁ దిరుగుఽటో పెండ్లియనన్. 28

ఉ. కంసునివారి కూరక యఽకారణవైరము పూని శౌరి దా
హింస యొనర్చెనే యతని ఽ కెగ్గొనరించిన నూరకుండునే
కంసుఁడు దాని కల్గి యవుఁ ఽ గాదన నోపెనె విక్రమక్రియా
మాంసలదోర్బలాసరిపుఽమానవిమర్దను నా జనార్దనున్.29

---

1. జాంధ్ర కాంధ్రకు...(మూ.)
2. యోజనసత్వమునఁ దిరుగు టొప్పు పెండ్లి. మూ.

వ. అదియునుంగాక. 30

క. మున్నే నాప్యులచేతఁ
విన్నాఁడఁ ద్రిలోకకర్త విష్ణుఁడు గుణసం
పన్నిధికి నందునకు నా
పన్నుల రక్షింప భూమిఁ బ్రభవించె ననన్. 31

ఉ. నందునితోడ బాంధవముఁ నాకొనఁగూడినఁ బుణ్యసంపదల్
చెందుటగాదె నాతనయుఁ జేకొని శౌరి వరించెనేని పెం
పొందదె నాకులంబు వనజోదరు దివ్యగుణంబు లాశతా
నందునకైన వర్ణనమొనర్పఁగ శక్యమె వేయునేటికిన్. 32

వ. అదియునుఁగాక నాకలోకమునిలోకచూడామణి యగు నార
దమహామునీంద్రుం డొకనాఁడు మనగృహంబునకుఁ గరుణా
రసతరంగితాంతరంగుండై మదీయపురాకృతసుకృతఫలంబు
నుంబోలె విజయంబు సేసిన నమ్మహానుభావు నెదుర్కొని
తెచ్చి తగుతెఱంగుల నారాధించి పిన్నపాప రావించి
చూపి మోహ్వంగేలుదోయితో నిట్లంటి. 33

మ. పరమోత్సాహముభక్తి శక్తియునుదాత్పర్యంబునుం జెల్లుసు
స్థిరభంగిన్ నిజహృత్సరోరుహమునన్ దేవాదిదేవున్ శివున్
బరమబ్రహ్మమయున్ గుఱించితపమొప్పం జేసి తత్పుణ్యని
ర్భరకారుణ్యముపేర్మిఁ గంటి వినుఁ డీ రాధాకుమారీమణిన్.

క. తాపసకులశేఖర! యీ
పాపకుఁ దగువరుని నొకని భాగ్యాన్వితునిన్

రూపించి యానతిండన
నాపుణ్యనిధాన మతి దశేయారసమతితోఁ. 35

వ. బాలహస్తతలరేఖ లుపలక్షించి శిరఃకంపంబు చేసి. 36

క. కన్య శుభలక్షణాన్విత
కన్యకుఁ దగినట్టివరుఁడు శ్రీ కందర్పకళా
ధన్యుఁడు శ్రీకృష్ణుఁడు గా
కన్యుఁడు గాఁడనుచుఁ జెప్పెఁ యరిగె నిజేచ్ఛన్. 37

వ. కావున సత్యసంధులగు నమ్మహానుభావులవచనంబు లమోఘంబు లట్లయగుంగాక తప్పనేర్చునే! సర్వజనసమ్మతంబైన కళ్యాణంబు కాదనుట యనుచితంబు. వెడంగుబుద్ధులు మానుము. నీకుఁ జక్రియెడఁ గ్రౌర్యంబు వలదు. సుముఖుండ వగుమని పలికిన నవ్వి తద్వచనంబులు నిరాకరించి యకారణమాత్సర్యంబున భద్రకుండు తండ్రి కిట్లనియె. 38

మ. మధురానాయకుఁడై నకంసునకుసాకేమర్త్యంబు నందాత్మజుఁ
వధియింప న్మతి లేకపోయెనె కటా! శ్రీనాఁడింద్రుఁ డల్లాడఁగా
మధువైరి న్బలుమాఱునెన్నఁడిట నశేస్మద్బాహులోహార్గళో
గ్రధనుర్ముక్తశరానలార్చులకె యోశేర్వంజాలునేయాజిలోన్.

ఉ. మాయలమానులాడు వెడశేమాటల నందునిపట్టె యాదినా
రాయణుఁ డంచునాడెనమశేహావినయోక్తులగొల్లఁడాదినా
రాయణుఁ డౌనయేని నిఁక శ్రీ నాదిశివుండనె కానె యేటికిన్
బాయక వెట్టివైబయులుశేప్రాఁకెద వజ్ఞులఁగూడి మూఢతన్.

గీ. మొదల జగడాలమారి నారదుఁడు తల్లి
బిడ్డలకు నైన జగడాలు వెదుపుచుండు
సతనిమాటలు నమ్మియే యచ్యుతునకు
నెలమితోఁ గూఁతు నిచ్చుట కియ్యకొంటి. 41

గీ. వృద్ధు లెఱుఁగరుగాక నీ వెఱుఁగవైతె
యనుచు జగ మెల్ల ననుఁ గల్లలాడుచుండు
హాసిలాభము నాకుఁ గాకరయ నింక
గారణంబేమి యిఁకఁ జాలు నూరకుండు. 42

గీ. ఆదివిష్ణునితాతగారైన శౌరి
పుత్రి నీవిక బలిమిఁ గొంపోవఁ గలఁడె ?
మాటలొండేల ! నాకు సమ్మతముగాని
వానికే యిత్తు నన నీకు వచ్చు నెట్లు ? 43

క. వల్లవలోకమునకు నే
వల్లభుఁడను గంసునంతవాఁడను హరి నా
చెల్లెలికిఁ దగునె ధరణీ
వల్లభసూనుఁడును రూపవంతుఁడు దక్కన్. 44

సీ. వెల్లిఁబోయినమాట తెల్లను బచరించి
తేనెలు పుట్టించు తెలుఁగుగఱచి
మోరత్రోపుదనానముఱియుచుఁ దనయిచ్చ
మెఱవడిమై గోళ్ళు మీటుకొనుచు

నేర్పరియై యుబ్బి - నింగిముట్టుచుఁ బెంపు
దీపింప మెఱసి ప్ర - తిజ్ఞలాడి
రాచర్కమునఁ గొంత - అవ్వయై మాల్లేక
బలిమియు వెడమాయఁ - గలికితనముఁ

తే. జూపి భ్రమయించు కృష్ణునిఁ - జూచి వెఱ్ఱి
మరులఁ జిక్కంగ నంగుని - మందవారు
లేరు విను మిందు వేయేల - లేశమంత
సంశయము లేదు చెల్లెలిఁ - జక్రి కీను. 45

వ. అని యివ్విధంబున మాధవుని పెంపుఁ దలంపక కంసహితం
బగు గార్యంబు ప్రతిష్ఠించి చనవుకలిమిఁ గులములో నెఱ
వాదిబిరుదై తనపరాక్రమంబు ప్రకటించుకొని తండ్రి
హృదయంబు పంచబంగాళంబుగాఁ జెదరనాడి క్రోధంబున
మొగంబు రాఁజ దిగ్గున లేచిపోయినఁ జుట్టంబులు కంసు
భయంబున నిట్టట్టనక యిదియ యుత్తమకార్యం బని మా
ఱుత్తరం బీక తమకుఁదారె వీడ్కొని నిజగృహంబులకుఁ
బోయి రప్పుడు. 46

గీ. కొడుకుమాటకు మాఱ్మాట - నొడువలేక
శోకపావకతప్తుఁడై - స్రుక్కి దీన
భావమునఁ బొంది సిగ్గఱి - చేవయుడిగి
వేఁడినిట్టూర్పు నిగిడించి - విహ్వలించి. 47

సీ. తలవంపు లాయె బాంధవులలోపల మాట
తేకువ యెల్లను దీఱిపోయె
నగవుపట్టితిని జిన్నతనంబు ప్రాపించెఁ
బెద్దతనము గట్టిపెట్టవలసె
సంసారసౌఖ్యంబు చాలదె యిఁక నిట్టి
కొడుకు తండ్రికి నాకుఁ గొఱఁతగలదె
తండ్రికి మాఱొడ్డు తనయుండు సకలదుః
ఖములకు హేతువు గాఁడె తలఁపఁ
తే. బిన్నపాపను శౌరికిఁ బెండ్లిసేసి
చూచుభాగ్యంబు పడయంగ నోఁచనైతి
నెడమపిరి వెట్టె నీమూఢుఁ డెఱుకమాలి
యేమిసేయుదు ? దీనికి నేదిత్రోవ. 48

క. ఏటికి నీసంసారం
బేటికి నీకొడుకు బంధు లెల్లరు నగఁగా
మాటచెడి ముదిసి ముప్పున
మోటరినై బ్రదుకఁదగునె మోహాతురతన్ 49

వ. అని యాందోళించి. 50

క. ఏలా ! యీశోకానల
కీలం బడి క్రంద నమృతకిరణకిరీటున్
శూలి భజింపుచు మోక్ష
శ్రీలకుఁ జేయొగ్గ కింకఁ జెనఁటిబ్రదుకునన్. 51

వ. అదియు మేలని శివస్మరణంబు చేసి చిత్తంబున విరక్తి నిలిపి ముక్తివిషయబద్ధుండై యనవద్యతపస్సమాధికిం దలఁపుఁ జేర్చి మదీయ పురాకృతపుణ్యఫలంబు లనుకూలంబు లయ్యే నేని నాకుమారిఁ జక్రపాణి పాణిగ్రహణంబు సేయుఁగాత మని పల్కి యమ్మహావీరశైవుండు కృతనిశ్చయుండు ను దాంతుండు ను నై బృందావనంబునకుం బోయి యందు. 52

చ. కనియె సహస్రగోపకుఁ డనేకతరంగపరంపరాహత
స్తనితమరాళసారసలసన్మణికల్పితమేఖలాంచితన్
వనజమరందబిందుపరిపర్ధితలోలదళీంద్రమాలికా
కనదభిరామదృగ్గలితఁ గైరవవైరిసుతన్ బ్రియంబునన్.

సీ. పంకజాసనమాత్రబంధుఁడై సంసార
బాధసూత్రంబులు పాయఁ ద్రోసి
యంతర్విలోకనం బాచరింపుచు బహి
ర్వీక్షాసుఖత్వంబు వీఁగఁద్రొక్కి
తలఁపున ముక్తికాంతావాంఛ నెలకొల్పి
వెడఁగుఁ గోరికలెల్ల వెడలఁద్రోఁచి
హరిపదధ్యాన సుఖాస్వాదమునఁ జొక్కి
యున్న తక్కిన చవు లోకరించి

తే. వ్యాససంయమిదత్త మంత్రాక్షరంబు
లుచ్చరింపుచు నిశ్చలయోగదృష్టిఁ
దప మొనర్చెఁ బురాతనతాపసేంద్ర
బృందముల కద్భుతముగ నిర్భిన్ననిష్ఠ. 54

క. ఆకరణి మూఁడు దివసము
లేకాగ్రసమగ్రనిష్ఠహృదయమున శివున్
లోకేశుఁగూర్చి తపము ని
రాకులతం జేయ నర్ధరాత్రమునందున్. 55

సీ. [1]లలితజటాజూటలతికావితానంబు
ఉదయరాగశ్రీల యొప్పుగాఁగ
గంఠహాలాహలకజ్జలచ్ఛవిరేఖ
సంక్రాంతనీలలాంఛనము గాఁగ
నంబకాంబుజయుగళానర్గళానుకం
పారసం బమృతమాపంబుగాఁగ
మహనీయదివ్యవిగ్రహమనోభవభూతి
నిండారు వెన్నెలనిగ్గు గాఁగ

తే. నంది యుదయావనీధరేంద్రంబు గాఁగ
సంతతాజ్ఞానసంతమసంబు విరియఁ
బ్రమథగణభక్తచరచకోరములు చెలఁగ
నమృతకరులీల శివుఁడు ప్రత్యక్షమయ్యె. 55

వ. ఇట్లు సాక్షాత్కరించి విరూపాక్షుండు కల్పవృక్షంబునుం
బోలెఁ గామఫలప్రదుండై వాత్సల్యంబున రా వత్సా!
లెమ్ము. లెమ్ము. వరంబు వేఁడు మని యమృతోపమానం
బు లగుప్రసాదవాక్యంబులు పలికిన విని జలధరధ్వానం

---

1. లాలితజటీ. మూ.

బాలించినశిఖావళంబునుంబోలె నుత్సహించి కన్నులువిచ్చి
చూచి తద్దివ్యరూపంబు దృష్టికి వెక్కసంబై తోఁచినఁ
దన మనంబున. 57

సీ. శాఖలో కావివి - శాఖ, లత్యున్నత
సమధికబాహుదండములు కాని
చిగుళులో కావివి - చిగుళులు, గెంపుల
చాయల మెఱయు క్రొంజడలుగాని
కళికయో కాదిది - కలిక, వతంసకా
ల్పితకర్ణతటచంద్రరేఖ గాని
తేఁటియో కాదిది - తేఁటి, కంఠప్రాప్త
గరళకంఠకళంకకాంతి గాని

తే. ఫలరసంబొకో కాదిది - ఫలరసంబు
ద్రవదపాంగకృపాసుధాధార గాని
కల్పతరువొక్కొ కాదిది - కల్పతరువు
వరదుఁడై నన్నుఁబ్రోచునీశ్వరుఁడుగాని. 58

సీ. ఈకట్టినదిసుమీ - యిభరాజచర్మంబు
కోకగా శివుఁడు గైకొన్నదన్న
దీరూపవతిసుమీ - మెలయించి శంభుదే
హార్ధంబు గొనెనన్న - యద్రితనయ
యీశేషఫణిసుమీ - యేప్రొద్దు వేడ్కతో
ధూర్జటి తొడవుగాఁ - దొడుగునని

దీనుదుటిదిసుమీ యీశ్వరప్రేరితం
బై కంతుఁ బొలియించె ననిన నేత్ర

తే. మీ శుభాకారమేసుమీ ఋషివరేణ్య
లఖిలవేదాంతసిద్ధాంత మనెడు తత్త్వ
మఖిలలోకైకకర్త నీ యానిదేవు
నభవు, బొడగంటిఁ గోర్కులి న్నందికొంటి. 59

వ. అని వితర్కింపుచు భక్తితాత్పర్యంబులు ముప్పిరిగొన నప్ప
రమేశ్వరుని వలగొని దండప్రణామంబు లాచరించి యా
నందాశ్రుజలలవవ్యాకులితనేత్రుండు ను ముహుర్ముహుఃపుం
ఖీభూతకంటకాంకురగాత్రుండు ను నలికతలకలితకరకమల
యుగళుండు ను నై యిట్లని స్తుతించె. 60

సీ. జయజయ యోషధీశ్వరకిశోరకిరీట
సురకిరీటాంశుభాసురపదాబ్జ
జయజయ సంసారసాగరౌర్వానల
పాపానలచ్ఛటాప్రళయవర్ష
జయజయ జగదేకశరణదీపాంకుర
కల్పకాంకుర శివంకరకటాక్ష
జయజయ సర్వాత్మజనమానసాలయ
నలినాలయామనోనాథమిత్ర

తే. జయ నగేంద్రాత్మజానేత్రజలజసూర్య
బాలసూర్యాంశునిభజటాభారలలిత

జయ చిదానంద కేళీప్రసన్నవదన
పంచవదనచతుర్ముఖప్రముఖ వినుత. 61

చ. బలువగునారిపై శరము బాణముపై నరదంబు, తేరిపై
విలు, విశిఖాసనంబుపయి వీరభటాళియు నొప్పఁ జిత్రభం
గులనిజజూటదేశమునఁ గ్రుమ్మరుకూటపురాసురేంద్రులన్
గెలిచినయోధవర్య! నినుఁ గీర్తన సేయుదు నంబికాధవా!

ఉ. నాలుగుత్రోవ లైన పదునాల్గు వెలుంగులపువ్వుఁదోఁటలో
నోలిఁ ద్రిశాఖలుం గలిగి యుద్భవమందిన వేల్పుచెట్టునన్
మేలిఫలంబవై పొడమి మించురుచిన్ శుకముఖ్యసద్ద్విజేం
ద్రాళులఁ బ్రోచు నిన్ను మది నర్చన సేయుదు నంబికాధవా!

ఉ. కట్టినవన్నె దుప్పటినిఁ గంపము నొందెడి తేజి, యాదలన్
జుట్టిన పాగ చెల్వునకు సూయ(1)యొనర్చెడియాలు మేలిమైఁ
బెట్టినసొమ్ము గ్రొందళుకు పెంపునఁ గుందెడుపువ్వుగల్గి చూ
పట్టెడు వన్నెకాని నినుఁ బ్రస్తుతి సేయుదు నంబికాధవా. 64

ఉ. ఓ శశలాంఛనాభరణ! యో(2)శితికంఠ! తనూధృతాంగనా
యో శరధీకృతాంబునిధి! యోశరధీంద్రమహాసనాలయా!
యోశమితేంద్రియప్రకర! యోశమనాంతక! యోదయానిధీ!
యోశతకారణప్రథిత! యోశివ! నన్నుఁ గృతార్థుఁ జేయవే.65

(1) యొనర్చు పటారు (మూ)
(2) శశికంధర నూర్జ్జనాంగన (మూ)

క. అని తన్ను బహువిధంబుల
వినుతింపుచు నున్న గోపకవిభుఁ గరుణాదృ
ష్టి నిరీక్షింపుచు జలధర
ఘనగంభీరోక్తి నీలకంఠుం డనియెన్. 66

క. మెచ్చితి నీభక్తికి వర
మిచ్చెదఁ బ్రార్థింపు మెద్ది యేనియుఁ దగనీ
యిచ్చకు వచ్చినయది నీ
వచ్చుపడఁగ ననుడుఁ బొదలి యాతఁడు వేడ్కన్. 67

ఉ. గెంటని యోగవర్తన నకిల్బిషమానసు లైనవారు లే
వెంటను గానలేని శ్రుతివేద్యము లైనభవత్పదాబ్జముల్
గంటి వరంబు లేటికి నిఁక న్నిను గోరఁగ నాకు నన్ను నీ
బంటులబంటుగాఁ దలఁపు భక్తమహాసుకవజ్రపంజరా! 68

చ. వరములు వేఁడి భోగములవాంఛలమున్గుచు దుర్భరాటవిన్
దిరుగఁగ నోప నన్నమృతదృష్టులఁ బ్రోవఁ దలంచితేని ని
ర్భరసుఖదాయకంబు నిరపాయపదంబును నై తనర్చునీ
చరణయుగంబు క్రేవ ననిశంబు వసింప ననుగ్రహింపవే. 69

వ. అని తక్కినవేమియుం గోరక నిజచరణసేవాపరత్వం బపే
క్షించి పలికిన. 70

మ. అతిసంప్రీతమనస్కుఁడై శివుఁడు నేత్రాపాంగరంగత్కృపా
మృతపూరంబులు జాలువా ననియెన్మిత్రుండునుంబోలె నీ
హిత మే నిచ్చితి మీఁదిజన్మమున నింకేమేనియు న్వేఁడు మ
ద్యతనం బైనమనోరథంబు గలదే నాభీరవంశాగ్రణీ! 71

క. అని శివుఁ డానతి యిచ్చిన
మనమున నుప్పొంగి దేవ మత్పుత్రికి నం
దునితనయుఁడే వరుండుగ
ననుగ్రహం బొసఁగు మనుఁడు హరుఁ డిట్లనియెన్. 72

గీ. లోక సంరక్షణార్థలీలాకుతూహ
లాత్ముఁడై భూమి నాదినారాయణుండు
నందగోపుని పుత్రుఁ డనంగఁ బరఁగె
మదనగోపాలమూర్తి సంభవము నొంది. 73

వ. శ్రీమహాలక్ష్మియుఁ బుణ్యతపోనిధివియగు నీయందు రాధా
నామధేయయై యుదయించె న ప్పరమకళ్యాణదంపతులకు
దాంపత్యసిద్ధి యడుగవలయునే? అయిన నీవు మత్ప్రసా
దంబున నీయమునాతీరంబునందు గోమతి యనుపేర నొ
క్కనగరంబు నిశావసానంబున నావిర్భవింపఁ గలయది
యప్పురంబున కధీశ్వరుండవై రాధాస్వయంవరంబు లోకం
బునఁ జాటింపుము. తన్మహోత్సవసమయంబున జగదా
నందంబుగా నందనందనుండు భవన్నందనం బరిగ్రహించు.
మనోరథంబు సఫలంబయ్యెడు మని రాజత్వంబుఁ గరుణిం
చి సర్వేశ్వరుం డంతర్హితుం డైన నతండును బరమహర్షో
త్కర్షంబున గృహంబునకు మరలి వచ్చె నంత వేగుటయు.

సీ. ప్రాకారగోపురప్రాసాదతోరణ
మణిధగద్ధగితదిక్మండలంబు

వివిధదేవాలయవిశిఖాఘనద్వార
　　వాటోద్ధృతధ్వజాస్ఫోటనంబు
సామజహయ ఘటాస్యందనాశ్రమ చతు
　　ర్వర్ణ సంపత్కళావర్ణితంబు
పరిఖాసరోవర ప్రమదవనావళీ
　　ప్రాంత కేళీశైలబంధురంబు

తే. పటహభేరీమృదంగ శుంభన్నినాద
ముఖరితము సర్వవైభవమోహనంబు
నగుచు శాంభవమహిమ నయ్యమునక్రేవ
విస్మయంబుగ నగర మావిర్భవించె. 75

క. ఆపురము కోట కొమ్ములఁ
దాపించిన పద్మరాగతతు లెల్లెడలన్
జూపట్టు నభ్రవాహిని
లోపలి కెందమ్మి పూవులో యనుశంకన్. 76

సీ. అంబుపానసమాగతాంతర్వినిర్మగ్న
　　భద్రసింధురశైలబంధురంబు
క్రీడాచరత్పన్నగీ [1]శిరోమణిరోచి
　　రౌర్వాగ్నిదీప్తశిఖాన్వితంబు
జలకేళిలోల చంచలలోచనాతను
　　విమలవిద్రుమలతావిభ్రమంబు

---

1. చరత్పన్నగిరి (మూ)

పంకజామోదలుబ్ధ భ్రమన్మధుకర
పటలకాదంబినీపరివృతంబు

తే. నీలనీరేరుహావళీనిర్నిరోధ
నీలవర్ణాంగ సత్ప్రభాలాలితంబు
నగుచు వారాశి దొరసి యన్నగరమున న
గాధమైన యగడ్త పొగడ్త కెక్కు. 77

క. అభినవ వప్రస్ఫటిక
ప్రభాలతలు బిసము లనుచుఁ బయిపయివానిన్
రభసమునఁ గఱచు [1]నప్పురి
గభీరపరిఖోర్మిమాలిఁ గల కాదంబుల్. 78

ఉ. ఉన్నతసౌధకీలిత వితర్ధూపలఃబుల్ సితపక్షరాత్రులన్
వెన్నెలలన్ గరంగి పురవీథుల నెల్లెడఁ బాఱ మోహసం
పన్నవధూమణుల్ ప్రియులపాలికిఁ బోవఁగరాక మన్మథా
పన్నతఁగుందుచున్ బహుళపక్షనిశల్ గణియింతురాత్మలన్.

మ. జలజాక్షుల్ పురిరత్నసౌధముల నిచ్చల్ కేశపాశంబు లి
మ్ములవాసించు సుగంధధూపపటలంబుల్ నింగి నిండారినన్
జలదభ్రాంతి సమీపపుష్కరధునీసంచారకేలీబలా
కలుపైపయిఁ జెరలాడుఁ దత్క్షణభవద్గర్భోదయాపేక్షతోన్.

ఉ. అంబర మంచితంబు లగునప్పురి మేడలమీఁద నాడు ము
గ్ధాంబుజపత్రనేత్రలనయంబును డాఁగుడుమూఁతలాడుచో

1. మెరుచు (మూ)

టం బరికింపనేరక త। డఁబడి నెచ్చెలిమో మటంచు రేల్
పంబినవేడ్క మాయు నరు। పార్వణపూర్ణసుధాంశుబింబమున్.

క. ఫణికన్యామణి చూడా
మణి చకచక లొదవ నిరులు । మలయమిని, వియ
న్మణిరుచు లని రేలును బ
ట్టణము పరిఖఁ జక్రములు వి। డంబించు రతిన్. 82

క. కడుఁ దొలఁకాడెడు సురనది
కడ ల్లొకొ యనంగఁ బవన। కందళములచే
నుడుపథమునఁ గ్రాలుచు వెలి
పడగలు [1]దగుఁపట్టణంబు । ప్రాసాదములన్. 83

గీ. కరము పొగడొంద ధర్మార్థ। కామమోక్ష
మార్గములు వోలె సకల సం। పత్సమృద్ధి
వసుధ నొప్పారు నప్పుర। వరము మేటి
కోటవాకిళ్లు నాలుగు । గొమరుమిగిలి. 84

చ. నిరతము నప్పురంబు ధర। ణీసురవర్యుల యిండ్లయందు ని
ర్జరపతి తాను వేలుపులు। సత్త్రిపుఁగూళ్లుభుజింపుచుండఁగాఁ
జిరవిరహాగ్ని నశ్రుజల। సిక్తవిలోచనపంకజాతయై
సురపురిమేడపై నెదురు । చూచు శచీసతి వజ్రిరాకకున్.

1. గనుపట్టణంబు (మూ)

చ. విజయరమాకరగ్రహణవిశ్రుతపాణిపయోజము క్త దా
నజలపయోధిసంభవ కనద్గుణమౌక్తికహారవల్లికా
వ్రజములు దిగ్వధూటులకు వన్నెలుగాఁగని సూర్యసోమవం
శజు లగురాజనందనులు సన్నుతలీలఁ జరింతు రప్పురిన్.

క. కోటినిధులకును నొకడిఁకుఁ
గోటికి పడగ లొకయింట గుఱుతై యుండన్
పీట వణి క్తతి సరిగాఁ
బాటిమె నవనిధులధనదుఁ బ్రస్తుతిసేయన్. 87

క. దున్నకయ యెల్లసస్యము
లన్నగరిపొలానఁ బాడ హాలికు లతిసం
పన్నులయి కాఁపు లనియెడు
చిన్నెల కింటింటఁ బూజసేతురు హలముల్. 88

చ. పిరిగొని రేలు శీతకరుబింబము వ్రయ్యలు సేయుచుం బగ
ళ్లఱిముఱి భానుబింబ మపరాద్రికిఁ జిమ్ముచు నప్రతీపమై
నెఱి[1]గరిడీక్రియం దిరుగ నేర్చినొకో యన నెల్లవంకలన్
మెఱయుచునుండునప్పురిసమృద్ధమదోద్ధతదంతియూథముల్.

సీ. సంభృతధాటిగా సన్నాహనైపుణి
నుదధికరళ్ల పెంపొ[illegible]ఆపి
చటులధావనమహాసంవేగవర్తనఁ [illegible]
దోఁక చుక్కలతో [illegible]

1. గరుడీ...(మూ)

V. R. NARLA MEMORIAL LIBRARY
D. R. P. I.
Acc. No.

పటుచిత్రతరపరిభ్రమణవిభ్రమభంగి
నావర్తపాండిత్య మవఘళించి
చతురనర్తనకలాసంభ్రమవ్యగ్రతఁ
దోలకరిమెఱపుల చెలువుఁదెగడి
తే. కేలిభర (తా) త్మజులు హయగ్రీవలీల
లోలి బహురూపములు చూపు చున్నవారొ
యనఁగఁ గన్నులపండువై యప్పురమునఁ
జాల నొప్పారు నుత్తమసైంధవములు. 90

సీ. అభినవబడబానలాంగారఖండముల్
నలువ మానవులఁ గా నిలిపె నొక్కొ
యత్యుగ్రవీరరసాధిదైవతము: ప్రౌ
ఢతఁ బెక్కురూపము ల్దాల్చెనొక్కొ
యాకస్మికక్రీడ నవతార మొందిన
మృత్యుదేవత పలుమేనులొక్కొ
కౌశికప్రతిసృష్టిగతి సంభవించిన
కాలకింకరచమూగణము లొక్కొ
తే. యనఁగ బరసైనికానివార్యప్రశస్తిఁ
గలిగి కన్నులు మిఱుమిట్లు గొలుపు మెఱుఁగుఁ
గైదువులు దేజరిల్లఁగ గర్వరేఖ
విఱ్ఱవీఁగుదు రప్పురి వీరభటులు. 91

సీ. తాంబూలరాగసుందరమధురాధర
ప్రభలు చేఁజిగురుజొంపములుగాఁగ
నొండొంటితో రాయుచుండుసమున్నత
స్తనములు పుష్పమంజరులుగాఁగ
దరహాసచంద్రికాధవళిమస్ఫురణంబు
ప్రకటవికాసవైభవముగాఁగ
నీలంపుఁ జాయ పెన్నెరుల క్రొమ్మెఱుఁగుల
మొత్తంబు లలతేఁటిమూఁకగాఁగ
తే. జగతి జంగమలీల నుత్సవమొనర్త్రు
పంచశరలీల లతికలపగిదిఁ బతుల
వాంఛ లొసఁగుచు నిండుజవ్వనపుచెలిమి
మలసి వర్తింతు (రప్పురి)మానవతులు. 92

సీ. కప్పారు నునుఁగోరకొప్పులమెఱుఁగులు
నీలంపుఁదునుకల నెలవుకొలుపఁ
గళుకులై యొప్పారు కడకంటిచూపులు
ముక్తాఫలంబుల ముంచిచల్లఁ
దళతళమెఱయు గుత్తపుదంతకాంతులు
వజ్రంపుఁ బలుకల వఱలుకొలుపఁ
గమ్మతేనియ లొల్కు కెమ్మోవిచాయలఁ
బవడంపుఁదీఁగె లుద్భవమునొందఁ

తే. గదిసి [1]కొప్పులనున్న చెంగలువరుచులు
మించి కెలఁకుల బంగారుమిసిమి దొలఁకఁ
జూచి విటులమనంబులఁ జూఱఁగొనుచు
వలపు నెఱపుదు రప్పురి వారసతులు. 93

సీ. రతిరాజ నలకూబరజయంత చంద్రులఁ
దెగడురూపంబునఁ బొగడువడసి
పాంచాల దత్తక భద్రక కూచిమా
రుల మీఱు రతివిద్య రూఢికెక్కి
మంత్రతంత్రక్రియా మాయాబలౌషధ
కళల నాదిమసిద్ధగణముదొరసి
ఱాలైనఁ గఱఁగింపఁ జాలు మాధుర్యధు
రీణగర్వోక్తుల రాణమించి

తే. సేస కొప్పుల నవపుష్పవాసనాప్ర
వాహములు మేనిపూఁతల వలపు దిశలఁ
గ్రమ్మఁ గస్తూరిమృగముల కరణి విటకు
మారసాహస్రములు పురి మలయు నెపుడు. 94

సీ. చాఱువైడూర్యతేజఃపుంజ మొకచోట
నాతపవిభ్రాంతి ననువుపఱుపఁ
బద్మరాగప్రభాపటలంబు లొకచోట
నెఱసంజకెంజాయ నిరవుకొలుప

(1) కొప్పూ రికలన (మూ)

నీలరత్నద్యుతిజాలంబు లోకచోటఁ
గప్పారు చీఁకట్లు గ్రమ్మఁజేయ
లాలితముక్తాఫలచ్ఛాయ లోకచోట
నిండువెన్నెలడాలు నిగుడఁజేయ

తే. దివసరాత్రి విలాసులుఁ దివుటఁగోరి
యతులదాంపత్య సంసిద్ధి నసఁగి పెనఁగి
తగిలి క్రీడించుచున్న చందంబు దెలుపు
నాపురంబున ననిశంబు నాపణములు. 95

సీ. మకరందధారలు మధురాధరవినిర్గ
తాలాపమధురిమ నసఁగి పెనఁగఁ
బ్రచురసౌరభపరంపరలును మోమునె
త్తావులు మిత్త్రవర్తన మొనర్పఁ
జంచరీకంబులుఁ జారులీలాపాంగ
దర్శనవ్యాప్తులుఁ దడఁబడంగఁ
దలిరులసొబగుఁ గేల్దమ్ముల నును గెంపు
పెంపు నొండొంటితోఁ బిత్తరింప

తే. నురు మనోరథలక్ష్ములై యుల్లసిల్లి
నిండుజవ్వనగరువంబు నివ్వటిల్లఁ
జిఱుతనగవులు వెలలెక్కఁ జేయఁబువ్వు
లమ్ముదారు పుష్పలావిక లప్పురమున. 96

ఉ. కోరికఁ జేరి కామిరుల కీ కుంతలము ల్గబళ్ళించి మించి పై
చీరచెఱం గెడల్చి కుచకోసీమలయందు సుగంధఘర్మవాః
పూరముదీర్చి మర్మపదకోముల్ దగనంటుచు సంవృతాత్ముఁడై
కూరిమి సల్పునట్లు దిరుగుచు న్మలయానిలుఁ డప్పురంబునన్.

చ. అనుపమగుచ్ఛకస్తనభరాలసభావము సర్వనేత్రశో
భనవికచత్వవిభ్రమముఁ బక్వఫలోజ్జ్వలయావనంబు భృం
గనికరదృగ్విలోలతయుఁ గల్గి ప్రియాస్పదరేఖ నుండు జ
వ్వనులును బోలె నొప్పు వనవాటికలప్పుటభేదనంబునన్.

మ. నవపద్మోత్పలవాసనాభరమరందస్యంద కాదంబచ
క్రవిరావస్ఫురణాచ్ఛశీతలపయఃకల్లోలవల్లీచయ
ప్లవమానేందుముఖీవిలాసములఁ బైపైఁ బొంద[1] (బంచేంద్రియో
త్సవలీలన్ నెలకొల్పు నప్పురముకాసారంబు లెల్లప్పుడున్.

చ. అలికులగానలీలఁ గుసుమాంజలి యిచ్చి సమంజరీకలో
లలతలు వన్నెకుంచియలలాగునఁ గ్రాలఁ బరాగపుంజము
జులపటచాలనం బడర సోలుచుఁ దూలుమరందఘర్మబిం
దులునిగుడన్ జెలంగుఁ బురితోఁటలవాయువు నర్తకాకృతిన్.

వ. మఱియు, నానావిధదేవార్చనాసమయసమాహతగంభీరభేరీ
మృదంగ శంఖకాహళపటహడిండిమాద్యవాద్యతూర్యనాద
మేదురంబై లక్ష్మీలీలాభిరామంబును సముజ్జ్వలబాడ
బతేజోవిరాజితంబును ననేక భూభృత్కదంబసమాకీర్ణం

1. బొందవచ్చేంద్రియోత్సవ (మూ)

బు ను నిరర్గళవాహినీవ్యగ్రతాసమగ్రంబు ను మహాసత్త్వసం పన్నంబు ను నపరిమితజీవనసమృద్ధంబు నగుచు మాఱట పారావారంబనుటకుఁ దావలంబై యవ్విధంబునంగాక య క్కడక్కడ నెడపడక ప్రవహించు సెలయేఱులదండలఁ జల్ల దనంబులఁ బొదలిన లేమావిమోకలఁ గలయం బెనంగొని ననుపారు సంఫుల్లమల్లికామండపంబులలోనఁ దపనకిరణవిర హితంబు లగు శీతలచ్ఛాయాతలంబుల నలరుశయ్యల నె య్యంబలరఁ దివ్యవిలుకానిచెయ్వులు మనంబులకింపగు పాళంబుల నొనర్చి ప్రియగాఢాలింగనబాధంబులు సడల సోలు విటవిటీజనసముదయంబుల మేనులఁబొడమిన మృగ మదవాసనాకలితంబు లగు ఘర్మకణకలాపంబులఁ దొలం గించి ప్రేగువడి యల్లనల్లనమెలంగు మందమారుతపోతంబు లచేతఁ దూలు పువ్వుగుత్తులతో సరసవిలోలంబై మెగయు రోలంబనికురుంబంబుల కలమధురఝంకారరావంబుల నను సరించి సమున్నతనితంబదేశంబుల శ్రుతికుతూహలంబుగా మంద్రమధ్యమతార స్వరోదారమానంబులం బాడు క్రీడా కిన్నరదంపతుల సంగీతరసంబునం గరంగి దొరుఁగు[1] ప్రత్న రత్ననికరంబులఁ గరంబు సొంపారు కనకకేళీశైలంబులచేత గండశైలసమాక్రాంతం బగు సుమేరు[2] ప్రస్థంబు నుం బో లెఁ బ్రకటింపుచు, శృంగారవనంబులలోనఁ జెంగల్వబావుల

1. రత్ననిత్ననికర (మూ) 2. ప్రాంత (మూ)

క్రేవల మహావిటపిచ్ఛాయల నాలోలకనకశృంఖలాబంధనంబు లై నమదాంధసింధురంబులు విశాలకపోలఫలకస్థలవిగళదవిరళదానధారాపూరంబులు ప్రవహింపఁ గ్రీడాశైలంబు లని క్రీడావిహారిణు లగుముగ్ధబాలికలు సమధిరోహణలీలాకాంక్షితంబున డాయంజని తదీయపుష్కరఫూత్కారసముత్థజలశీకరంబులు చింది పయింబడిన దంతావళంబు లని యలికిపడి నల్లమొయిళ్లచెంగట మెలంగు మెఱుఁగుఁదీఁగెలకైవడి ఝల్లునం జెదరి మరలి క్రీడామందహాసరసలవంబులు మోముఁదమ్ముల కలంకారంబులుగా సంచెలంచెలై పరస్పరనిగృహీతకరకమల లగుచు నలువంకల మందవేగంబునఁ బఱచునురిపెంబుల మొఱయుచరణకనకనూపురఝులంఝులారావంబులకుఁ బ్రతిస్వనంబు లిచ్చురాజమరాళంబుల సముదాత్తనాదంబులు మర్మభేదంబులై నిగుడ మానంబులపట్టు గట్టిపెట్టి యన్యోన్యపరిరంభణసంభ్రమంబు లోనర్చువిరహిణీవిరహులు ను నానామార్గంబుల నాగరకుమారవర్గంబులు విడివడి కెరలి తిరుగుమదనమదనాగసహస్రంబులయలవున మలయుచెలువునకుఁ జెలంగి తొలంగక జాలకంబులవెంటం జూచు చంద్రశాలికాసౌధంబులమీఁది యిందీవరాక్షుల కటివంకబొమల మురిపెంబులఁ జెలువారు మెఱుంగుఁ జూపులు తిర్యఙ్మండల ప్రచారభంగీతరంగితంబులై కలయఁ బొలయుచు దిశావకాశంబు లలంకరింప నిత్యో

త్సవంబులకుఁ గట్టినవివిధవిరచితకహ్లారసుందరవందన మాలిక లనునాస యోసరిలక వియన్మండలంబున దండలు దండలై మెండుకొని తిరుగు మిండతుమ్మెదకొదమల మొరపంబులు గలిగి, ఫలితోద్యానంబునుంబోలె ద్విజరాజవిరాజితంబు ను ద్విజరాజమండలంబునుం బోలె సుధానిలయంబును సుధాసముద్రంబునుంబోలెఁ బురుషోత్తమాధిష్ఠితంబు ను బురుషోత్తమశయనస్థలంబునుం బోలె ననంతనాగరమ్యంబును ననంతనాగలోకంబునుంబోలెభోగవతీభాసితంబు ను నగుచు వజ్రప్రభాపూర్ణంబయ్యును భూభృత్కదంబసౌభాగ్యంబును గేతుసమాక్రాంతంబయ్యును గళాధరవిలసితంబును బుణ్యజనవాసంబయ్యును సుపర్వబహుళంబును దార్క్ష్యవిహారణస్థలంబయ్యును భుజంగకేళీసంపన్నంబును నై చాంచల్యరాగ వికారంబులు ఖండితాంగనాపాంగంబులయంద, సంతాపార్తివిహ్వలభావంబులు విరహిజనహృదయంబులయంద, తామసమదాంధత్వంబులు మదావళములయంద, నిర్దయగాఢనిబద్ధనిరోధంబులు మిథునమిథఃపరిరంభసంరంభంబులయంద కాని తనయందు లే వని పొగడ్త వడసి యాభ్యుదయకలకంఠంబులకు నారామంబును నైశ్వర్యమూలంబులకు నంబుజాకరంబును నానందసుధారసంబునకు నర్హపాత్రంబును నభినవోత్సవపారిజాతలతికలకు నాలవాలంబు నగుచు నొప్పునప్పుటభేదనంబున కధీశ్వరుండై యాసహస్రగోపాలమహీపాలుండు. 104

చ. హరవచనప్రసాదమహిమాధికుఁడై మహనీయరాజ్యవి
స్ఫురణము దీప్తతేజము ప్రభుత్వవిశేషము గల్గి గోమతీ
పురవర మేలె నిట్లు పటుభూతి మెలర్పఁగ నెందు నేమహీ
వరులకు లేనికీర్తి విభవంబులు గాంచి జగత్ప్రసిద్ధిగన్.

క. అతని తపస్సామర్థ్యము
శితికంఠుని కరుణపెంపుఁ జెవులార గతా
గతజనులవలన విని య
ద్భుతహర్షము లంది రఖిలభూనాయకుల్. 103

వ. ఇట్లు తేజోనుభావంబులు వడసి పరమోత్సాహసంపన్న మానసుండగు నాగొల్లపుడమితేఁ డొక్కనాఁడు కృష్ణ వియోగభారానలంబునఁ గ్రాఁగుచున్నపుత్రిం జూచి యీ ముగ్ధమనోరథంబు సమకూడదేని నాకు నీరాజ్యానుభవంబును నిరర్థకంబ యని యాందోళింపుచు నేఁ డెవ్విధంబుననేని కుమారుని బోధించి శోభనంబు నడపవలయు నని నిశ్చయించి పుత్రపురోహితామాత్యబంధువర్గంబులతోడఁ గూడి యుచితకాంతాసహితుండై పసిఁడిసౌధంబునఁ గొలువు గూర్చుండి ప్రియసల్లాపంబు లొనర్చి ప్రసంగంబు దిగిచి నిజతపఃప్రకారంబును మహేశ్వరవరప్రసాదభంగియు నెఱింగించి కొడుకుతో మన్ననదోఁప నిట్లనియె. 104

గీ. నాదువచనంబు మదిఁ గొంత యాదరించి
బంధుజనములు మిత్త్రులుఁ బ్రస్తుతింప

ననఘ నీముద్దుచెల్లెలి ♦ హరికిఁ బెండ్లి
సేసి మాకిందఱకుఁ బ్రీతి ♦ సేయవయ్య. 105

గీ. ఇదియ యస్మన్మనోరథం♦బింక నొండు
దలఁప కిది యియ్యకోనటయ ♦ తగవువినుము
నీకు సామ్రాజ్యసంపద ♦ నెమ్మిగలుగ
రాధికకు నైన ప్రియపతి ♦ ప్రాప్తి వలదె. 106

వ. తదనురక్త గావునఁ బిన్నపాప నమ్మహాత్మున కిచ్చి యతని నాశ్రయించుట సర్వలోకహితంబును బరమసౌఖ్యోపాయంబును నని నయపూర్వకంబుగాఁ బలికిన విని దుర్మానంబున నియ్యకొనంజాలకయున్న భద్రకుండు కొండొకచింతించి స్వయంవరవ్యాజంబున నానారాజసమాజంబు రప్పించెద నప్పు డమ్మహావీరలోకంబుముందట వెన్నుండు కన్నెం బరిగ్రహింపఁ జూచెనేని మహామానమాత్సర్యశౌర్యాదిగుణప్రేరితం బగుమనంబునఁ గనలుగదిరి గోపాలమాత్రునకు రాజకుమారిం దక్కనిచ్చుట సిగ్గుగాదె యని తలంచి తత్సంరంభంబు కుంఠితంబు సేసి యెవ్వఁడేనొక్కబలిమిగలరాజు కన్నె నాక్రమించుకొను నట్టియెడ ననుకూలుండ నైకయ్యంబు గలిగినఁ దోడుపడి వానికిఁ బరిణయమహోత్సవంబుసలిపి మాధవు సిగ్గువఱచి మాట నిలుపుకొనియెదఁ గాక వీరితో నిప్పుడు వాగ్వాదం బేలయని యిట్లు కపటకృత్యం బూహించి యమ్మాన్మథుండు వెడవెడయంగీకారంబుతో నిట్లనియె.

సీ. పలుమాఱు నీవు చెప్పఁగ భవదభిమత
మేటికిఁ గాదన ॥ నిష్టమైన
లాగునఁ జేయు ముల్లమునకుఁ దోఁచిన
యాగామి పరికింపు ॥ మంటిఁగాక
యది యట్టులుండె నందాత్మజునకెయిత్తు
ననుచుఁ బేర్గిచ్చి నీకాడ నేల ?
దైవ మాతనికి నీతరలాక్షి సృజియించె
నేని నన్యులకది ॥ యేలదక్కు

తే. నట్ల యయ్యెడుఁ గాక నాకైనహాని
యేమి ? శోభన మేటికి ॥ నింపుగాదె
యైన విను మింక నొక్కటి ॥ యవధరించి
యఖిలజనులకు సమ్మతమైన మాట. 108

మ. జననాథత్వముఁ బ్రాభవంబు నమహైశ్వర్యంబునుం గల్గియుం
జను నే పెండిలి డాఁగి సేయ నఖిలక్ష్మాపాలలోకంబు శో
భనసౌభాగ్యము చూడరావలదె సంభావించి యుష్మత్తపో
ధనసామర్థ్యములుగ్గడింపుచు మహోత్సాహంబు దీపింపఁగన్.

క. ప్రియబంధుజనుల యనుమతి
రయమున జగమెల్లఁ బొగడఁ ॥ బ్రాభవభాగ్యో
దయము తెలర్పఁగ రాధా
స్వయంవరము నఖిలదిశలఁ ॥ జాటింపు తగన్. 110

వ. అప్పుడు. 111

క. కరితురగస్యందనభట
పరంపరలు గొల్వ వచ్చి ౯ పార్థివతనయుల్
పరికించిచూడఁ గన్యకఁ
బరిగ్రహింపంగరాదె ౯ పద్మాక్షునకున్. 112

వ. అని పలికిన నచ్చటివార లందఱు నట్లయగా నని సంతసించిరి. సహస్రగోపాలభూపాలుండును శూలిదివ్యవచనంబు లిట్లయగుటకు హర్షించి నందనందను నభినందించి యొక్క శుభలగ్నంబు నిర్ణయించి రాధాస్వయంవరం బని పురజనులకుఁ జెవులపండువుగా హజారంబునఁ గనకఘంట్ర వేయించి యట్ల నానాదేశంబులఁ జతురజనులం బంచి చాటించిన.

క. ఆ విధ మంతయు రాధ స
ఖీవర్గమువలనఁ దెలిసి ౯ కేవలబుద్ధిన్
భావించి విభునికడకున్
డా వెరవున బోటిఁ బంపఁ ౯ దలఁచి కడంకన్. 114

వ. ముకుందునిం బిల్చి తత్కారం బవలంబించి గారవించి యి ట్లనియె. 115

చ. కనినదిగాక మజ్జనని ౯ గారవ మొప్ప ననేకభంగులన్
బెనిచితి నన్ను నీక్రియలఁ ౯ బిన్నట నుండియు నిప్పుడింతనే
నినుఁ గొనియాడ నేమిటికి ౯ నీకిదివింత మొమత్ప్రియాంతికం
బున కతిసత్వరంబునన ౯ పోఁదగు నీకు సఖీశిరోమణీ! 116

వ. ఎట్లంటేని. 117

సీ. అస్మత్ప్రికారంబు నన్నయాగ్రహమును
జనకునితపమును శంకరప్ర
సాదభంగియుఁబురసౌభాగ్యమును[1] జెప్ప
మఖిలంబు నెఱుఁగ స్వయంవరంబు
చాటఁబంచిరి[2] యింక సకలభూకాంతులు
వత్తురు బలసముద్వృత్తులగుచు
నప్పుడు గార్య మెట్లనో భద్రకుమాట
యిది నిశ్చయం బని యెఱుఁగరాదు.

తే. చింతవంతల నుల్లంబు సేదఁదక్కి
యున్నయది యెందువిధమున నుత్పలాక్షి!
లేశమంతయు మదిఁ గొంకు లేకునువ్వె
ప్రియునకై నాదుజీవమర్పింతుఁ గాని. 118

గీ. ఇంత చింతింపఁగా నేల యేను గలుగ
ననియెదో యేమొ యెఱుఁగుదు నదియు నేను
నీదు బోధామృతంబున నిలిచెఁ గాని
యొడలఁ బ్రాణంబు లిన్నాళ్లునుప వశమె? 110

వ. అదియునుం గాక, 120

చ. కమలజముఖ్యసన్మునులు గాఢవివేకులు సైతము న్మనః
కమలతలాభిగమ్యములు గావని చెప్పుదు రేని యంఘ్రిప
ద్మములటువంటివెనందునికుమారునిపాదముఁ ద్రొక్కఁజూచెదన్
ప్రమద! మదీయసాహసము భంగి యెఱింగితె! చిత్రమయ్యెడిన్.

---

(1) జగమ (మూ) (2) యిండ్ల (మూ)

వ. అని సంశయాపన్నమానసయై బెగ్గిలి పలుకు నమ్ముద్దియకు మధురవాణీసందేశోపవచనంబుల మాధవుమనోనురాగంబు నీయందుఁగలుగుటయెఱుఁగవే యని తెలిపి శంకావైకల్యం బుడిపి నిన్ను నీప్రాణేశ్వరుం గూర్చి మీయిద్దఱచేత మెప్పు వడసెదం జూడుమీ యని తదాలింగనముఖసంభావనంబులు గైకొని ముకుందుని నందకపాణిపాలికిం జనియె, రాధయుఁ బువ్వుపాన్పున మేను చేర్చి తనలోని ట్లనియె. 122

సీ. శీఘ్రయానంబున ✱ చెలివోయి మోహనా
కారుఁ గృష్ణునిఁ బొడఁ ✱ గాంచునొక్కొ
కాంచి రాధికచెలి ✱ కత్తెఁ దానని యెఱిం
గించిన నతఁ డాద ✱ రించునొక్కొ
యది మదీయక్రమం ✱ బంతయు వినిపింపఁ
దనమది నిజమని ✱ తలఁచునొక్కొ
తలఁచిన యట్టుల ✱ దయసేసి సఖిఁ గూడి
యేతెంచునొక్కొ నా ✱ యింటికెలమి

తే. వచ్చి పైకొని కౌఁగిట ✱ గ్రుచ్చి తేర్చి
దైన్య మెడలించి చిత్తసం ✱ తాప మణఁచి
రతుల నోలార్చి రతిరాజ ✱ రాజ్యలక్ష్మి
నన్ను నేలించునొక్కొ యా ✱ నందలీల. 123

ఉ. పిన్నటనుండియు న్మిగులఁ ౝ జేర్చినప్రేముడిఁ జిత్తవృత్తి గై
కొన్నయనుంగు గొల్లతలౝగు త్తమగండయియున్నయట్టియ
వ్వెన్నుఁడునాను పై మనసుౝవేయుట నిక్కమనంగవచ్చునే
వన్నెలమాటల న్మధురౝవాణిననున్ భ్రమియించెఁగాకోగిన్.

ఉ. నారదుఁ డేటికిన్నుడువుౝ నావిధ మొక్కప్రయోజనంబుగా
నూరకపోయి యప్పలుకుౝ లుల్లమునంగొని లేనియాడటన్
గూరఁగ నేలయవ్విభునౝకున్న నుబోఁటులు లేర బేలఁడే
వారక యిట్టివారి కయిౝవారపుమాటలు నమ్మవచ్చునే.

వ. అని బహుప్రకారంబుల నుగ్గడింపుచుఁ బ్రావృట్సమయకా
దంబినీజలధారలకు సారంగియుం బోలె నక్కురంగలోచన
సఖీసందేశమధురవచనంబులు గోరి యెదురుసూచుచునుండె
నట వ్రేపల్లెలోన. 126

క. ఏచందంబునఁ బంకజ
లోచన సిద్ధించుఁ దదవౝలోకసకలనా
శ్రీచంద్రిక లే నెన్నఁడో
కో చెలఁగుచుఁ గ్రోలుదును జకౝకోరకము క్రియఁ౯. 127

క. అనికోరుచు మదనవ్యథ
మన సెరియఁగ వేఁగుచున్న ౝ మాధవు బృందా
వనమునకుఁ దెలిసి యొయ్యనఁ
గొని చని గోపకులు తమ్మిౝకొలఁకుల దండ౯. 128

గీ. లలితకిసలయ కుసుమఫౝలప్రతతుల
విఱ్ఱవీఁగుచు మకరందౝవృష్టిధార

లోలిఁ గురియుచుఁ బరపయి యొప్పు కల్ప
కావనీజంబు నొక్కటి నాక్రమించి. 129

సీ. కొదమకెందమ్మి పూగోపురమ్ములతోడ
గొజ్జంగపువ్వులకోటవెట్టి
యాలోనఁ జిగురులజాలకంబులు దీర్చి
మేలుచెంగల్వల మేడఁగట్టి
యామేడలోన సొం పలర నున్నతముగాఁ
జేమంతిపువ్వులసెజ్జ వన్ని
దానిపైఁ బన్నీటిధారలఁ దోఁగిన
తమ్మినాల్చిర యందముగఁ బఱచి

తే. యందు గోవిందు నునిచి యనైన్యవిధముల
నోలిఁ జెంగల్వ తలగడ లొత్తుచేర్చి
చందనోదుమరంద బిసవ్రజములఁ
జేయఁగల వల్వ లెల్లను జేయఁ జేయ. 130

వ. అట్టియెడ. 131

గీ. అట్లు చని యమ్ముకుందిని యబ్జనాభు
తెఱఁగు తత్పురి జనులచేఁదెలిసి సంత
సం బెలర్పఁగ బృందావనంబు చొచ్చి
పుష్పమయగోపురద్వారభూమి నిలిచె. 132

వ. నిలిచి యొక్కగోపాలునిం బిలిచి రాధాకన్యకచెలికత్తె
ముకుందిని యను సుందరి దేవరపాదపద్మంబులు దర్శింప

వచ్చియున్నదని విన్నవింపుమని పంపినఁ జని వాఁడును నట్ల యమ్మహాత్మునకు విన్నవించి తదాజ్ఞాప్రకారంబున వచ్చి దానిం దోడ్కొనిపోయిన నదియును నెడనెడఁ జూర్ణీకృత కర్పూరఖండనికరంబులును బరిష్కారీకృతమృణాలంబులును [1]వలయీకృతబిసతంతుసంతానంబులును రాశీకృతప్రవాళ మంజరీపుంజంబులును నానాముఖప్రకల్పితధారాయంత్ర విముక్తహిమవారిధారాప్రవాహంబులును మొదలైన తదీయశిశిరోపచారద్రవ్యసముచ్చయంబు లవలోకింపుచుఁ జని యభ్యంతరంబు ప్రవేశించి ముందట, 133

సీ. నెత్తమ్మిఱేకుల ✱ నెఱిమించు వెడఁద క
న్గోనల నమృతంబు ✱ గురియు వానిఁ
జిన్నికుంతలములు ✱ చెరలాడ నౌదలఁ
జుట్టిన పింఛరిం✱ఛోళివానిఁ
గర్పూరగంధ పం✱కంబును బూరయు పె
న్నురమునఁ గౌస్తుభ ✱ మొప్పువాని
లలితముక్తాఫలాం✱చలముల బంగారు
వలువ కటిస్థలి ✱ నలరువాని

తే. మేలినీలాలరంగుల ✱ మేనివానిఁ
గలికివలరాచ సిరులీను ✱ చెలువువాని
నాశ్రితానందకందళం ✱ బైనవాని
మదనగోపాలకృష్ణుని ✱ మగువ గాంచె. 134

1. ప్రకృతజనసంతు (మూ)

గీ. కాంచి కాంచనపద్మసంకలితకందు
కంబు గానుక యిడి మ్రొక్కి కరపుటంబు
ఫాలతలమునఁ గీలించి మ్రోల నిలిచి
బహువిధంబులఁ బొగడి యప్పద్మగంధి. 135

ఉ. దేవ! కృపానిధేయ! పటుదీప్తసురేంద్రకిరీటకాంతి సం
భావితపాదపద్మ! హితపద్మచకోరకపూర్ణచంద్ర! తే
జోవిజితార్కమండల! ప్రసూనశరోజ్జ్వలరూప! కృష్ణ! నీ
సేవ యొనర్పఁగంటి దయసేయుము నన్నుడిగంపుదానిఁగాఁ.

వ. అని కొనియాడు ప్రాణేశ్వరీప్రియవయస్యారత్నంబు డాయం బిల్చి పాన్పుడగ్గఱ నడుగులదండఁ గూర్చుండ ననుగ్రహించిన నది యట్లసేసి తద్దివ్యచరణారవిందంబులు నిజపాణిపల్లవంబుల [1] మెత్తమెత్తన యొత్తుచుఁ బరమానందంబునుం బొంది.

క. రాధాకన్యకుఁ జెలినై
మాధవ! నే ధన్యనైతి మౌనీంద్ర సమా
రాధనయోగ్యపదము లివి
సాధించితిఁ గొలువ భక్తసంకల్పనిధీ! 138

ఉ. నీమహనీయరూపరమణీయత వేడ్క వహించి రాధ య
క్కాముని పుష్పసాయకనికాయములన్ గుదిగొంటయున్ బ్రియం
బై మదిఁ దోఁచె నాకు నెటులంటివ యేని తదీయమూర్త్యసే
వామతిఁ గాదె యిట్టులభవద్బహుమానముఁ గంటి నచ్యుతా!

1. మెత్తు మెత్తన (మూ)

వ. అని పలుకుచు నుచితసమయం బగుటకు సంతసించి యప్రా-
ఘసంచారికాతిలకంబుతదీయవదనచంద్రమండలవిస్ఫురసౌం
దర్యచంద్రికాంకురఖండంబులం దనలోచనచకోరంబులకు
మేఁతవెట్టుచు దేవా ! యవధరింపుమని యిట్లనియె.

క. కందర్పకోటిలీలా
సౌందర్యనిధాన ! గోపకచంద్ర ! యశోదా
నందన ! మాధవ ! రాధా
సుందరి మది నీగుణములుఁ జూఱలు వట్టెన్. 141

చ. అది మది సందు సేసికొనిఁ యంగజుఁ డైక్షవచాపటంక్రియా
ప్రదళితకర్ణరంధ్రుఁడ యిఁ పైకొని పువ్వులనారసంబులన్
హృదయముముంచిసిగ్గుఁగుదిఁయించివిమోహముపెంచిమానసం
పద యదలించి నెవ్వగలఁ పాలుగఁ జేసెఁ గురంగలోచనన్.

సీ. కడువడి మొల్లమొఁగ్గలవింటికోలల
హృదయంబు వగులంగఁ నేసియేసి
క్రొమ్మావి లేఁదీఁగెఁకొనయ త్తలంబున
మెఱుఁగుఁ జన్గవ గ్రుచ్చిఁ మెఱమి మెఱమి
చిక్కనిక్రొవ్వాఁడిఁ చిగురాకుచురకత్తి
చేత మర్మంబులుఁ సించి చించి
చేకొని మొగలి పూఁరేకుటంపంబున
గుట్టు ప్రయ్యలు వాయఁ గోసి కోసి

తే. వీరలక్ష్మీవిలాసంబు - విస్తరించి
నిఖిలశస్త్రాస్త్రవిద్యల - నిపుణుఁ డగుచు
బాలుఁ గాఁ బెంపుచున్నాఁడు - ప్రసవధన్వ
యేమిచెప్పఁగను దురవస్థఁ - గృష్ణ! నీకు. 143

వ. ఇట్లు గాంచుచున్న మకరకేతను బారింబడి ధైర్యలజ్జ లుజ్జగించి కామతరంగమాలికావర్తంబుల సుడివడుచు భవల్లీలాస్మరణతరణిం దేలుచు. 144

మ. ఘనపీనస్తనకుంభమండలముపైఁ - గస్తూరి నొప్పారఁగాఁ
గొనగోరన్నిను వ్రాసి యీవిధమునం - గూర్పుందు వేయంచు ఝ
ల్లన రోమాంచము నించి యశ్రువులు జాఁ - లై పాఱఁ బద్మాక్షి వె
చ్చని నిట్టూర్పు నిగుడ్చు నీధృతికిఁ గృ - ష్ణా! వల్లవీ వల్లభా!

చ. సలలితచంద్రకాంతమయ - సౌధమున న్మణిజాలకంబులన్
నలినదళాయతాక్షి యము - నాతటినీసలిలోర్మిపఙ్క్తులన్
మలయుచుఁ దేలుహంసమిథు - నంబులఁ గన్గొని యంబుకేళియా
చెలువున నేనొనర్తునొకొ - చెల్వనితో నని కోరు నెమ్మదిన్.

చ. అఱిముఱిఁ గేళిదీర్ఘికఁ బ్రి - యంబునఁ గోకము తమ్మితూఁడు వే
కఱచి నెమర్చి తద్రసము - కామినివాతెఱఁ గుమ్మరించి త
త్తఱపడి కేళికిం గవయు - తద్విధమంతయుఁ బ్రేమఁ జూచి య
త్తెఱవ మనంబులోన విధిఁ - దిట్టు నినుం గవ గూర్ప లేమికిన్.

వ. మఱియు వేదనాభరంబున. 148

చ. పొరిఁబొరి మేన నుప్పతిలు పుష్పశరాసనవహ్నికీలలన్
దరికొని రాఁజఁబుష్పమయతల్పమునన్ బయిచీరెఱుంగ కం
బురుహదళాక్షి నాలివగ బ్రుంగుచు మండెడుకొల్మియందు బం
గరువుశలాకయుంబలెను గ్రాఁగఁగఁబొక్కెడు నోజనార్దనా!

గీ. కామపావకశిఖలచేఁ గాఁకవట్టి
యున్న యప్పద్మగంధి పయోధరముల
మీఁదఁ బన్నీటగంధంబు మెత్త మెత్తఁ
దోన పొడిపొడి యై రాలుఁ దోయజాక్ష! 150

చ. తలిరులపాన్పున న్మదనతాపమునం గృశ యై మనంబునం
దలరఁగ వజ్రపంజరపదస్థితపోషితరాజకీర మ
న్నెలఁతుక బుజ్జగించు నిదె నీవిభునిం గొనివత్తు నేటికిన్
గలఁగెదవమ్మ! యంచుఁ జెలికత్తెలమాటలు నేర్చియుండటన్.

వ. ఇత్తెఱంగున భవద్వియోగభారంబున నపారఘోరకాంతారమధ్యంబునఁ బరిభ్రమించుచందంబునఁ జేరుగడ లేక యార్తిం బొంది ప్రవర్తిల్లుచున్న చిత్తంబునఁ జీఁకటిఁ ద్రవ్వుచున్న ముద్దుకన్నె దారవస్త్రాక్రమంబు తండ్రి యెఱింగి నీకు నీ సమకట్టి కొడుకు సమ్మతి లేమికి వగచి విషాదవేదనాదుర్భరం బగు మనంబున నెంతయుం దెలివి లేకయుండి యమ్మహానుభావుండు వీరశైవాచారపారాయణప్రవరుండు గావున యమునాతరంగిణీమధ్యంబునఁ జిత్రతపోనిష్ఠాగరిష్ఠత నీశ్వరసమారాధనం బొనర్చి తదీయదివ్యవరప్రసాదమాహాత్మ్యంబున సక

రైశ్వర్యసంపల్లలితం బగు పురంబున రాజత్వంబు వడసి యత్యంత తేజోవిలాసవంతుండై యుండియుఁ బుత్రీపుత్రవాత్సల్యగౌరవంబున నెప్పటియట్ల కుమారిం గృష్ణున కిచ్చుట మేలని భద్రకుం బ్రబోధించిన నతండేమి తలంచెనో స్వయంవరమహోత్సవంబున నిత్తమని యడ్డుపెట్టిన నాసహస్రగోపాలమహీపాలుండును దేవరప్రభావంబుకొలఁది యెఱింగినవాఁడై యట్లుకాక యని నానాదేశంబుల స్వయంవరంబు చాటింపఁ బంచినఁ దత్ప్రకారంబంతయు నూహించితలంపుకొలఁదిరామికి నత్తలోదరి బెగ్గిలి మధురవాణిచేత నిజప్రకారంబు నీకు విన్నవించి పంచినదయ్యె, నేఁడు నీమన్నన కొలంది యెఱుంగవేఁడి భవత్సన్నిధికి నన్నుం బంపె నప్పుడు నాతో నిట్లనియె. 152

చ. వనజదళాక్షి! నీవు మదవస్థ తెఱంగెఱిఁగింప నాదగిం
చునొ యటుగాక కూరుములు చూఁపుచు సంగడి వాయకింపులర్
దనిపెడు పువ్వుఁబోండ్లకు ముదంబొదవ న్బరిహాసకంబు సే
యునొ బహుకామినీరతుని యుల్లమొకళ్ల పయిన్వసించునే!

వ. అని.

శా. అంతర్బాష్పవిలోచనాగ్రములపై నత్రాడు దైన్యంబుహృ
చ్చింతా[1]తంతువులెల్లఁ జిక్కువఱపన్ రాజేవంతయుం దూలిదు
ర్దాంతానంగభుజంగవక్త్రమునకున్ దప్పింపరాకున్న న
న్నింతీ కృష్ణుఁడు గావఁడే కరుణ నీ వేవిచందము ల్చెప్పినన్.

---

1. తంతువు చిక్కులెల్ల వరలన్ (మూ)

గీ. విభుఁడు నవ్వులు చేసి నీకవిన్నపంబుఁ
జిత్తగింపఁడ యేని దాసీత్వమునకుఁ
జొత్తు నట్లును మన్ననఁ జూపఁడేని
యిత్తుఁ బ్రాణంబు లతనికి నిందువదన ! 155

ఆ. [1]యనుచుఁ దెల్పు మనియె నంగజుకగపడి
నిశితపుష్పబాణనిహతిఁ గనియె
నార్తజనశరణ్య ! యచ్యుత ! నీదివ్య
చిత్త మబలమీఁదఁ జేర్పు కరుణ. 156

వ. అని సకలంబును దేటపడఁ జాతుర్యంబునఁ బలికిన ప్రియ కార్యధుర్యంబు లగు నయ్యింతిమధురాలాపంబులకు నలరి మాధవుండు శిశిరోపచారంబులవలన నాత్మప్రవర్తనంబును దృష్టంబగుట యెఱింగించి ముకుందినీ! నీతలంపుతోనవచ్చి నీకు మెచ్చు వుట్టునట్టుగా మీభద్రకుండును మధురాధరాశాపాశబద్ధులై వచ్చిన యారాజకుమారులు నాలోకింప నాచకోరలోచనఁ బరిగ్రహించి మరల్చినవారికి వేఁడిమిఁ జూపి తెరల్చి వినోదంబునం గొనివచ్చి యన్యోన్యప్రేమావలోకనమధురవచనోపలాలనప్రముఖహితవిధానంబులఁజిరకాలవియోగతాపోపశాంతి యొనర్తు. నీవు ముందటఁబద. నీతోడనే కూడి వచ్చెద నని సురభిగంధమాల్యాంబరాభరణంబు లొసంగి కరుణించి నిజనామాక్షరకలితం బగుపద్మ

1. అనియెదెవు కల్పితి (మూ)

రాగపదకంబు రాధికకుం గానుక యిమ్మని వీడుకొలిపి
మేను వొంగ గమనోన్ముఖుండైన నదియు నిజపురంబున
కరుగుదెంచి తదనుగ్రహాలబ్ధకనకభూషణమాల్యానులేపనం
బులు ప్రసాదచిహ్నంబులఁ జూపింపఁ దనరాక కెదురుచూ
చుచున్న సఖీజనంబులకుఁ గన్నులపండు వగు తెలిమొగం
బుతో రాధావధూటికిం బొడసూపి యడుగుల కెరఁగి
మధుర సుధాపిచ్ఛిలంబుగా నిట్లనియె. 157

గీ. వచ్చెఁ గృష్ణుఁడునీప్రాణవల్లభుండు
మెచ్చె నీమాటలకుఁ జనవిచ్చె నెలమి
నేలుకొమ్మింక నా జగదేకవరుని
బాలికాలోకచూళికాభరణమూర్తి. 158

క. ఆరూపం బా తేజం
బా రాజస మా విలాసమా యౌదార్యం
బోరమణి! వేల్పులకు లే
దారసి చూడంగ వినవె యతనికిఁ దక్కన్. 159

సీ. రామ! త్రైలోక్య సామ్రాజ్యసంపద లీలఁ
బాలించు నాతని ప్రాభవంబు
తన్వి! దేవేంద్రశతంబు సౌభాగ్యంబు
సమకొల్పు నతని యైశ్వర్యరేఖ
సకియ! భాస్కరసహస్రంబు విడంబించుఁ
జూచిన నతని తేజోవిశేష

మలినీలకుంతల ! యసమాస్త్రజయలక్ష్మి
నెలయించు నతని లేఁ గలికితనము

ఆ. వె. హంసయాన ! నీకు నట్టి మోహనమూర్తి
భర్తయయ్యె నింకఁ బ్రమద మెసఁగ
నిఖిలగోపకామినీబృందములు గొల్వ
నతులభోగమహిమలనుభవింపు. 160

క. ఓవనిత ! మధుర మగునీ
యౌవనఫలరసముఁ గ్రోలు హాటకీరము శ
య్యావజ్రపంజరంబున
భావజశాస్త్రములఁ జెవులపండు వొనఁగుదున్. 161

వ. అని తదర్పితదివ్యపదకంబు చేతికిచ్చి నీమగండు నీకు సూడి
దయిచ్చినాఁడని మచ్చికం దెలిపి తన పోయివచ్చినకార్య
సరణి యెఱింగించిన నప్పొంగి యవ్విభూషణంబు శిరంబున
మోపి మేను గరుపాఱఁ గుచమండలమధ్యంబున నలంక
రించి చెప్పినమాట తిరిగి యడుగుచుఁ బ్రమోదాంబుధిఁ
దేలుచుండెఁ దదనంతరంబ. 162

చ. కరధృతశంఖ ! శంఖనిభకంధర ! కంధరనీల ! నీలకం
ధరవినుతాత్మ ! యాత్మభవనవ్యమనోహరరూప ! రూపక
ల్పరుచిరకీర్తికందళ ! దళన్నవనీరజపత్త్రనేత్ర ! నే
త్రరుచివికాసితాబ్జకుముదా ! కుముదావహబాహుమండలా !

క. రంగత్కరుణాసాంద్రా
పాంగసుధావృష్టి వర్ధితాశ్రితజనసా
రంగాంతరంగ ధాతా
[1]పాంగకలాపా వృతోత్తమాంగ ! శుభాంగా ! 164

మంజరీవృత్తము.

మదనతత్త్వవేదీ ! మంత్రతంత్రానవద్యా !
విదితవేదవిద్యావీథి సంచారమోదీ !
సదలిపక్షనీలా ! సర్వకళ్యాణలీలా !
సదయనేత్రకోణా ! శార్ఙ్గచక్రప్రవీణా ! 165

గద్య. ఇది శ్రీమన్మదనగోపాలచరణకమలసేవాధురీణ సత్కళా
పారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయప్రభు
సుపుత్ర సుకవివర్య రాధామాధవయెల్లనార్య
ప్రణీతం బైనరాధామాధవం బనుశృం
గారప్రబంధంబు నందు
తృతీయాశ్వాసము.

---

1. పాంగ కలావృతో (మూ)

శ్రీరస్తు.

# శ్రీరాధామాధవము.

## చతుర్థాశ్వాసము.

శ్రీ రాధామదవద్వి
డ్ఢోరుహామకరీకలాపశోభనముద్రా
ప్రారంభ జృంభసునిశిత
ధారానఖజాల నవమదన గోపాలా. 1

గీ. అవధరింపుము దేవ సంయమివరుండు
సకలవేదాంతవిద్యావిశారదుండు
శుకమహాయోగి వలికె నుత్సుకత మెఱయ
నింపుగా నాపరీక్షిన్నరేంద్రునకును. 2

గీ. అవ్విధంబున రాధాస్వయంపరంబు
చాటినది యాదిగాఁగ రాజన్యవరులు
ఘోటహేషాభటార్భటీకుంజరేంద్ర
బృంహితధ్వానములు మిన్ను పిక్కటిల్ల. 3

క. అరుదేరఁ దొడఁగి రంబర
పరిలేఖన చతురచిత్రపట్టీధ్వజవి
స్ఫురదుజ్జ్వలమణిరథముల
సురుచిరభూషాసువేషశోభితులగుచున్. 4

సీ. ప్రవిమలముక్తాత పత్రంబు క్రీనీడ
వచ్చెఁ బాండ్యక్షమా వల్లభుండు
గజఘటాఘంటికా ఘణఘణాత్కారముల్
పొంగార వచ్చెఁ గ ళింగరాజు
పటుతురంగమనాట్య పాండిత్యవిభవంబుఁ
జిత్తగింపుచు వచ్చె సింధువిభుఁడు
లలితగాంధర్వక ళారసలోలాంత
రంగుఁడై వచ్చెఁ గ ర్ణాటభర్త

తే. మలయ మాళవపాంచాల మగధమత్స్య
కురువిదర్భాదిదేశభూ వరులు వచ్చి
రతులమాణిక్యమకుటాంశు లతిక లర్క
మండలద్యుతితతులతో మాఱుమలయ. 5

ఉ. కొందఱుమన్మథాతురతఁ గొందఱువిభ్రమరేఖఁ జూపఁగాఁ
గొందఱు వైభవంబునకుఁ గొందఱుబల్మిసతిన్ హరింపఁగాఁ
గొందఱు పెండ్లిఁజూచుటకుఁ గొందఱు నెచ్చెలికార మొప్పఁగాఁ
గొందఱు పోరుగల్గునని కోరుచు వచ్చిరి సంభ్రమంబునన్.

సీ. గంధదంతావళ గండస్థలక్షర
న్మదపూరలోలాలి మధురరవము
బహువందిమాగధ పఠితనానారాజ
జయబిరుదావళీ స్తవరవంబు

వైణికనఖరణద్వీణాకలితతంత్రి
చారుకలస్వరోదారరవము
చామరమంజరీచయసమాందోళన
చలితకాంతాకరవలయరవము
తే. వారవనితాంఘ్రి కనక మంజీరరవము
లలితసంగీతరవము సల్లాపరవముఁ
జెలఁగి చెవులకుఁ బండువు సేసె గోమ
తీపురమునకు రాజు లేతెంచువేళ. 7

వ. ఇవ్విధంబునఁ జతురంగబలసహస్రంబులతో నానాముఖం బులఁ గ్రందుకొని వచ్చు రాజబృందంబుల నాసహస్రగో పాలమహీపాలుండు పుత్రపురోహితామాత్యబంధుముఖ్యు లఁ దగినతెఱంగుల నెదుర్కొని తోడ్తేరంబంచి వచ్చినవా రికి మనోహరస్థలంబులు విడిపట్లు వెట్టించుచు నుచితసంభా వనలఁ బ్రీతులం జేయుచుండెనంత. 8

క. వనజోదరుండు పరిణయ
జనితోత్సాహమునఁ బొదలి సర్వముబలభ
ద్రున కెఱుఁగఁజెప్పి యిద్దఱుఁ
జనముద్యోగంబు సేసి సమ్మదలీలన్. 9

వ. సహచరగోపాలసుతులకు నెఱింగించి రప్పుడు తత్ప్రారంభ సంభ్రమంబు దెలిసి వ్రజరాజకుమారికలు మరువేదనం

బొంది యొండొరులఁ బిలుచుచు గృహకృత్యంబులు మఱచి
మూఁకలు మూఁకలై ముచ్చటలకుఁ జొచ్చి తమలోన. 10

చ. సరసిజనేత్రలార! మనసారసనేత్రుఁడు రాధికాస్వయం
వరవిభవంబుఁజూడఁజనువాఁడయినాఁడఁట వింటిరమ్మ భా
సురతరమూర్తి నవ్విభునిఁ జూచినయప్పు విరాళి పుట్టి య
త్తరుణి వరించు నెల్లవసుధావరకోటిఁ దృణీకరింపుచున్. 11

వ. అదియునుంగాక. 12

క. ఇరువుర మనసున నించుక
మెరమెరగలదనఁగ మనము మెయిమెయివినమే
యరయము గాకిన్నాళ్లున్
వరుఁడును దదయోగవృత్తి వర్తించునటే. 13

ఉ. ఎక్కడిరాధగల్గె నిది యేటికిఁ జాటిరి మిన్నుముట్ట న
ల్దిక్కులనున్ స్వయంవరము దీకొనియిద్దఱియాత్మఁగూర్మి పెం
పెక్కఁగఁజేసితార్చెనది యెవ్వతొయీతఁడు పెండ్లియాడినన్
దక్కక యుత్తలోదరికి దాస్యముసేయఁగఁజేసెదైవమున్.

ఆ. ఇంతనాటనుండి యేము, మగలమాని
నీకు వలచి తిరుగ నీరజాక్ష
నీవు వేఱయొక్క నెలఁతకు వలచి పో
నగునె యనుచు మనకు నాడరాదె. 15

క. మనమదనకామధేనువు
వనజాక్షుని నవ్విలాసవతి చేకొనె నే
మనువార మింక నక్కట
మనసిజబాణానలమున ౯ గ్రాఁగవలసె౯. 16

వ. అని మదనపరవశత్వంబున నెద్దియుఁ దోఁపక యుమ్మలించి,

సీ. మేనుబ్రామాన్ప డనొక్క ౯ మెలఁతయూరకయుండె
ఘర్మాంబువులఁదోఁగెఁ ౯ గాంతయొకతె
యశ్రులు దొరఁగించె ౯ నలివేణియొక్కతె
[1]వైవర్ణ్యమునుబొందె ౯ వనిత యొకతె
చెలిమోర్తు తక్కథ ౯ నెలుఁగురాల్పడఁబల్కె
జలజాక్షియొక్కతె ౯ చంచలించెఁ
గలయికల్ దలచి యొకర్తుకపులకించె
మూర్ఛాలసత నొక్క ౯ ముదితవ్రాలెఁ

తే. బ్రాణదయితుండు మదనగో ౯ పాలవరుఁడు
తమ్ము వంచించి రాధపైఁ ౯ దలఁపుఁజేర్చి
పెండ్లియాడంగఁ బోయెడు ౯ పెంపుసొంపు
మదనతాపము మనములఁ ౯ బొదలఁజేయ. 18

వ. ఇట్లు వగలనొగులు నమ్మగువలఁ దగవులమాటల సంచారి
కాముఖంబున నూరార్చి తనమోహనాకారంబునకుం దగు
నాకల్పసంకల్పంబున, 19

---

1 కర్తవ్య. మూ

సీ. అబ్జరాగకిరీట - మౌదలధరియించి
శ్రుతులఁగుండల మంజ - రుల వహించి
కాదంబసుమములఁ - గర్ణపూరములిడి
హస్తాబ్జముల వల - యములుదొడిగి
వక్షస్స్థలంబున - వనజమాల్యములతోఁ
గౌస్తుభగ్రైవేయ - కం బమర్చి
కనకాంబరచ్ఛన్న - కటిఁ గాంచితలగూర్చి
యంఘ్రిపల్లవముల - నందెలొసఁగి

తే. నూత్నమృగమద తిలకంబు - నుదుటఁదీర్చి
మేలికుంకుమగంధంబు - మేననలఁది
శంఖచక్రేక్షుచాపకం - జములుదాల్చి
బాహుశాఖల మదన - గోపాలవరుఁడు. 20

క. తనరారెం గుంకుమచం
దనపంకద్రవము చక్ర - ధరు నురమున నా
తనిలోని రాధపైఁగల
యనురాగరసంబు వెలికి - నడరెనుభంగిన్. 21

క. శ్రీకృష్ణుఁడు శంఖరథాం
గాకీర్ణప్రభలుకలయ - నలమఁగనొప్పెన్
రాకాసంధ్యాసమయ సు
ధాకరసువిభాసితాంబు - దపథంబు క్రియన్. 22

చ. లలితశిఖీంద్రచంద్రకక-లాపసురేంద్రధనుర్లతాసము
జ్జ్వలతయుఁగాంచనాంశుకల-సద్ద్యుతివిద్యుదుదారరేఖయున్
గలిగి వినీలకంధరము-కైవడి మాధవుఁడొప్పెఁ జాతకా
వళులవిధంబున న్గెలన-వల్లవబాలకులుల్లసిల్లఁగన్. 23

గీ. కామసాహస్రనవ్యశృం-గారరేఖ
నెరపి దినరాజశతకోటి-నిబిడకాంతి
వఱలుకొల్పి వెలింగె శ్రీ-వల్లభుండు
గురుతరైశ్వర్యములు సమ-కొల్పినట్లు. 24

వ. ఇట్లలంకారభూషితుండై వాసుదేవుండు చెలువారె నట్లు బల
దేవుండును గైచేసెఁదదనురూపంబున వల్లవకుమారులును,

సీ. పసిఁడికమ్మలపచ్చ-పట్టు[1]దట్టులు వేసి
శిరముల బర్హమం-జరులు చుట్టి
క్రొన్నెలవంకబా-గున నామములు దీర్చి
యక్కున వనమాల-లలవరించి
కుండలాదికహేమ-మండనంబులుదాల్చి
నారాచపూర్ణతూ-ణములు సొనిపి
శంఖచక్రాంకిత-చారుభుజాదండ
ముల సజ్యకోదండ-ములు వెలుంగఁ

తే. గనకలతికల వేణువుల్-కటితలములఁ
గట్టికట్టాయితంబయి-కడిమిమిగుల

1 దట్టీలు. మూ

నరుగుదెంచి సరోజపత్త్రాక్షునకును
దండము ల్వెట్టి నిల్చి రుద్దండలీల. 26

వ. ఇవ్విధంబునఁ బొడచూపిన సహచరగోపాలతనయసహస్రంబులం గని మధురమందస్మితచంద్రికలు నిగుడఁ గృపామృతపయోరాశితరంగంబుల నోలలార్చి పరమహర్షంబునఁ జనువాఁడై యుచితవాహనంబులు వలయునని యాలోకించి యాలోకేశ్వరుండు విశ్వకర్మం దలంచినఁ దద్దివ్యచిత్తంబెఱింగి యతఁడు తాళగరుడధ్వజశోభితంబులు ను దివ్యాయుధకలితంబులు ను సూతరథ్యసహితంబులునుసురభి కుసుమమాల్యాలంకృతంబులు ను సూర్యసంకాశంబులు నగు కాంచనరథంబులు రెం డంతరిక్షంబున రత్నప్రభాజాలంబులు పర్వం గొనివచ్చి ముందటంబెట్టి తత్ప్రసాదంబు వడసి కృతకృత్యుండై చనియె నప్పుడు. 27

క. హలముసలదండమండిత
లలితభుజాదండుఁడై ప్రలంబారిసము
జ్జ్వలతాళాంకస్యందన
మలఘుజవంబొప్ప నెక్కె నతిహర్షమునన్ 28

ఆ. రాధ నెల్లి గూడి రతిరాజ్యసామ్రాజ్య
యోగపీఠ మిట్లు యుల్లసిల్లి
యెక్కువాఁడనంగ నెక్కె నిజస్యంద
నంబు లీల నందనందనుండు. 29

క. వరరత్నశోభితంబగు
నరదంబున నుదయశిఖరి నర్కుఁడువోలెన్
సురుచిరతేజోమహిమా
కరుఁడై హరినిల్చి పొల్చెఁ గౌతూహలియై. 30

వ. ఇట్లు రథారూఢుండై. 31

శా. పూరించెన్ హరిపాంచజన్యముజగత్పూర్ణప్రభాధన్యమున్
ధీరధ్వానకుతారలూనదనుజ శ్రీస్మారముద్వన్యమున్
దూరీభూత సురేంద్రముఖ్య సురచేతోజాత దుర్దైన్యమున్
దారాధీశసహస్రమండలమహోద్యత్కాంతిసన్మాన్యమున్.

గీ. శంఖనిస్వన మాలించి సకలజీవి
సముదయంబును నానందజలధిఁదేలె
మనములుప్పొంగఁ దద్ధ్వని ననుసరించి
పిల్లఁగ్రోలులువట్టి రాభీరసుతులు. 33

మ. కురిసెన్బువ్వులవాన మేఘములు దిక్కుల్నిండ విన్వీథిని
ర్జరభేరుల్మ్రోసెన్ సురాంగనలు లాస్యంబాడి రింద్రాదిది
గ్వరసంకీర్తన లుల్లసిల్లెఁ బొలసెన్ గంధోల్లసత్తద్వనీ
సరసీసారసవర్తమానపృషదశ్వంబాత్మకింపారఁగన్. 34

క. అనుకూలశుభముహూర్తం
బని సూతులు వారియాజ్ఞ నశ్వంబులఁ జ
య్యనఁ జననిచ్చిరి బలరా
మునియరదం బగ్రభాగమున నొప్పారన్. 35

వ. ఇట్లు మనోహరగమనంబుల మనోరథంబులం బోనిరథంబులు శ్రవణాభిరామంబులై యవక్రధారాసంచారచక్రనేమినిస్వనంబులు చెలంగ నభోంగణరంగద్ధ్వజపటాంచలజాతమారుతవిరళీకృతవిబుధకామినీవిమానవితానంబులై చనుచుండ ముందటం బిఱుంద నెలవంక వలవంకల నలంకారవంతులై గోపకుమారులు నిరర్గళోత్సాహంబున మూఁపులు వెరుఁగ సింగంపుఁగొదమలకదుపులట్లు కేళిధావన సముల్లంఘన మండలప్రచారతిర్యగ్వర్తనభంగీప్రముఖవిహరణంబుల జవలాఘవకౌశలవిలాసంబులు చూపుచు మార్గారూఢమాతమాతులుంగలవంగనారంగవకుళకురవకలికుచజంబూజంబీరకదంబఖర్జూరనారికేళకేతకీపున్నాగప్రముఖ మనోహర తరుఫలకుసుమకిసలయమంజరీపుంజంబులు తమకు దర్శనంబులు వెట్టుచుఁ బైరయిూఁగలఁ జోఁపుచుఁ దేనెలానుచుఁ బువ్వుగుత్తులెగవైచుచుఁ బుప్పొడులు వెదచల్లుచు వనమయూరంబులం బట్టుచు రాజమృగంబులఁ దోలుచు నాడుచుఁ బాడుచు వివిధప్రకారంబులఁ జూడ్కులకు నింపుసొంపారఁ గ్రీడింప రామకృష్ణులు చనిచని కొండొకదూరంబున మహాజ్యోతిర్మయం బగు గోమతీపురంబుఁ గని సంతసించిరి. కృష్ణుండు రామున కా దిక్కుచూపి యిట్లనియె. 36

ఉ. అల్లదెగోమతీనగరకమంబరచుంబితసౌధపఙ్క్తి శో
భిల్లెడు నుల్లసిల్లు పుటభేదనలక్ష్మియమర్త్యకోటి మా

వల్లవరాజకన్యక వివాహముచూడఁగరమ్మటంచుఁ గే
లల్లనవీచునట్లు పడగాడెడుఁ జూచితె గోపురంబుపైఁ.

క. ఈపురియధ్వరశాలల
కేపునఁ జనుదెంచు వజ్రిహితముగ దివికిఁ
దాపగము లిడ్డకై వడి
గోపురవలభీచయంబు గొమరారెఁ గదా ! 38

గీ. మడఁకవెట్టి సముజ్జ్వలమణులచేత
వేయుశిరములు వెలుఁగంగ విశ్రమించి
యున్న శేషాహియనుబోలె నొప్పెఁ జూడఁ
గోటకొమ్మలపైఁ బైఁడి కుండబోలి. 39

వ. అని యతండును దాను నిచ్చమెచ్చుచుఁ బురంబు చేరం
బోయి రవ్వార్త విని హర్షించి సహస్రగోపమహీపాలుండు
హితపురోహితామాత్యబంధుజనులం బిలిపించి. 40

క. శ్రీకృష్ణుఁడు రామాన్వితుఁ
డై కృపఁజనుదెంచెనఁట రయంబున నా సు
శ్లోకు నెదుర్కొనఁగాఁ దగు
వే కదలుఁడు పోద మతులవిభవం బెసఁగన్. 41

వ. అని వారివారికిం దగినవాహనంబు లొసంగి వలయు కాను
కలు సమకట్టి తా నొక్క పసిఁడియరదం బెక్కి. 42

సీ. గంధేభమణిమయగ్రైవేయ ఘంటికా
నినదంబు దిక్కులనిండఁ బర్వ

నటదశ్వనర్తనచటులరావంబులు
పటహనిర్హ్రాదంబుఁ బరిహసింప
మహనీయబహువిధమంగళతూర్యముల్
భూనభోంతరముల బోరుకలఁగ
వంధిమాగధులకైవారంబులుప్పొంగ
భూరిజయస్తోత్రములు చెలంగఁ
తే. బుణ్యపుణ్యాంగనలు హర్షమున విశేష
వస్తుహస్తాబ్జలై రాఁగ వన్నెమీఱి
వేలకొలఁది రథంబులు వెంటరాఁగఁ
బురము వెడలె మహోత్సాహసరభసముగ. 43

వ. అయ్యవసరంబునఁ దన్మిత్త్రసామంతనికురంబంబు నానా
సైన్యసమేతంబై కూడుకొనియె నట్లు మహావైభవంబునం
జని యనతిదూరంబున, 44

ఉ. కాంచె సహస్రగోపకుఁ డఖండపరాక్రమదోర్విలాసులన్
గాంచనపద్మరాగమణికల్పితదివ్యకిరీటభాసులన్
బ్రాంచదనర్ఘనీలకనకాంబరసమ్యగలంకరిష్ణులన్
వంచనదూరసత్పురుషవర్గచరిష్ణుల రామకృష్ణులన్.

వ. అట్లుగాంచి తగుకానుకలు సమర్పించి ప్రాంజలియైన నతని
ననుగ్రహించి త్రిభువనవంద్యులగు నా ముకుందబలదేవు
లభివందనంబు లాచరించిరి. తదనంతరంబ మాధవురథంబు
నడుమ నిడుకొని యిరుగెలంకులఁ జంద్రముఖీసహస్రంబులు

ధవళచ్ఛత్రచామరకహ్లారతాళవృంతంబులుధరించినడవ శంఖవేణువీణామృదంగఢక్కాడమరుడిండిమాది మంగళతూర్యంబులు చెలంగ వారనితంబినీనికురంబంబులు డగ్గఱి సరసాలాపహాసవిన్యాసంబులఁ దత్కుమారీస్నేహభంగు లుగ్గడింప వినుచు పీఁడ్కొని వచ్చెనప్పుడు.

సీ. చారుపీతాంబరచ్ఛాయలు తొలకరి
మెఱుఁగుఁదీఁగెలగతిఁ దఱఁగలింపఁ
గమనీయదివ్యవిగ్రహసుషమాంశులు
నెరసినీలప్రభల్ నిగలునిగుడఁ
జాళికామండనసుభగబర్హాంశువు
లింద్రధనుష్కోటి నీనుచుండఁ
గారుణ్యరసపూర్ణకలితనేత్రప్రభా
వితతి చూపఱసుధావృష్టిఁ దోఁప

తే. సకలనక్షత్రమధ్యదేశమునఁ జంద
మామయునుబోలె లోకదృగ్జ్మధురలీల
రాజగణములలో దివ్యతేజమునను
జక్రధరుఁడు పురప్రవేశంబు సేసె. 47

వ. ఇట్లు పురప్రవేశంబుచేసి రాజమార్గంబునఁ జనుదేర. 48

ఉ. మూఁకలుమూఁకలై జనులు మోదరసప్లవమానచిత్తులై
తూకొనియొండొరుండొలఁగఁద్రోయుచు వేచనుదెంచిచూచిరా
లోకనుతాత్మఁ బంకరుహలోచనునోలిఁ జకోరజాతి పే
రాఁకటఁజంద్రబింబముఁబ్రియంబునఁగన్గొనుచంద మొందఁగన్.

ఉ. బాలికయోర్తు చన్నుఁగవఁ ఽబయ్యెదకొంగెడవాయనుద్ధతిన్
మేలితనుద్యుతుల్ దిశల ఽ మించులువాఱవిలాసమూర్తిగో
పాలకచక్రవర్తిఁ గనఁ ఽ బాఱుటయొప్పె మనోజకార్ముక
జ్యాలతికావిముక్తనిశి ఽ తాశుగకాండము కాండమోయనన్.

శా. కేళాకూళిమగండుఁ దానుసలిల ఽ క్రీడారతిం దేలుచున్
ఆలో వెల్వడియోర్తు కుంకుమరసో ఽ ద్యన్మూర్తియై గోడనె
క్కాలావణ్యపయోధిఁ జూచె మరుపాం ఽ థాళీతనూరక్తధా
రాలిప్తంబగు నొల్లిఁ గోసిన కరాఽరంబో యనన్ జల్వ్యమై.

ఉ. స్విన్నకపోలపాలికలఁ ఽ జిట్లిన కుంకుమపత్త్రివల్లులున్
గ్రొన్నెలవంక నెన్నుదుటఁ ఽ గుంతలపంక్తులచిక్కుపాటులున్
గన్నులకింపొనర్ప నొక ఽ కాంత విలాస మొనర్చు రేఖతో
విన్ననువొప్పవచ్చి యర ఽ విందదళాక్షునిఁ జూచె వేడుకన్.

క. ఎన్నఁడు నొరుఁ జూడని రా
కన్నెలు మణిసౌధజాల ఽ కంబులమ్రోలన్
వెన్నునిఁ జూచిరి కాంక్షను
గన్నులపండువుగఁ దాన ఽ కంబులు గరఁగన్. 53

గీ. అబలయొక్కతె ప్రోదిరాఽయంచకాత్మ
గమనలీలావిలాసంబు ఽ గఱపికఱపి
యదియు వెనువెంట నరుదేర ఽ నరిగి వాసు
దేవు దర్శించె భారతీ ఽ దేవివోలె. 54

గీ. అర్థచంద్రనఖాం(కంబు ల)మరునొక్క-
చను బయల్పడ నొకయింతి శౌరిఁజూడ
నప్పయోధరకుంకుమ మమరెఁ జిలుక
పదువు గఱచిన దానిమ్మ పండువోలె. 55

చ. చెలువునిఁ గూడివచ్చి యొక చెల్వహరింగనితద్విలాసమున్
ములికిమనంబునాటఁగను మోహ్చుచుఁబయ్యెదజాఱఁజన్నుఁగ్రే
వలుగఱుపాఱ మ్రానువడి వ్రాలెనిజేశ్వరుమీఁదలీలమై
నలువుగఁ గీలెడల్పఁబడి నం బడు జంత్రపుబొమ్మ కైవడిన్.

క. [1] జలజాక్షుచక్కదన మను
వలఁ బురవనవీథి నొంది వనిత లను మృగీ
కులములతోఁ [2]బఱచుచు నవు
డలరులవిలుకాఁడు వేఁటలాడె నిజేచ్ఛన్. 57

గీ. మాధవుని దివ్యవిగ్రహ మహితనీల
కాంతిపూరంబు దిక్కులఁ గడలుకొనఁగ
మేఘమతి నిచ్చమేడల మీఁదఁ బురులు
విచ్చి ప్రోది నమిళ్లాడెఁ బిచ్చలింప. 58

సీ. సాంద్రచంద్రాతప చ్ఛాయాకలాపము
ల్మించి యంబర మాక్రమించినట్లు
లలితరోలంబ మాలాపరంపర మద
కలితభద్రేభంబుఁ గప్పినట్లు

---

1. జలజాక్షుచదనమును. మూ. 2 బరచు కయ్యపు దలరుల. మూ.

సౌదామనీలతాజాలంబు తొలఁకరి
కొదమపయోదంబుఁ బొదివినట్లు
నిండారవికసిన పుండరీకశ్రేణి
యమునాప్రవాహంబు నలమినట్లు
తే. సకలకాంతాదృగంత వీక్షాసురుచులు
నిజతనూవిభ్రమంబున నిండిపర్వఁ
జాలనొప్పారె మదనగోపాలమూర్తి
సర్వలావణ్యవల్లోకచక్రవర్తి. 59

వ. ఇట్లు సంభ్రమంబునఁ జనుదెంచి రాగరసాయత్తచిత్తలై
మత్తకాశినులు మాధవుంజూచి తమలోన, 60

సీ. వీఁడకే చిటికెనవ్రేలిపై నాలకుఁ
గొండయెత్తిన సముద్దండభుజుఁడు
వీఁడకే వ్రేపల్లెవెన్నదొంగిలి తిన
మరగివర్తించెడు మాయలాఁడు
వీఁడకే కాళియవిపులఫణామండ
లమున నాడిన కేళిలాసకుండు
వీఁడకే ఱెక్కలు విఱిచి బకాసుర
విగతాసుఁ జేసినవీరమూర్తి
తే. వీఁడకే కన్నతల్లికి వెలయజగము
లాననంబునఁ జూపిన యఘభిదుండు
వీఁడకే చౌర్యరతిలీల వ్రేమగువుల
వాంఛలొడఁగూర్పనేర్చిన వన్నెలాఁడు. 61

సీ. ఆమ్నాయమాణిక్యహర్మ్యాగ్రమునఁ గ్రీడ
సలుపుమత్తమయూరచక్రవర్తి
బ్రహ్మతేజోవజ్రపంజరంబున వేడ్కఁ
బాయకుండెడుకీరనాయకుండు
సనకాదిమునిమనోవనవాటికల లీల
వర్తించు కోకిలవల్లభుండు
లక్ష్మీమనోజ్ఞలీలాసరోవరమున
నోలాడురాజమురాళవిభుఁడు

తే. పరమచిత్పదమకరందపానకేళిఁ
బ్రీతిఁ బొందెడు మధుకరాగ్రేసరుండు
వీఁడుగోఁ గాంక్షదీఱంగ నేఁడు మనకుఁ
జూడఁ గలిగెఁ బురాకృతసుకృతమహిమ. 62

సీ. వెన్నతోఁ బెట్టిన విద్యగా జారతం
త్రంబులే కఱచెఁ బిన్నంటనుండి
వరవేణునాదంబు వశ్యమంత్రంబుగా
నెల్లలోకములు మోహింపఁజేసె
మునులు విందులువెట్ట మనినఁ దత్కులవధూ
టికలచేఁ బ్రేమఁ బెట్టించుకొనియె
వలువలకై వల్లవస్త్రీల సర్వాంగ
సుషమావిలాసముల్ చూఱలాడె

తే. నెన్నిమాయలు నేర్చెనే యీవిలాసి
కౌమరుఁ బ్రాయంబునందునే రమణులార !
యిట్టివలపులవెల్లి నీయెమ్మెలానిఁ
దగులఁ జేసిన మనరాధఁ బొగడవలదె. 63

గీ. రాధికాహేమరుచిరపయోధరాగ్ర
మండలంబున నీకల్కి మాధవుండు
చారుమరకతమణివిభూషణము కరణి
నుండుఁ బో యిఁకఁ గన్నుల పండువగుచు. 64

గీ. వీని కౌఁగిలి మరగిన మానవతులు
మగలగిగలను దలఁతురే మానసమునఁ
జారుసహకారఫలరసాస్వాద మొందు
చిలుకగమి వేఁపపండు లాసింపఁజనునె. 65

వ. అని కొనియాడుచు సందడిఁ ద్రోపుత్రోపాడుచుఁ జంద్రో
దయోత్సవంబున శశికాంతశిలారత్నపుత్రికలునుంబోలె మ
దనరసపూరంబులం దోఁగుచుఁ బయ్యెదలు జాఱి కుచకుం
భంబులు బయలువడ నొడళ్లుమఱచి చూచుచుండి రయ్య
వసరంబునఁ బసిండిమేడలనుండి పుణ్యపురంధ్రీరత్నంబులు
ప్రియప్రయత్నంబునఁ గనకమణిపాత్రికలఁ గర్పూరఖండ
సురభికుసుమముక్తాఫలకనకాక్షత లక్షయంబుగా మధుర
మందస్మితచంద్రికాపాంగరోచులఁ దొలంచి మణికంకణఝు
ణఝుణత్కారంబులొలయ బాహుమూలంబుల మెఱుం

గుఁలు గిరికొనఁ గేలుఁదమ్ములు సారించి పారిజాతలతికలకై
వడి మాధవుపైఁ జల్లిరాలోన. 66

గీ. కొదమసంపెంగపువ్వుల గుత్తి పుష్ప
లావి యొక్కతె శ్రీవత్సలాంఛనునకు
దరిసెనంబిచ్చె మత్పయోధరములింత
లేసి కలవని తెలిపెడు లీల దోఁప. 67

సీ. పృథునితంబభరంబు పేర్మిఁ దొట్రిలునడ
కలనందియలు ఘల్లు ఘల్లనంగ
నంశుకాంచలముహు రాకర్షణంబులఁ
గాంచికామణిఘంటికలు చెలంగఁ
దనుమధ్యలతలు లేఁదళుకులు వెదచల్లు
చన్నుల వ్రేఁగున జలదరింపఁ
గొమరుఁబ్రాయంబుల రమణీయతాశ్రీలు
మణిభూషణాంశుల మాఁగువఱప

తే. నరిగి సిగ్గులు చిఱుముత్తాడునోర
చూపుఁగొనలను మనతలఁ జొక్కుదేఱ
బ్రాహ్మణస్త్రీలు రత్ననీరాజనంబు
లాచరించిరి పుండరీకాక్షునకును. 68

వ. ఇట్లు త్రైలోక్యపూజ్యమూర్తి యగునగ్గోపాలచక్రవర్తియ
య్యైవిధంబులఁబురజనంబులు సమర్పించుపూజలఁ గైకొను
చు నంతరిక్షంబుననుండి సహస్రాక్షప్రముఖమరుద్గణంబులు

పరమహర్షంబున దుందుభినిస్వనపూర్వకంబుగా జయజయ
స్తోత్రనాదంబులు చెలంగింపఁ ద్రిభువననేత్రపర్వంబగు దివ్య
తేజోవిలాసంబున విజయంచేసి రాజమందిరంబుచేరంజనున
వసరంబునఁ దత్సమీపంబున నన్నియు నాయితంబు సేయిం
చినవాఁడై సహస్రగోపాలుండు సంభ్రమోత్సాహతాత్ప
ర్యంబులు ముప్పిరిగొన సమాత్యసుహృజ్జనసమేతుండై కనక
వేత్రదండంబులఁ గ్రందుకొను ప్రజలసందడివాయజడియుచుఁ
దోడ్కొనిపోయి నయనాభిరామంబగు నొక్క కేలినగరుఁ
జూప నమ్మొగసాలవాకిటఁ దేరుడిగ్గి పీతాంబరుండు నీలాం
బరసహితుండై యొక గోపకుమారుకైదండఁగొని కలికిమొ
య్యారంబున రాజసంబు చెలువార శంఖచక్రచాపకులిశకల
శాంకుశశుభలక్షణలక్షితంబులును మోక్షలక్ష్మీసీమంతకుం
కుమరజఃపింజరంబులును ఘోషయోషిన్మృదూరుకాండమం
డనంబులును వేదాంతపల్లవసమభ్యర్చితంబులును సర్వకల్యా
ణకారణంబులు నగునడుగుఁదమ్ముల భూమండలంబు పరమ
బవిత్రంబు గావించుచు మాణిక్యకుట్టిమమార్గంబుల నెరపిన
చెంగల్వరేకులు మెట్టుచు నభ్యంతరంబుఁ బ్రవేశించి కతిపయ
కక్ష్యాంతరంబులనతిక్రమించి వివిధమణిమయంబులగు వింత
వింతపసిండికలువడంబుల యిండ్లు సొత్తెంచి తన్మధ్యప్రదేశం
బునఁ జతుష్షష్టివిద్రుమలతాస్తంభసంభృతంబును జిత్రకుసు
మవితానశోభితంబును ధారాయంత్ర పూరితనీహారపయః

పూరపిచ్ఛిలంబును జతురశీతిబంధబంధురరచితచిత్రయంత్ర
పుత్రీహృదయంగమంబును మణికలాపలలితహాటకకవాటదే
హళీధళధళాయమానమానితద్వారదేశహృద్యంబును బుష్ప
శయ్యాభిరామంబును నగు నొక్క సౌధంబుఁ బ్రవేశించి. 69

ఉ. అమ్మహనీయసౌధమున నగ్రజగోపకుమారయుక్తుఁడై
యిమ్ముల విశ్రమించి వివిధేష్టకథాసరసప్రసంగవా
క్యమ్ముల నృత్తగీతకలగానములం బ్రియమందుచు న్వినో
దమ్మున నుండె మాధవుఁడు తత్పురవాసుల నేత్రపర్వమై.

క. మక్కువఁ జెలికత్తెలు హరి
చక్కఁదనము చూచి వచ్చి సన్నుతిసేయన్
జొక్కమగు రాధహృదయము
చక్కిలిగిలిగింతఁ గొనియె శంబరరిపుచేన్. 61

క. అంతిపురినుండి రాధా
కాంతార్పితసరసకుసుమగంధవిభూషా
సంతతిఁ గానుకఁ దెచ్చిరి
సంతసమునఁ గలికి బోట్లు జలజాక్షునకున్. 72

వ. ఆసమయంబున నమ్మహానగరంబున నానామార్గంబుల
శార్ఙ్గధరు నెదుర్కొని సంతోషరసంబున జొత్తిల్లుచిత్తంబుల
మరలి నిజనివాసంబులకుఁబోవు విలాసినీమండలంబుల మణి
మయమండనంబు లొండొంటి నొరసి బెరసి మొరయు రవళి

యు లోకలోచనోత్సవంబుగా శృంగాటకప్రదేశంబుల యౌవనవిలాససుందరులగు రాజనందను లభ్యాసకౌశలంబునశిక్షితన రతనకళాభినయంబులగు నుత్తమహాయంబులఁ జర్చరీ[1] చంచుపుటాదితాళమానంబుల మ్రోయు పటహమర్దళకాంస్యనిస్వనంబుల ననుసరించి యాడింపఁజెలంగు తదీయప్రేంఖప్రేంఖికాపుటఘట్టనచటులరావంబులును గండమండలంబులఁ బైపయిఁ దొరఁగు నవిరళమదక్షీరపూరంబులం గ్రోలఁ బొదువుమదాళిజాలంబుల నప్పటప్పటికి మదోద్రేకఘూత్కారసముత్థవారిశీకరనికరంబులు విదిర్చి పదరుచునన్యోన్యదర్శనసముద్భూతరోషభవనంబులు సముద్ధృతశుండాదండంబులునై నడగొండల విడంబించు మదవేదండంబులు యంతృశిక్షాకుశలంబులుగాక భీకరఘీంకారవిరావంబులు ను గ్రైవేయఘంటానాదంబులు ను గర్ణరంధ్రంబులు వ్రక్కలింప నంకుశఘాతంబులకు శిరోవిధూతులొనర్పుచుఁ బరిభ్రమించు నుగ్రతఁజూచి పాసి తొలఁగుండు తొలఁగుండనుచు నొండొరులఁ ద్రోయుచు బెదరిపఱచు ప్రజాపరంపరల సమ్మర్దఘోషంబు ను మేరుకైలాసశృంగంబులభంగి వెలుంగు కనకరజితకదంబంబులు పరస్పరప్రతిఘటితంబులై మోసరిపోవు నెడల నడవనెడలేక త్రోవలందొట్టియుట్టుపడు భటసహస్రంబుల కోలాహలంబులు నుప్పొంగి

1. త్రిపుట-మా.

నింగిముట్టిమంథానమహీధరమథనఘూర్ణమానపయోనిధా
న ధ్వానంబుఁ దలంపించెఁ దదనంతరంబ. 73

ఉ. అంబరమాతులుంగలతికాగ్రఫలంబురుకాలకీరరా
జంబువడంగఁ ద్రోచె ననుచందమునన్ జరమావనీధరా
గ్రంబున భానుమండలముగ్రాలె రథాంగవిటీవిటాంతరం
గంబుల మన్మథానలశిఖానివహంబులు ప్రజ్వరిల్లఁగన్.

గీ. లీలఁ గైసేసికొని ప్రతీచీలతాంగి
దర్శనార్థంబు పాణిపద్మమున నిడ్డ
పంకరుహరాగరత్నదర్పణము జాఱి
పడ్డవిధమున నర్కబింబంబు గ్రుంకె. 75

శా. ఆరాజీవకులాప్తునిం బనిచి సంధ్యావేశ్య రాగార్హ్వసం
ధ్యారాగాంబర మొప్పఁ గట్టివిలసన్నక్షత్రహారావళుల్
గారామారఁగఁదాల్చి నూతనతమఃకస్తూరికాపత్త్రివ
ల్లీరమ్యాకృతిఁజంద్రురాకరయఁబోలెంజొచ్చెఁబ్రత్యగ్దిశన్.

క. కలువపువుసిరినగళ్లకు
వెలయఁ గలిమిరాచవారు విజయము సేయన్
జలరుహసౌధకవాటం
బులువడెఁ దేంట్లిరులు లోన ముప్పిరిగొనఁగన్. 77

సీ. మల్లికాధమ్మిల్లమండలంబులు సన
క్షత్రవిమల్లీలఁ గ్రచ్చరింప

మెఱుఁగుఁ జెక్కుళ్లపై మెత్తినసిందూర
శాదంబు సంజకెంజాయ నోరయ
మించిగుబ్బలమీఁది మృగమదపత్త్రభం
గశ్రీలు చిన్నిచీఁకట్లు దొరయ
మదలోలదృష్టిసంపదలు నీలోత్పల
దళవిభ్రమంబుల పొలుపుఁ దెలుప
తే. నాత్మమూర్తులయందు దినావసాన
సమయలక్ష్మీవిలాసంబు సంఘటిల్ల
వారవనితలు నిజగృహద్వారభూమి
నిలిచి రనురూపనైపథ్యవిలసనముల. 78
గీ. కూఁతు లనఁదీముమెకములఁ గుదురుకొలిపి
చేటికావాగురికలొడ్డి విటహరిణ
కులము కేళీగృహపుఁబొలములకు లంజ
తల్లులను వేఁటకత్తెలు దార్చిరపుడు. 79
ఉ. రమ్మనిపిల్చు చేటికల రవ్వపుమాటలుఁ దక్కఁజెప్పినన్
గ్రమ్మఱు దీనపల్లవుల కాఁకలమాటలు వేఁడినట్ల యి
మ్మిమ్మను నర్థవక్తృతతి మెమ్మెలమాటలు నన్పుమిండలన్
సమ్మతి వెట్టుమాటలు నెసంగెఁగడున్ దదగారభూములన్.
సీ. వేదవేదుల రతి వేదాంతికులఁజేసి
పట్టాభిషిక్తుల బంట్లఁజేసి
విశ్రుతజ్ఞానుల వెడఁగులుగాఁజేసి
బహుమానపురుషులఁ బలుచచేసి

లజ్జాభిరతుల నిర్లజ్జులఁగాఁ జేసి
సారధీయుతులఁ జంచలులఁ జేసి
విజితేంద్రియాత్ముల విషయభోగులఁ జేసి
పరమశాంతులఁ గ్రోధపరులఁ జేసి

తే. కలికితనముల మధురవాక్యములసుప్ర
సాదసదపాంగకలనలఁ జవులుమరపి
మీఱి మానధనంబులు చూఱకొనిరి
వాలిబిత్తరి మిండతల్ కేళిమించి. 81

ఉ. దిక్కుల నన్నిటం బ్రబలిదృష్టికి వెక్కసమై క్రమంబునన్
బెక్కువ నీలి దూదివెద పెట్టినకైవడిఁ దొట్టిదట్టనై
యిక్కలు వస్తుభేదములు నేర్పడనీక తమంబు లోపలన్
బిక్కటిలెన్ లయావసరభీకరభైరవమూర్తిఁ బేర్చుచున్.

గీ. ఖాదిరాంగారఖండంబు గలిసియున్న
యగ్ని యాఱిన నల్లబొగ్గైనయట్ల
యరుణరుచి విచ్చిపోయిన నంధకార
మలినమై కానఁబడె జగన్మండలమును. 83

గీ. సారభాంచితవిచికిలచయమనోజ్ఞ
మైన జవ్వాదిబరణియ ట్లలరెఁ జూడఁ
దారకాకీర్ణనిబిడాంధకారరాశి
మండితం బయి జగదండమండలంబు. 84

వ. అమ్మహాంధకారంబున, 85

మ. పనివెంబళ్లనొకొర్తొకర్తు చెలులన్ భావోక్తులన్ దార్చుకో
జని సంకేతనికేతనస్థలములన్ జారాళితోఁ బాంసులా
జనవర్గంబు లనర్గళోత్సవమనోజక్రీడలన్ దేలె సూ
చినభేద్యాంజనపుంజమంజుల తమశ్శ్రీ నెమ్మదిన్ మెచ్చుచున్.

సీ. అత్తమామలు లేని యలినీలవేణులు
నుత్సవంబులఁజూడ నోఱలుసతులు
వృద్ధనాయకలైన విధుమండలాస్యలుఁ
బుట్టిండ్ల మరగిన పువ్వుబోండ్లు
వరుసలే కెడయైన వనజాయతాక్షులు
మగడూర లేనిచో మలయుబోట్లు
తామె యిల్దీర్చుడి తనుమధ్యలతికలుఁ
జెఱఁగుమాసిన సరసీజముఖులుఁ

తే. బోరుగునఁ దఱచు ముచ్చటఁ బ్రొద్దుజరపు
జవ్వనులుఁ జౌర్యరతతంత్ర చతురసతులు
జారునెలయించి కేళికాసారతీర
శైలవనవాటికలఁ గ్రీడ సల్పిరలమి. 87

క. చెలువులయిండ్లకుఁ జనియెడు
లలనల మంజీరకలఝళంఝళరవముల్
చెలఁగె నలుగడల విరహులు
చలియింపఁగ మరుని నారిజళుకులువోలెన్. 88

సీ. నెలఁత వేనలిపిండు । నీలిదట్టినచీర
సుదతి లేనగవులు । చొక్కుమందు
ముదితక్రొన్నెలవంక । నుదురుకన్నపుకత్తి
మెలఁతకన్దోయి తు।మ్మెదలక్రోవి
[1]కలకంఠకంఠికి । ల్గంటుతాళపుఁ గొంకి
పడఁతుకగౌరు బ।ల్పంపునునుక
జలజాక్షిమణితముల్ । శకునంపుఁ బలుకులు
మగువనితంబంబు । మఱుఁగుఠావు
తే. చేసికొని పాంథహృత్కుడ్య।సీమలగలఁ
ద్రవ్వినిద్దంపు సన్మాన।ధనము దిగిచెఁ
గిక్కుమసకుండ నేరికిఁ । జిక్కువడక
సూనశరుఁడను జగదేక।చోరగురుఁడు. 89
వ. వెండియుఁ దక్కిన దిక్కుల జనంబులయం దుచితవ్యాపా
రంబులు చెలంగుచుండెఁ దదవసరంబున, 90
చ. మొనసి [2]మహీరసాభయగు।మూర్తిఁబొరింబొరిజ్యోతిరింగణో
గ్రనయనవిస్ఫులింగనిక।రంబులురాలఁ దమోనిశాచరాం
గనయుదయించువేళఁగసు।గందుసుతున్ శశిసోకకుండఁ బ్రా
గ్వనితవిభూతిచల్లెఁదల।వాకిటనాఁ దెలుపెక్కెఁ దూర్పునన్.
చ. జగములు గెల్వవచ్చురతి।జానిధనుర్లత కెంపుఁగుచ్చు, ప్రా
గ్గిగబల కొప్పుపైనిడిన । కెందొగపూ వుదయాచలంబునన్

1. కలకంఠి జడయల్కకసరు- మూ. 2 మహీధరా.

జిగులుదొలంకు వట్రువపుఁ జేగులు తాయనరాగమంజరుల్
నిగిడెడుమూర్తిఁ బూర్ణరజనీకరబింబము దోఁచె నంతటన్.

సీ. ప్రాచీవధూటియంబరలక్ష్మి కర్పించు
సురుచిరధవళచామరమనంగ
హాటకిఁ బాన్పైన శేషాహియూర్పునఁదూలు
కలశాబ్ధిడిండీరఖండమనఁగ
లీలమై శచిదేవి కేలిదీర్ఘికనుండి
చదలేటికరుగు హంసంబనంగ
వలరాయఁ డలిగి పాంథులమీఁదఁ బఱపిన
బొండుమల్లియపెట్లు గుండనంగ

తే. మలసి మిన్నంది నక్తంసమయదశాస్య
భుజసముద్ధృతకైలాసభూధరమనఁ
జంద్రబింబంబు వెలిఁగె నాశావికీర్ణ
సాంద్రచంద్రాతపశ్రీలు చౌకళింప. 93

ఆ. రాధ పెండ్లియాడ మాధవునకు తేపు
గట్నమిత్తుననుచు గగనలక్ష్మి
రజతపాత్ర నీలరత్న భూషణమిడ్డ
కరణి నిండునందు గందుదనరె. 94

క. జలరుహగర్భుని వాహన
కలహంసము వచ్చిగగన[1]గంగాబిసతం

---

1. గంగాబిసవల్లులు; గరచి. మూ.

తులు గలచి[1]వై వనయ్యాది
చెలఁగెదిశల ననఁగనెగడె సితకరకరముల్. 95

చ. అమృతపయోధిఁ గ్రొన్నురువులై సరసీతతిఁ గైరవంబులై
సమదచకోరచంచుపుటసంధులఁ గందళులై సుధాంశుకాం
తములఁ బ్రసవత్పయఃకణవితానములై మహనీయసౌధభా
గముల నవీనవజ్రఫలకంబులునై నిగిడెన్ శశిప్రభల్.

సీ. తోరమై సారమై తొరఁగు చంద్రికలును
జలజలనై రాలు చంద్రికలును
వలిగాలితెరలపై వ్రాలుచంద్రికలును
సడలితుంపరచిందు చంద్రికలును
వఱలిమీఁగడగట్టి వడియుచంద్రికలును
జాఱకతొట్టెడు చంద్రికలును
నురువులుగ్రమ్మచుఁ బారలు చంద్రికలును
జడవట్టి ప్రవహించు చంద్రికలును

ఆ.వె. దిశలవెల్లివిరిసి దివిముట్టి కడు నిట్టఁ
ద్రోచిజగము ముంచి తోలఁకియాడె
మాధురీధురీణ మదనగోపాలలో
చనదయాసుధారసంబువోలె. 97

సీ. పాంథులమది మనోభవవహ్ని మొగఁద్రోచి
విధుకాంతములనీరు వెడలఁజేసి

1. వైచుచున్న వో. మూ.

కాముకులకుసిగ్గు లేమివాటిలఁజేసి
కుముదంబులకు సిరి కుదురుకొలిపి
జారవర్గముల యాశలు వట్టిగుదియించి
చాకోరములకోర్కి చాగవిడిచి
వనజంబులకుఁ దలవంపులుగావించి
యామవతీలక్ష్మి నాదరించి
తే. కోకమిథునంబులను గలగుండుచేసి
వఱలు నోషధులకు నుత్సవంబు వెనిచి
రాజతేజంబు జగతిఁ బరాక్రమించి
చంద్రికాకీర్తివల్లికల్ జగమునించె. 98
వ. అప్పుడు. 99
ఉ. ఈఁకలఁ ద్రోచియేచి ప్రియమెక్కఁగ ఱెక్కవిదిర్చి తీర్చిపె
న్నాఁకలు గట్టితొట్టి మునుముట్టి కరంబుదరంబు లేర్చుపె
ల్లాఁకటిచిచ్చుపెచ్చువడినాన్చుచుఁబేర్చుచుఁగ్రోలెఁజంద్రికల్
జోకఁ జకోరవారములు చుబ్బనచూఱల నన్నివంకలన్.
చ. జలజలఱెక్కలం దోరఁగి జాఱకసంధులజిక్కియున్న వె
న్నెలతళుకుల్ నిజేశుపయి నెమ్మివిదిర్చెఁజకోరియూర్తతే
పెలమి వివాహకాలమున నీ క్రియ రాధికనందసూనుపైఁ
బాలుపుగమౌక్తికాక్షతలువోయుజుమీయని తెల్పుకై వడిన్
సీ. మొలకవెన్నెలచాలు గలపినెచ్చెలులకు
సూడిదగానిచ్చి యాడునొకటి

గుజ్జువెన్నెలఁ గ్రోచ్చు x కొని తెచ్చిచుట్టాలఁ
బిలిచి విందులువెట్టి x మలయునొకటి
తీఁగవెన్నెలతీఁగ x దిగిచివేతుచుకలు
సేసివల్లభకిచ్చి x చెలఁగునొకటి
చిగురువెన్నెలఁ ద్రుంచి x మగనికుత్తుకఁ బ్రేమఁ
గూర్కొనికూర్కొని x గునియునొకటి
తే. లప్పవెన్నెలకుప్ప బాలలకుఁ జూపి
మేఁతవెట్టించి కెలఁకుల x మెలఁగునొకటి
కేలిఁ జంద్రోదయోత్సవ x శ్రీలఁబొదవెఁ
గోరికలు మిన్నుముట్టఁ జకోరకములు. 102

వ. వెండియుఁ దండోపతండములై గుంపుగూడినానాదిక్కులఁ బెనుపండువుగాఁ గనకకలధౌత చంద్రశాలికా సౌధాగ్ర ప్రదేశంబుల సముజ్జ్వల వజ్రమాణిక్యమరీచిమాలికాకలాప దేదీప్యమానగోపానసీవిటంక సంఘంబుల సందుల నానా స్థలంబులం దొరిఁగి జాలికపేరియున్న మీఁగడవెన్నెల లెస రుమసరు గవిసి కన్ను దనియందిని యన్నుకొనిసోలి వ్రాలున వియును, సముత్తుంగంబులైన గిరిశృంగంబులనుండి యండం గొనక యత్తఱి చూఁచిపూఁచి ఱెక్క స్రుక్కించి[1] పాయవ డక ద్రేఁగునం బెనఁచుకొని పుడమింబడునవియును, నయ నాభిరామంబులుగ మనంబు లలర విస్తీర్ణంబులగు తరు

1. చివాయివదలక. మూ.

పర్ణాగ్రంబుల నొరఁగి ప్రాలేయకిరణకాంతశిలామయతలంబులఁ బ్రవహించు నేటివెల్లువలఁ గల్లోలచ్ఛటాసముచ్ఛలితస్వచ్ఛందబిందు సందోహంబులఁ దొప్పఁ దోఁగుచు లీలం దేలియాడునవియు, నాతతంబులగు నదీసైకతంబులఁ గురిసి సురసురంబారలి పాఱనేరక తొట్టి కరుడుకట్టితిట్టలు వడియున్న వెన్నెలయొడ్ల కొడ్డగిలి నిశితత్రోటి కుద్దాలధారలం ద్రవ్వి మువ్వంబులగు కరుఁడులు దిగిచి మెసిచికుదిల్చి కుట్టూర్పులు గొన మెసంగి విసిగి తనిసి మొడగలుగవిశ్రమించునవియును, సంఫుల్లమల్లికామండపంబులలోనఁ గుసుమమంజరీపుంజంబులమొడల జలరాశిఁ బ్రోవులై యున్న వెన్నెల తళుకులు గులకరించుకొని బొక్కలకొలదిఁ జక్కఁగా నమలి మ్రింగి చెలంగునవియును, నిండుగొలంకు లలంకరించుకొను చంచరీకమిథునంబులకు లీలామధుపానపాత్రంబులైన క్రొవ్విరిచెందొగలలోనం గురిసి నిండినింపులు వాఱుచున్న వెన్నెల తేటఁ గ్రోలుచుఁ దదుపరిభాగంబున జవలాఘవంబునంబోయి చెరలాడునవియును, సందడికింగాక మూఁక గెంటియొంటిరువై చెలుల నెలయించుకొని పొట్టలునిండించుకొనుచు విహరించునవియును, గదుపుకదుపులై నెట్టనంబుగ నొండొంటి బిట్టు రెట్టింపుచుఁ గ్రొవ్వులు నివ్వటిల్లఁ గడముట్టం బాఱి పెనుఁబల్లంబులఁ బిదపిదనై చిక్కనిపదను గొనియున్న వెన్నెలజొంపిం బడి వెడలనేరక భయ

సంభ్రమాకులంబులై యెట్టకేలకు దిట్టతనంబు తెచ్చుకొని పైఁ గొనసాగివచ్చు తీఁగవెన్నెలయూడలు గఱచి యూఁతఁ గొని మొగసి కెలంకులకుం బాఱి నిలిచి యలపార్చుకొనునవియును, దెరలు తెరలై పయింబడు వెన్నెలజేకులముసుంగుపడి భ్రమసి ఱెక్కార్పరాక చీకాకై కఱకుఁదనంబున నెఱవాఁడియైన ముక్కులనొక్కి చించి చెండాడి తెఱపిగొని తుఱ్ఱునందూఱి క్రేళ్లుఱికి పాఱునవియును, జోడుజోడై మించు మించు వెన్నెల తీఁగపొదరులకుం గదిసి నమలుచుఁ దమకంబుతత్తఱంబున రెండొక్కొక్క తీఁగ తెగందిగిచికొని తుదమొదళ్లు గఱచి కాలువదలక యొకటొకటి మచ్చరంబునఁ బెచ్చుపెరుఁగుచు [1]దేవులాడ నెడసొచ్చి నడుములు గండ్రింపుచు గుండ్రింతలువెట్టునవియును, రసమయంబులై మదురుకొనియున్న ముదురువెన్నెలదుంపలు వ్రక్కవ్రక్కలుచేసి చరణయుగళంబుల నిఱికించుకొని విరళీకృతపక్షచ్ఛేదంబులై ముదంబునఁ బదనుకొననాన్చి కుఱుచం గేరుచు మాఱుమలయువాని గగురుపొడిచి తగిలిపొడుచుచుఁ బగఁ జూపునవియు, నేకాంతప్రదేశంబులఁ బ్రియకాంతలంగూడి వలరాచకేళిఁదేలి యలసి వలసినట్టునెట్టుకొని సముత్కంఠఁ గంఠపూర్ణంబుగాఁ బండువెన్నెలరసంబుఁ ద్రావి నసరేఁగి పునస్సురతక్రీడకు నూలుకొని తమిఁగొనుచు మలయునవి

1. వేవులాడ. మూ.

యును, ప్రణయకలహంబునం బాసిమాసి మేఁత చాలించి యించువిలుకాని వాఁడితూపుల వేఁడిమిఁ గ్రాఁగి లోఁగి యున్న ప్రాణేశ్వరీరత్నంబులఁ బ్రయత్నంబున డాయంబోయి బుజ్జగించి పుక్కిటంబూరించియున్న వెన్నెలనురుగు సంప్రీతి వాతెఱఁగుమ్మరించి తెలచి వేడుకంగూడికొని క్రీడించునవియు, నై చకోరంబులు పెక్కుచందంబుల నింపుసొంపుసంపాదించె నాసమయంబున, 103

చ. అలరుచు గోమతీపురమునందు మణిప్రభల న్వెలుంగునాల్
నిలువులమేడలెక్కి రజనీకరబింబముఖీకదంబముల్
చెలులును దారువల్లభులుఁ జెంగట సంగడిఁగూడిమౌక్తికో
జ్జ్వలమగుపండువెన్నెలప్రసన్నతసన్నుతిసేయుచుండఁగన్.

సీ. కలధౌతమాణిక్యకనకపాత్రికలందు
వాసితమధురపుష్పాసవంబు
వోసి కర్పూరంపుఁబొడి మీఁద వెదచల్లి
తగ నుపదంశసంతతులు గూర్చి
భుగభుగనై కమ్మ పొగపుఁదావులు గ్రమ్మ
నాస్వాదవంతంబులైనమాంస
ఖండముల్ రాసులుగాఁ బోసి గ్రుక్కిళ్లు
మ్రింగుచు నగవులు దొంగలింప

తే. మండలాకృతిఁ గూర్చుండి మంచిదనుచు
గ్రుక్కగ్రుక్కకుఁ దలలూఁచుకొనుచు నొకరి

కొకరి కందిచ్చి చూపుచు నుబ్బియుబ్బి
త్రావఁదొడఁగిరి యుల్లాస రసముతోడ. 105

క. పొంగులు దీర్పక యొక్కకు
రంగేక్షణ తాళమధువు ద్రావఁగసఖి లీ
లం గదియవచ్చియూఁదెం
జంగున నదిదానివక్త్ర జలజముగప్పెన్. 106

ఉ. వెన్నెల రాతిగిన్నె నొక వెంగలికాంత సురారసంబుఁదాఁ
జెన్నెసలారఁ బోసి చవి చే నుపదంశము దెచ్చునంతలో
వెన్నెల సోఁకి గిన్నియు స్రవించిన నచ్చటి కల్లుసూచి నా
గిన్నియసందుగూర్చి తొలఁగించితి రేయనిదూఱెనింతులన్.

క. తరుణీకరమధుపాత్రాం
తరబింబితచంద్రబింబ తతు లలరారెన్
సిరిదొలఁకు నింపుకొలఁకున
విరిసినకుముదప్రసూన వితతులు వోలెన్. 108

క. మదిరాక్షియొకతె యైక్షవ
మదిరారస మూని యూని మదనాతురయై
కదిసి నిజేశ్వరుకమ్మని
పెదవమృతముఁ గ్రోలికెట్టిఁ చేకొని పొగడెన్. 109

క. చెలిమద్యమువోసిన నొక
యలికుంతల ద్రావఁ బోయి యధరారుణదీ
ప్తుల నెఱ్ఱనైన శోణిత
జలమని మౌర్ఖ్యమునఁ బాఱఁ జల్లెఁ గినియుచున్. 110

ఆ. బాలయొకతె నారికేళ మద్యరసంబు
సగముద్రావి కొర దిగువఁ బెట్టి
చేతులెత్తి మ్రొక్కి శిరమూఁచి కొనియాడి
చిట్టమిడిచి పలికెఁ జెలులఁ జూచి. 111

ఉ. ఏల పయఃపయోధి మథియించిరి వెంగలులై శ్రమంబునన్
వేలుపులందు నేమి ప్రభవించె సుధారసమంచు వారుణిం
బోలునె దీనితావిమెయిఁబొల్చెనయేనమృతంబుమాని లీ
లాలహరీపరంపరఁ జెలంగుచు మద్యమెత్రావుచుండరే.

క. అని పలికి యన్నుగకురఁగఁ
గనుమోడ్చుచు నున్న నొక్క కామిని యల్ల
ల్లనఁ జేరవచ్చి యాసురఁ
గొనిత్రావి తొలంగెఁ బ్రియసఖుల్ కనుగీఁటన్. 113

సీ. లాహిరిమెక్కంగ దేహముల్ పడఁబొలఁ
బరఁగనర్థోక్తులు పల్కువారు
నాననామృతగంధ మాగుబ్బువలవంగ
నలిరేఁగి పకపక నవ్వువారు
ధవులకుఁ గర్ణామృతంబుగా వెడయల్క
నరుదందఁ జిఱుబూతులాడువారు
పారావతాబలభంగి సిగ్గెఱుఁగక
కొసరుటెలుంగులఁ గులుకువారు

తే. పెల్లదరి పాడువారు కుప్పించువారు
కోరికను మూసి గంతాడువారు నెలమిఁ
దివిరి మొలకోకలూడఁగఁ దిగుచువారు
నగుచు మధుపానరతిఁ దేలి రబ్జముఖులు.

ఉ. గుబ్బలు మ్రోయఁ జప్పటులు గొట్టఁగఁ బయ్యెద కొంగు జాఱి చ
న్గుబ్బల నిబ్బరంపు మెఱుఁగుల్ దయివారఁ దలంబుఁ దక్కి ప
ల్బుబ్బన చూఱలాడి కడుఁ జొక్కుచు సోలుచు బిత్తరింపుచున్
గుబ్బెత యోర్తు కచ్చెలుల కుంబిరియ మాఱఁగ నాడె వేడుకన్.

క. లుకలుకని పదను గొని యొక
సకియ సఖీజనులు నవ్వ జాఱుడు ద్రాక్షన్
వికసించి రణితమణి హం
సకవిదళిత కామికర్ణ సంపుట యగుచున్. 116

చ. వలపలి కేల నామిషము వామకరంబున మద్యపాత్రమున్
వెలుఁగఁగ రక్తనేత్రయయి వేనలి దూలభయంకరాకృతిన్
గిలకిల నవ్వుచున్ నటన కేళి యొనర్చె మృగాక్షి యోర్తు పాం
థులఁ బొరిఁగొమ్మటంచు మదనుండడరించిన భూతమో యనన్.

ఆ. తలముదప్ప మధువు ద్రావి మ్రాఁగన్నిడి
చిన్ని చెక్కు దోయిఁ జెమట దొరఁగ
మ్రొగ్గియుండె నొక్క ముదిత మదోత్కృష్ట
కామపట్టభద్ర గజమువోలె.

V.R. NARLA MEMORIAL LIBRARY
D.P.R.I.
Acc. No.

చ. కొలఁదిమెఱుంగ నేర కొక కోమలిమద్యరసంబుఁ గ్రోలి సా
మ్మలుఁగొని పడ్డఁ దజ్జఘనమండలి కొంగెడవాసి రత్నమే
ఖల గవగూడి యొప్పె గతకంచుకమై నవపుష్పమాలికా
వలయితమై తనర్చు రతివల్లభు కాంచనపీఠమో యనన్.

ఉ. వెండియుఁ గొందఱందు నరవిందదళాక్షులు నేత్రపర్వమై
నిండినయౌవనామృతమునింపులు వాఱఁగఁ బువ్వుఁబాన్పులన్
మండనదీప్తిఁ జంద్రికలు మల్లడిగొల్పఁ బసిండివీణియల్
కొండొకమీటుచున్ శ్రుతులుగూడక పాడిరి నందసూనునిన్.

మ. సరిగుండక్రియ విస్తరించెఁగరఁగన్ సౌధాగ్రరత్నావళుల్
తరుణీరత్న మొకర్తు కొక్కతె వసంతశ్రీపచారించి భా
స్వరగేహాంగణదారుతోరణలతాస్తంభంబులం బల్లవో
త్కరసంశోభులఁ జేసె నుల్లసిలి రాగజ్ఞుల్ ప్రశంసింపఁగన్

క. కలవాణి యొకతె చెవి కిం
పలరింపుచు మేఘరంజి యని జలదశ్రీ
నెలకొలిపి సౌధవీథుల
[1]నలిఁ దానాడించెఁ బ్రోదినమిలి కొదమలన్. 122

క. సిరులఁ దొలఁకు పురవీథుల
మరులుగొనుచుఁ జూచుయువసమాజము గోర్కుల్
పరువెక్కఁ గొమరుజవ్వన
గరువంబునఁ జెలఁగె బాలికలగము [2]లచటన్. 123

---

1. నవిరెంగాడించు. మూ. 2 లగుచున్. మూ.

క. బుజబుజజేకులు వాడెడు
గజగమనలుడాయు వాయుగతులలవడె నం
గజరససాగరలహరీ
వ్రజయాతాయాతలీల వఱలు కొలుపుచున్. 124

సీ. క్రీడాచలంబులఁ గ్రీడించు గంధర్వ
కిన్నరసతులసంగీతకళల
హర్మ్యాగ్రతలముల నాసవామృత కేళిఁ
బరఁగుపూఁబోండ్ల సంభాషణములఁ
బెండ్లికివచ్చిన పృథివీశ్వరులయిండ్లఁ
జెలఁగు గర్వాలాపకలకలములఁ
బ్రాతరుత్సవవస్తుజాతగతాగత
జనముల సంహూతిసంభ్రమముల
తే. లాసకోత్తమచంద్రశాలల నటించు
నర్తకుల పాదకింకిణీనాదగతులఁ
జైత్యసంవిష్టనాగరసరసవాగ్వి
రచనములనొప్పె నప్పుడారాజధాని. 125

వ. ఇట్లు చంద్రోత్సవసమయంబునం బాలకడలికరళులుంబోలె నానందరసమున నుప్పొంగి చెలంగు నుల్లంబుల నెల్లవారు బహువిధోచితవర్తనంబులఁ బ్రవర్తించుచుండిరప్పుడు.

క. సురుచిరచంద్రజ్యోత్స్నా
పరిపాకస్విద్యదమృతభానుశిలార

త్నరచితవేది వయస్యా
పరిజనములు గొలువరాధ ౹ పరమప్రీతిన్. 127

వ. ప్రియవల్లభుని రాకకు నుల్లసిల్లుచుఁ దద్గుణంబు లుగ్గడింపు
చు బోటికత్తెలంజూచి రేయి దడయుటకుఁ బరివేదనంబొంది
యి ట్లనియె. 128

సీ. ఎప్పుడు వేగునో ౹ యీరాత్రి రాత్రియ
యహమించి యహము నే౹పణఁచఁబోలు!
వేగఁ బోకాయెనాన్ ౹ విందుమే యాస్వయం
వరమహోత్సవకేళి ౹ జరుగు నొక్కొ ?
సౌందర్యనిధియైన ౹ చక్రి మీరలు చూపఁ
గన్నులు వికసింపఁ ౹ గందు నట్టె ?
యేవిఘ్నమును లేక ౹ దైవంబు కృపకల్గి
నావిభు వరియింప ౹ నబ్బునొక్కొ ?
తే. యెట్టకేలకు నిన్ని నా౹ళ్లేఁగెఁ గాక
నికటమునఁ దెచ్చి ప్రియునుంచి ౹ నేఁడు నన్నుఁ
గటకటా ! యిట్లు గూర్పఁడే ౹ కమలగర్భుఁ
డెట్టికట్టిఁడి చెప్పరే ౹ యింతులార ! 129

వ. అని వితర్కించి 130

క. సరగున రే యరుగమిఁ, బ్రియ
పరిణయకుతుకమున రాధ౹భావముచింతా

పరిమోదంబులఁ బెనఁగొని
యరవిరిన త్తమ్మిబోఁటికైదై చెలువారెన్. 131

వ. ఇట్లు ప్రియకథాలాపసంస్మరణంబునం బ్రవర్తిల్లుచుఁ దదా
యత్తచిత్తంబునఁ బారవశ్యంబు నొంది కన్నుమోడ్చునంత.

ఉ. రాజకళావిశేషముఁ దెరల్చి విభావరినంటుమాన్చి పా
థోజనికిం బ్రియంబొసఁగుకతొందరవచ్చెనినుండు వచ్చె మీ
ర్వే జరగుండు విచ్చియని - వేగరివేగరికాఁడు తారకా
రాజికిఁ జెప్పవచ్చెననఁగ్రక్కునఁ జుక్క వెలింగెఁదూర్పునన్.

సీ. ప్రాఁబువ్వురాల్చి కోకరకరాజి విరియించి
గొజ్జంగవలపులఁ - గూడి కూడి
దళము లల్లార్చి నేత్రావులు వొలయించి
తమ్మిపూఁదేనెలు - ద్రావిత్రావి
యుంబుబింకులు చింది - యంచలతో సరి
దూర్మ్ముల నుయ్యాల - లూఁగి యూఁగి
సురతఖేదము మాన్చి - చొక్కులఁ దేల్చియం
గనలకు సుఖనిద్రఁ - గలిపి కలిపి

తే. చక్రవాకమనోజాత - జాతజాత
వేదుఁ బొదలించి తమి వెంచి - వేగుఁ బోకఁ
బోకమోకల[1]పూఁబాళ - పుక్కిలించి
కలయఁ బొలుపారె నప్పురి - గంధవహుఁడు.

1. పూజాలు. మూ.

సీ. హరికరగ్రహణలీలాలోలరాధికా
లలితమనోరాగలక్ష్మితోన
చక్రివియోగసంజనితరాధాసము
జ్జ్వలగండపాండిమచ్ఛాయతోన
జలజాక్షుదర్శనసంభ్రమకలిత రా
ధాసముల్లసితనేత్రములతోన
యచ్యుతాలింగనవ్యగ్రతావిస్ఫుర
ద్రాధాపయోధరద్వయముతోన
తే. యరుణరుచి మించె మించెఁ జంద్రాతపంబు
జలరుహంబులు వికసించెఁ జక్రవాక
దంపతులెలర్చె మన్మథోత్సవము కలిమిఁ
బ్రాతరారంభసమయసంప్రాప్తియందు. 135

క. వనజాతకర్ణికాకాం
చనపీఠాగ్రమున మధుపజయజయశుభని
స్వనములెసఁగఁ గొలువుండెన్
వనజాలయసరసులెల్ల వన్నియ కెక్కఁగ. 136

వ. మఱియు నామోదమేదురమధూళిపూరకుక్షింభరిబంభరప
రంపరాసంభ్రమణవేగవ్యగ్రనఖముఖవిధూతసముద్ధూతసార
సకేసరవిసరధూసరితసారకాసారసముల్లోలకల్లోలవల్లీమతల్లీ
మాలికాడోలికాఖేలనవిలోలంబులై మరాళమిథునంబులు

కోమలమృణాళజాలంబులు ఖండఖండంబులుచేసి మేలిగండ్రలప్పళించుచుఁ జిప్పిలు సుధారసంబుఁ గ్రోలి యానందలహరిం దేలి మదకలక్రేంక్రియారావంబులు చెలంగఁ దొంగలించి నెయ్యపుం గూటములకు మలయు [1]చరలాటలును, మనోహరమాధవీయూథికాముఖనిఖిలలతావితానసమాకీర్ణశాఖాపూర్ణరసాలపలాశాకారకుటీరక్రోడనీడసుప్తోత్థితవిష్కిరనికరవితతకూజితకలకలాకులలలితోద్యానవీథీవిహారమాణసమీరణకిశోరసంచారంబులవలనఁదొడిమికలవలన సడలి పడిప్రోవులు గట్టియున్న పువ్వుందెట్టెలు వనలక్ష్మీమాధవపర్యంకశంకాకరంబులై కరంబు సొంపారుటలును, సురతబంధబంధురచిత్రపుత్రికాపరభాగభిత్తిభాగరమ్యహర్మ్యస్థలప్రకల్పితసుమనస్తల్పఖురళీమండలంబుల నకల్పకందర్పకలహాకళావైదగ్ధ్యంబునం గదిసి నిశాతనఖరాయుధముఖవిదారితతనువైక్రొన్నెత్తురులు జొత్తిల్లుముష్టాముష్టిం గచాకచింబెనంగి యఱుముఱిమల్లసంగ్రామంబునం గ్రాలికాలువెనఁచికొనివడి నన్యోన్యదృఢనిగృహీతవేణికాబంధహస్తప్రశస్తత నలసియొడల్లు మఱచియున్న హాంతకారులగు విటవిటుల తర్జనంబుల నుపలాలనసేయుచు హస్తస్పర్శనంబుల నల్లనల్లనఁ బ్రబోధాచరణంబు లొనర్చు చెలులహితోపచారంబులుం గలిగి చెలువారుచుఁ బ్రభాతకాలంబు పరిస్ఫుటంబయ్యె నయ్యెడ. 137

1. చలంగాములును. మూ.

క. తేజోనిధానుఁ డగు గ్రహ
రాజు ప్రతాపమునకోడి  రాజరిగె; యథా
రాజాతథా ప్రజాయను
నోజను నుడువర్గమెల్ల  నూడనిఁ బాడెన్. 138

చ. నలినహితుండు పద్మిని మనంబలరంగఁ గరంబుసాఁచి మే
లోలయఁగ మొగ్గపోఁకముడి యూడ్చి నమించి తదీయమేఖలో
జ్జ్వలతను మధ్యనీలమణి సద్రుచిరేఖలు పర్వెనో యనన్
లలితగతిన్ మధువ్రతకులంబులు దూలెఁ దదంతరంబునన్.

సీ. పాథోధిపై లీలఁ బవళించియున్న వి
ష్ణుని యురస్స్థలము కౌస్తుభమనంగ
బలదానవారాతి  పట్టపేనుఁగు మెడఁ
గట్టిన బంగారు గంటయనఁగఁ
గుంకుమద్రవమునఁ  గుమురుగాఁ దీర్చిన
దినలక్ష్మి ముఖపద్మ తిలకమనఁగ
సలిలకేళికిఁ బూను  శచిదేవి కెంగేలి
కాంచనకర్దమ కబళమనఁగ

తే. మండలము తేజరిల్లఁ గన్పండువగుచు
సహజమై తనలోకలోచనత నెగడఁ
ద్రిభువనాగారమాణిక్యదీపమనఁగఁ
బద్మబాంధవుఁ డుదయాద్రిపై వెలిఁగె. 140

వ. ఇట్లు సూర్యోదయంబయ్యె నంతకమున్న బలరామకృష్ణులు వందిమాగధబృందంబుల మధురగానస్తోత్రాలాపంబులఁ బ్రబోధితులై తత్కాలకరణీయంబులు నిర్వర్తించి స్వయంవరసమయంబుఁ గోరుచుండి రట్లయెల్లవారును మేల్కాని యుచితకృత్యంబులు నడపి రా సమయంబున. 141

క. కలవీణావేణుస్వన
ములు మర్దలపటహనాదకములు ఘంటాకా
హాళరవములు జయశంఖం
బుల ఘోషలు రాజగేహకమునఁ గడుఁజెలఁగెన్. 142

వ. అప్పుడు సహస్రగోపమండలేశ్వరుండు మిత్త్రిసామంతపురోహితామాత్యకుమారసహితుండై పెద్దమొగసాలఁ గొలువుసేసి పురంబునంగల చిత్రకారులం బిలిపించి రాజమందిర పూర్వకంబుగా రాజధానిం గై సేయుండని నియోగించినఁ దదనుజ్ఞాతులై వారు, 143

క. పురము విలోకింపఁగ సురు
చిరమణిమార్గంబు గనకకచిత్రితఘనగో
పురసాలరత్నసౌధో
త్కరరమ్యము దీనిసేల క కైసేయంగన్. 144

వ. అని తదీయసౌభాగ్యంబుఁ గొనియాడుచునానామార్గంబుల,

సీ. కస్తూరినలికిముక్తాఫలంబుల రంగ
వల్లికల్ పంకజకస్వస్తికాది

రూపంబులను ననురూపంబుగాఁ దీర్చి
ప్రవికాసిసురభి పుష్పములు నెరపి
బహువిచిత్రితనేత్రపట్టమాంజిష్ఠాది
పటముల మేల్కట్లు పన్నియెడల
ఫలరత్నగుచ్ఛపుష్పస్రక్పరంపరల్
గట్టివాకిళ్ళ బంగారుమెట్లు

తే. నిక్షుకాండంబులును జేర్చి యిగురుఁ బువ్వ
గొడుగులొనరించి రావిచిగుళ్ళరత్న
దర్పణంబులఁ దోరణస్తంభరాజు
లెత్తి కేతనములు నిల్పి రెల్లదిశల. 146

కం. కలధౌతకనకమణిమయ
ములు బుష్పమయములు నగుచు భూవరయోగ్యం
బులుగాఁ బన్నిరి తమకము
లలవడ నారాజమందిరాంగణభూమిన్. 147

సీ. ఆదినారాయణుఁ డమృతాబ్ధిమథియించి
యబ్జవాసినిఁ బెండ్లియైనకథలు
చంద్రశేఖరుఁడు పుష్పశరాసు గెల్చి హి
మాచలతనయఁ బెండ్లైనకథలు
శ్రీరామచంద్రుండు శివధనుర్భంజన
మడరించి సీతఁ బెండ్లైనకథలు

నలచక్రవర్తి వేల్పులు సిగ్గువడఁగ భీ
మాధిశకన్యఁ బెండ్లైనకథలు

తే. చిత్తభవకేళిబంధవిచిత్రగతులు
హంసకలరవకీరరథాంగగతులు
వ్రాసి రలవడఁ దత్స్వయంవరమహీస్థ
లాంతికస్వర్ణసౌధకుడ్యములనెల్ల. 148

వ. ఇట్లలంకారభాసితంబై యాగోమతీనగరంబు బహుళగంధ బంధురగంధవాహవిహరణమనోహరంబును వివిధవర్ణవిరాజ మానతేజోమండలాభిరామరత్నసమాకీర్ణంబును వాసనా వశంవదమదాలిమాలికావ్యాకులితసుమనోమాల్యమరంద బిందునిష్యందసుందరంబును నై మలయాచలరత్నాకర చైత్రరథంబుల నపహసించి త్రిలోకలోచనపర్వంబై మదనమ ల్లలీలాఖురళీమండలం బనఁదగి యొప్పె వెండియు, 149

గీ. లలితమైన కెందామర కొలను మేలు
కొన్నవిధమునఁ బ్రోలుగన్గొనఁగనొప్పె
నెల్లవారును దమతమయింటఁ బెండ్లి
యైనచందాన నానందమందిరపుడు. 150

సీ. నీలాలప్రోవులో నీలకంఠకలాప
వల్లరులో నాఁగ వన్నెకెక్కి
తమ్మిపూగుంపులో దర్పణబింబక
దంబంబులో నాఁగఁ దలఁపుకెక్కి

కవగూడియున్న చక్రంబులో హాటక
కలశంబులోయనఁ గొలుపు కెక్కె
మరుమర్లఁ దీఁగెలో మంజుసౌదామనీ
ఖండంబులోయనఁ గాన్పు కెక్కె

తే. కబరికాభారముఖకుచాంగములు మేని
తొడవులకుఁ దొడవై సిరితొంగలింపఁ
గరిణులనఁదగి మదభరస్ఫురితగతులఁ
బ్రీతివచ్చిరిపురిఁగల్గు పేరఁటాండ్రు. 151

సీ. తాటంకమౌక్తికధావళ్యంబులఁ
దరళకటాక్షసంతతులునవ్వఁ
గర్ణభూషీకృతకల్హారదీప్తుల
లలితకుంతలకాంతి లంచమడుగఁ
గుచకుంభభూషితకుంకుమచ్ఛాయలు
కలితాధరశ్రీలఁ గౌఁగిలింపఁ
బసిఁడివ్రాఁతల పచ్చపట్టుచీరల నిగ
న్నిగలు మైమెఱుఁగుల నీడఁజూడ

తే. హస్తలీలారవిందలోలాళితతుల
మ్రోఁత మొలనూళ్ల చప్పుళ్ల ముదలకింప
మన్మథుని వేఁటప్రోదిన మళ్లనంగ
సానికూఁతులువచ్చి రుత్సాహలీల. 152

వ. వెండియు సకలజనంబులు నలంకృతులై నానావిధోపాయ
నంబు లాయితముచేసికొని రాజమందిరంబునకుఁ జనుదేరఁ
దొడంగి రంత నంతిపురంబున, 153

ఆ. కమలరాగజాలకంబుల పచ్చల
మేడదండఁ బొన్నసీడ వికచ
మాధవీలతానమాకీర్ణమై యొప్పు
చంద్రకాంతమణుల చవికెలోన. 154

క. మంగళతూర్యధ్వనులు చె
లంగన్ రాధికకు మంగళస్నానముసే
యం గనకపీఠ మిడిరి పు
రాంగనలు మణీమరీచు లావర్తింపన్. 155

వ. ఇట్లాయితంబుచేసి యమ్మజ్జనశాలకు నమ్మహాదేవిం గై
దండలిచ్చి తెచ్చి తత్పీఠాగ్రంబునఁ గూర్చుండనియమించి,

గీ. లలితదూర్వాంకురాక్షతాకలితమైన
గంధతైలంబుఁ గొనివచ్చి కాంతయొకతె
వేణికాబంధ మెడలించి వింతవింత
గతుల నభ్యంగమొనరించెఁ గలికిగోళ్ళ. 157

క. వెరవునఁ బ్రత్యంగంబును
బరిపాటిన్ జిగులు నిగుడఁ బరిపరిగతులన్
బరిమర్దింపుచు సీకా
యరసంబున జిడ్డుఁ దిగిచె నతివిమలముగాన్. 158

క. మలయజము కుంకుమద్రవ
కలితంబుగఁ జేసి యంగకంబుల నెల్లన్
గలయఁగఁ బన్నీ రెడ నెడఁ
జిలుకుచు నలుఁగిడియె నొక్కచెలి నెయ్యమునన్. 159

క. హిమవారిపూరమిళితము
కమలజముఖపుష్పగంధకలితమునై హే
మమణికలశపూర్ణంబగు
యమునాతీర్థమున జలకమార్చిరి కణఁకన్. 160

క. జలకం బాడిన తుది న
న్నెలఁతుక తనులతిక జిగులు నిగనిగనిగుడన్.
జెలువారెన్ బులుగడిగిన
వలరాయని కలికి మెఱుఁగువాలుం బోలెన్. 161

ఉ. సన్నుత నీలరత్నరుచిసంపదసొంపు హరింపఁజాలు న
క్కన్నియ వేణికాభరముఖంబునఁ జింపుపయఃకణావళుల్
కన్నుల కింపొనర్చె నవకంధరఖండమునుండి తొల్కరిన్
గ్రన్నన రాలు నచ్ఛకరకానికరంబులఁ గ్రేణిసేయుచున్.

వ. తదనంతరంబ తడివల్వ యూడ్చి ధౌతమృదులాంబరంబుల
మెత్తమెత్తన మేనితళ్లొత్తి కనకచిత్రితముక్తాఫలాంచలంబుల
పచ్చపట్టుపుట్టంబుఁ గట్టనిచ్చి హరిచందనగోరోచనాగరుప్ర
కల్పిత సురభిధూపంబునఁ బెన్నెఱులార్చి. 163

క. ఆమీఁద మేమరములగు
చామంతులు చెంగలువలు గ్రొ జాజులును దగన్
సీమంతమలర నొకతె స
తీమణికిం గొప్పు ముడిచె గ్రొ దృఢబంధముగాన్. 164

గీ. సజ్జకంబైన కమ్మని గ్రొ జాజిదండ
సుదతి కొప్పునఁ జుట్టినఁ గ్రొ జూడనొప్పెఁ
గామశబరుండు విరహిమృగ్రొగములఁదార్చి
పట్టఁ జీఁకటిఁ [1]గొనఁబోఁగు గ్రొ వాఱినట్లు. 165

గీ. తరళలోచన యొకతె గ్రొగేదంగిఱేకు
రాధికాదేవికబరిభాగ్రొరమునదోఁపె
నది ప్రమోదాబ్ధిఁదేల్చె నేగ్రొత్రాంబుజముల
జలదఖండంబున హిమాంశుగ్రొకళికవోలె. 166

క. దళదరవిఁదదళద్యుతి
గల రాధికనిడుదవాలుఁ గ్రొ గన్నులు నవక
జ్జలరేఖలుదీర్చినఁ గల
కల నవ్వొందొడఁగె నల్లగ్రొగలువలచెలువున్. 167

క. జలజాక్షియొకతె కరకౌ
శలమొప్పఁగ మణిశలాకఁ గ్రొ జక్కఁగ నునుఁగ్రొం
దళుకొదవఁదోమి రాధా
లలన చరణనఖరశిఖల గ్రొ లత్తుకఁదీర్చెన్. 168

---

1. చీఁకటిదసబొంగు వారినట్లు. మూ.

ఉ. ఈధవళాక్షిఁగూడి యెపుడేని వృథాకలహంబుతోడ న
మ్మాధవుఁడుండ నష్టతని మానమునున్నిరసింప మ్రొక్కినన్
బోధ మొనర్ప గేల్పఱచఁ బూనియునున్న విరౌద్రహాస్యముల్
రాధికకాళ్ల గోళ్ల నగఁ రాజిలె యావకరాగశుభ్రతల్.

ఉ. సంకుమదంబుఁ గుంకుమముఁ జందనమున్ హిమవారిధారలన్
బంకము చేసి వజ్రమణిపాత్రికలం దగనించి తెచ్చి యే
కొంకును లేక రాధకుచకుంభకపోలలలాటసీమలన్
బంకజనేత్ర యొక్కరితె పత్త్రిలతల్ విలిఖించె నేర్పునన్.

క. స్మరనగరరాజమార్గముఁ
బరిహాసము సేయు చిన్నిపాపటసిందూ
రరజంబుఁ దీర్చెనొకహిమ
కరమండలవదన రాధికకు బోట్లలరన్. 171

వ. తదవసరంబునఁ బ్రియవయస్యలు పసిండిబ్రాఁతల దంతపుం
బెట్టెలు దెచ్చి ముద్రలుదిగిచి తాళంబులూడ్చి పైమూఁకుళ్లు
వాయందట్టి ధగద్ధగితశుద్ధసువర్ణమణిమయంబులును వివి
ధవిచిత్రవిరచితంబులు నగు మనోహరమండనంబులు మెఱుఁ
గుతండంబునుంబోలెఁ గన్నులు మిఱుమిట్లుగొన నద్దేవిముం
దటం బెట్టి యలంకరింపందలంచి, 172

చ. పడఁతుకలప్డు రాధనవభాసురయౌవన విభ్రమంబు లే
ర్పడ ననిమేషదృష్టులఁ దిరంబుగఁ జూచి శిరంబులూఁపుచున్

దొడవులకెల్లనుందొడవు తొయ్యలిరూపము దీనికెల్లమై
నిడ నివివట్టిభారమని నింద దలంచిరి వానివానికిన్, 173

వ. ఇట్లు కొండొకవితర్కించి సంతసించి శుభకరంబుగాఁ దొడు
గుట యుచితకృత్యంబని మేలేర్చి క్రమంబున విభూషింపఁ
దొడంగి రప్పుడు. 174

క. సల్లలితకనకకటకము
వల్లవిపాదమునఁ దొడిగె వనితయొకతె రా
జిల్లెనది కామకల్పక
వల్లికిడినయాలవాల వలయము వోలెన్. 175

క. నవమణికాంచీసూత్రము
యువతినితంబాగ్రసీమ నొప్పారె మనో
భవుసిరియింటికిఁ గట్టిన
నవకళ్యాణార్హ తోరణంబును బోలెన్. 176

ఆ. కంబుకంఠికంబు కంఠసంవేల్లిత
భర్మసూత్రరత్న పదకమొప్పె
రతిలతాంతశరుల రమ్యలీలాయోగ్య
మయిన తూఁగుటుయ్యెలయును బోలె. 177

చ. ప్రసవశరున్ జగద్విజయపట్టముగట్టి నవీనమల్లికా
ప్రసవకృతస్రగావృతవిభాసురకాంచనరత్నకుంభముల్
పొసఁగఁగనిల్పిరన్నక్రియఁ బొల్తుకచన్నులు హారవల్లికా
విసరవిభూషితంబులయి వింతయువేడ్కయుఁగొల్పెఁ జూడ్కికిన్.

క. కోమలిధమ్మిల్లము చూ
డామణిఘృణికలితమై విడంబించెరమా
రామావల్లభకౌస్తుభ
దామోజ్జ్వలబాహుమధ్యతల సదృశంబై. 179

వ. వెండియుఁ గోమలపల్లవాగ్రంబుల మెఱయుతుహినకరకిరణకందళులచందంబునఁ జరణాంగుళిపఙ్క్తుల వజ్రఖండకాంతితరళితంబులగు పసిండిమట్టియలును, మకరకేతనకరిదంతకాండంబులఁ దొడిగిన కంకణంబులకరణిఁ జారుజంఘాగ్రంబులఁ బుష్యరాగరచితంబులగు పసిఁడిపెండెంబులును, సంఫుల్లహల్లకప్రసూనంబులఁ గ్రందుకొన్న రోలంబకదంబంబుల పగిది మృదులహస్తాబ్జంబుల నింద్రనీలమాణిక్యకలితంబులగు సువర్ణవలయాంగుళీయకంబులును గనకచంపకప్రసవోపరిభాగంబునఁ దొరఁగుప్రాలేయతోయకణంబుముఱిపెంబున నాసాగ్రప్రదేశంబున నాణిముంగరముత్తెంబును గనకసూత్రబంధంబులై ప్రేలు రతీమన్మథుల కేళీచంద్రవలయంబుల పోలుపునఁ గర్ణపాశంబులఁ బద్మరాగసంకలితంబులగు హాటకతాటంకచక్రంబులును, రతికామజాయాపతుల క్రీడాసౌధశిఖరంబుల నెత్తిన హేమకలశంబులరూపున శ్రవణోపరితలంబుల మణిమయంబులగు బంగారుకుంటెనకుచ్చులును, ప్రేక్షణీయంబులయ్యె. 180

గీ. లలనకర్ణావతంసోత్పలములఁ దగిలి
చూడనొప్పారెఁ దేంట్లు ప్రసూనధన్వి
యలిగి విరహులపైఁ బన్నినట్టి వెట్టు
క్రొవ్వులందిడ్డ నీలంపుగుండ్లనంగ. 181

గీ. రాధికాదేవి నవరత్నరచితమైన
నిలువుటద్దము పెట్టిననీడఁ జూచెఁ
దనకుఁ దనరూపు సరిచూపుఁ డనుచుఁ దెలుపు
పగిది నిజమూర్తి ముకురబింబమున వెలుఁగ. 182

వ. ఇట్లు సర్వాభరణభూషితయై వసంతసమయ కుసుమసమా
కీర్ణసుకుమారపారిజాతలతికయుంబోలెఁ జక్షురుత్సవంబైన
యమ్మచ్చెకంటిం జూచి నెచ్చెలులు పిచ్చలించి రవ్వాడు
కర్పూరనీరాజనంబులు సమర్పించి పుష్పగుచ్ఛంబులు ఫలం
బులు దర్శనంబిచ్చి పుణ్యపురంధ్రీజనులు గృహదేవతానమ
స్కారసమయంబని యత్తెఱవ కెఱింగించిన. 183

గీ. వనజరాగాలగోడుగుపావాలగిలుకు
చెలఁగి మరువింటిజఘుకులఁ జేయిఁబీవ
ఘననితంబపయోధరకలశభార
భరము గంభీరగమన సంపదలఁ బ్రోవ. 184

వ. అరుదెంచి తనకు మాధవుండు మగఁడుగా ననుగ్రహింపుఁ
డీయని యిలువేల్పులకుఁ బ్రాంజలియై తదీయప్రసాదదివ్య

కుసుమమాల్యంబులు ధరియించి జననికి ముత్తైదువలకుఁ బ్రణమిల్లి తత్కరార్పితశుభాశీర్వాదకలితంబులగు ముత్తెపుసేసఁబ్రాలుశిరంబునం దాల్చి యొక్కచంద్రకాంతవేదికఁ గనకపీఠంబునఁ గూర్చుండి ప్రియవయస్యాసహస్రనేత్రసహస్రపత్త్రిదళారాధనవిరాజమానలావణ్యలక్ష్మీనిభవాభిరామ యగు నక్కోమలి వల్లభాలోకనంబుఁ గోరుచుండె నవ్వేళ సహస్రగోపనృపవల్లభుండు హజారంబున స్వయంవరసంజ్ఞా భేరి వ్రేయించిన, 185

గీ. శ్రావ్యమగు తత్స్వయంవరసమయ పిశున
చారుమధురగభీరభేరీరవంబు
చెవులుసోఁకిననుత్ఫుల్లచిత్తులగుచు
రాఁ దొడంగిరి నిఖిలభూరమణసుతులు. 186

సీ. పూర్ణేందుమండలస్ఫూర్తివిడంబించు
ధవళాతపత్రసంతతులు వెలుఁగఁ
జారుమరాళపక్షచ్ఛవిఁ దళుకొత్తు
ప్రవిమలచామరప్రతతులడర
నవతటిల్లతికల నవఘళించెడు మేని
తళుకులమదవతుల్ బలసికొలువఁ
బుష్పితవాసంతభూరుహంబులుఁబోలెఁ
బసిఁడితొడవుల భూపములు మెఱయఁ

తే. గలితమృగమదకాశ్మీర కల్పితాంగ
రాగగంధప్రవాహముల్ గ్రమ్ముకొనఁగఁ
జెంగలించిన స్వయంవర రంగమునకు
రాజు లేతేర నొప్పెనా రాజవీథి. 187

చ. పొరిఁబొరిరాలు రాజకుల భూషణ హేమరజోవితానమున్
గరిగమనాసహస్రముల గండతలంబులయందుఁ జిందు చెం
దిరమును దోరణప్రసవ నిస్సృతచారుమరందధారలన్
గరఁగి పదప్రఘట్టనలఁ గర్దమమయ్యెఁ బురంబు వీథులన్.

వ. ఇట్లు నానావిధవైభవంబులం జనుదెంచి తత్స్వయంవర రంగమహీమండలంబునఁ గట్టాయితంబులైన పసిండితమ గంబులెక్కి. 169

సీ. కురుకులేశ్వరు కెలంకున మాళవేంద్రుండు
మాళవేంద్రునిదండ మగధవిభుఁడు
మగధసర్వంసహా మండలేంద్రునియొద్దఁ
జోళభూకాంతుండు చోళనృపతి
దాపునఁ బాండ్యక్ష్మాపతి పాండ్యభూ
పతిప్రాంతమున సింధుభర్తసింధు
పతిసమీపమ్మునఁ బాంచాలభర్త పాం
చాలుని కెలనఁ గోసలవిభుండు

తే. గదిసి కూర్చుండి యైశ్వర్య గర్వశౌర్య
విభవబలముల నొక్కింత వెలితివడక

శైలతటముల మృగరాజసమితిఁ బోలె
నొప్పి రొప్పులకుప్పలై యొకరికొకరు. 190

వ. మఱియు నంగవంగకళింగగాంధారసౌవీరసూరసేనకరూశకు
రుకుంతలావంతిలాటచోళమత్స్యమద్ర కాంభోజబర్బరవిద
ర్భకొంకణకుంకణత్రిగర్తనేపాళఘూర్జరప్రముఖదేశాధీశ్వరు
లును, సరససల్లాపబహుమానంబులం గలసిమెలసి తగు తె
ఱంగుల సుఖాసీనులై యుండి రంకుఁ గొందఱు బిరుసుమ
గలు మగఁటిమి చూపి మేము మేము కన్యకం బరిగ్రహింతుమని
మాత్సర్యకుటిలబుద్ధియుద్ధసన్నద్ధులై బలంబులఁ గెలంకుల
ననువుపఱచుకొని హయగజారూఢులై యుండి రట నున్న
యీసర్వంబును జారదృష్టి నెఱింగినవాఁడై కంసుఁడు రోష
విషాదవిహ్వలహృదయుండై స్వయంవరసమయంబున రా
ధామాధవులం బట్టుకొని ఖ్రింగిరమ్మని ప్రేరేచి పంచిన
హయగ్రీవుం డనురక్కసుండు నిజమాయాబలంబున నపూర్వ
చిత్రరూపవర్తనంబులఁ బొలుపారు చతురంగబలంబు లనే
కంబులు గల్పించుకొని మనోవేగంబునవచ్చి రాజరూపం
బున నలంకారభాసితుండై వారిలోనం గలసి యొకయెడ
నెడరు వేచియుండె వెండియు. 191

సీ. బహురత్నకాంతిసంపదపొంపు గాన్పించు
[1]బర్హదామము మౌళిఁ బ్రజ్వరిల్ల

1. బహుళి దామము—మూ.

రాజార్కరుచులఁ దిరస్కరించెడు శంఖ
చక్రాంశు లాశల సంస్పృశింపఁ
బారిజాతద్రుమప్రసవమాలిక పెన్ను
రంబున మకరందరసముఁ జిలుక
మెఱుఁగుఁదండంబులఁ గిఱికొల్పు పీతాంబ
రము కటిస్థలమున రంగుమీఱ
తే. నలికమునఁ గల్కిమృగమదతిలక మమర
గండతలమునఁ గుండలకాంతులొలయ
జలజనేత్రుండు బలభద్రసహితుఁ డగుచు
వచ్చె గోపాలసుతులు క్రేవల నటింప. 192

క. మదవతి యొక్కతె కృష్ణున
కెదురుగఁ జనుదెంచిచూచె నిఱిచన్నులు ప
య్యెదజాఱి మీఱఁ జక్రియు
ముదమున నవి పూర్ణకుంభములుగాఁ జూచెన్. 193

ఆ. పద్మనాభుమీఁదఁ బర్వ వల్లవిచూపు
లెల్ల రాజకోటి నీడవిడిచి
మెలమిఁ దియ్యనీటికెదురెక్కుమత్స్యంబు
లుప్పునీరు దొఱఁగు[1] నుపమపరఁగ. 194

ఉ. కారుమొయిళ్లనలసిరికాయముఁ దాల్చెనొ కాక నవ్యశృం
గారరసంబుచేఁ గరడుగట్టెనొ కాక మనోజమోహగం

1 నుపమ పరదు ...మూ.

భీరతనూవిలాసములఁ జీల్చెనొ నాఁగను మర్లుగొల్పె నం
భోరుహనేత్రుదివ్యతనుభూతి విలోచనవత్సరంపరన్. 195

వ. అందు. 196

సీ. ఏలనాయావ నంబీయావనోద్దాము
నెలయించికనుమరుల్ గొలుపకున్న
నేల నావిభ్రమం బీవిభ్రమాకారు
దీకొనివెనువెంటఁ ద్రిప్పకున్న
నేలనాచతురత్వ మీచతురశ్రేష్ఠు
బహుకేలిగతులలోఁ బఱుపకున్న
నేలనామధురోక్తులీమధురాలాపు
చెవులకు నమృతంబుఁ జిలుకకున్నఁ

తే. గలికితనమేలయీకల్కిఁ గరఁపకున్న
దిట్టతనమేల యీదిట్టఁ దేల్పకున్న
ననుచు విస్రస్తతనువులై యబ్జముఖులు
మాధవునిఁ జూచి వాంఛాబ్ధిమగ్నలైరి. 197

వ. ఇట్లు జగన్మోహనాకారం బగుచెలువంబున నెల్లనారియుల్లం
బులుం బల్లవింప నావల్లవవల్లభుండు చనుదెంచి వికచపు
ష్పమంచాగ్రంబున నగ్రజుండును దాను ననర్ఘముక్తాఫల
మాలికాభిరామంబులగు మయూరచ్ఛత్రంబులక్రీనీడ విశ్ర
మించి పరమయోగిని నాకర్షించుమహామంత్రసిద్ధుండునుం
బోలె రాధికరాకఁ గోరుచుండెనప్పుడు. 198

క. జలజాతహితునిరుచులఁ గ
ళలడంగినరాజమండలంబునుబోలెన్
జలజోదరువిభ్రమలీ
లలఁ బోలుపతిరాజమండలము గడుమాసెన్. 199

శా. హేలామగ్నఘునమ్ముకుందుఁ గని యెంతేఁ గంది తన్మేదినీ
పాలాగ్రేసరులు స్ఫురించునిజసౌభాగ్యంబు నిందించి లో
లోలజ్జం బెసఁ గొంచు రాధపయిఁ గీకల్గొన్నట్టి యాశాలతా
జాలచ్ఛేద మొనర్చిరుల్లముల మాత్సర్యంబు సంధిల్లఁగన్.

వ. ఆసమయంబున.

గీ. బ్రహ్మరుద్రాది విష్ణులు భారతీశ
వారమాయుక్తులయి పయోవాహవీథి
నోలిఁ గొలువుండిరాలోకనోత్సవమున
నార్యగణభాగవతవర్గ మలరికొలువ. 201

చ. హరిదహనాంతకాసురపయఃపతి మారుతయక్షరాణ్మహే
శ్వరులు గజాజసైరిభనృవారిధరైణతురంగ నందికే
శ్వర కృతవాహులై కులిశశక్తిగదాకరవాలపాశము
ద్గర పరిఘత్రిశూలములు దాలిచివచ్చిరి చూడ వేడుకన్.

సీ. శేషాదిఫణులు, వసిష్ఠాదిమునులు, న
ర్కాదిగ్రహములు, రంభాదిదేవ
మానవతులుఁ, జిత్రసేనాదిగంధర్వ
నాయకోత్తములును నారదాది

పరమయోగీశ్వరప్రకరంబులును, నరుం
ధత్యాది పుణ్యకాంతలును, దివిజ
సరిదాదినదులు, నశ్వయుగాదితారలు
పారిజాతాది కల్పతరువులును

తే. నశ్వనీదేవతలును నింద్రాదిదేవ
తలును దర్శింపవచ్చి సంతస మెలర్ప
నిండియుండిరి యాకాశ మండలమున
వరణవిభవోచితాలాప వర్ణనముల. 203

వ. సకలదేవతావ్రాతంబులుం గొలువనొప్పు నా హరిహరబ్ర
హ్మలపేరోలగంబు పేర్కొన నరిదియయ్యె నిట్లు భూనభోం
తరంబుల నేకోత్సవంబై యుండె నప్పుడమ్మహారాజమండల
మధ్యంబునఁ దేజరిల్లు రాజీవలోచనుచెలువంబుఁ జంద్రి
కారసంబుఁ గ్రోలుచకోరంబులునుం బోలె ననిమిషకాంతల
చూపులు చూఱవట్టుచుండె నయ్యెడ. 204

క. కలితధ్వజాంశుకంబులు
బలుపై దివినుండి యాతపముదొలఁగింపన్
గలువడముల పూదండల
వలపున వలిగాడ్పు లెల్ల వారిందనిపెన్. 205

వ. అంతసహస్రగోపకుండు కన్యారత్నంబును దోడ్తెండని సంగా
తకత్తెలవర్గంబుల నియోగించిన. 206

సీ. పసిఁడిగేదఁగిఱేకు కపలకలు హత్తించి
యబ్జకర్ణికలఁ గోళ్ళనువుపఱచి
పద్మకోరకముల పైఁడిగుబ్బలునించి
మొల్లపూమొగ్గల మొగడలిచ్చి
కురువేళ్ళ గొజ్జంగకుచ్చులు సమకట్టి
పల్లవంబులవ్రాఁత పలకదీర్చి
బొండుమల్లియపువ్వుదండలు గీలించి
తగఁబగడపుఁదీఁగె దండనిలిపి
తే. కమ్మచేమంతిపువ్వుల కడలజాజి
పాన్పుపొందించిచెంగావి పైనమర్చి
పాలకీయొక్కటాయ త్త పఱచితెచ్చి
తరుణిముంగలనిడిరి నేత్రావులలర. 207
వ. ఇట్లు ముందటఁ బాలకీనిల్పి కరంబుమొగిడ్చి. 208
క. నందజుఁడాదిగఁ గలనృప
నందనులేతెంచినారు నలినాక్షి భవ
త్సౌందర్యవాగురందగి
లం[1]దఱువలలోని జలచరావలిపోలెన్. 209
వ. అయిననందు నీకృపాలక్ష్మికిఁ బాత్రంబగు పవిత్రమూర్తి
మదనగోపాలచక్రవర్తిగాక వేఱొకండు గలుగనేర్చునేయని
తన్మనోరథంబు సూచించి దేవీ! నిన్నుం దోడ్తెమ్మని జన

1. అందలబలువైన... మూ.

కుని యానతియమ్మె విజయం చేయుమని విన్నవించిన నమ్మధుకోక్తులకు వికసించి సిగ్గులగ్గు దేరు మెఱుంగుఁ జూపులకలికితనంబు నిలుపుకొనుచుఁ జెక్కులఁ జిన్నివెన్నె లనగవు తొంగలింప సంగడికత్తెలకు భ్రూవల్లీవేల్లనంబున గమనోన్ముఖత్వం బెఱింగించి మంగళతూర్యంబులు చెలంగఁ బువ్వుఁబాలకియెక్కి యక్కన్యకాతిలకంబు లీలారవిందసుం దరకరారవిందయై కదిసివచ్చునపుడు. 210

గీ. విమలకర్పూర తాళవృంతములు ధవళ
చామరంబులు మణిమయచ్ఛత్రములును
దాల్చి సౌవర్ణకంకణధ్వనులు చెలఁగఁ
గుబ్జెతల్వచ్చి రిరుగెలంకులను గొల్చి. 211

వ. ఇవ్విధంబున సఖీమండలపరివృతయై యెడనెడ నమృత పూర్ణకలశంబులును సాధ్వీజనంబుల నాలోకింపుచుఁ గొన్ని వాకిళ్ళు గడచి వచ్చి యవ్వల్లవీరత్నంబు వల్లభదర్శనా వసన్నసమయంబగుటం జేసినంతో షభయలజ్జారసంబులఁదోఁగి చిత్తంబు జీరువాఱుచుఁ జన్నుఁగ్రేవలు గరుపాఱ నేచందం బునఁ బ్రాణేశ్వరు వరించుదాననో కోయని తత్ప్రకారంబు లుగ్గడింపుచు. 212

సీ. వ్రీడ లోఁగకచొక్కు వీడిచినందకు మారుఁ
జూడుఁడీ నాకనుకేచూపులార

గడగడవడఁకి వెన్కకుఁ బోకధృతిఁ జక్ర
ధరుఁ జేరుఁడీ నాపదంబులార
జడియక నిగిడి కంజాతనేత్రునిఁ జెట్ట
వట్టుమీ నాపాణిపల్లవంబ
యడఁకువమాని పద్మాక్షుచంకిట నిఱి
కుండుమీ నాకటిమండలంబ
తే. యతనిచెలువంబు నతని నెయ్యంబు మ్రొక్కు
నతని కేశగ్రహణకేళి నతనిచారు
నిశితనఖరాంకకలనలు నేఁడులంచ
మిత్తునతనికి దేవినై యేనుమీకు. 213

వ. అనిపలికి తనకు నొయ్యొయ్యనఁ బ్రౌఢవయస్యలు స్వయం
వరసమయోచితకృత్యంబు లుపదేశింప వినుచు హజారం
బుగడచి వచ్చెనప్పుడు. 214

గీ. జలదమండలి వాసిన చంద్రరేఖ
కరణి గేహంబు వెలువడి కాంతులొలయఁ
బాలకీయందుఁ దానొప్పెఁ బద్మగంధి
లోలకల్లోలడోలమకరాళివోలె. 215

సీ. కలకలమనెడు నెచ్చెలుల నెమ్మోములు
వికసిననెత్తమ్మివిరులుగాఁగఁ
దనుఁ జూచిసిగ్గున ముణుఁగుదేవాంగన
లవిలోచనములుత్పలములుగాఁగ

మదనాగ్నిదరి కొని ॥ మండు కాముకులచి
త్తంబులు సూర్యకాంతములు గాఁగ
జగదేకవంద్యుఁడై ॥ నెగడు యశోదాత
నూజుండు లోకబంధుండు గాఁగ

తే. స్వపదయావక మాతపచ్ఛాయమెఱుపు
గాఁగ విలసిల్లె సకలలోకప్రియైక
దర్శనోత్సవమగుట రాధానఖాల
లామమభినవ [1]దినముఖలక్ష్మివోలె. 216

వ. ఇట్లు చనుదెంచి వాహనంబు డిగ్గి,... 217

గీ. నిఖిలజనములచూపులు ॥ నిండఁ బర్వ
యవయవశ్రీల గిఱికొని ॥ యాఁకుచుండఁ
దేంట్లు వాదివిన లేఁబువ్వఁదీఁగవోలె
మానవతి నిల్చెనాస్థానమండపమున. 218

సీ. కోమలకుంకుమాంకూరంబులని పాద
సురుచిరాంశులు దెంపఁ ॥ జూచువారుఁ
బైఁపయిఁ దొరఁగెడు ॥ పసిఁడిపూళ్లని తను
ప్రభలకు దోసిళ్లు ॥ పట్టువారు
నాణెము త్రెపుఁజేరులని దృక్పరంపరల్
సంస్పృశింపఁగఁ జేయి ॥ సాఁచువారు
నెలచందురుం డుదయించెనంచు లలాట
మునకుఁ గానుకలెత్తి ॥ మ్రొక్కువారు

1. దానప్రతి. మూ.

తే. నైరియాస్థానమునఁ గల్గు నఖిలజనులు
సకలలోకైకవిజయ దీక్షాధురీణుఁ
డైన పుష్పాస్త్రసమ్మోహనాస్త్రమనఁగ
నెగడు రాధిక చనుదెంచి నిలుచునపుడు. 219

వ. ఇట్లు నిలిచి యమ్మహాసభామండపంబున సాక్షాత్కారం
బువహించిన జగన్మోహనలావణ్యాధిదేవతయునుంబోలె న
పూర్వసందర్శనానందసంధానహేతువై విద్యుద్దండవిలాస
పాండిత్యంబు విడంబించు నిజతనులతావిస్తీర్ణప్రభామండల
ధాళధళ్యంబులం గన్నులు మిఱుమిట్లుగొలుపుచున్న కన్యా
తిలకంబుం జూచి కౌతుకాశ్చర్యమగ్నంబగు మనంబు పరి
పక్వఫలంబునుంబోలె రసమయంబై యుండ వేపమాన
మౌళిమండలులగుచు భూమండలేశ్వరులు నాసికాగ్రనిహి
తాంగుళీపల్లవులై యిట్లనిరి. 220

ఆ. తియ్యవిలుతు కామధేనువు మరురాచ
సిరి మనోజువిజయచిహ్న మతను
మంత్రశక్తి కంతుయంత్రాధిదేవత
యిదియ కాక కలదె యింకనొండు. 221

క. మేలిమియగునవజలద
శ్రీలచెలువు గూడఁదిగిచి చేసెఁ జుమీ యీ
నీలాలకలోలాలక
జాలకమంజరులు ధాతచాతురి మెఱయన్. 222

ఉ. వెన్నెలపాలవెల్లిఁ బ్రభవించిన మీఁగడనిగ్గుఁ దీసి సం
భిన్నపయోజగర్భమునఁ బెట్టితదీయవిరోధదోషమున్
గ్రన్నన మాన్చిసంతత విలాసవికాసముగల్గ బ్రహ్మ యీ
కన్నియ మందహాసరసికంబగు మోము సృజించెనేర్పునన్.

ఉ. ప్రాంచదిభేంద్రదంతరుచిరద్యుతిపూరము చిల్కయుల్లస
త్కాంచనచంపకప్రసవకంచుకముల్ సతిచెక్కుదోయిగా
నించిమెఱుంగుఁ దీఁగెజిగినెక్కొనఁ దోమెనో ధాత లేకయీ
మించుమృదుత్వమున్ ననుపు మేలిమియుంగలుగంగ నేర్చునే.

సీ. మానవా[1]రాకరోన్మాథి మందరంబు
ధై[2]ర్యకందళనిశితకుద్దాలధార
[3]మాంద్యకంచుకకర్తరిమహితబోధ
వనజచంద్రిక యీయింతివాలుఁ జూపు. 225

ఆ. లలితనీలమణిశలాకనా రనుపేర
నిలిపెఁ గాక నలువ నిలుపఁడేని
గురునితంబబింబకుచకుంభభరమున
వెలఁది యసమానడుము విఱుగకున్నె. 226

సీ. కవగూడియుండు జక్కవలసౌభాగ్యంబు
ఫలపూరఫలముల నిలిచెనేని
ఫలరసంబులు చిల్కు చిలుకపలుకులు ముద్దు
వీణెయం దావిర్భవించెనేని

1. వారాకలోన్మాది. 2. దైత్య 3. మంద్ద. మూ.

యమృతంబు స్రవియించు హిమధామరుచిరాజి
కలువఱేకులయందుఁ గలిగెనేని
మొనసినీడలు దోఁచు ముకురబింబము త్రేట
వికచాబ్జమున సంభవించెనేని
తే. పడఁతిబంగారు చన్నుగుబ్బలకుఁ దియ్య
పలుకులకు సత్కటాక్ష దృక్పంక్తులకుఁ బ్ర
సన్నముఖమండలమునకు సాటిసేయఁ
జెల్లుఁ బ్రత్యేకసమయుక్తి చెల్లదెపుడు. 227
ఉ. లేఁ గురులింద్రనీలరుచిరేఖలు, నవ్యసుధారసంబుపై
మీఁగడలప్పమోవి, నునుమించులకుప్పలు చన్నుదోయి, మై
తీఁగ మెఱుంగు, చారుకటిదేశము పువ్వులగద్దె, యారుకా
లాగరురేఖ, యింతినిలువంతయుఁ జక్కెరరాసి యేమనన్.
ఆ. కాంతజఘనసీమఁ గంట బ్రహ్మముఁ గంట
యింతి సంప్రయోగ మింద్రభోగ
మబలమోవిఁ గ్రోలుటమృతంబుఁ గ్రోలుట
నీరజాక్షి చెలిమి నిధులకలిమి. 229
సీ. ఈయింతిదరహాసమెవ్వనిపైఁ బర్వ
నఖిలదిక్కులఁ బర్వ తనికీర్తి
యీరామమెవ్వనినేలు నాతండేలుఁ
ద్రిభువన సామ్రాజ్య దివ్యపదవి
యీబాలజవ్వనంబెవ్వనికబ్బు నా
తనికబ్బు సర్వనిధానములును

నీ కాంత యెవ్వని ✱ నేకాంతరతిఁ దన్పు
నతఁడు చిదానంద ✱ మనుభవించు

తే. నీతలోదరి కరుణకు ✱ నెవ్వఁడర్హుఁ
డతని మన్ననఁగోరుదు ✱ రమరముఖ్యు
లీచకోరాక్షిపదధూళి ✱ యెవనియలిక
మంటునాతనిసోఁక ✱ దనంగపీడ. 230

క. మధురాధరాధరీకృత
మధుధారామిక్షు నీకకోమలనేత్రఁగళా
నిధికిం బురు షో త్తమునకు
విధాతసృజియించె నొక్కొ ప్రవీణత వెలయన్. 231

వ. అని సాత్త్వికభావకలితలలితశృంగారచేష్టాకులమనోహరా
కృతులై యమ్మదవతీరత్నంబు కెలంకుల, 232

క. పులకలు దోర్దండంబులఁ
దిలకింపఁగ నొక్కవసుమతీవరతనయుం
డలవోక మాదిఫలమన్
ఫలమునఁ జిన్నారినఖరపంక్తులు నిలిపెన్. 233

క. నూనూఁగుమీసములపైఁ
జేనించి లతాంగిమేనిచెలువంబునఁ జూ
పానుకొలిపి మ్రాన్పడియొక
భూనాయకుఁ డుండెవ్రాఁతబొమ్మయుఁబోలెన్. 234

క. నరనాథసూనుఁ డొక్కఁడు
వరమణిమయవలయకలరవంబులు చెలఁగన్
సరసతఁ బూబంతాడెన్
బొరిఁబొరిమైఁ జెమటగందవొడినిగురుపుచున్. 235

ఉ. ఇమ్మున మేనిపంక మొకయెత్తునఁ ద్రోయుచు మ్రోలఁ బైపయిన్
ద్రిమ్మరి మిండతుమ్మెదలుతీఁగెలు గట్ట మధూళిపూరముల్
గ్రమ్మెడుపువ్వుఁ గోలనృపకాంతుఁ డొకండువినోదలీలమైఁ
జిమ్మెఁ గరాంగుళీయకవిచిత్రమణిప్రభలుల్లసిల్లఁగన్.

వ. వెండియుం బెక్కువికారంబుల విలాసంబులు చూపుచుఁ బరిభగ్న[1]వ్రీడానురాగఘట్టితాభోగంబగు మనంబుతో రాగరసరంజితంబును లోలదృగ్విన్యాసంబును బహురూపచేష్టాకలితంబును గృతకరకంకణఘలఘలాత్కారంబును మోహయవనికాక్రాంతంబును నై మదనమాయానాటకసద్విధానరంగమండలతాండవలోలంబగు నర్తకచక్రం బను భావంబు దోఁప నప్పుడప్పెనురాచకొలువు చెలువారె నాసభాసౌభాగ్యంబుఁ గనుంగొని సహస్రగోపాలుండు తనమనంబున. 237

సీ. దేవతామూర్తు లీనరదేవవరులు
వీరికులరూప విక్రమవిభవగతులు
తగుతెఱంగులఁ గన్నె చిత్తమున కెక్క
నేర్పరింపఁగఁ జాలువా రెవ్వరొక్కొ. 238

---

1 వ్రీడారదాగఘట్టితా...మూ.

వ. అని సాంశయికభావంబుననున్న యతని తలం పెఱింగి సర్వాంతర్యామినియుఁ దత్ప్రయోజనసంధానహేతువునగు బ్రహ్మాణి సకలవిద్యావైశారద్యంబును నశేషభాషావిశేషనైపుణ్యంబును సుధాకల్పజల్పపాండిత్యంబును గామకళారహస్యాంతర్వాణిత్వంబును జతుర్దశభువనవ్యాపారజ్ఞానకలనయుం గలిగి భూతభవిష్యద్వర్తమానసమయభంగు లెఱింగిన ప్రౌఢయుఁ గూర్మిచెలికత్తెయునగు తన కెంగేలి ముద్దుఁజిలుకం జూచి తదభిప్రాయం బెఱింగించి యిట్లనియె. 239

క. నా చేయంగల పనియిది
నీచే నొనరింపవలసె నిఖిలహితముగా
వేచని రాధాకన్యకు
వాచాకౌశలము చూపవలయును నీకున్. 240

చ. పరువడి పేరుపేర్వరుసఁ బార్థివసూనులనెల్లఁ జూపి త
ద్గరిమలుఁ దత్కులస్థితులుఁ దద్భుజవిక్రమరూపశీలసుం
దరతలుఁ దత్ప్రభావములుఁ దద్విషయంబులు నాదిగాఁగ ద
త్పరమతిఁ జెప్పుమీ యబలకు భావముభంగి యెఱింగి నేర్పునన్.

వ. అని యానతిచ్చిన జననీ! మహాప్రసాదంబని మ్రొక్కి తచ్ఛాసనంబు శిరంబునఁ దాల్చి యద్దేవి వీడ్కొని, 242

గీ. రాధికాకన్యపెండ్లికి రాజులెల్ల
నరుగుదెంచినఁ దాను రాజపుటఁ జేసి
శశి పురారికపర్దదేశమునుండి
వచ్చెనోయన వెలిచిల్క వచ్చె మెఱసి. 243

సీ. కలికిపాదాంగదకేఘులఘులాత్కృతికి మి
న్నేటిహంసములు మా తెలుఁగుచూప
సురలు పైఁ గురియు పూసోనల ననుగాడ్పు
సోఁకితెక్కలపొది రేకులెత్త
లలితప్రడీనలీలావిహారంబు
లందందఖగశ్రేణు లభ్యసింప
స్వచ్ఛమూర్తిచ్ఛాయ చంద్రిక నవియుబ్బి
వెన్నెలపులుఁగులు మిన్నుముట్ట
తే. నభ్రఘంటాపథంబున నరుగుదెంచి
యఖిలజనములు నచ్చెరు వందిచూడ
నతులశుభమూర్తియగునా సహస్రగోపు
కరతలంబుననిలిచె నా కలికిచిలుక. 244

వ. ఇట్లు నిలిచి, 245

క. నీతలఁ పెఱిఁగి సరస్వతి
భూతలవరచంద్ర నన్నుఁ బుత్తేరనతి
ప్రీతిఁ జనుదెంచితిని నీ
కూఁతున కెఱిఁగింతు రాజకులలక్షణముల్. 246

వ. అదెనభోమండలంబున మహర్షి గంధర్వగరుడకిన్నరయక్షా
ప్సరోగణంబులు నింద్రాదిదిక్పాలురుఁ గొలువ ననుకంపా
సంపన్నులై కొలువుచేసి హరిహరబ్రహ్మలు ప్రియవనితా
సమేతులై నారదవీణానాదంబున నానందింపుచు నీమహా

త్సవంబుఁ జూచుచున్నవారు. నీభాగ్యంబునకుఁ గొలంది యెన్నంగలదె? మహావీరశైవశ్రేష్ఠుండవు. సత్యసంధులయెడల వేల్పులు మిత్త్రిభావంబున వర్తింతురనుట నీయందు సుప్రసిద్ధంబయ్యె. నన్ను వాణీకరపంకజపంజరంబుల విహరించు దివ్యకీరరాజంబుగా నెఱుంగుము. 247

క. అని పలుకఁగ నప్పలుకులు
తనకర్ణపుటముల నమృతధారలగతి ని
ల్చిన వేపమానమణికాం
చనమకుటముతోడ వినయసన్నిహితుండై. 248

వ. అద్దేవఖగరాజంబుఁ బరమదేవతాబుద్ధి భావించి తనహస్తతలంబర్హపీఠంబు గావించి యిట్లనియె. 249

సీ. వేదాంతరాద్ధాంత విద్యావిశేషంబు
నీచేఁ బ్రబుద్ధులు నేర్చికొంద్రు
శారదాదేవితో సకలశాస్త్రంబులఁ
జర్చింపనేర్చిన చతురమతివి
దిక్పాలకాంగనల్ తియ్యన నీకల్కి
పల్కులునేర్చియే ప్రౌఢలాట
భవదీయసంతతి ప్రాభవంబునఁగాదె
యతిరథుండౌట పుష్పాయుధుండు

తే. పారిజాతఫలంబులు ప్రతిదినంబు
దివ్యవనలక్ష్ములర్పింపఁ దృప్తిఁబొంది

యుపనిషత్పంజరంబున నొప్పుకీర
రాజకులపాళి నిన్నెట్లు ప్రస్తుతింతు. 250

క. నినుబోఁటి వారిచేతఁ
ఘనబహుమానంబు వడయఁగాఁ గంటి జగం
బున వన్నెకెక్కె నాకుల
మును వంశము రాజవర్గములలో నెల్లన్. 251

వ. అని యనేకవిధంబుల నభినుతించి తనుపదేశంబున గురుజనానుమతంబునఁ బురోహితాది భూదేవతాపూజావిధానంబు లాచరించి తదాశీర్వాదనాదంబులతోఁ గూఁతుచేతికి మధూకపుష్పమాలిక యిప్పించి లోకోత్తరచరితుండును మనోహరాకారుండునునగుపురుషోత్తము వరియించుంగాకని దీవించినఁ దచ్ఛాసనంబునఁ గన్యారత్నంబునకుఁ బ్రాణసఖియైన ముకుందిని యక్కీరరాజంబుఁ దనకరంబున నిడుకొని యద్దేవితోడఁ గూడి చతురంతయానంబెక్కి రాజసభామధ్యంబున నిలిచె నప్పుడు శుకవధూరత్నంబు చతురహరిదంతకాంతభూకాంతబృందారకనందనులం జూచి యయ్యాబల కిట్లనియె. 252

మ. తరళేందీవరనేత్ర చూడుమిదె సప్తద్వీపసర్వంసహా
వరచంద్రావళి నేతదాఢ్యగుణముల్ వర్ణింప వేవేలు వ
త్సరముల్ వట్టును వాణికైన ననినన్ శక్యంబె వాక్రువ్వ నె
వ్వరికిందూకొని యైననేనొకగతిన్ వాగ్వైఖరుల్ చూపెదన్.

ఆ. ఇట్టి రాజసూనులెల్ల నీయడుగుఁ గెం
జిగురు లలితవీథిఁ జేర్పఁ గోరి
తగిలియున్నవారు తరుణి నీకరుణకుఁ
బాత్రమూర్తి యీనృపతియె కాని. 254

వ. అని యుల్లాసవాక్యంబుల నవ్వల్లవియుల్లంబుఁ బల్లవింపఁ జేయుచు మెల్లన నవ్వాహనం బొక్కమహీవల్లభుం డాయ సమకట్టి యాదిట్టచిలుక యిట్లనియె. 255

క. ఇభగమనాచూడామణి!
విభాకరాన్వయుఁడు లాటవిభుఁ డితని న్ని
యభినవదృగమృతధారల
నభిషేకముసేయుమా దయారసమతితోన్. 256

శా. ఏతద్దివ్యదుదారదోరసిమరాళేంద్రంబు దృప్యద్భుజా
రాతీరాధవకంధరాంబుజలతావ్రాతంబు ఖండించుఁ బ్ర
స్ఫీతాసృగ్రసధారలొల్క రణరాజీవాకరశ్రేణులన్
బ్రీతి న్వీరరసాంబులోలలహరీప్రేంఖాళులం దేలుచున్.

వ. అని వెండియుఁ దద్గుణంబులు విస్తరింపఁ దలంచి యాదంటపులుఁగు పరమవిద్వలగ్నంబై యల్పవిషయరసంబునకుం జాగనియోగిహృదయంబునుంబోని యమ్మానిని యుదాసీనంపుఁ దలంపులం దెలిసి వాహనభారకులకు సన్నసేసి యచ్చోటు వాసి వేఱొక్క రాకుమారునికడకు వారినిధానమధ్యంబున దైవయోగంబునం జేసి నిరర్థకద్వీపంబు చేరిన

నావఁ గర్ణధారుం డితరద్వీపంబునకుంబోలె నయ్యంగవం
గొనివచ్చి యతనింజూపి యిట్లనియె. 258

క. కుంతలభూపతిఁ డలి
కుంతల! ప్రమదాహ్వయుండు కుసుమాయుధవి
ద్యాంతర్వాణి యితని నీ
యంతఃకరణమున నిలుపు మాదరలీలన్. 259

చ. కెరలియితండు దిగ్విజయకేళియొనర్చెడువేళలందుఁ ద
త్సరణి మదా[1]వళావళి మదద్రవపూరపరంపరల్ విని
ర్భరసరిదాకృతింజని యపాంపతి కిం పొనరించు వైరిభూ
వరతరుణీదృగశ్రుజలవాహినులొక్కటఁ దమ్ముఁ గొల్చిరన్.

క. దేవులు పెక్కండ్రీనర
దేవమణికి నైన నీవు దేవివగుదు తా
రావర్గములో రోహిణి
దావిధునకునైన యట్లు తామరసాక్షీ. 261

వ. అని యప్పల్లవాధర యొల్లమి తన్మందహాసలేశంబున నెఱింగి
యింగితవేదియగు నక్కిరంబు తదనంతరరాజమంచమార్గం
బునకు నియోగించిన వేగవశంబునఁ గుటిలగతిం బాఱి గండ
శైలంబు దాఁటి మరలి యథాపూర్వంబునఁ బ్రవహించునదీ
ప్రవాహంబునుం బోలె వాహనంబు చనియె నంతనమ్మహీ
కాంతునింజూపి యిట్లనియె. 262

---

1 శావధి...మూ.

ఉ. వారణభేది యీనృపుఁ డఁ వారణదోరసిధారవైరిరా
డ్వారణకుంభకూటములు వ్రయ్యలుసేసి తదంతరాళము
క్తారుచిరాక్షతాంజలు లుదారతమాళి నలంకరించి గం
భీరజయోందిరారమణిఁ బెండిలియాడు రణాంగణంబునన్.

క. పోరాటల వేఁటల నీ
ధారణిపతి మత్తకరులఁ దనభుజశక్తిన్
దారించుకతన నితనికి
వారణభేదిత్వ మొదవె వారణయానా. 264

క. వరియించు మితని నేత
త్కరభిన్నద్విరదదంతదళతాటంక
స్ఫురదంశుజ్యోత్స్నావళిఁ
దిరుగుదు సాక్షాత్త మోధిదేవతవోలెన్. 265

వ. అని యతనియందుఁడిందనియందంబుపొందరసి వసంతసమయ
లక్ష్మి నిర్మదగజంబుఁబాపిమెలఁదేఁటిఁ గుసుమితసహకారం
బునుంబోలెఁ గదియించి యక్కిరంబు కీరవాణి కిట్లనియె 266

క. వారాణసి కధినాథుఁడు
నారీమణి యితఁడు విశ్వనాథుఁడు సాక్షా
త్కారమునఁ బూజవడయుద
యారతి నీరాజుచేత నార్యయుఁ దానున్. 267

సీ. చంద్రకేతుఁడుపేరు చంద్రబింబానన
కైకొమ్ము తత్కరగ్రహణకేళి

వస్త్రైనఁ దుహినధరాధీశకన్యకుఁ
ప్రాణవయస్యవై ప్రతిదినంబు
నమరకన్యాసహస్రములు సేవింప భా
గీరథీవారివిహారకేళి
నానందమందుచు నానందవననికుం
జక్రోడములఁ గ్రీడ సలుపవచ్చు

తే. నింక నొక్కటివినుము మీకిద్దఱకును
బ్రణయకలహార్తినిమిషంబుఁ బాయరాను
శివజటాజూటగర్భకశిశిరకరక
రావళులశాసనమున నహర్నిశంబు. 268

గీ. ఇతఁడు నీవును గూడిన నేమిచెప్ప
వామలోచన! దేవి దేవరయుఁ బోలె
మెఱయుచుందురు జగమెల్ల మెచ్చిపొగడ
నింతకంటెను సౌభాగ్య మెంచఁగలదు. 269

వ. అనిపలికి యప్పలుకుఁబోలంతిచిలుక యొడంబడనిచిత్తంబు గల కలికిజవరాలి నుమఃకాలకలన యిందిర నిందీవరంబుఁ దొలఁగించి వికచారవిందంబునుంబోలె నారాజు వీడుకొలిపి మఱియు నొక్కపుడమిఱేనిం జేర్చి యిట్లనియె. 270

క. భోజవిభుని నితనిం గాం
భోజవిషయభర్తఁజూడు పొందుగవికచాం

భోజాక్షి! మదనవిద్యాం
భోజభవుఁడు నీకుఁబోసఁగుఁ బోపెండ్లాడన్. 271

మ. అరిభూపత్యవరోధకేళికుధరప్రాంతంబు తద్దాటి ని
ష్ఠురతుక్ఖారఖురాంకచంద్రకితమై సొంపారసొంపారు ని
ర్జరకాంతాహతవీరదత్తనఖచంద్రశ్రేణి నీరంధ్ర భా
స్వరకుంభస్తనమండలంబన మిథస్సాదృశ్యసంపద్గతిన్.

ఆ. వజ్రపదకమున్న వలనుగాదదివీడి
నిండుకౌఁగిలిచ్చి నీవు వీనిఁ
గేలిఁ దనుపుమెచ్చి బాల! నీమెఱుఁగు గు
బ్బలకుఁ దా మయూరపదకమొసఁగు. 273

వ. అనిపలికి యద్దివ్యకీరరాజంబు రాజవదన మెఱుంగుఁజూపులు మెచ్చొలయక విచ్చివచ్చుటం జేసి వికళితకుసుమభారంబగు మహీరుహంబునుం బోలెఁ జెన్నుఁ దఱిఁగియున్నయన్నరేంద్రునియాకారరేఖఁ జూచి యచ్చపలలోచనవల్లియిలాతలనాథుసమీపంబునకుం గొనిపోయియిట్లనియె. 274

క. గజరాజయాన కను మం
గజసన్నిభమూర్తి నితని[1] గజకేళి రతున్
గజగతి కేలిక పదివే
ల్గజములఁ దానేలు నొప్పుగ జగన్నుతుఁడై. 275

ఉ. నారదబర్హితాండవము నాకవధూకులచాతకక్షుధా
పారవిలోపముంగలుగ భద్రగజాంబుదదానవృష్టి భే

1. గజకేతురంగళి. మూ

రీరవగర్జ నీనఁగ నరిప్రకరోగ్రదవాగ్నియార్చుఁ దో
ల్కారునుబోలె వీఁడు కరకంపితఖడ్గలతటిద్విలాసియై. 276

చ. నలినదళాక్షి సింహగిరినాయకుఁ జందనపర్వవేళ నీ
చెలువునిఁగూడి నీవెలమి సేవయొనర్పఁగఁబోలు రత్నరు
గ్విలసితశృంగకోణములవీణెలుమీటుచుఁ గిన్నరాంగనల్
కెలయుచుఁ బాడుతన్మధురగీతివినంగలవింపుసొంపులన్. 277

వ. అని పలికి యప్పలుకులు కలికిపొలంతి తలంపునందగిలినిలు
వక నళినీదళంబునందుఁ జిందు నంబుబిందుబృందంబుల చందం
బునంబోలి చెలువుగలుగకయున్న కన్నెఱింగి సన్న చేసికొని
చని యొండుభూమండలేశ్వరు దండనుండి యిట్లనియె. 278

క. బాలా! యీ రాకొమరుఁడు
మాళవభూభర్త రత్నమాలికయను వీ
డేలెడువాఁడీతని నీ
వేలుకొనుము మదనకేళి కేలికవగుచున్. 279

మ. అలఘుప్రాభవుఁ డగ్నిసేనుఁడనువాఁడా వీఁడె నీకుందగున్
దళదిందీవరనేత్ర యీతఁడుజయస్తంభంబు[1]లన్ దిక్కులన్
నిలువంబె[2]ట్టఁ బురందరప్రముఖ దిగ్నేత్రాళి యభ్యాసలీ
లలకై దిగ్గజరాజిఁ గట్టనవి యాలానంబులయ్యెంజుమీ.

క. పువ్వునకుఁ దావిఁ బోలెన్
జవ్వనమునకు న్విలాససంపద లొదవెన్

---

1. లక్ష్యానలన్ 2. బెట్టివి మూ.

మవ్వమగు నితనికలిమికి
నివ్వెలఁది దనర్చునన వసోహింతువుకీర్తుల్. 281

వ. అని యాడి యచ్చేడియ కలుషపల్వలోదకంబులు గోరని చాతకశాబకంబునుంబోలె నతని నాసపడక నిరసించియుంట యుపలక్షించి యతనిఁ బూర్వపక్షంబు చేసి పాసి చనివేఱొక్క రాచవానిం జూపి యిట్లనియె. 282

క. తుహినకరమండలానన
దహళీపురభర్త నీ సుకోదర్శనుఁ గనుము
స్నహమహితాహితరాడ్భవ
దహనశిఖాఖండవర్షకోధారాశ్రేణిక. 283

శా. చోళక్ష్మాతలమేలు వీఁడునిఖిలక్షోణీశపూజ్యుండు లీ
లాలక్ష్మీతనయావతారుఁడు భవల్లావణ్యపుష్పాగ్రధా
రాళాభీష్టవచోమరందరసపూరంబానఁగా నేర్చు లో
లాళీంద్రంబును బోలెనంగలతికావ్యాసక్తిఁ గేళీగతిన్. 284

గీ. చిత్తగించినమగఁడని సిగ్గువడక
లెస్సగాఁ జూచి పెండ్లాడు లేమ వీనిఁ
గాంతకుఁ దగిన పురుషుండు గలిగెనేని
సురతసౌఖ్యంబు తంగేటికిఁ జున్నుగాదె. 285

వ. అని ప్రస్తుతింప నతనిసౌభాగ్యంబు మఱచి వికాసలీలావగాహంబుగా నంతర్హాసంబున నిరాకరించుచుఁ దదంతఃకరణభంగి యెఱింగి యక్కురంగలోచన నచ్చటు దొలఁగించి చనివేఱొక్కెడ నిల్పి యాకలికిచిలుక యిట్లనియె. 286

గీ. చెంతరాజులుతముఁ జూచి సిగ్గువడఁగ
నాశ్వినేయులపగిది సోమార్కు లట్లు
చారుసౌందర్యకాంతి తేజములనొప్పు
చున్న యీయిద్దఱను జూడు ముత్పలాక్షి. 287

క. విందానువిందులీనృప
నందనులు ప్రసిద్ధు లఖిలనరనాథులలో
నం దామరసేక్షణ! నీ
విం దొకని వరింపవమ్మ హితమతితోడన్. 288

స్రగ్ధర.

కాజిహ్వాకరాళోత్క[1]ల కపతులదోః కార్ముకోగ్రాశుగాగ్ని
జ్వాలామాలాకులారివ్రజగజగమనావార్య? సాంరావిణాబా
భీశార్వార్చిష్మదుద్యత్పృథుకుటిలశిఖాబృందసంవిగ్నయాదః
పాలాంతర్గ్రాహఘుల్యార్భటి చటులువడంబస్వనుగ్రాజిభూమిన్.

మత్తకోకిల.

ఏడుదీవుల వీరి తేరు లహీనభంగినిరర్గళ
క్రీడనంబుల సంచరింప నరిక్షితీశులు చూచుచున్
వ్రీడనందురుగాని యెవ్వరు విక్రమంబులు చూపర
ల్లాడుచిత్తము ధైర్యసంపద నవ్వలవ్వలఁ ద్రోయఁగాన్.

వ. అనిచెప్పిన నప్పడంతుక చూపు పిపాసాతురుండాజ్యపూరంబు
నుంబోలె నిరపేక్ష నిరీక్షింపనైన నొల్లక వారిచెలువుఁబరిత్య

---

1. ఉల్కాలతపతులు....మూ.

జించియున్న యన్నెలఁత నవ్వులఁ గొనిచని యాశుకరాజం బిట్లనియె. 291

శా. గంధానేకపరాజయాన ! యితనిం గాంచే చమూరేణురే
ఖాంధీభూతసమస్తదిగ్రమణుఁ శుద్ధాంతాంతరాఘున్ జరా
సంధున్ గర్జితనిర్జరేంద్రకరి హాస్తస్ఫారగంభీరదో:
స్కంధుండంతకునైనఁ బీడుగదియంగాఁ జాలుఁబోరాటలన్.

చ. కలుకుఁదనంబునన్ రణముఖంబున నిల్చినవైరిరాజులం
దరమిడి పట్టితెచ్చి నిజధామమునందు సహస్రసంఖ్యలన్
జెఱనిడి చెప్పఁ జిత్రముగ శీతకరానన! వీఁడు నిచ్చలున్
గొఱియలఁబోలెఁ గట్టి నఱకున్వడిభైరవపూజసేయుచున్.

ఆ. గహనమధ్యవీథిఁ గార్చిచ్చుచందాన
నంబురాశిబాడబాగ్నియట్లు
విమతబలమునడుమ వీఁడు శౌర్యముచూప
సురలకైనఁ దేఱి చూడరాదు. 294

క. ఈరాజుఁ బెండ్లియాడిన
నోరాజీవాక్షి! నీకు నోదవున శేష
క్ష్మారమణకామినీకర
నీరేరుహాద త్తరత్న నీరాజనముల్. 295

క. అనిపలికిన నప్పలుకులు
విని మేనరుపాలి నర్థపీఠుల నతనిన్
గను ముగ్ధఁ జూచిసాత్త్విక
మునఁ గాదిది చిన్ని భీతిమొనసినదనుచున్. 296

వ. తన్మనోభావంబు భావించి యవ్వేల్పుఁజిలుక యాచిలుకల
కొలికి మార్జాలముఖంబునం దలఁకు చిలుకనుంబోలె నతని
సమ్ముఖంబునకుఁ దొలంగించి మఱియును బేరుపేరరాజుల
నెల్లం గలయం జూపిన సరసగంధవిహీనంబగు బంధుజీవకజా
లంబునుంబోలె రిత్తచూపఱితనంబువడసిన గుణశూన్యులం
గాఁ బఱిగణింపుచు దృణీకరించి వచ్చునయ్యాదిగర్భేశ్వరి
మహారాజసప్రకృతి కచ్చెరువందుచు వచ్చి ముందటఁ బురా
కృతపుణ్యఫలవిశేషంబున భాగ్యదేవత పేదకుఁ బెన్నిధిం
జూపినట్లు దయానిధానంబగు మాధవుంజూపి తత్పురోభాగం
బుననిలిపిన బలపరాక్రమసంపన్నులును దిక్పాలకోపమాను
లును రూపవంతులును నవవయోవిలాసులును బిరుదతులా
కోటికోటి సంఘటితమణికిరీటప్రజ్వలితపాదపద్ములును మహా
మానధనులును మూర్ధాభిషిక్తులు ను నగునుత్తమక్షత్త్రియ
కుమారులు వల్లవరాజకన్యచేతఁ దిరస్కారంబువడసి హాస్య
రసస్థానంబై మానంబు లూనంబై పోవ సంతోషరసంబులు
దిగంగాఱి మోటికడవలచాలుపుపోలిక రిత్తవడియును జిత్ర
రూపంబులచందంబునఁ జేష్టలుదక్కియు దారుకృత్రిమా
కారంబులప్రకారంబున భ్రమానువడియు నాఱినదీపదండం
బులమాడ్కిఁ దేజంబులు వొలిసియు వాసరావసానసమయ
బిసరుహవిసరంబులజాడ వ్రీడంగ్రాఁగి వాడినమొగంబులు
వ్రాల్చుకొని నిట్టూర్పులు నిగుడ్చుచు దైన్యంబునకుం బా
లుపడి యుండి రాసమయంబున. 297

క. కోరికలఫలము, వలపుల
యూరిక, వలరాచవాని § యేపు, సుఖశ్రీ
సార మిదె చేరెనని యా
నారీమణిఁ జూచెఁ బద్మ§నయనుఁడు ప్రీతిన్. 298

క. ఆఁకటిపెచ్చునమలఁగెడు
చాకోరం బమృతకిరణ§చంద్రికఁ గని యొ
క్కూఁకువఁ గవిసినకరణి సు
ధాకరముఖిఁ బొదివెఁ గలయఁ § దద్వీక్షణముల్. 299

క. జలజదళాక్షునిముచ్చట
తొలుచూపులువాఱి నిలిచెఁ § దొయ్యలి చనుగు
బ్బల సతుల రూపమునకుం
గల శృంగారంబులవియె § కావె తలంపన్. 300

క. మారుని నగరికిఁ గనక
ద్వార స్తంభంబులయిన § తరుణినునుఁదొడల్
చేరుఁ దదంతర్లీలలు
నోరున్ దిగజాఱు నూఁతఁ § గొనుమణికాంచిన్. 301

చ. కడఁకనితంబచక్రమునఁ§గ్రాలుచు నెత్తము లెక్కియెక్కి జా
ర్పడి నతనాభికూపమునఁ§బ్రభ్రమణం బొనరించి యొక్కమై
వెడలటనారునం దగిలి§వెంద్రుకవట్టియుఁ గొండఁ బ్రాఁకె న
న్నొడువుగనవ్విలాసినిచ§నుంగవఁజెందెమురారిచూపొగిన్.

క. మచ్చికఁ జొచ్చినచోటులఁ
జొచ్చురహస్యస్థలముల । సుడిగొనుమలయున్
గ్రచ్చుఱ నవయవరుచులకు
నచ్చెరువగు జవ్వనంపు । టామనికలమున్. 303

వ. మఱియును, 304

చ. మెలఁతుకనాభియన్ కొలన । మేలిమిమేఁతలు వట్టి లీలమై
వళులను లేఁగడళ్లఁగయి । వ్రాలుచు నుల్లసరోమరాజికై
వలలతఁదూఱిమోవియెఱ । వాంఛవడింజని వాలుఁగన్నెఱుం
గులవలఁ జిక్కెఁ గోపకుల । కుంజరు లోలకటాక్షమీనముల్.

సీ. కెందామరలయందు । నిందిందిరమువోలెఁ
చరణయుగంబున । సంభ్రమించుఁ
బులినమండలమునఁ । గలహంసమునుబోలెఁ
బిఱుఁదు చక్కటిఁ ద్రొక్కి । బిత్తరించు
నగశృంగములఁ గల్కి । నమిలి కొదమవోలె
గుబ్బచన్నులమీఁద । గునిసియాడు
నారఁబండిన పండుఁ । గీరరాజమువోలె
నమృతాధరముఁ బ్రేమ । నాక్రమించుఁ

తే. గురులఁ గబళించుఁ గనుమెఱుం । గుల[illegible]
నలికవీథిఁ జరించుఁ జెక్కులను [illegible]గు
గళమునఁ బెనంగుఁ గక్షభా । గ[illegible] నొలయు
మాధవునిచూపు సతిరూపు [illegible]చిక్కె. 306

MEMORIAL LIBRARY
NARLA
D. P. R. I.
Acc. No.

ఆ. చక్రవర్తి యయ్యె జలజనేత్రుని నేత్ర
మతివజఘనచక్ర మాక్రమించి
కొమ్మమోవి తేనె గొనిసుధాంధశ్రేష్ఠుఁ
డామహాత్ముఁడగుట యరుదెయింక. 307

సీ. కమలాక్షివికచదృగ్జాలకవిచికిల
సూనవల్లరులకై సుడిసిసుడిసి
కాంతమనోహరకక్షభాగస్ఫుర
ద్ద్యుతిలతాకుంజముల్ దూఱితూఱి
మత్తకాశినిసముద్వృత్తవక్షోజర
థాంగదంపతుల జట్టాడియాడి
వనితమృదూరుసౌవర్ణరంభాకుంభి
నీరుహచ్ఛాయల నిలిచినిలిచి

తే. లేమవళిభంగవదన నాళీకచికుర
మధుపవిలసితయౌవనాంభఃప్రపూర్ణ
విభ్రమాబ్జాకరమున గో విందువలపుఁ
జూపులోలాడె మదనసంతాపమడఁగ. 308

వ. ఇట్లు మాధవుండు రాధలావణ్యరాజీవాకరంబున నిజలోచనపుండరీకంబులు దేలియాడఁ గోర్కులచొక్కునం జిక్కి నమనంబున నిట్లనియె. 309

సీ. అమృతాంశుఁ డెంతదాసనముఁ దానొనర్చెనో
పోలఁతి నెమ్మోముతోఁ బోల్పఁబడియె

నఖులెట్టి పుణ్యాటవులనిష్ఠ మెలఁగెనో
యింతిపెన్నెరులకు - నీడువడసెఁ
దమ్ములెన్నెన్ని తీర్థమ్ములఁ దోఁగెనో
సతిక్రాలుఁ గన్నుల - సాటినొందె
గజము లేక్షేత్ర మార్గములవర్తించెనో
చెలువనడకు సరిచెప్పనొప్పెఁ
తే. గాంచనము భూమినేమి సత్కర్మములకు
వచ్చెనో చామ మైచాయ - వన్నెకెక్కెఁ
జిలుక లేసత్యవాక్యముల్ - పలికె ననియొ
యబలమధురోక్తులకు సవతయ్యె నిపుడు. 310

క. కౌఁగిటికి వెక్కసంబై
వీఁగుఁ జనుంగవకు నదురు - విధుముఖనడుమే
లాగున నోర్చెనో వ్రేఁగా
తీఁగెకు[1] నుంగాయలనుట - దృష్టంబయ్యెన్. 311

క. కఱకంఠుకంటిమంటల
చుఱచుఱ రూపఱిన యాప్రసూనాస్త్రుఁడు బ్ర
మ్మఱఁ బెక్కురూపముల నీ
తెఱవవిలసదమృతపూర్ణదృష్టిజనించెఁ. 312

సీ. కొనవాఁడిగోరుమోపినయంత నే బిట్టు
వగులవె యీయింతి - బిగువుచన్ను

1 నూగాయ. మూ.

లలమిపైఁ జేవేయునంతనే మెచ్చితి
కరఁగవేఁ యీకాంతకళలపట్లు
చుంబనక్రియకు వాకె జూపినయంతనే
తొరఁగదేయమృత మీతరుణిమోవి
ప్రేమఁ గౌఁగిటను జేర్చి నయంతనే యీల
తాంగి దా మఱవదే యవయవములఁ

తే. బంచశరకల్పతరుపక్వఫలము దీని
ననుభవింపఁగఁ గలదొకో యనుచు శౌరి
చూపుతీపులచిత్తంబు చూఱవిడిచెఁ
గొదమగుబ్బెతఁ గనుఁగొన్నఁ గోర్కు లరుదె. 313

గీ. కాముఁ డల్లాడుచున్నాఁడు కన్నె సుప్ర
సన్నచంచలలోచనాంచలములందు
మించుగుబ్బల నిది గౌఁగిలించెనేని
యవయవంబులు వొదలి ఝల్లనకయున్నె. 314

క. మదనునకు వెక్కసం బీ
మదవతి మదగర్భరేఖ మహనీయసుఖా
స్పదలీల కడియమూలం
బిది తనమై నెట్టి వానికిచ్చునొ దయతోఁ. 315

వ. అని పలుకుచున్న నమృతకిరణచంద్రికాంకురనికరంబులు
సోఁకినతుహినకరకాంతగ్రావంబునుబోలెఁ దదీయమధుర
దృక్పరంపరాతరంగసమాలింగితంబైన హృదయంబమందా

నందరసస్యందనప్లుతంబగుచుండ మర్త్యామర్త్యకామినీనయ
నోత్సవరూపశీలుండైన మదనగోపాలుండు గండమండలవి
సారిచారుపులకకనకకలికారామణీయకసంపన్నుండును, సం
ప్రాప్తసందష్టృకప్రసన్నుండును సందర్శితముహుర్ముహుర
ప్రతిమవల్లభాభ్రూవల్లికావేల్లనవిభాసికుసుమకార్ముకకఠో
రజ్యాటంకారకాతరీకృత పాంథస్వాంతరతికాంతనిర్వక్రపరా
క్రమవిభవాడంబరప్రచండదోర్దండుండును శిరఃకంపితధళధ
ళాయమానవజ్రమాణిక్యకుండలయుగళమయూఖమండలుం
డును నైయున్న యమ్మోహనమూర్తింజూచి రాధావరారో
హకు [1]నూహాపోహనివహంబు లసంఖ్యంబులంకురింప నిలిం
పకుకతిలకం బిట్లనియె. 316

క. వారిజలోచన! నందకు
మారు నితని మదనదివ్యమంత్రకళాత్మున్
గోరి దృగుత్పలదళముల
నారాధన మాచరింపు మా తత్పరతన్. 317

క. నందునకు న య్యశోదా
సుందరికినిఁ బూర్వజన్మసుకృతఫలం బీ
చందమున నందనుండై
చెందెన్ దద్భాగ్యమహిమ చెప్పఁగఁ దరమే. 318

గీ. సకలలోకరాజ్యైక లక్ష్మికి నెలవుగఁ
జేసి ప్రేపల్లెయేలు నీచిన్నెలాఁడు

1. నీహాపురోహ. మూ.

చామ! యేతన్మహా దివ్య-శాసనంబు
కమలగర్భాదులకుఁ బుష్ప-గర్భకంబు. 319

క. గంభీరదీర్ఘబాహా
కుంభీనసుఁ డితనియన్న - కోమలి యతఁడున్
జృంభాంతర్ఘనకీర్తి
స్తంభముక్రియనున్నవాఁడు - దర్శింపు హలిన్. 320

క. వ్రేల్మిడినీతఁడు ప్రజ్వలి
తోల్మకముఖునిం బ్రలంబు - నుక్కణఁగించెన్
బల్మేమియనిన నతనికిఁ
గేల్మొగిచిమృగాక్షినగుడఁ - గృష్ణునిఁ జూచెన్. 321

క. వలపెక్కుడఁ గలిగుండెనుఁ
దలఁపును నక్కడనెయుండఁ - దలఁపుబడినె చూ
పులుగలయఁ బోలయుఁ బైపైఁ
జెలువలకుం బురుషులకు వి-శృంఖల వృత్తిన్. 322

క. చూపెఱిఁగిదివ్యకీరము
గోపాలున కింపుసొంపుఁ - గొలుపుచు సుమన
శ్చాప సహస్ర విలాసో
ద్దీపితుమాధవునిఁ బ్రస్తు-తింపుచుఁ బలికెన్. 323

శా. ఓలీలావతిచూడుమీవిభు జగ-జ్జ్యోతిర్మయోద్దామ తే
జోలక్ష్మీవిభవాభిరామమగు వ-క్షోవీథిమాణిక్యముల్
నీలేందీవరకోమలాంగరుచియుల్ - శ్వేతాంబుజస్వచ్ఛదృ
గ్జాలంబుల్ వలపించుచున్నది జగ-జ్జాలంబుఁ గేలీగతిన్.

ఉ. ఏతదుదారచక్రము సుమీ మృగలోచన! ఖేచరామరా
రాతి ధరోరుమూర్తి శిఖర ప్రకరంబుల దుర్నిరీక్ష ని
ర్ఘాతశతాకృతిం జదిపి గహ్వరిభారము మాన్పుచుండు న
త్యాతతలీలశూలిచతురాననముఖ్యులు సన్నుతింపఁగన్.

శా. నందఃండేంద్రమఖంబుభక్తి మెయి నానాద్రవ్య సంపత్తిగో
బృందాభీరసమేతుఁడై నడపవారించప్పు తద్వైరి తా
మందధ్వానఘనాభ్రవర్షితమహాశ్మశ్రేణులన్ వారి కే
కుందఁ జెందక యుండనెత్తెనితఁడా గోవర్ధనాద్రీంద్రమున్.

ఆ. ఇతనిదివ్యలీల ఎలమినలువమ్రోల
వాణినారదాది వైణికులకు
వీణెయిగురుకొనఁగ వివిధభంగులఁ బాడి
నేర్పుఁ జూపవిందు నీరజాక్షి. 327

ఉ. భావమెలర్పగోపికలఁబల్వురవేణువిచిత్రగీతి బృం
దావనమధ్యవీథులకుఁదార్చిలతాగృహమంటపంబులన్
గేవలమన్మథుండితఁడు కేళియొనర్చు నిరంతరంబు నీ
వీవిభుఁ గూడి యిందఱకు నేలికవై విహరింపుముగ్మలీ.

క. కలగొనఁ జూచితి రాకొమ
రులనీకొనగూడ రెవ్వరును జగమున నీ
తలఁపునకెక్కిన వలపుల
కలికిమగఁడు మాధవుండె కానిమృగాక్షీ. 329

వ. అనిపలికిన కీరరాజంబుపలుకు లాకర్ణించి తిలకించి. 330

శా. సాక్షాన్మన్మథు, మన్మథప్రణయ సమ్యఙ్మందహాసోల్లస
చ్చక్షుఃపద్మ, నిజస్వరూపవిహితస్వాంతుం ద్రిలోకాంగనా
వీక్షాంభోజదళార్కు నిన్ బ్రియతమున్వీక్షించె వామాక్షి సా
పేక్షన్ స్వైరకటాక్షజాలములఁ బుష్పేషుం బ్రబోధింపుచున్.

ఉ. ప్రేమరసార్ద్రదృష్టియుఁ బరిస్ఫురితస్తనకంటకంబు ల
జ్జామిళితానతాస్య జలజస్మరగర్భితమందహాసరే
ఖామధురత్వమున్ విమలగండతలశ్రమవారిలేశమున్
రామ మురారిఁ గైకొను తెఱంగెఱిఁగించె నృపాలకోటికిన్.

మ. హృదయాబ్జాతము సంతసింపమరులెంతేన్ సుబ్బఁగానంగముల్
వొదలన్ లజ్జపెనంగఁగన్ బులకముల్ పుంఖానుపుంఖంబులై
యొదవన్ వంచనలోలదృష్టిఁ జిఱునవ్వాస్ఫార లీలాగతిన్
సుదతిన్ జూచు మురారిచంద్రముఖి చూచున్ గోపికావల్లభున్.

క. పొలఁతియు విభుఁడును నురవడిఁ
దెలిమొగములఁ జూడఁ జూడ దృష్టులు నడుమన్
గలగొని సమధుపజలరుహ
దళవందనమాలికల విధంబున నొప్పెన్. 334

వ. అప్పుడు. 335

మ. కనుఁదమ్ముల్ వికసింపనంగలతికాకంపంబు గండస్థలీ
స్తనరోమాంచము మేలుకీలు దెలుపన్ ధాత్రీవరుల్ చూడనం
గన మాం రక్షతు తే కటాక్షవిభవః కామాకృతే సంతతం
బనుచున్ బువ్వులదండ వైచెఁ గడఁకన్ బ్రాణేశుకంఠంబునన్.

క. సురసతులు పుష్పవర్షముఁ
గురిసిరిదుందుభులు మ్రోయఁ గొనకొనిమింటన్
వరమునిజయజయపుణ్యామ
ధురనాదములెసఁగ నా వధూవరులపయిన్. 337

క. ఆలోఁ దత్పురపరిసర
కాళిందీసింధువికచకమలపరాగ
శ్రీలంపటవీచిఘటా
వ్యాలోలానిలము దనిపె నామిథునంబున్. 338

సీ. పెండ్లికూఁతునకును బెండిలికొడుకున
కనుకూలదాంపత్య మనెడివారు
మేలుగా నెల్లర మేలునకీబాల
యచ్యుతువరియించె ననెడువారు
తగుమాటలాడి మాధవునిరాధికఁ గూర్చె
నమరకీరంబు మేలనెడువారు
రమణికి నిజమనోరథమైననెయ్యపు
మగఁడంచునుహరినిఁ బొగడువారు

ఆ. మధురవాణిసరసమధురభాషణముల
నెరసెఁ గూర్మిలోన నిరువురకును
సఫలమయ్యెనిపుడు సకలంబునెఱుఁగ న
న్యోన్యయోగసిద్ధి ననెడువారు. 339

ఆ. అనుచు బురజనంబు లభినుతింపుచు[1]జయ
పెట్టిరొక్కరొకరె ప్రియమెలర్ప

1 జయము వేడిరొకరికొకరు. (మూ)

గరిమ వందికోటికిఁ గై వార మొనరించె
నావధూవరులకు భావమలర. 340

శా. శ్రీరామారమణీయవక్ష ! నవరాజీవాక్ష ! లోకైకశి
క్షారక్షాకరణప్రవీణ ! మకరాంకబ్రహ్మపాణ ! బృం
దారణ్యస్థలసద్విహార ! హితపూజ్యాకార ! దృజ్మేషణా
భీరస్త్రీహృదయాధినాయక! మకరంద్బృందేష్టసంధాయకా!

క. అక్షయగోపీతరళక
టాక్షమధువ్రతవికాసి హాస కుసుమ గు
చ్ఛాక్షీణ సత్కృపామధు
లక్షితనవకల్పవృక్ష లక్ష్మీవక్షా. 342

మాలిని. సుజనహృదయవాసా శుద్ధసౌవర్ణవాసా
వ్రజసుతవరమిత్రా వైరిసీహారమిత్రా
కుజనవిషమరూపా క్రోడమూర్ధాంతరూపా
త్రిజగదభినుతాత్మా దివ్యతేజోమయాత్మా. 343

గద్య. ఇది శ్రీమన్మదనగోపాలచరణకమలసేవాధురీణ సత్కళా
పారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయప్రభు
సుపుత్ర సుకవివర్య రాధామాధవయెల్లనార్య
ప్రణీతం బైన రాధామాధవం బను శృం
గారప్రబంధంబు నందుఁ
జతుర్థాశ్వాసము.

శ్రీరస్తు.

# శ్రీ రాధామాధవము.

## పంచమాశ్వాసము.

శ్రీరాధానఖరక్షత
తారేశకళానిరస్తదర్పక దర్పో
దారాంధకార ! జగదా
ధార ! గుణావాల ! నవమదన గోపాలా ! 1

గీ. అవధరింపుము దేవ ! సంయమివరుండు
సకలవేదాంతవిద్యావిశారదుండు
శుకమహాయోగి పలికె నుత్సుకత మెఱయ
నింపుగా నాపరీక్షిన్నరేంద్రునకును. 2

క. ఆరాధామాధవులను
గారామారంగఁ గూర్చి కడుఁ దత్కరుణా
గౌరవము వడసి మగుడన్
గీరము దివి కేఁగి వాణికేళలన్ వ్రాలెన్. 3

గీ. నీలవర్ణుని వరియించి నీరజాక్షి
కూడియుండిన నెంతయుఁ జూడ నొప్పె
నీలమేఘంబుచెంగటి కోలమెఱుఁగుఁ
బోలె లావణ్యవైభవస్ఫూర్తి మెఱసి. 4

వ. ఇవ్విధంబున సకలలోకహితం బగు నమ్మహోత్సవంబునఁ బ్రాణవల్లభాసమన్వితుండై మహావైభవంబున వర్తించి యున్న పురుషోత్తముం జూచి యమ్మేలు సహింపఁజాలక విశ్వవిశ్వంభరామండలేశ్వరకుమారకంఠీరవులు క్రోధలజ్జా విషాదవేదనాభారదూరీభూతధైర్యులై దురభిమానంబునఁ గనలి మోహాంధతమసంబునఁ గానసేరక యవార్యదోర్వీ ర్యంబున శౌర్యంబు గార్యంబుగాఁ బ్రతిష్ఠించి పోరాట నోటుపఱచి గోపాలుని గోపాలనంబున కనిచి బలాత్కా రంబుననైన నీయబలఁ గొనిపోవుట తగుఁగాక యూరక మరలినఁ బౌరుషయశోహాని గాదె యని నిశ్చయించి మత్స రంబుతమకంబునఁ దమతమగంబులు భగ్గున దిగ్గనుఱికి హయగజారూఢులై సైన్యంబులు గూర్చుకొని పేర్చి రమ్మ హాబలకోలాహలసమయంబున నమేయమాయాబలుం డగు హాలగ్రీవుం డను నానిశాచరవిభుండును రాజరూపంబుఁబరి త్యజించి నిజఘోరవికృతాకారంబుఁ బ్రకటించి ప్రజ జడియ సందడి డాయవచ్చి, కొందలపడక గోవిందుముందట నున్న కన్నెంబట్టి బిట్టువడిం దిగిచి తనరథంబున నిడుకొని కరాళ శార్దూలముఖంబునం బడిన యామిషంబు నొడిచికొనిపోవు సాలావృకంబుకైవడి రయంబునఁ బురంబు వెడలిపఱచిన.

క. మేడలఁ గోటల వీథుల
వేడుకఁ గనునెల్లజనము కే విధుముఖి దనుజుం

డోడక కొని చనుటకు వడఁ
కాడెనుమది నొక్కపెట్టన్ యాక్రందించెన్. 6

వ. అప్పుడు. 7

మ. పటురోషారుణితేక్షణంబులఁ బ్రబలన్ బద్వేషిమున్నాడి యు
త్కటవేగంబునఁ దేఱిపై కుఱికి దోర్దండంబులుప్పొంగ నొ
క్కటవిల్లెక్కిడి కేలఁ గ్రూరశరమున్ గ్రస్ఫూర్తిమైఁ ద్రిప్పుచున్
గుటిలాత్మా! యెటువోయెదంచుఁ దగిలెన్ గోవిందుఁ డుద్యద్గతిన్.

శా. ఘంటాకింకిణినిస్వనంబులు చెలంగన్ దార్క్ష్యకేతుప్రభల్
మింటం బర్వ హరుల్ సమీరములువోలెన్ బోవఁగా దైత్యుతే
రంటం బాఱె రథంబు రాధికభయోద్వ్యగ్రీవమై చూడ వె
న్వెంటన్ రాముఁడు గోపకాళియుఁ దగన్ నేత్రోత్సవంబై వడిన్.

క. కూడుకొని రపుడు శౌరియుఁ
గూడెననుచు [1]నాశ యెడలన్ గుటిలుఁ డదృశ్యుం
డై డాఁగె నసురపతి; హరి
జాడకు నొకకొంత దొలఁగి సైన్యముఁ దానున్. 10

మ. అతివేగంబున నట్లు శార్ఙ్గి గముడాయ న్వచ్చి సేనాసమ
న్వితుఁడై కన్పడకున్న మాయఁ గొలిపెన్ స్వేచ్ఛం దమలీలన్ జగ
త్త్రితయంబున్ దనమాయఁ గప్పు చతురన్ శ్రేష్ఠుండు దన్నాయసం
గతిగా వైష్ణవశక్తిఁ దూల్చి కని యాక్రవ్యాదుతో నిట్లనున్.

1 డిఱియను. (మూ)

శా. ఓరీ! దానవ! యింతనీచమతిఁ బ్రత్యూహింప నేమేమి చే
కూరెన్ బ్రేఁగయితోఁ జెనేయకటనీకుం బ్రాణముల్ మేనికిన్
జేరంబోదురె! రానివస్తువుల కీ స్త్రీ దక్కునే నీకు నీ
మూరింబోయినకండ క్రొవ్వునిను నిర్మూలంబు సేసెందుదిన్.

వ. అని కోపించి. 13

క. మును దనకేల నమర్చిన
ఘనకాండం బేయఁ బిడుగు ౹ కంటెను వ్రేఁగై
చని యది యవిరళగతి న
ద్దనుజునురము గాఁడి వెడలి ౹ ధారుణిఁ గంటెన్. 14

క. రక్కసుఁడు దాన నెత్తురు
గ్రక్కుచు మూర్ఛిల్లె నంత ౹ రథము రథముతోఁ
గ్రక్కునఁ జేర్చి యుపేంద్రుఁడు
నెక్కొనఁ దనయరదమునకు ౹ నెలఁతుకఁ దిగిచెన్. 15

వ. అట్లు మగుడం దిగిచికొని తనశతాంగం బెడగలుగనిలిపి,

గీ. భీతియును సిగ్గు మోదంబుఁ ౹ బెనఁగొనంగ
శిరము వ్రాలిచియున్న యచ్చెలువ మేను
హస్తపంకజమున శౌరి ౹ యట్టె నిమిరె
వెఱచితే యని పులక లావిర్భవింప. 16

గీ. ప్రియతలోదరి మదిలోని ౹ భీతి యడఁచి
విజయశంఖంబు పూరించె ౹ వెన్నుఁ డంతఁ
దన్మనోహరరవము సంకేతస మెలర్ప
గోపకులతోన చని శౌరిఁ ౹ గూడె హలియు. 17

ఆ. అపుడు మూర్ఛఁ దేఱి యమరారి యంతకు
చెలువుఁ దాల్చి గ్రుడ్లు జేవుఱింపఁ
జివురుఁ బోణి మగుడఁ జేకొని యుద్దండ
శౌర్యరేఖ నున్న శౌరిఁ జూచి. 18

మ. తరుణీరత్నము నగ్రమ్మఱంబడసి యుత్సాహంబు దీపింపఁగా
మరలంజూచెదు పోవనిత్తునె నినుఱ మమ్మా నిశాతాశుగో
త్కరపాతంబుల రామయుక్తముగ నీదర్పంబు వారించి యో
సరసీజాయతనేత్ర ప్రింగక వృథాజల్పంబు లింకేటికిన్. 19

వ. అనిపలికి కుటిలభ్రూకుటిచటులనిటలఫలకుండై వికటదంష్ట్రా
కరాళవదనగహ్వర నిష్ఠ్యూత నిష్ఠుర భయంకరాట్టహాసంబు
న దిక్కటాహంబులు వగిల్చి యుద్ధసన్నద్ధుం డయ్యె నాసమ
యంబున. 20

సీ. గజఘటాఘంటికాఘణఘణాత్కృతులు ది
గ్గంతులచెవులు చిందఱలు గొలుపఁ
బటుతురంగమఖురపుటకఠినధ్వనుల్
పిడుగులచప్పుళ్ళ బడలువఱుప
భటసింహనాద ముద్భటభంగిఁ గొండ గు
హాలు ప్రక్కలించి సింహములఁ గలఁప
నిర్వక్రరథచక్రనిష్ఠురగతు లనం
తోరగస్వామి నుఱ్ఱూఁత లూఁప

తే. సకలదిగ్దేశరాజన్యసైన్యములును
బెల్లగిలి యొక్కపట్టున బిరుదుపడగ

లాకసంబున ముడివడ కె నవని రేణు
పటలములు చీఁకటులు గొల్ప కె భయదలీల. 21

క. నలుగడల గోమతీపురి
వెలువడి హరిఁ బొదివి దెసల కె వీరావేశం
బులఁ జూపి గుణరవంబులు
చెలఁగఁ బరిష్కారమణిరుచి శ్రీ లడరఁగా. 22

వ. నిట్లువడిఁ జుట్టుముట్టి తత్పురగోపురోపకంఠంబున యమునా తరంగిణీతీరంబున నిలిచి యన్యోన్యానుమతంబున రామకృష్ణు లెందునుం బోవకుండ నడ్డుకట్టుకొనువారై వారునడుమఁ జిక్కునట్లుగా హలగ్రీవు ననుసరించి చక్రాకారంబున నాక్రమించి తమతమ నెలవులఁ గ్రౌంచ గరుడ శకటార్ధ చంద్ర ప్రముఖ మహావ్యూహంబుల మోహరంబులు దీర్చి ముందట నరిగ తండంబును దానికిఁ బ్రాపై విలుకాండ్రమొత్తంబును దానికిఁ బాసటయై యెడనెడ దారుణశిలాబాణయంత్రకారులును వారికిఁ దోడై యుభయపక్షంబుల హయఘట్టంబులు బోటాగ్గి నిలిచె వానివెన్నుఁ దన్ని నానాభూమండలేశ్వరులును నెలవంకల వలవంకల మత్తకరిఘటల నిడుకొని యనేకరథకదంబపరివృతులై కేతనంబులు గ్రాల నాతపత్రంబుల క్రీనీడ ధనుష్టంకారంబు లొనర్చుచు శిరస్త్రాణచిత్రకవచభాసితులై సముజ్జ్వలమకుటమణిదీప్తులు కిరణజాలంబులై క్రాల నానాదిక్కుల నొక్కసమయంబున

నుగ్రతేజంబుల నుదయించి వెలుంగు మార్తాండమండలం
బు లనునోజఁ దేజరిల్లుచుండి రమ్మహారణమండలంబు దేవ
మానవకోటులచూడ్కికి విస్మయభయోత్సాహకారి య
య్యె వెండియు. 23

చ. సరిన్నృపకోటి తీరతరుషండము, వీరరసంబు నీరు, భా
స్వరకమలంబు గోపసుతసైన్యము, కర్ణిక తేరు, రాధికా
తరుణి మధూళిధార, హరి తత్ప్రియసక్త మధువ్రతంబు గా
సరసిరుహాకరంబుక్రియ సంగర మొప్పె సుదర్శనీయమై. 24

క. ఇవ్విధమునఁ దనుఁ జుట్టిన
యవ్వసుధేశ్వరుల దైన యాటోపంబున్
గ్రొవ్వును మత్సరమును గని
నవ్వుచు మాధవుఁడు రామునకు నిట్లనియెన్. 25

ఉ. కంటివె రామ! యీనృపులగర్వముకార్యవిజృంభణంబుఁ బె
న్బంటుఁ దనంబుమోహరము భంగియు వీరిక దావవహ్నిఁ బె
ల్లంటఁగఁ బోవునల్పశలభావళికై వడి నన్నుఁ దాఁకి యొ
క్కంట నణంగి పోఁగల రఖర్వ మదీయ శిలీముఖార్చులన్.

క. కనుఱెప్ప వెట్టునంతనె
మునుమిడి యీరాజసైన్యముల రక్కసునిన్
సునిశిత శరపంక్తులచే
ననిచెద జముకడకు నీవు నమరులు మెచ్చన్. 27

మ. అనునాలో ననలోగ్రమూర్తి దనుజుండాభీలదోర్లీలమైఁ
దనువేల్పుల్ గొనియాడ నోడక వడిన్ దామోదరుం డాసియే

సె నితాంతఘోరు నిశాతమార్గణములన్ సేనాట్టహాసస్ఫుర
ధ్వని దిగ్భిత్తులఁ బర్వ రాధ గడుభీతస్వాంతయై చూడఁగన్.

ఆ. శరము పింజపింజగ నంటి రక్కసుతూపు
గములు శౌరిఁ దీవ్రగతులఁ గప్పె
ఘోరవిలయమేఘవారిధారాసహ
స్రములు ధారణీధరంబుఁ బోలె. 29

క. ఆ సాయకములఁ దునకలు
చేసెం దత్కాండవితతిఁ జెదరక తత్సే
నాసముదయములఁ గూల్ప శ
రాసనవిద్యావినోదియై హరి లీలన్. 30

మ. తనకాండంబులు ఖండఖండములుగా దామోదరుం డేయఁగాఁ
గని నక్తంచరుఁ డాగ్రహంబున మహోగ్రస్ఫూర్తి రక్షశ్శరం
బెనయన్ నారి నొనర్చి మంత్రయుతమై యేపారఁగా నేసె నే
సినయా ఘోరశిలీముఖంబు బహుళార్చిర్ధూమముల్ గ్రక్కుచున్.

చ. ఘనవికృతాస్యనేత్రములు కర్కశదంష్ట్రలు దీర్ఘజిహ్వలున్
ఘనమలినోరుకాయములు గల్గు నిశాచరకోటు లుద్భవిం
ప నతిభయంకరాకృతిఁ బ్రభంజనవేగము మీఱి దిక్కులె
ల్లను గబళింపుచున్ హరిబలంబును డాసె మహోగ్రవిక్రియన్.

క. దానిఁ గని శౌరి కఠిన
జ్యానాదం బెసఁగ వైష్ణవాశుగ మేయన్
మానుగ నా దివ్యాస్త్ర మ
మానోద్యమదివ్యతేజముప్పతిలంగన్. 33

మ. పటుశంఖోత్కరరావముల్ చెలఁగ శుంభచ్చక్రకోటిచ్ఛవి
చ్ఛటలాశావలయంబునన్నిగుడఁ జంచద్విష్ణురూపంబు లో
క్కట వేవేలు జనింపఁగా నమరసంఘప్రస్తుతప్రాభవో
త్కటవేగంబునఁ దాఁకి తత్ప్రదరముఖ్యం ఖండించెఁ జండార్భటిన్.

ఉ. దానవ దానవారి కర ధర్మగుణ ప్రవిముక్త బాణ సం
తానము గప్పి సూర్యకిరణ ప్రతిరోధ మొనర్ప నెయ్యెడం
గానఁగ నీక చీఁకటులు గ్రమ్మ కఠోరపరస్పరాశుగా
నూన మహోగ్రఘట్టనల నుబ్బెడుమంటలఁ బాయునుద్ధతిన్.

క. ధవునిశితశరము లసురం
దవిలినఁ గడు నుబ్బు, ధవునిఁ దద్బాణంబుల్
దవిలినఁ బొక్కును రాధిక
ధవునిజయము దితిజుపాటుఁ దలఁపుచు మదిలోన్. 36

సీ. అమరారి యురవడిఁ నార్చినఁ గడు నుల్కి
వడి డాసి ప్రియు కేలిఁ నొడిసి పట్టు
వెడవాయు దానవు వికృతరూపముఁ జూచి
వెఱచి ప్రాణేశ్వరు వెనుకఁ డాఁగు
నాసురాస్త్రములు ఱువ్వని రాఁగ మార్మోము
సేయుచోఁ బతినవ్వ సిగ్గునొందు
దనుజుఁ దూలఁగ నేసి తనుఁ జూడుమని సన్న
సేయువల్లభుదృష్టిఁ జెంగలించు

తే. ఘనపరస్పరబాణఘట్టనలఁ బొడము
నగ్నికణముల కధిపు హేమాంబరాంచ
లంబుఁ బాపెడు రాధావిలాసినీల
లామ మాహవభూమి నెల్లరును జూడ. 37

క. కలయఁగఁ జెలువుని జూచిన
జలజాక్షికిఁ బొడముఁ జిత్తజవ్యథ పైపైఁ
గలయఁగ రాక్షసుఁ జూచిన
జలజాక్షికిఁ బొడముఁ జిత్తజవ్యథ పైపైన్. 38

సీ. చెలువకు నన్యోన్య సింహనాదంబున
గాత్రవల్లికఁ గంటకములు మొలచు
శతపత్త్రిగంధికి నితరేతరవిలోక
నంబుల ఘర్మకణంబు లొలయు
వరవర్ణినికిఁ బరస్పర మర్మభేదక
వాక్యసంగతి నశ్రువారివొడము
నిభరాజగమనకు నుభయాభిముఖసన్ని
కర్షణవ్యాప్తిచేఁ గంపమడరుఁ

ఆ. దరుణి కొకరి యొకరి తనురక్తధారల
భంగిఁ గనిన మ్రానుపాటు చెందు
వల్లభుండు నసురవరుఁడుఁ బోరాడ శృం
గార భీతిసాత్త్వికములచేత. 39

వ. అట్టియెడ. 40

ఉ. చక్రి నెదిర్చి పోరుబల సంపదయున్ విలువిద్య నేరుపున్
విక్రమరేఖయుం గలుగు వీరుఁడు వీఁడె యటంచు భూమిభృ
చ్చక్రము మెచ్చఁగాఁ గనలి శార్ఙ్గి ప్రియాంగన దేఱదోర్వ్విలా
సక్రియ నొక్కభల్లమునఁ జంపెనిశాచరనాథుసూతునిన్. 41

ఆ. మఱియుఁ బెక్కు తీవ్ర మార్గణంబుల రథ్య
వితతిఁ గూల్చి వాని విల్లుఁ దునిమి
రథము నుగ్గు సేసి రయమునఁ దన్మహా
రూఢకపటబలము రూపు మాపె. 42

క. విరథుఁ డయి దానవుండును
ధరణికి లంఘించి క్రోధ తామ్రాక్షుండై
పోరిఁ బోరిఁ గనులను నిప్పులు
దొరుఁగఁగ సంవర్త రుద్ర మర్ధమలీలన్. 43

మ. క్రకచక్రూరనిశాతదీర్ఘతర దంష్ట్రిల్ గీఁటుచున్ జిహ్వామృ
త్యుకరాళోగ్రముహుఃప్రకంపితమహా దోర్మండలోగ్రాకృతిన్
వికృతాస్యంబునఁ గ్రాల శూలధరుఁడై విక్రాంతికిన్ దేవతా
ప్రకరంబున్ భయమందిచూడఁబటుశుంభద్వేగసంరంభియై.

ఆ. తనదుభంగిఁ జూచి జనులెల్ల హరి మ్రింగె
మ్రింగె దానవుం డనంగఁ బొంగి
రాజు లార్వ నుర్వరాచక్ర మల్లాడ
నీడు లేని కడిమి నీడఁ బోక. 45

క. వెడవెడ నార్చుచు శూలము
వడిఁ ద్రిప్పుచు నూర్ధ్వకేశవల్లులు దూలన్
గడు నుగ్రోల్లంఘన గతు
లడరన్ మాధవుని మ్రింగు నాసన్ డాసెన్. 46

మ. రవిఁబట్టం బఱ తెంచు రాహువు క్రియన్ రాత్రించరుం డట్లుఁ ద
న్ను వడి న్మ్రింగెద నంచు వచ్చు రయమున్ రోషంబు నాటోపమున్
భువనక్షోభణభంగియుం దెలిసి యంభోజాక్షుఁ డక్షీణదోః
ప్రవిజృంభం బడరన్ ధనుర్గుణలతారావంబు నిండారఁగన్.

మహాస్రగ్ధర.

సమస[1]ప్తార్చిష్మదర్చిశ్ఛట కుపచు
యనం జాలునాభీలకాలా
స్త్రము చంచద్భంగి నేయం జటులత
నశనిస్ఫారమూర్తిన్ మహీశుల్
భ్రమ నొంద న్మింట మంటల్ పయికొనఁగఁ
బొగల్ పర్వ నుద్దామవేగో
ద్యమలీల న్వచ్చి త్రుంచెన్ దనుజుని
తల భూతవ్రజంబుల్ వడంకన్. 48

క. హరిశరహతి రక్కసుతల
ధరఁ బడఁ బిచ్చిల్లి రక్తధార లెగయ న
చ్చెరువై చిమ్మనగ్రోవికిఁ
బురుడయ్యెన్ దత్కబంధము రణక్షోణిన్. 49

1. సుప్త్యర్చి. మూ.

గీ. కత్తిఁ బొరసిన తేనియఁ గాంక్ష నివిరి
జిహ్వ తెగిపడఁ బడుబేల చెలువు దోఁప
మాధవాన్వితమై యున్న రాధఁ జెనకి
నీచమతి నిర్జరారాతి నేలఁ గూలె. 50

శా. ఆ నేత్రోత్సవ మైనగెల్పునకు మోదాంభోధి కల్లోల డో
లానిత్యోత్సవకేళిఁ దేలె జగమెల్లన్ లీలమై నప్సర
స్త్రీ(ని) నృత్యక్రమగానముల్ చదలఁ బర్వెన్ బర్వమైవల్లవా
న్యానోత్సాహకృతోల్లసన్మధురవేణుధ్వానమొప్పెంగడున్.

క. దానికి మదిఁ గన లోఁదవఁగ
భూనాయకు లొక్కపెట్ట పొదివిరి శౌరిన్
నానాముఖముల నార్భటు
లీనన్ బెన్ ధూళి లోకమెల్లను మ్రింగన్. 52

మ. హరిహేషాకరి బృంహితంబులుభటోద్యద్గర్జలున్ స్యందనో
త్కరచక్రారవముల్ ధనుర్గుణనినాదంబుల్ హతానేకని
ర్భరభేరీపటహాదివాద్యరవముల్ బ్రహ్మాండభాండంబు ని
ష్ఠురభంగిన్ బగిలించె నొక్కట రణక్షోణిన్ జగత్క్షోభమై.

క. జలజోదరుఁ బొదివినయ
బ్బలములకుం గవిసి గోపబాలురు శరపం
క్తుల నొంచిరి సింగపుఁగొద
మలు నఖరాగ్రముల గజసమాజముఁ బోలెన్. 54

క. భూపాలసైన్యసంఘము
గోపాలకబలము వోరెఁ - గుంభిని నడఁకన్
భూపాలకులును మన్మథ
గోపాలుఁడు దమజయంబుఁ - గోరుచుఁ జూడన్. 55

క. పడుహరులుఁ గూలు రథములు
మడియు భటోత్తములు నొఱలు - మాతంగములున్
మిడుఁగుఱులు చెదరఁ బోడిమై
పుడమిఁ దొరఁగు కైదువులును - బోరఁ దనర్చెన్. 56

సీ. కడుపులు చించి యొక్కటఁ దెంచి రాఁ దీసి
ప్రేవులు పేర్లుగాఁ - బెనచువారు
కోసిన తలలెల్ల - కొండలుగా వైచి
పలుమాఱుఁ బతిమెచ్చు - వడయువారు
తలఁ ద్రుంచి తత్కబంధమునఁ గ్రమ్మెడురక్త
జలధార లెల్లెడఁ - జల్లువారు
కట్టల్కఁ జిదియంగఁ - గొట్టి మేనులు ముద్ద
సేసి మానిసిరూపు - చెఱుచువారు

తే. నై సురాసురగంధర్వ - యక్షముల్ని
రీక్షముగఁ గేళి సలిపిరి - యేచి ద్రోచి
యుభయసేనలవారు దో - ర్విభవ మెసఁగఁ
గుంభినికి భారమై యొక్క - కొంత ప్రొద్దు. 57

వ. అట్టియెడ. 58

సీ. పదివేల నొకఁడు పోట్పడి గెల్వఁజూచును
దూలింతు రొకనిని । వేలుగూడి
మొనసి జోడై పంతమునఁ జొచ్చిపొడుతురు
గుంపు విప్పుదురని । గుంపుగట్టి
తమ్ముఁ దాఁకఁ దలఁచు సైన్యము దాఁకుదురు మున్న
యాడాడ బిరుదులు । వాడిమోర్తు
రుక్కున నొకమూఁక । పెక్కుమూఁకలు సేతు
రన్నిమూఁకల వారె । యై చరింతు

తే. రమలచూడాగ్రపింఛ గుచ్ఛములు దూలఁ
బేరురంబులఁ దామర । పేరు లొలయ
నచ్యుతాపారమూర్తు లు । దగ్రబలప
రాక్రమంబున నాభీర । రాజసుతులు. 59

క. నానాబలములు వల్లవ
సూనులకోల్తలకుఁ గాక । నుడివడె ఘనసం
తానము లత్యుత్కటజం
ఝానిలరయమునకుఁబోలె । నాహవభూమిన్. 60

క. ఆ వల్లవవీరుల బా
హావిభవము నెలమి సొంపు । నాటోపము దే
వావళులు చూచి పొగడె న
భోవీథి న్విజయదుందుభులు మొరయంగన్. 61

ఉ. అంత సమస్తభూపతులు సేనాత్మచమూనిచయంబు వీఁగివి
భ్రాంతివహింప వీరుల మసేరల్పుచు నొక్కట వచ్చి తాఁకిర
త్యంతరయంబునన్ గాలయకృతాంతమహోగ్రగతిన్ రథాశ్వదు
ర్దాంతమదాంధసింధురశతంబులతో ధర గ్రక్కతిల్లఁగన్.

వ. సకలసాగరంబులును గల్పాంతసమయ వాత్యాఝంపాకంప
మానసముత్తుంగ భంగంబులై యభంగనిర్ఘోషంబున ఘూ
ర్ణించుచుఁ బొంగి నింగిముట్ట వెల్లివిరియుచందంబున నమం
దక్ష్వేళాడంబరంబుతో మొగులు ముట్టిన కేతనాతపత్రనివ
హంబులు ముడివడ రోషావేశవేగంబున నిఖిలహరిద్భాగం
బులఁ జుట్టి గట్టిమోహరంబై తాఁకినఁ దూతకొమ్ము లొత్తి
కూఁక లాకసంబు నిండ మొండుకొని చండపుండరీక సింహ
రంహంబునఁ దొట్టి కట్టలుక నా దిట్టగొల్లకొమరులు పట్టిస
ప్రాసతోమరగదాకుంత పరిఘకరవాల ముసలముద్గర
శూలభిండివాల చక్రక్రకచ ధనురాదిసాధనకలహాకళావై
దగ్ధ్యంబు మెఱసి వారివారికిం దలకడచి వీరరసావేశంబున
జేతులతీఁట దీఱదనుచుఁ దలపడి రమ్మహావీరసంగ్రామంబు
సుపర్వపర్వంబై యుండె నట్లు నృపగోపాలబలంబులు హరి
ణశార్దూల సమజంబులును ద్విరదమృగేంద్రబృందంబులు
ను నాగగరుడ నివహంబులును బోలెఁ బోరాడునెడ నా
భీరకుమారుల యగ్గలికఁ గని మావంతు లేనుఁగులం బురి
కొలిపిన.

క. కొండల పొడవై మదవే
దండసహస్రములు తండతండములై యు
ద్దండగతిఁ దనరె ఘనతర
తుండాగ్రములెత్తి ఘీంకృతులు పెల్లడరన్. 64

సీ. ఫూత్కారములతోడఁ బోరిబోరివర్షంబు
వడువున సీకరావళులఁ ద్రోచి
కాలసర్పంబుల కరణి నల్లాడెడు
శుండాగ్రములఁబట్టి చుట్టివైచి
వాఁడికొంతములకై వడి మీఱుఘనదంత
కోరకద్వయములఁ గ్రుమ్మిక్రుమ్మి
ఘనమహీధ్రములనైనను వాలుకగఁ జేయు
బల్లిదంబునఁ బట్టి మల్లలాడి
తే. రుధిరమును మాంసమును బెనుజొంపి గాఁగ
సంచరించుచు ఘంటికాస్వనము లోలయు
దుర్నిరీక్షంబు లగుచు సింధురము లని న
పారబలమున గోపాలబలముఁ గలఁచె. 65

క. కని బలభద్రుఁడు ముసలముఁ
గొని యరదము డిగ్గనుఱికి కొండలఁ బెండా
డ నెసంగు వజ్రివిధమున
ఘనసంరంభమున దంతిఘటలకుఁ గవిసెన్. 66

క. లాలిత నవరత్నరుచి
శ్రీ లలరఁ బ్రలంబవైరి చేత నుదంచ
ల్లీలల ముసలము వెలిఁగెం
గైలాసాగ్రేంద్రచాపఖండము వోలెన్. 67

క. తునిసిపడు తొండములు భ
ల్లని విఱిగెడు దంతసముదయము పిచ్చిలి క్ర
మ్ము నసృగ్ఝరులు దఱుచు గ
దనికి యొఱలెఁ గరులు ముసల దండాహతులన్. 68

సీ. ఒకటి కుంభములు వ్రచ్చి కడంక ముత్తియ
ములు వీరలక్ష్మి కంజలులొసర్చు
దృఢశక్తి నొకటి దిర్దిరఁ ద్రిప్పి వినువీథి
నెగుర వైచును వేల్పులెత్తిచూడ
నురువడి నొకటిపై నొకదాని వైచి పై
కుఱికి యారెంటి గుంజఱికమట్లు
నొండొంటి యొకరెంటి తొండముల్ బిగియంగ
ముడిచి యుయ్యెలలూఁగి మునుఁగఁద్రోచుఁ
తే. తెగువఁ గొన్నిటి గుల్లల తిత్తులుగ మ
హీస్థలిం దొండ మొడిసి మొత్తెత్తి పొడుచుఁ
జటులగతి మత్తమాతంగఘటల కుఱికి
కామపాలుండు భీమసంగ్రామకేళి. 69

సీ. [1]గురుసు గూడఁగఁ దీసిఽకొని దంతములఁ గరి
కుంభముల్ వగులంగఁ ఽ గొట్టికొట్టి
యురుసు లెడలఁ ద్రోచి ఽ యెత్తి కండుల రథా
వళి నుగ్గు నూచగాఽవైచి వైచి
కళ్యాలు సడలించి ఽ గళములఁ బెనఁ గొల్పి
వీతుల నేలతోఁ ఽ వ్రేసి వ్రేసి
కరములు విఱిచి తఽద్గతమహాసులఁ బదా
తులకంఠనాళముల్ ఽ ద్రుంచి త్రుంచి
తే. కలఁచి తెరలించి గగ్గులఽకాడు సేసి
సకలబలముల దెసలకు ఽ సరగఁ దెచ్చె
నచ్యుతాగ్రజుఁ డాగ్రహాఽవ్యగ్రభర్గ
చటులనిటలేక్షణ జ్వలఽజ్జ్వలనలీల. 70

క. వారణకోటికి నడ్డ
పై రాతు లనేకహయ సఽహస్రములను న
వ్వీరునిపైఁ బఱపిన హలి
వారల నెదిరించి యంపఽవానల ముంచెన్. 71

చ. అసదృశమత్స్యకచ్ఛపముఽఖాంబుజనిప్రకరాకులంబు లై
శ్వసనవశంబున న్నిగిడిఽవచ్చు నుదన్వదభంగిభంగముల్
వెస బడబాగ్ని చే నడఁగుఽలీలఁ దదుత్తమపీతిజాతముల్
బిసరుహనేత్రుచేఁ బొలిసెఁఽబెక్కులు సాదిసమన్వితంబులై.

1 గురులు నూడగ (మూ)

వ. ఆసమయంబున. 73

శా. మౌర్వీనిస్వనగర్జ లుల్లసిల వర్మప్రస్ఫురద్రత్న రో
చిర్విద్యుల్లత లీనఁగా నృపవరాక్షౌహిణాంబుదశ్రేణి పె
ల్లుర్విన్ యంత్రశిలాతతుల్ పిడుగులై యొండొండ రాలన్ జగ
త్పర్వంబై వడి ముంచె నచ్యుతగిరిన్ బాణావళీ వృష్టితోఁ.

చ. తనుఁగడుముంచిమించి బెడిదంపువడిఁ నృపులేయునస్త్రముల్
సునిశితసాయకావళులఁ జూర్ణము సేయుచు లీలమైఁ గన
త్కనకమయోరుపుంఖమణి కాంతులు పర్వఁగ నర్ధచంద్రబా
ణనిహతిఁ ద్రుంచె నానలిననాభుఁడు సత్కరచాపసంహతిన్.

క. అరిమౌర్వీటంకృతులును
గురుశరములు రాధకాంచి గుణమణిరవముఁ
దరళకటాక్షశ్రీలును
సరిగాఁ గ్రీడించె శౌరి సంగరకేళిఁ. 76

సీ. చిద్రుపలై మణికోటి చెదర నుద్ధతి మిట్ట
కోలల మకుటముల్ గూలనేయు
వడిఁ జిప్పగమిరాల వెడఁద నారసములఁ
గవచముల్ దునుకలుగాఁగ నేయుఁ
దనువులు వడ వాఁడి మొనలసాయకముల
వరముష్టిబంధముల్ వదలనేయు
నశ్వముల్ చెడి పాఱ నర్ధచంద్రాశుగ
శ్రేణి సూతులతలల్ ద్రెవ్వ నేయు

తే. బలవదవనీతలేశమండలము దఱిసి
ధీరగతిఁ జిత్రభంగులఁ దేరు మెలఁగఁ
జక్రధరుఁడు త్రిలోకైకచాప గురుఁడు
ప్రాణదయితకుఁ గన్నులపండువుగను.

క. బలదేవునిచే నంబర
తలమునఁ దూలాడు కరులఁ దార్క్ష్యని హరితో
పులఁ దెగి మొగసినవెలిగొండు
గులు ఘనయుతబకము లనుటకుం దగియుండెన్. 78

క. నారాయణశరఖండిత
వైరిసుభటకరటిఘోటకవారంబు జగ
ద్ఘోర మయి పొలిచె హలికకు
ఠారముమై దళిత మైనయడవియుఁ బోలెన్. 79

క. హరిచండకాండహతి భూ
వరులు కిరీటములు వాసెవాసవభిదురో
ద్ధుర ధారాంచల భిన్నశి
ఖరధరనీకాశతం బ్రకాశించి రనిన్. 80

క. పై పైఁ బడుబలములు బహు
రూపంబులు సకలసుర వరులు చూపఱుగాఁ
జూపెఁ గళానిపుణత్వము
గోపాలమణీంద్రజాలికుఁడు రణవీథిన్. 81

తే. ఏచి విక్రాంతి చూపఁగా నేనృపాలు
[1]నాదరింపక విజయ కన్యాలలామ
శౌరి వరియించె సత్కీర్తి చారుహాస
చంద్రికల దిశల్ వెలుఁగఁ బ్రసన్నమూర్తి. 82

వ. ఇట్లవిరళబహుళ నవ్యక్రవ్యరుధిరపూరమత్తనృత్యదనేక భీకర భూత భేతాళ కరకరాళ కపాల కంకాళ తాళ కోలాహలదుర వగాహం బగుమహాభీమ సంగ్రామమధ్యంబున మధ్యందిన మార్తాండమండలంబు తేజంబునఁ దేజరిల్లుచు విజయోల్లాస భాసితుండై యవార్యదోర్వీర్యంబున ననవద్యధనుర్విద్యా చండ పాండిత్యంబున విక్రమంబు నెఱపుచక్రపాణియఖర్వ దుర్వార ఘోరనారాచనిచయంబు లనల్పవేగంబున నశనిక ల్పంబులై వచ్చి చిచ్చుముట్టించినట్లు మర్మంబులు విదారింప వీరకర్మంబులు విడిచి విహ్వలులై యతిరభసంబున జరాసంధ సింధురాజ విందానువింద శిశుపాల నేపాళ చోళ మాళవ కుంత లావంతి కాశ కరూశ లాట భోట కొంకణకేంకణ కళింద పుళింద బర్బర విదర్భ ప్రముఖనిఖిలదేశాధీశులు తలచెదరి బెదరి బిరుదకేతనాతపత్ర వాలకరవాల బాణా సన తూణీరంబులు వైచి రాచర్కంబు వదలి వెఱచఱచి పఱచినఁ గో యని యార్చి ఘనధనుష్టంకార ఝుంకారంబు లొనర్పుచుఁ బ్రచుర దర్పంబున వెన్నంటు వెన్నాడినఁ

1 దేలగింపక...మూ.

గలంగి మలంగి ప్రాణభీతిఁ బోఁడిమి చెడి యెగ్గుసిగ్గులు లేక నానాదిక్కులఁ దలచీర లెఱుఁగక గాలిగొడుఁగులై కైదువులు వైచుచుఁ బఱచి యంధకారబంధురంబులగు గిరిగుహాగర్భంబుల డాఁగువారును, గిరిగుహాగర్భంబుల డాఁగం బోయి తదంతరాళంబు లుడుగక పట్లు సేసికొని యున్న సింహశరభ శార్దూలకోలాది దుష్టసత్త్వంబుల వివిధకఠోరరావంబులు విని గుండె లవిసి బ్రమసి ఝల్లనం బ్రేలి కాలు జాఱి చఱులం బడి మ్రగ్గువారును, గాఱడవుల నీరంబులైనజాడలు దూఱి పాఱి నీరంధ్రనికుంజక్రోడంబుల నొదుఁగువారును, నీరంబులు దూఱంబోవు తమకంబునఁ దమకరంబులఁ దలవెండ్రుకల ముండ్లకంపలు పట్ట విడిపించుకొనంజాలక చీకాకై పైసందడి గ్రమ్ముపెంపై కాలుమట్ట దానం గెడయువారును, మ్రానువడి పీనుంగుపెంటలు చొచ్చినవారును, జచ్చినట్లు కాలు చే యూర్పక పడియుండువారును, నట్లు పడియుండి కాకగృధ్రకంకనివహంబులు నిశితచండ తుండాగ్రంబుల వదననేత్రోదరంబులు పొడిచి చించినఁ బంచత్వంబు నొందువారును, నెత్తుటం దోఁగినకుణపంబుల నుపలక్షించి రణకంపంబు వట్టి గిజిగిజం దన్నుకొనుచు ధరణిం బడి పొరలువారును, వారల వికృతాకారంబులు చూచి వెఱచి భూతావేశవికారంబునఁ గళవళపడుచున్న పదాతులును, జోడుపక్కెరలు తెగం గోసి

యఱుతలకుం ద్రోయుచుఁ గేడెంబులు వెన్నునకుఁ దిగిచి
తేజీలం బఱపుకొని తలపీడులం బాఱిపోవువారును, కోయని
గుఱ్ఱంబుల కాళ్లు నఱికి తెగ సెడక యడిదంబులు ఝళిపిం
చుచు ముట్టిపాటైనఁ బ్రాణంబులైన నిత్తుమని నెత్తురుజో
త్తుకూడుకొని సందడింబడక నెలవరులై చేరువ తెరువున నేఁగు
వారును, [1]గొరిసెలపసచెడి పఱచి పఱచి యవి దగదొట్టి
నిలిచినఁ బాసిపోవక యండగొట్టు గుఱ్ఱంబులవలనియాస
విడిచి భగ్గన డిగ్గనుఱికి పాఱువారును, నెలవుదప్పి తప్పు
త్రోవలఁ జని కాలువయొడ్లయొఱకంబులఁ జేలగట్లఁ దగిలి
జాడంగానక తిరిగి తిరిగి వచ్చినచోట్లకు వచ్చుచు నుపా
యశూన్యులై సంచరించువారును, దట్టని యడవులం దొట్టి
విడివడినగుఱ్ఱంబులఁ గూడింపుచుఁ బయిఁ బడినఁ బట్టనలవి
గాక హేషాభీషణంబుగా మార్కొని కొట్లాడుచుఁ గల్లరి
గొట్లు పొదలు దూఱి పాఱువడిం గంటకంబులు మేనులు
చింపఁ గ్రొన్నెత్తురుల జొత్తిల్లుచు నక్కడక్కడ బలుఁదీఁ
గెలం దగిలి వ్రేలువారును, నై వాహకులును మావంతు
లుఁ గూలిన యథేచ్ఛానువర్తనంబున నయ్యైయెడల నెత్తు
రుమడుఁగులు చొచ్చి ప్రేవులతీఁగెలు మృణాలజాలంబు లని
తిగిచివైచుచుఁ దిరుగునవియును, విచ్ఛిన్నకక్ష్యాజాలంబులై
యంకుశంబులు లేని యాధోరణులం గైకొనక జాడించి

1. గొరిగల వసించెడి (మూ)

వైచి వనవేదండంబుల వెంబడిఁ గొండలకుఁ బోవునవి యును, దానధారాభారంబు లై యంతృశిక్షలకు రాక యొకటి కొకటి దార్కొని శకలీభూతదంతకాండంబులగుచుఁ ద్రోవలఁ గిట్టి బలంబులం బఱవనీక చలంబునఁ బోరునవి యును మదమేనుంగుల గాలునకుం గాక చెదరి హస్తిపకుల కశక్యం బై శకటాందోళికా గోతురంగమనివహంబులఁ బడలు వఱపుచుఁ బఱపుచున్నవియు, నైన మాతంగంబులును సారథులు లేక రథ్యంబులు చెడి పఱచుచు విషమస్థలంబుల యొఱకంబులఁ బడి యొడ్డగడ వై వ్రాలునవియును, నొకటి నొకటి గడువం బాఱురభసంబునఁ గదిసి కేడింప నెడలేని యిఱుకటంబుల నొండొండ భళ్లనుచుఁ దాఁకి వికలఫలక కూబరయుగకీలక చక్రంబు లై కూలునవియును సమతలంబు లగు మహాపథంబుల నేటిమీఁదిమోడలుం బోలెఁ బడగలు దూల నతిజవంబున ధాటి దప్పక వడిం బఱచి యిసుకతిప్పలం బడి దుమ్ము దూలఁ గ్రుమ్మరునవి యును, మేదోమాంస మస్తిష్కంబుల రొంపిం బడి డిందిన కుండలు వెడలఁ ద్రిప్పరాక రథికసారథులు దిగి పఱచిన గుఱ్ఱంబులతోన చిక్కియుండునవియు నైన రథంబులును దీనదశం బొంది యిట్లు చతురంగబలంబులును బలాయితంబు లైనఁ జూచి గారుణికాంతరంగుండై యార్తజనశరణ్యుం డగు నారాయణుండు విజయశంఖంబుఁ బూరించి మరలి

యింత నంత దారిచిక్కిన కాలుచెయ్యిఁ గూర్చుకొని యొయ్యనొయ్యన వచ్చువారు తనపొడఁ గని వడ వడ వడఁకుచుఁ గనవుఁ గఱచి ప్రణమిల్లిన నోడకుఁ డోడకుం డనుచు నభయదానంబు లొసంగుచుఁ దదాశీర్వాద స్తోత్రంబు లాకర్ణింపుచు నెడనెడ విశీర్ణంబు లైన కటకకేయూరహారకిరీటకర్ణపత్త్రాది కనకమాణిక్య మండనంబులును వికలంబు లైన యంకుశచంద్రహాసప్రాసప్రదరధనురాది సాధనంబులును విచ్ఛిన్నంబు లైన మణిమయచ్ఛత్త్రచామరధ్వజవ్యజననివహంబులును జిక్కైన కక్ష్యారశనామేఖలాజాలంబులును భిన్నభిన్నంబులైన శంఖకాహళభేరీపటహడిండిమ వీణావేణుకాంస్యనికరంబులును జక్షురుత్సవం బొనర్ప వచ్చుచుఁ దన్నగరంబున. 83

సీ. ముదిత! నీకుచకుంభములను బోలుదు మన్న
వారణకుంభముల్ వ్రయ్యలయ్యెఁ
బాలఁతి! నీకరివంకబొమలఁ బోలుదుమన్న
సింగిణిచాపముల్ చిద్రుపలయ్యెఁ
జామ! నీకేశమంజరులఁ బోలుదుమన్న
పీలిజల్లెడలు పిర్వకు లయ్యె
లలన! నీకంధరాలక్ష్మిఁ బోలుదు మన్న
చిందంపుగుల్లలు చిప్ప లయ్యె
తే. జలజలోచన! నీకటాక్షములతోడి
మైత్రి వడసిన నిశితమామకశరముల

సమదవిద్వేషి రాజన్యసైన్యభూమి
నువిద! మోమెత్తిచూడు నేత్రోత్సవముగ. 84

క. అని ప్రియురాలికిఁ జెప్పుచు
వనజాక్షుఁడు రామగోపవర్యులతో న
య్యని వెడలి కడఁక బృందా
వనమార్గము వట్టి చను నవసరమునందున్. 85

క. గుణనాదము గజఘంటా
గణధ్వనులు మింటఁ జెలఁగఁ గదిసి మొరయఁగా
మణిమయవివిధ విభూషా
ఘృణులు నిగుడ భద్రకుంభ కినుక మెలర్పన్. 86

తే. ఇరుగెలంకులయందు ననేకబలము
లెలమిఁ గొలువంగఁ బఱచి వీఁ డెవ్వఁడనుచుఁ
దన్నుఁ గనుఁగొను నా గదాధరుని ననతి
దూరమునఁ జూచి పలికె గంభీరఫణితి. 87

చ. నిలు నిలు కృష్ణ! కృష్ణ! ధరణీవరసూనుల భీతచిత్తులన్
నలువురఁ బోరునన్ గెలిచినాఁడ నటంచును విఱ్ఱవీఁగి నా
చెలియలిఁ గొంచుఁబోయెదవిసీ! యిదిబంటుతనంబె భద్రకుం
డలఘుపరాక్రమాఢ్యుఁడని యాత్మఁదలంపవయించుకేనియున్.

ఉ. ఆసురవృత్తి నీ సరసిజాననఁ జేకొని యవ్వలవ్వలం
బాసి పురంబునం జొరక పాఱెద వీక్రియఁ బోవనిత్తునే

వాసికి నెక్కునాకు నెనవచ్చినరాజవె విక్రమింప నీ
కీసతి రాజకన్య దగునే మదిలోనఁ దలంచిచూడఁగన్.

ఉ. నాసరిగొల్లవారని మనంబునఁ జూచెద వేమొ కాముసూ
పాసిన దా కళంకము కృపానిధి యైనసువర్ణ భూధరే
ష్వాసనుచేత రాజ్యమహిమాతిశయంబును భూపతిత్వమున్
వాసియుఁ గల్గినాము సరివారె? మహీశులుమాకునీభువిన్.

ఉ. ఆలరికాండ్రతో వలసినట్టులు గొల్లలయిండ్లలోపలన్
బాలును నేయియుం బెరుఁగుబల్మిహరింపుచుఁ గ్రొవ్వితత్తుల
స్త్రీలకుఁగన్నులార్పుచుఁ జరించెడుఘోషమె వీరసంకులా
భీలత లోకపూజ్యమయి పెంపెస లారెడుమత్పురంబనన్.

క. గొల్లవు నీవిట్టులు నా
చెల్లెలిఁ గట్టెదురఁ బలిమిఁ జేకొని చనినన్
జెల్లుబడి సాగవిడిచిన
గొల్లఁడ నేఁ గాక నీవు గొల్లఁడ వగుదే. 92

ఉ. లాలితమచ్ఛరాసన కళామహిమోద్ధురభంగి కీవృథా
స్థూలుఁడు హాలికుండు వ్రజసూనులునీవునునోర్వఁజాల రీ
బాలిక డించి ఘోషగతి వట్టుము కాచితి నందపుత్ర! గో
పాలక! యాలఁ గాచి వనపంక్తులవెంటఁ జరింతుగాకొగిన్.

ఆ. కాకరణ మొనర్పఁ గలిగిన నామ్రోల్ల
నిలుము వింటివిద్య నేర్పుకడిమి

శంకరప్రసాద ♦ సంప్రాప్తమామకా
శుగనితాంతగతులఁ ♦ జూతుగని. 94

వ. అని మిక్కిలిఁ బోటుబంటునుంబోలె బిరుదు వక్కాణింపుచున్న భద్రకుం జూచి మాధవుండు కలికిమొగంబునఁ జిఱునగవు దొంగలింప లేఁ గెంపుచాయ కొనచూపులు నిగుడ్చుచు వానితో నిట్లనియె. 95

తే. అంతవాఁడవె నీవు నీ ♦ వాడినట్ల
సేయనోపుదు వేమన్నఁ ♦ జెల్లు నీకు
నీవు వలికినయట్టుల ♦ నృపులతోడఁ
బోరనేకాక నీతోడఁ ♦ బోరఁ గలనె! 96

క. అంతవిజృంభంబున బల
సంతానముతోడఁ బొడువఁ ♦ జల మేటికి నీ
స్వాంతమునఁ బొడమె చెపుమా
యంతయు నీచిత్తవృత్తి ♦ నరయఁగ వలయున్. 67

క. సురభూసుర గురుభూవరు
లరుదందుచుఁ జూడఁ దత్స్వ ♦ యంవరభూమిన్
గర మర్థి వరించిన సర
సిరుహాననఁ గొంచుఁ బోవఁ ♦ జెల్లదె నాకున్. 98

క. ఆవల నావలఁ బోవక
నీ వీఁ డేమిటికిఁ జొత్తు ♦ నే నిదె చెపుమా
నీవేటికిఁ బుర మేటికి
నావచ్చినరాక యెల్ల ♦ నాతిక కాదే. 99

ఉ. ఈనలినాక్షి నన్ను వరియించిన నీరసమెత్తి పోరి య
ద్దానవుఁడున్ నృపాలక కదంబముఁ బడ్డవిధంబుఁ గంటివో
కానవొ తేటతెల్లమిగఁ గానఁగవచ్చునె నీకు లోన దు
ర్జ్ఞానముతోడఁగూడినకుమంత్రపురాజ్యమదంబుమీఱఁగన్.

క. అనఘచరిత్రుం డగు నీ
జనకుని మన్ననయు రాధ చంచలభావం
బును నీకు నడ్డువడినవి
చను చను మిఁక రాముఁ డోర్వఁ జాలఁడు దీనిన్. 101

మ. అనినం బ్రస్ఫురితప్రచండ భుజసమ్యక్కార్ముకజ్యాలతా
ధ్వనిదిక్కుంజరకర్ణ [1]పూర్ణమయియుద్యత్సింహనాదంబుతోఁ
గొనసాగన్ వలకేలదీప్తులడరన్ క్రూరాస్త్ర మల్లార్చి యా
వనజాతాక్షునిఁ బల్కె భద్రకుఁడు గర్వగ్రంథిలస్వాంతుఁడై.

చ. అరిగెదుగాక యీ సరసిజాననఁ దోఁకొని పల్కినట్ల నీ
బిరుసుఁదనంబు నాకడిమి పెంపును నిప్పుడె నీళ్లఁబాలుసొం
పరుదుగ నేర్పఱించు కలహంసకదంబము జోక లోకభీ
కరతరమచ్ఛిలీముఖనికాయము లే విభజించునాజిలోన్.

వ. అని యిట్లు మహారౌద్రంబున భద్రకుండు పలికి నవ్వొలయ
విలయసమున్నిద్ర సక్రోధాట్టహాసభాసితుండగు దండధరుని
రెండవమూర్తియన నెఱవాఁడితనంబున మార్గంబున కడ్డమై
తనచేతనున్న కరవాఁడిబాణంబు మాధవులలాటంబు గాఁ

1. దిక్కుల్ జోర...మూ.

డనేసిన నతం డలుక మలఁకగొనునంతరంగంబునఁ గలం
గియుఁ గలంగక నాదుప్రాణేశ్వరి సహోదరుం డగుటఁజేసి
ప్రాణంబుల కలుగుట యుచితంబు గాదని యొక్కహాస్య
కృత్యంబు విచారించి, 104

ఆ. పడగఁ ద్రుంచె నొక్క బాణంబుచేఁ దేరు
గూలనేసె నొక్క కోలచేత
హయముఁ జంపె నొక్క యస్త్రంబుచే నొక్క
నారసమున విల్లు నఱకివేసె. 105

వ. ఇట్లు విరథుం జేసి. 106

క. వనజాక్షుఁడు లేనగ వా
ననమునఁ జెలువార వికట నారీగర్భం
బనుబాణము వఱపిన నా
సునిసితసాయకము దాఁకి చోద్యంబందన్. 107

క. ఎక దిగఁ బాఱినచన్నులు
చికిబికి వెండ్రుకలకొప్పు చిఱుతపిఱుందుల్
వికటపుమోముం గలిగిన
కోకిబికి యంగమున నొక్క గోత్రై నిలిచెన్. 108

క. ఆ యట్టహాసభంగియు
నా యలుకయు నామహాభు జాటోపము నా
భ్రూయుగ వక్రత్వంబును
నే యెడనెడ వాసెనోసు మీా సతియైనన్ 109

క. ఏ మంత్రంబునఁ గూడియొ
యామాయానాటకుని మహాస్త్రము చూడం
గామినిఁ జేసెను బురుషునిఁ
దా మును పదధూళి సేయ దా శిల సతిగాన్. 110

సీ. ఔఁదల మణిమయాం బరుకిరీటము వోయి
కుఱుచ వెండ్రుకలతోఁ గొప్ప దోఁచెఁ
గొమరారువజ్రాలకుండలంబులు జాఱి
చెవులఁ దాటంకముల్ చెన్ను మీఱె
ఘనమైనవీరకంకణవైభవము మాఱి
కరముల గాజులు మురిప మొప్పె
కీవైన పట్టుధట్టీరింగు లెడఁ బాసి
కటితటంబునఁ జీర కట్టుదనరె

తే. మీసములు విచ్చి మూతికి మెఱుపు చూపె
రిత్త ఱొమ్మునఁ జన్నులు బిత్తరించెఁ
గపటగోపాలు బాణసంఘటన నరిది
భద్రకున కాఁడురూపు సంప్రాప్తమయ్యె. 111

సీ. కన్ను లార్చుచుఁ గొన్ని సన్నలు గావించుఁ
దీఁగెనవ్వులు నవ్వి దిస్సువాఱుఁ
బయ్యెద దిగజార్చి పాలిండ్లు పచరించు
నఱుతఁ బేరులు చక్క నలవరించు

గాజులచప్పుళ్ళు ఘలఘల మనఁజేయుఁ
　　గొనగోళ్ళ నందంద కురులు దిద్దు
నేలపాటల నెల్ల నించుకించుక పాడుఁ
　　దగవుమాటల జాణతనములాడు

తే. సిగ్గువడు దిట్టతనముల చేగచూపుఁ
బాయుఁ గడుడాయు మఱియును బహువిధములఁ
జేష్ట లొనరించు నాయింతి సేననడుమ
హాస్యరస మొక్కరూపమై నట్టిభంగి. 112

క. కరతాళగతుల నాడన్
మురిపెంబులు చూపు వికట ముగ నవ్వొలయన్
బోరి సివములాడు సంగర
ధరఁ బెంపుకుఁ గ్రోఁతివిధము దళుకొత్తంగన్. 113

క. సురవరు లచ్చెరువందిరి
పరిహాసము చేసె గోపబాలకతతి త
త్పరిజనులు వెఱఁగుపడి రా
హరి భద్రకు నింతిఁ జేసి యాడింపంగన్. 114

తే. అద్భుతము సిగ్గు దైన్యంబు నసఁగి పెనఁగ
నాఁడుపోడిమి నర్తించు నన్ను మొగము
రాధ గనలేక యాదల వ్రాల్చియుండెఁ
జిత్తమునఁ బ్రేమ సొలయక స్నేహ మొంది. 115

వ. అంతఁ దద్వృత్తాంతం బంతయు నెఱింగి సహస్రగోపాలుండును బరిజనబంధుసహితుండై రయంబున వచ్చి బహువిధ దీనాలాపంబులఁ బ్రార్థించి దుర్జనుం డని చూడక మాకొడుకునకు మరలఁ బురుషత్వంబు దయసేసి పుత్రదానం బొసంగవే మహాత్మా ! యని పలికి కరంబులు మోడ్చిన భక్తవత్సలుండు కావున నప్పరమపురుషుండు కరుణార్ద్ర హృదయుండై యతనిని దగ్గఱం బిలిచి మేను నిమిరినఁ దత్కరస్పర్శనంబునఁ జిత్రంబుగా నెప్పటియట్ల పురుషరూపంబు వహించి లజ్జావనతవదనుండై యున్న బావమఱంది సయ్యాటంబునఁ ద్రస్తరులాడి యుపలాలించి మన్నించి జనకసహితంబుగాఁ బురంబునకు వీడుకొల్పి యమ్మాధవుండు రాధమదిఁగలంకఁ దీర్చి సుప్రసన్నంజేసి ముకుందినియుఁ దానుం దగినజాణతనంబు లాడుచుఁ జని కొంత దవ్వున సేవార్థంబు సుందరవల్లవకుమారుల నిడుకొని బలభద్రునిం దక్కినగోపాలుర మంద కనిచి బృందారణ్యంబు చేరంబోయి యమునాతటంబునఁ దేరు డిగ్గి యున్నయవసరంబున. 116

క. రాధా మాధవులను జగ
దాధారులఁ జూడ వచ్చి రమరోరగ వి
ద్యాధరముఖ్యులతో గం
గాధరపద్మజులు మౌని గణములుఁ దారున్. 117

క. దేవీసహితుండై యా
గోవిందుం డెనుఱుఁగోయి కోరికఁ దగుసం
భావన లొనరింపుచుఁ ద
ద్భావములకు సంతసంబు దలకొనఁ జేసెన్. 118

వ. తదనంతరంబ వారును దానును నొక్కమనోహరపులినమండలంబునఁ గూర్చుండి రప్పు డార్యావల్లభుండు మనోహరచ్ఛద్మగోపాలమిథునంబు నుచితానోన్యప్రేమానుకూలతలకు ముచ్చట వడి మెచ్చి కౌతుకంబున నిట్లనియె. 119

తే. క్షీరవారాకరంబున సిరియు నీవు
నలినలోచన! కూడుండు నాఁటికంటె
మదనగోపాలమూర్తి! ప్రేమమున రాధ
తోడఁ గూడున్న నినుఁ జూడ వేడుకయ్యె. 120

వ. అని వైకుంఠంబులోని మాటల నూహించి మీయిద్దఱకు నితరేతరప్రణయసంగమసౌభాగ్యంబు పరిణయమహోత్సవం బని పలికి మఱియును. 121

సీ. మదనగోపాలకవిదితరూపములు ము
ప్పదిరెండు త్రైలోక్యపావనములు
మదనగోపాలకపదపూజనాకల్పి
తార్థంబు లఖిలక్రియాకలనలు
మదనగోపాలకమంత్రంబు సకలతం
త్రములలో నిహపరదాయకంబు

మదనగోపాలకమంత్రసంసిద్ధులౌ
జనులు పరిష్కృతసకలహృదయు

తే. లనుచు నిగమాంతములు చెప్పినట్లు చూడ
మదనగోపాలకృష్ణ ! యీ మహితమూర్తి
నిఖిల లోకైకపూజ్యత నీమభూత
భావిమూర్తులకంటె దృక్పర్వమయ్యె. 122

వ. అని తల్లీలలు ప్రకటించు సమయంబున. 123

క. నారదుఁడువచ్చె వీణా
నారాయణనామపూర్ణనానాశ్రుతియై
యా రాధామాధవుల య
నోరూధులఁ బాడియాడుచు న్వినువీథిన్. 124

వ. ఇట్లు చనుదెంచి నందనందనుచేత పూజాభినందితుండై యా
నందలహరిం దేలుచుఁ గొంతవడికు వీణవాయించి యలపు
దొట్టి తనకుం దానె చాలించి గద్గదస్వరమ్మెన్ని కుట్టూర్పు
లూర్చుచు నిట్లనియె. 125

క. నారాయణ ! నీనామసు
ధారసమాకంఠపూరితంబయ్యెను నా
కోరినయట్లన నీ వీ
ధారణిపై గోపవేషధారివి యగుటన్. 126

వ. అని కొలువుఁ గలయంజూచి. 127

గీ. అయ్యయీఫాలలోచనుం డలిగి నాఁడు
పురనిశాటులతోనేమి పోటులాడె
నిఖలశస్త్రాస్త్ర వైచిత్రి నేఁడు శౌరి
పోటులాడుటచూచితిఁ బొందుగాను. 128

వ. తక్కిన నరదేవదానవుల పోట్లాటలును నానాయుగంబులం జూచిన యవియున్న నెన్నఁడు నేఁడువోలెఁ గన్నుదనియద నీస్వయంవరమహోత్సవంబు నాకుఁ బెనుపండువై సంతుష్టి యొనర్చెననుచు మునులంజూచి పాణిపల్లవంబెత్తి "రాధామాధవ దంపత్యోరవిచ్ఛిన్నప్రీతి రస్త్వితిభవంతో బ్రువంతు" అని యాశీర్వదించిన నందఱు నట్ల వలికిరి. తద్వాక్యంబుల కలరి మాధవుండు మందస్మితంబు దళుకొత్త నతని సంభావించె నాసమయంబున. 129

గీ. దివ్యగంగామహానదీదేవి దివ్య
భామయై వచ్చి నవహేమపంకజముల
నరిఁ బూజించెఁ బుండరీకాక్షు రాధ
తోడఁ గూడంగ సురమునిస్తుతులు చెలఁగ. 130

గీ. కనకకలధౌతమణిపుష్పకలితలలిత
హర్మ్యమండపచంద్రశాలాభిరామ
మైన దివ్యాలయము తన్మహావనమున
నచ్యుతక్రీడలకు బ్రహ్మయట సృజించె. 131

క. ఏవేళకు నేవస్తువు
లావల్లవుఁ డాత్మఁగోరు నల్లన నాబృం
దావనమునఁ గలిగుండె మ
హావైభవమెసఁగఁ దన్మహత్త్వము కలిమిన్. 132

గీ. హరికిఁ గ్రీడార్థమై పురందరునియాజ్ఞఁ
బారిజాతాది సురలోకపాదపంబు
లనిశకిసలయకుసుమ ఫలాభివృద్ధి
నుండె బృందావనమున నేత్రోత్సవముగ. 133

క. వనకేళి కౌతుకంబున
వనజాక్షున కెప్పు డెద్దివలయునొ యనుచున్
వనమున నన్నిఋతువులును
ననువొందెందగినభంగి నయ్యై యెడలన్. 134

వ. ఇవ్విధంబున వేల్పులందఱు నందనందను నభినందిత హృదయునింజేసి యుచితగతుల వీడుకొని నిజవాసంబులకుఁ జనిరి. రాధాసహితుండై మాధవుండు నవ్వనంబుఁ బ్రవేశించె నంత. 135

క. లవలీతక్కోలైలా
లవంగనవమాలికాది లతికాపుష్ప
స్రవదవిరళమధుపిచ్ఛిల
పవనంబాదంపతులకుఁ బ్రమదం బొసఁగెన్. 136

సీ. అంబరంబునఁ జెరలాడు రాచిలుకలు
పచ్చతోరణముల బంతిగాఁగ
ననుగాలిదూలిమిన్నులుప్రాఁకు నవపరా
గంబు మేలిమి మేలికట్లుగాఁగఁ
గాసారమకరందకలితపయోజముల్
కమనీయ పూర్ణకుంభములుగాఁగఁ
బ్రవిమల కనక చంపకతరుకోరక
ప్రతతి నివాళిదీపములుగాఁగఁ
తే. బరభృతంబుల రొద లింపుపాటగాఁగ
శోభనపుఁ బెండ్లిచందాన సొంపుమీఱు
వనము సొత్తెంచి రావధూవరులు వేడ్కఁ
జెలఁగి వనదేవతలు పువ్వుసేసలొలుక. 137

చ. సితకిరణోపలావళి రచించిన మించుటరుంగుమీఁదఁ బు
ష్పితవకుళావనీరుహముచెంతఁ దమాలలతామతల్లితో
హితమొనరించెవారలకు నెంతయు నక్కడ వెండికొండఁ బ
ర్వతతనయాసమేతుఁడయి రాజిలురాజకిరీటుపోలికన్. 138

క. మరకతమణిసోపానో
త్కరములఁ దగునారికేళకదళీపున్నా
గరసాలంబులఁ గాంచన
సరసిజముల సొంపుచూపె జలజాకరముల్. 139

క. సురమిథున మధురసింజిత
భరముఖరితగుహాల, శిఖర పర్యంతనట
త్సురుచిర బర్హిణముల, మణి
కిరణాంబులఁ బ్రియమొనర్చెఁ గ్రీడానగముల్. 140

సీ. సురపొన్నపువ్వులఁ బోరిఁబోరిఁ దొరిఁగెడు
మధువులఁ గ్రోలెడు మధుకరములు
కలికి లేమావిమోకలఁ జిగిర్చిన చిగు
రాకులు గబళించు కోకిలములు
కదళికాతరువుల [1]ముదిరిచిల్లెడు ఫల
రాసులు చవిచూచు రాచిలుకలు
కొలఁకులమేలైన నలినమృణాలంబు
లప్పళించెడు మల్లికాక్షములును

తే. దయితలకుఁ గొంత యందిచ్చి తాముగొనుచు
తెక్కలొత్తులు మదిఁదత్తఱింత లెసగఁ
బ్రేమఁగవఁగూడి పెనఁగుచు బిత్తరించు
సొంపులింపులఁ దేల్చె నాదంపతులకు. 141

ఉ. పొన్నలపుప్పొడిన్ మొగలిపువ్వులపుప్పొడిసన్నగాడ్పులన్
మిన్నులుప్రాఁక భానురజనీకరదీప్తులటంచు జక్కవల్
క్రొన్ననవిల్తుసేఁతలకుఁ గూడువిధంబును నింగిముట్టు న
వ్వెన్నెల పుల్గులాటలును వేడుకఁదేల్చెఁ దదంతరంగముల్.

---

1. పదరించిచిలు.

క. ఫలనిబిడంబై కుతుకము
నెలవుకొనం జేసె నొక్క కే నేరెడుఁ బోదయా
నలినాక్షీ నలినాక్షుల
కలసాలగ్రామశైలశేఖండములీలన్. 143

వ. మఱియు నవ్వనవాటియందు హాటకమణిఘటితయంత్రప్రణాళీజాలకీలితప్రవాళలతాంబువాహినీముఖంబుల బహుముఖంబుల వికచకమలకహ్లారనికరమకరందపరాగపరిమళమిళితంబులగు కాళిందీనదీప్రవాహపయఃపూరంబులు మృగమదశాదంబునఁ దీర్చిన కాలువల వెంటవచ్చి విప్పుగల కప్పురపుఁగుదుళ్ళునిండి మూలకందంబులం బొందిన రవల మేలిమిగొని యేచి. చూతపున్నాగసరళవకుళకేసర, జంబూజంబీరకదంబముఖ్యతరుకదంబంబుల కొమ్మలందగిలి కలయం బ్రబ్బుకొని వీథీవిటంకంబుల సౌధచంద్రశాలాను[illegible]తీర తోరణాకారంబుల వివిధవిచిత్రకిసలయక[illegible]బులు సముచితసన్నికృష్టంబులై నవర[illegible]తంబులగు సోపానవలభి గవాక్షకనకకుంభంబుల విడ[illegible]చూప, పల్లరాచవాని సిరినగరనుసొంపున నొప్పు లీ[illegible]ళీ నాగవల్లీ మల్లికామాధవీయూథికామాలతీజాతిలలి[illegible]నికుంజపుంజంబులతో శశికాంతమణివేదికలమీఁద మధు[illegible]ంబులును, పరాగధూసరితంబులును నవకుంకుమోపధానపద్మదళాస్తరణశోభితంబులు నగుకనకడోలాతల్పంబులును నీర

V.R. NARLA MEMORIAL LIBRARY D.P.R.I. Acc. No.

క్కని యున్నతస్థలంబుల లతాపాదపంబులకుఁ గనకకలశం
బుల నీరువోయు క్రీడావిబుధవధూజనంబులకుఁ జెంగల్వ
బావుల క్రేవలంగనుపట్టుపరిణతలతాభరణంబులకు మాదీ
ఫలము దీఁగెలచిగురుంబోణుల మోవులందెగడు కెంజిగురు
జిగినిగనిగలు తీఁగెలువాఱి తిర్యక్కృతంబులై పయింబర్వ
నవలరాచజోదులైచిన పగడంపుఁగొత్తడంబులఁ గీలుకొని
క్రొన్నెత్తురులఁ దోఁగియున్న విరహిజనసముదయంబుల
రూపనుశంకఁగొల్పు నిర్మలస్ఫటిక హార్మ్యకుడ్యప్రదేశంబుల
నింగిలీకపురసంబు నింపులవెలుంగారు కనకకలధౌతకరిదంత
రత్నపాంచాలికాసహస్రంబులను బాంధపరిపంథిసంతానం
బులపై దండువెడలు కుసుమకోదండు యాత్రాసమయం
బునకు నాయితంబుసేసి తెచ్చి నిలిపిన కరిఘటలసౌవర్ణ
ఘంటికాకారంబున విలంబమానఫలంబులును విశదదంతం
బులభాతిఁ గోరకంబులు నొప్పనొప్పు కేతకీతరుషండంబుల
దండల వటవిటపిచ్ఛాయలఁ బచ్చికబయిళ్ళఁ బ్రాణవల్లభు
లు తగు తెఱంగుల శృంగంబుల నివురఁదనుకండూయన
ముకుళితలోచనంబులతో గగురుపొడిచి సుఖపారవశ్యంబు
నుంజెంది యుంచుకించుక తృణఖండంబుల నమలుచుఁ గ్రీడ
సల్పు హరిణీగణంబులంజూచి యనురాగంబు నొందుచు
నుభయపార్శ్వంబులఁ జమరీమృగంబులు వివిధసముద్ధూత
శిఖికలాపజాలంబులు నవరత్నవిరచితాతపత్రంబులై వెలుం

గనుత్కంఠమరాళసారస చక్రక్రేంకారంబులు వేత్రపాణుల యుపచార వాగ్రచనలుగా సంప్రీతిఁ బ్రీతిమాధవుల యింటికి వింకువచ్చు రతిమకరధ్వజు లనుమాడ్కిఁ గర పల్లవంబులఁ జాతపల్లవమంజరులు రంజిల్ల వివిధ సురభి కుసుమసుగంధంబు లాఘ్రాణింపుచు రసాలఫలసామగ్రికి మెచ్చుచు శ్రేణిశృంగార భంగులగ్గింపుచు ముక్తాఫలరంగ వల్లికాకారవికీర్ణ మల్లికాకుసుమజాలక విరాజమాన మోహనస్థలంబుల నిలిచి నెరసి దట్టనైన పుప్పొడి నెలవులు మెత్తమెత్తన మట్టి కోమలపదపద్మరేఖా లక్ష్మలక్ష్మ పరభాగంబులు గావింపుచు రవిరశ్మి సోరక జీబుకొనియున్న సేమంతిపొదలఁ బువ్వుదేనెలుబ్బి సోనలుగురిసి పర్ణాగ్రంబుల పయింబడి తుప్పునఁ దూలి తుంపరచింది మసకతిత్తులం బట్టినయట్లు బిరుసుమంచు నెరసిచచందంబున మందపవమానంబున నివతాళించు నీడలైన బొట్లమేనులు గగురుపాటెన కుంకుమరజంబు లద్దుకొనుచు మధూళిశీకర సంసిక్తమార్గ పంకిలంబులగు మణికుట్టిమ మార్గంబులఁ గాలుజాటిన లీలాసంభ్రమంబున నవ్వుచు నొండొరులంబట్టుకొని యంగాంగ సంస్పర్శసుఖకేళిం దేలుచు [illegible] పు ఆాలతాపలవెంటఁ గనక వేదిక [illegible] పు[illegible]నె మీఁదఁగొనుచు నతిశయస్వచ్ఛ[illegible] మాణిక్యస్థలంబుల పన్నీటి పటిమ లనువిభ్రాంతిఁ [illegible]క్షపరా[illegible]



V.R. NARLA MEMORIAL LIBRARY
V.R. NARLA D.R.I. Acc. No.

పంకంబుగడుగడగ్గఱి తేటచూచి కాకుంకుటకు సిగ్గునడిఁ
మందస్మితంబులు నిగుడఁదొలఁగిపోవుచుఁ జని చని కేళీ
భవనంబుదండఁ గదంబతరుషండ మధ్యంబున విహారణశోణ
మణి మంటపంబు తత్కుసుమరంజితంబై వియోగజనాధిక
కంతర క్తసి క్తంబగు మదనభూతబలిపీఠంబు నడువునఁ దేజ
రిల్లిన గుండెఝల్లనఁ దదావేశంబునం బొంది యెట్టకేల
కించు కించుక దేఱిన మనంబుతోడఁ దదంతికంబున. 144

సీ. పచ్చల తలుపులు ~ పవడంపు ద్వారబం
ధంబులు ముత్యాల ~ తావళములు
వజ్రాలకంబముల్ ~ వైడూర్యకుడ్యముల్
జాలమార్గముల నీ ~ లాలగములు
పటికపుం జవికెలు ~ పద్మరాగపువేది
కలు పుష్యరాగంబు ~ గద్దెపీఁట
లుజ్జ్వలగోమేధి ~ కోన్నతడోలికా
స్తంభముల్ శశికాంత ~ దర్పణములు

తే. పసిఁడి జలపోసనంబుల ~ పావజోళ్ళు
పువ్వుఁబాన్పులు పచ్చక ~ ర్పూరపుసురటు
లింద్రనీలంపుఁ జంబువా ~ లెనసియొప్పు
స్వర్ణహర్మ్యంబు సొచ్చి రా ~ కసతియుఁ బతియు. 145

వ. ఇట్లు ప్రవేశించి యయ్యిద్దఱుం బసిఁడికెందమ్మి తూఁగుటు
య్యెల రతిరాజరాజ్యసింహాసనంబునం బోలె సుఖాసీనులై
రప్పుడు. 146

సీ. మంజరీ కుచకుంభమండలి పుప్పొడి
పయ్యెద దిగజాఱి బయలుపడఁగ
మధుకరప్రేమార్ద్రమధురదృక్తతి మొగ్గ
సిగ్గుమఱుంగునఁ జీరువాఱ
సైకతోన్నతకటిచక్రదేశంబునఁ
గలహంసమేఖలాక్వణనమెసఁగఁ
జిగురాకుమోవిపై నిగిడికుందద్యుతి
స్మితరుచి చంద్రికల్ చెంగలింప
తే. నన్యభృతరుత మధురవాక్యములతోడ
వాసనల మేనిలోపలి వలపుఁ జిలికి
వల్లభయుఁబోలె వనలక్ష్మి వనజనేత్రు
హృదయ పద్మంబునకుఁ జాల నింపొనర్చె. 147

వ. అప్పుడు. 148

ఆ. వె. చిత్తవృత్తియెఱిఁగి చెలఁగి సంభ్రమలీల
నీరజాతపత్త్ర నేత్రుచేతి
శంఖచక్రపుష్ప చాపశరము లందు
కొని తొలంగి చనిరి గోపసుతులు.

ఉ. సంతసమారఁ బ్రాణవిభుసంగతిడగ్గఱి యేకశయ్యనా
యింతివసించె నెమ్మొగమొకించుకయడ్డముసేసిసిగ్గుతోఁ
గంతుఁడు మానసంబు చెలికానిగతిఁ గిలిగింత వెట్టఁగా
నెంతయుఁగుబ్బచన్నులపయింబులకాంకురరాజినిల్పుచున్.

సీ. జలరుహగంధి నిర్మలగాత్రి తరళాక్షి
సురుచిరావయవ భాసురనఖాగ్ర
సుప్రసన్నానన శుద్ధాత్మసురభిళ
మాల్యానుకలిత ప్రేమార్ద్రహృదయ
భార[1] వేణిక కళాచారుభాషిణిమాన
వతికృతోత్సవలీల ధృతిసమేత
బాలికలావణ్య హేలావిలాసిని
ఘనకుచయుగళ యౌవనమనోజ్ఞ
తే. యాదిగర్భేశ్వరీ రత్న మాలతాంగి
కల్పవల్లియుఁబోలె సంకల్పఫల స
హస్రము నొసఁగకున్నె శయ్యాతలమునఁ
బ్రాణవిభునకుఁ గన్నుల పండువగుచు. 150

గీ. అధిపుచెంగట నపుడు బింబాధరంబు
తొడలు నించుక యదర మైఁ బొడమెఁ జెమట
పోఁకముడి కొంత బిగిజాఱెఁ బువ్వుఁబోఁడి
తలఁపు కందర్పవిభ్రమాకులముగాఁగ. 151

క. లీలముకుందిని దగన
వ్వేళం గర్పూరగంధవిస్పృమరమగు తాం
బూలమొసఁగె డగ్గఱి గో
పాలికి గోపాలకునకుఁ బ్రమదంబెసఁగన్. 152

1. ప్రకటభారవేణి...మూ.

మ. చెలిచుట్టిచ్చిన వీడ్యమందఁ గొని యాశీతాంశు బింబాస్యసి
గ్గులమార్గమ్మున లేఁత నవ్వొలయఁ జక్షుశ్శోణవీక్షల్ కెలం
కులఁ ద్రొక్కంగరవల్లి లేఁ బులక లంకూరింప నవ్వాఁగా
నలసప్రక్రియ నిచ్చె నెయ్యమలరం బ్రాణేశు కెంగేలికిన్. 153

క. చెలియొత్తి చెప్పనగుచున్
జలజానన గఱచి యాకు సగమిచ్చిన నా
చెలువుండలరుచు వాతెఱఁ
జులకనఁ గొనుచుం బ్రియోక్తిఁ జుంబనమడిగెన్. 154

క. వెలుపల సిగ్గరియును లో
పల దిట్టయునయ్యె నేని బాలికవలెన్
గలికియగు నీవిధంబులు
గలవా రాధికకు వలపు గాదే పతికిన్. 155

సీ. ఆకందఁ గొని మెడ సనువున బుజముపైఁ
జెయి వేసికొనఁ గోళ్ళఁ జెక్కు పుణుకుఁ
దాంబూలలహరి చేత జనించు చెమటార్చు
వెరవునఁ బయ్యెద చెఱఁగుడిగుచు
మొలకట్టుమాణిక్యములు చక్కఁ ద్రోయుచు
జఘనమల్లల సంస్పృశించుఁ
దలగడపై నొత్తి వెలికాలు సాచియుం
గుళులు లోఁ దొడలసందులనిగుడ్చుఁ

తే. జిన్నినగుమోము తనదిక్కు సేయఁగోరి
వీడియును వీడ నరగొప్పు వీడ్చునగుమ
భావరసగర్భచేష్టలఁ బ్రథమరతిని
రాధమదిమేలు కొలుపుచు మాధవుండు. 156

క. హాటకవిచిత్రముక్తా
స్ఫోటతుషారాంబు ఘుసృణసుస్నిగ్ధరజః
పాటీరకర్దమము స
య్యాటంబున నలఁదె కోమలాంగి కుచములన్. 157

గీ. శీతకరకాంతి శశికాంతశిలయుఁబోలె
నలినలోచన కరలీల నవఁగరంగి
[1]యవయవంబులు పొంగఁ దా మనసియవలఁ
గళలు నెలవుగఁ బయిపైని పులకలెసఁగ. 158

క. నలినీదళతరళంబగు
జలబిందువు వోలెనపుడు సతియంగమునన్
గళదోలఁకాడఁ దొడంగెం
గలికి తలఁపుమరునిచేతఁ గళవళమొందన్. 159

గీ. తన్మనోభావములఁ దహశతహాలుఁజూచి
జాలవల్లిక తాంబూల చయమునించి
శౌరిఁగనుఁగీఁటి సన్నకు సన్నజాతి
పువ్వుఁ దెరవేసిపోయె నశ్బోటికత్తె. 160

---

1. యవయవంబులయందె బాపినసియవల కళ. మూ.

చ. చెలియటు వాసిపోవుటయు [1]జెల్వభయంపడకించుకేనియున్
దలఁపునఁ గాకు లేక దయిత ప్రియలాలనమాత్ర నప్పుడే
వలపులకేళిఁ దన్మయత వ్రాలిసుఖాబ్ధి తరంగమగ్నమై
దలఁపదు దేహమైననది దర్పకవిభ్రమమేమి చెప్పుదున్. 161

ఉ. చిత్తజుకేళికిన్ మొనయఁ జేయుచు సిగ్గులయుగ్గువిప్పియు
న్మత్తచకోరనేత్ర నవమన్మథమూర్తి సరోజలోచనుం
డత్తఱి [2]వేడ్కఁ గౌఁగిటికి నల్లనఁ జేర్చి బిగించెఁ బ్రేమఁ బూ
గుత్తులమించు నాబిగువు గుబ్బ లురస్థలి గాఁడి పాఱఁగన్.

క. అంగనయు హరియు గాఢా
లింగనబంధముల నెఱుఁగ లేరైరి యొడ
ళ్ళంగభవమధుమదాలస
తంగూడొక కొంతతడవు తాదాత్మ్యమునన్. 162

గీ. కొదమ సంపెంగపూదండ గుణముగలిగి
[3]గాసి నెడలెక్కుపెట్టని కంతునల్ల
చెఱకువిలుఁబోలెఁ గృష్ణుఁడా చిగురుఁబోఁడి
తోడఁగలికాశుగక్రీడఁ గూడియొప్పె. 163

చ. వనజదళాక్షియున్ హరియు వాతెఱ తేనియలాన మోముమో
మునఁ గదియించుటొప్పెఁ బ్రియముల్ దళుకొత్తఁగఁ జంద్ర
బింబమున్

---

1. జెల్వదయింపదయించు. మూ. 2. రికేపు. 3. గవిశనెదరెక్కుపెట్టని.

వనజముమైత్రిఁ గూడుకొని * వైరములేకసుధానుధూళులిం
పొనరఁగనీడుజోడెసఁగు * చున్నవియో [1] తమలోనఁదామనన్.

సీ. పంబినవిరహతా*పమున శోషి లినవా
తెఱలఁ జుంబనలీలఁ * దేనెలుబ్బెఁ
గడువియోగార్చులఁ * గ్రాఁగినతనువులు
శ్రమజలంబులఁదోఁగి * చల్లనయ్యెఁ
జిరవిప్రయోగార్తిఁ * జిక్కిన యంగముల్
పరిరంభసంపద * నురవుకొనియె
నాయల్లకవ్యథ * నలఁగిన చిత్తంబు
లితరేతరాసక్తి * నెలమిఁబొందెఁ

ఆ. ప్రేమవొదలె సిగ్గు * బిగిజాఱెఁ దహతహ
లెసఁగె శంకలుడిగె * నేపుమీఱెఁ
దమకమెక్కె నొలసెఁ * దర్జనగర్జాతి
తరళవచనరోష*తాడనములు. 165

క. కలమధుర మణితములఁ జం
చలకరకంకణ రవములఁ * జరణతులాకో
టిలలితశింజితములఁ బూ
విలుకాఁడచ్చోట నాట్య*విధమొనరించెన్. 166

1. తకోతములోన. మూ.

సీ. వలయు బంధములకు మెలపుట్కై సన్న
గావించుఁ గుంతలగ్రహణ కేళి
మూర్ఛాలసతఁ గన్ను మోడ్చుచో వాతెఱఁ
బలునోవనాటించి తెలివిగొలుపు
నానందసాంద్రత నంగముల్ వదలుచోఁ
గరలించియొత్తిరాఁ గేలబిగుచుఁ
గళజాలు గిలిగింతఁ జలియించు మేఁదీఁగె
బిగియఁ గౌఁగిటఁ జేర్చి సాఁగయఁ జేయు
తే. గురుకుచంబులఁ బొడము కర్పూరపుఁ జెమట
లద్దుకొను నవయవముల నసఁగి పెనఁగి
[1]మాధవుండు మదనతత్త్వ సాధకుండు
నాత్మనాత్మేశ్వరికిఁ గోర్కె యభినవముగ. 167

క. కేళీగృహాకుడ్యంబులఁ
గీలించిన బంధగతులఁ గీల్బొమ్మలుగా
నీలీలనుండి యల్లనఁ
గేళిసలిపి రింపుసొంపు గిఱికొనుచుండన్. 168

క. తరుణీకృత హరివిక్రమ
కరణోదంచిత చలాంఘ్రికమలము మణినూ
పురకల ఝులంఝుల ధ్వని
మరుమువ్వల కోలవోలె మనములరించెన్. 169

---

1. మాధవుఁడు మదనతత్త్వకళ...రాధ...తుమ్మెఁడా. మూ.

ఆ. చతురశీతిబంధ చతురత్వములు చూపి
చెలువుఁ డలయు టెఱిఁగి చెంగలించి
గురునితంబబింబకుచభారభరలీల
లోచనోత్సవముగ లేచియేచి. 170

సీ. ఒకకేలఁ బ్రాణేశు చికురముల్ గబళించి
కేలొక్క టురమున లీలనూఁది
యడుగుఁ గెందమ్ములు తొడలపై నొకకొంత
సమకొల్పి యర్ధంబు శయ్యమోపి
కించిదుదంచితాకుంచితగతులచే
మొలనూలి చిఱుఘంటి కలు చెలంగఁ
జిన్నికొనసియాడఁ జేయుపయోధర
ముల గుబ్బసరములు ముడివడంగఁ

తే. దనుతరస్వేదబిందుసుందరముఁ దరళ
ఘూర్ణకుంతల పంక్తి భాసురము మంద
హాసగర్భంబునై వదనాబ్జ మలర
సరసపురుషాయితక్రీడ సలిపె నింతి. 171

క. కమలాక్షి యుపరికేళీ
సమయంబున నుల్లసిల్లె సరసక్రీడన్
గమలజముకుళాగ్రంబునఁ
గొమరారెడు పసిఁడి యంచకొదమయుఁ బోలెన్. 182

మ. ప్రచలత్కాంచికలాపదీప్తకటి చక్రశ్రీలు నంసోచ్ఛల
త్కచభారోద్గళితప్రసూనములు రంగత్కుంతలప్రోల్లస
ద్రుచిరేఖావలనంబు దృగ్గలితచేతో జాతసమ్మూర్ఛనా
రచనాభంగియు శౌరి కిం పొసఁగె నారాజాస్యక్రీడింపఁగన్

క. హరి కరజక్షతి యాసర
సిరుహాననమెఱుఁగుఁ జిన్నిచెక్కునఁ బొల్చెన్
సురుచిరదర్పణ బింబాం
తర బింబిత బాలచంద్రునకు సరిపోలెన్. 174

క. పొలఁతి చనుగ్రేవఁ దోడికిన
[1]పలుఁగాటుల చాలనడఁచుఁ బైపై హరియూ
హలు గాకా జిగిబిగులం
బలుఁ జారనె చూపు జీరువాఱు నటంచున్. 175

గీ. చామవసివాళ్ల మేనును జాఱుతుఱుము
సోల మును జొక్కుదేరెడు చూపునలస
గతులు రతితుది నెమ్మదిఁ గరఁప మగుడ
మగుడఁ దమిఁ బెంచి క్రీడించుమాధవుండు. 176

క. ఆలీలామిథునము కే
లీలంపటజాతఘర్మలేశశ్రమముల్
దూలించ నయాకపటికి ?
నేలాసుమనోజలంబు హేలాగతులన్. 177

---

1. బలువాటకజారనొడుచుఁ బైపై హరియా । హగా.........
నటన్నన్. మూ.

క. ఎప్పుడు రవి యుదయించునో
యెప్పుడు గ్రుంకునో యెఱుంగ - కీక్రియఁ గాంక్షల్
ముప్పిరిగొనఁ గ్రీడించిరి
యప్పంకజముఖియుఁ బంక - జాక్షుఁడు మఱియున్. 176

చ. మదిఁగడునుల్లసిల్లిమధు - మాసమహోత్సవముగ్గడించుచున్
మదనధనుర్లతాగుణని - నాదము వీనుల కింపు చేయ న
మ్మదవతియున్ ముకుందుఁడున - మందకుతూహల రేఖఁ జంద్రికా
సదమలచంద్రశాలికలఁ - జల్పిర నేక [1]వినోదనక్రియల్. 179

సీ. భ్రమరదంపతుల వి - భ్రమముల సొంపారు
మల్లికానవపుష్ప - మండపములఁ
గలకంఠ కాకలీ - కలకలంబుల మించు
మేలైన గుజ్జుమా - మిళ్ళనీడఁ
గలికిజక్కవ [2]పులుం - గుల కేళికలమీఱు
జలజాకరోదార - సైకతముల
బర్హిణమిథునశుం - భన్నాట్యముల నొప్పు
సురుచిరమణికేళి - గిరులచఱులఁ

తే. గుసుమఫలవీచికారత్న - విసరవిభవ
లీల కలరుచు మదనగో - పాలవిభుఁడు
భృంగకోకిల కోకబ - ర్హిణవికస్వ
రస్వరంబులఁ గ్రీడించి - రమణిఁదేల్చె. 180

---

1 విధానసంక్రియల్ ...మా. 2.లపు గులముల...మా.

సీ. మేలి పువ్వులుగోసి ౯ మెలఁతకు నొకచోటఁ
గుంతలంబులుదీర్చి ౯ కొప్పుముడుచు
నవపరాగమునూర్చి ౯ నలినాక్షికొకచోట
మెఱుఁగారు పాలిండ్ల౯మీఁద నలఁదుఁ
బాగడపువ్వులదండఁ ౯ దగ గ్రుచ్చి యొకచోట
లలితాంగిజఘనమం౯డలినమర్చు
మకరందములుగ్రోలి ౯ యొకచోట నలినీల
కుంతలవాతెఱఁ ౯ గ్రుమ్మరించు

తే. నొక్కయెడఁ దీఁగె యుయ్యెల ౯ నూచుయుగళి
బాల నిడుకొని ప్రియమైన౯లీల నూఁచు
నొక్కయెడ మృగమదమున ౯ నువిదగండ
పాళికల వ్రాయుఁ గొనగోళ్ళ ౯ బత్త్రిలతలు. 181

సీ. శృంగారవతిలీల ౯ శిఖిపింఛమాఁ దలఁ
జుట్టి కౌస్తుభము వ౯క్షోజసీమ
నమరించి పీతాంబ౯రము నితంబంబునఁ
గైసేసి శౌరిశృం౯గార రేఖఁ
దాఁ దాల్చి కీల్కొప్పు ౯ ధవునకుముడిచి పూ
గుత్తులురమ్మునఁ ౯ గుచయుగముగ
సమకొల్పి గుబ్బస౯రములఁ దొడిగి తన
వలువ పయ్యెదదీర్చి ౯ యలరఁగట్టి

తే. తనదు శృంగారమొసఁగి మోదమున నగుచుఁ
బ్రియుఁడ నే నీవు నాక్రియఁ బ్రియవటంచుఁ
దక్క గిలిగించు మ్రొక్కఁ గందర్పకేళిఁ
బురుషరతి నైపుణముచూపి పరిణమించు. 182

సీ. కుంజగర్భంబులఁ గూడాడునప్పుడు
సారంగమిథునంబు సరణిచూపి
క్రీడాచలంబులఁ గ్రీడించునప్పుడు
విద్యుదంబుదముల విధముచూపి
వీథీతలంబున విహరించునప్పుడు
మల్లికాతరువుల మహిమచూపి
సైకతస్థలములఁ జరియించునప్పుడు
కలికి జక్కవదోయి చెలువుచూపి

తే. స్నేహభంగులు కమనీయ దేహరుచులు
పెనఁకువలజోడు వాయక యెనసియుండు
చందములు నందములుగఁ బూర్ణేందుముఖియు
నందసూనుండు నొప్పి రానందలీల. 183

ఉ. లాలితపాదనూపురఝులంఝులరావము లుల్లసిల్ల లీ
లాలసభంగిఁ గ్రుమ్మరు మురాంతకు సంగడి నాసహస్రగో
పాలతనూజక్రేంకృతులఁ బంచశరుండను వేఁటకానితోఁ
బోలఁగ వేఁటమైఁదిరుగు పోషితరాజమరాళియో యనన్.

చ. చెలువ వినూత్నపాదసరసీరుహకుంకుమపంకరేఖలన్
జెలువయి కేళిహేమగిరిశృంగతలంబులు చుంబనక్రియన్
జలజదళాక్షు వీడెపురసంబున ముద్రలు చెందియొప్పు నా
లలన పయోధరంబుల విలాసముచూపె వియచ్చరాళికిన్.

చ. పొలఁతియు శౌరి కల్పతరుపుష్పవిభూషణభూషితాంగులై
మెలయుచుఁ బ్రీతిమాధవులమాడ్కి వనావళిఁ గేలి మైరహః
కలనల సంచరించెను విలాసము మన్మథ విభ్రమైక[1] చ
ర్యలుగని చొక్కిరాత్మహృదయంబుల ఖేచరకామినీమణుల్.

వ. ఇట్లు బహువిధంబుల నభిరామమూర్తులు నాత్మారాములు నగు నా రాధామాధవు లభిమతరతిరహఃకేళీవిలాసంబుల నుల్లసిల్లుచు డెందంబు లానందమయంబులై నిగుడ మగుడని కాంక్షలఁ ద్రిలోకగణ్యం బగు బృందారణ్యంబున మనోహరులై యేకాంతస్థలంబుల ననర్గళోత్సాహవిభవంబున విహరించి యమునాప్రవాహంబున జలక్రీడలు సల్పువారై యొయ్యన నొయ్యారంబు నడకల గిల్కు పసిండిగొడుగుల పావలు ఘుళ్ళుఘుళ్ళు మన నన్యోన్యదత్తహస్తపంకజులై యక్కడక్కడఁ దరుశాఖాశీతలచ్ఛాయల నిలిచి మలయమారుతంబు చేతఁ బరిభ్రమశ్రమంబపనయింపుచు ముకుందునియుఁ గింకరవల్లవకుమారులు సేవింప నమ్మహానది
సేరంబోయి. 187

1. చేష్టలుగని చొక్కిరాత్మ జలజంబుల. మూ.

సీ. తమ్మితేనెలు గ్రోలి దట్టమై దివి నాడు
  కొదమతుమ్మెద పిండు కొప్పుగాఁగ
జలచరోల్లంఘనంబుల మించు తళుకులు
  ప్రణయకటాక్ష సంపదలు గాఁగ
కల్లోల వల్లిపైఁ గనుపట్టుకోక దం
  పతులు వక్షోజకుంభములు గాఁగ
వాయువిధూత నవ్యపరాగపటలంబు
  కట్టిన చిత్రాంశుకంబు గాఁగ

తే. యమున సాక్షాత్కరించి తమ్మలకి పిలుచు
సాంత్వనము లట్లు హంస నిస్వనము లొలయ
రాధికయు మాధవుండుఁ దీరమున నిలిచి
ప్రస్తుతించిరి దాని సౌభాగ్యమహిమ. 188

వ. అప్పుడు. 189

క. గోపీసహస్రములతో
గోపాలవిభుండు రాధఁ గూడి పయఃక్రీ
డాపాటవములు చూపెడు
నేపున వ్రేపల్లెలోని కెఱుకవడంగ౯. 190

వ. సంజ్ఞానిస్వనం బొనర్చు వాఁడై తత్తీరంబున నొక్క పారి
జాతము క్రీనీడనొప్పు చంద్రకాంతమణివేదికామధ్యంబున.

సీ. పసిఁడిపావలమీఁద నొసపరి మువ్వంక
బాగున దివ్యరూపంబు దనర
డాపలికర్ణకుండల మొకించుక వ్రాలి
యంసదేశంబున నత్తమిల్లఁ
దిరస్కృతంబులై తీఁగవెన్నెలమించు
తళుకుఁజూపులు కెలంకుల నటింప
లాలితోదంచితభ్రూలతాయుగళి నే
ర్పడినవళిత్రయీఫాలమలర
తే. రాధికాభుజనిహితదోర్దండుఁడై స
మంచితాంగుళి పల్లవన్యాసములను
రంధ్రముఖముల సప్తస్వరములుగూర్చి
మురళి వాయించె నాజగన్మోహనుండు. 192
చ. హరిమురళీనినాదమున నంబరవీథి విమానపఙ్క్తులం
దిరిగెడు దివ్యకాంతలుమదింబ్రసవాస్త్ర వికార మొందియం
బరముల కట్టుజాఱఁగచభారభరంబులు వీడిపుష్పముల్
దొరఁగఁగనిల్చిచూచిరివిలోలకటాక్షములం బ్రసక్తతన్.
చ. అమృతరసోపమానజలజాక్షమనోహర వేణుగానవా
దమునఁ బ్రమత్తబర్హిణకదంబము నాట్యముసల్పెఁ దన్మనో
రమవనవీథిఁ బింఛనికరంబు లుదంచితలీలఁ గ్రాలఁగా
సుమధుర[1]షడ్జమఃస్వరము చూపుమఁదన్నయనాభిరామమై.

---

1. షడ్జమస్వర. మూ.

చ. కలమురళీసముల్లసితగానకళన్ వికసించి కల్పకం
బులుహారిఁ బుష్పమంజరులఁబూజలుచేసె మృగీమృగావళుల్
సులలితధీరనేత్రముల సొంపులఁ దేల్చెఁ గరంగి నిర్ఝరం
బులగతిఁబాఱెఁదన్నికట భూమి మహీధరరత్నజాలముల్..

క. చిత్తములు వోదల గోపా
లోత్తము వేణుస్వరముల నుప్పొంగి రయ
ప్రోత్తలితకర్ణములతో
నత్తఱి సురధేనుబృంద మరుదెంచెఁదగన్. 196

ఉ. ఆనలినాయతాక్షుమధురాధరవేణురవామృతంబుతో
వీనులు నిండి వేడుకలు వెల్లిగొనన్ స్మరమోహపాశసం
తాననిబద్ధబుద్ధిఁ బ్రమదంబున ఘోషము వాసి వల్లవ
స్త్రీనికరంబువచ్చె వనసీమ కనేకసహస్ర సంఖ్యమై. 197

వ. ఇవ్విధంబున లావణ్యయౌవన మదవిలాసితలును సంపూర్ణ పూర్ణిమాచంద్రబింబవిడంబిముఖపంకజలును ఘనజఘనభారచారుసంచారిణులును నురుపయోధరభరాందోళాయమాన తనుమధ్యలతికలును మత్తమయూర బర్హిసుషమాకూలంకషచికురబంధలును విలోలాక్షులు నగు రాజకుమారికలును మదనగోపాలలీలావాగురికలం దగిలి యుల్లంబులు పల్లవాయుధవికారసమాకులంబులై నిగుడ గములుగములై బృందావనవీథులవనదేవతలకు మెఱుంగుఁ జూపులను నీరాజనంబులు సేయుచుఁజరణతులాకోటిమణినిక్వణమధుపూరంబుల

శ్రవణపుటకటాహంబులు పూరించుచు మోహినీదేవతలమా
ర్కిఁ గన్నులపండువై కుసుమకోదండుండు విడంబించిచ
క్రిపై నొక్క తెగఁ దొడిగియేసినవచ్చు నమోఘసమ్మోహన
బాణసహస్రంబు లనుబాగున నరుగుదెంచి గోపాలమన్మథు
నిఁ బరివేష్టించి రప్పుడు జగన్మోహనుం డందఱహృదయం
బులయందు ముందరియట్లయొక్క చందంబునఁ బ్రణయాకా
రక స్నేహంబులు తొంగలింపంజేసి వారును దానును న
ద్యేటిలోనికి డిగ్గి యొక్కపులినదేశంబున. 198

సీ. హారకేయూర మకుటమంజీరముఖ్య
భర్మమణిభూషణంబులు పైపసిండి
దుప్పటియు నూడ్చి ధమ్మిల్ల మొప్పముడిచి
పద్మలోచనుఁ డాయత్త పడియె నపుడు. 199

ఆ. రాధ తోడ గోపరమణులు జలకేళి
సమయభూషణముల నమరి వచ్చి
[1]యొడలికంటు వలిపమొల్లిపయ్యెదలలోఁ
జన్నుఁ గవలరుచులు చౌకళింప. 200

క. వేడుక నంజనగిరి గో
రాడి చతుర్దంతి నీరకై కరిణులతోఁ
గూడి సురతటిని జేరిన
జాడఁ జతుర్భుజుఁడు నదికిఁ జనె సకియలతోఁ. 201

1. వొంటి. మా.

గీ. పసిఁడి ముద్రల కొమ్ములు పద్మనాళ
యంత్రనాళంబులును గూర్చి యతిముదమున
సారగోరోచనాగంధసారఘుసృణ
హేమమయపాత్రికలతోడ నిండుముఖులు. 202

క. కొందఱు రాధికవల నొక
కొందఱు మాధవుని వంకఁ గూడిరి వారున్
జింది వసంతము లాడిరి
చందనగంధులు సుగంధి జలపూరములన్. 203

గీ. తమ్మి పుప్పొడి యొకతటికి తరళనేత్ర
జలజదళలోచనుని మీఁదఁ జల్లెనగుచు
నెంత గయ్యాళి చూడవే యిది యటంచుఁ
దోడి వ్రీడావతులు చూచి తొంగలింప. 204

క. శౌరి వ్రజస్త్రీకరకా
శ్మీరద్రవగంధసారమేళనరుచిరా
కారుఁ డయి మూఁడు మూర్తుల
సారము దాననుచుఁ దెలుపు సంగతినొప్పెన్. 205

మ. చివురుంజిమ్మనఁగ్రోవిముంచుకొనికాశ్మీరాంబుపూరంబుమా
ధవుపై రాధికడాసి చిమ్మ నలరెన్ దద్ధార కందర్పరా
ణ్ణావమత్తద్విరదేంద్రు శిక్షకొఱకై నాటించు రాకోలకున్
సవత్తై[1] యుత్రసచలత్క్వణావళుల రుచ్యుస్ఫూర్తి శోభిల్లఁగన్.

1. తైయుత్రసచలత్క్వణావిమనరుచ్య. మూ.

చ. చలమున రాధయున్ హరియుఁ జందనవారి వసంతమాడ న
వ్వల నొకబోటి కేళ్లుజికి వచ్చె హిమాంబువు చల్లిపోవ లీ
లలరఁగనిల్చె దాని వసరాంధ్రము పట్టున నీతిదూటి నె
చ్చెలులు హసింపఁగా నదివసించెవడింబఱ తెంచిలోపలన్.

ఉ. తక్కరిలాగునన్ విభుఁడు దాకొని కస్తురి మెత్తు నేర్పుతో
నొక్కటఁజన్నుఁ గ్రేవసఖ మొత్తినఁదక్కక యాలతాంగియున్
జిక్కఁగఁ దమ్ములంబుఁగొను చాతురిఁదన్మధురాధరంబునన్
గ్రక్కనఁబల్లుమోపెఁజెలి కత్తెబళీయని తన్నుమెచ్చఁగాన్.

గీ. చారుకుంకుమ ధూళీధూసరితగాత్ర
వల్లులై యుల్లసిల్లిరి గొల్లసతులు
కమలరజమునఁ దోఁగి సైకతతలమున
నెలమిఁ గ్రీడించు పసిఁడియంచల విధమున. 209

గీ. ఓలగందంపుఁ బసుపులనూని వెలుఁగు
గోపికల దేహదీప్తులు గొనలుసాగెఁ
జారు ధమ్మిల్ల పుష్పవాసనలఁ బొలయు
మిండ తుమ్మెద మొయిలుకు మెఱపులగుచు. 210

క. సింధురవరదుని పైఁ బు
ష్పంధయ కుంతలలు చల్లు ప్రాలేయపయో
గంధభరంబులఁ బవనము
గంధవహత్వంబు సార్థకంబుగఁ బడసెన్. 211

సీ. ఘనసారకర్దమంబునఁదోఁగు నవ్వేళ
నిల జరించెడు చంద్రకళ లనంగఁ
గాశ్మీర చూర్ణపంకమునఁ దోఁగినవేళఁ
జిత్రజుక్రోధాగ్నిశిఖలనంగఁ
గమనీయ మృగమదౌఘమునఁ దోఁగినవేళ
నీలాంగతనురుచిశ్రీలనంగ
సారగోరోచనావారిఁ దోఁగినవేళ
దీపితహేమపుత్రికలనంగ

తే. సకల సద్గంధ వస్తువాసనలఁ దోఁగి
నపుడు చిత్రాకృతులు నాఁగ నతిమనోహ
రాంగులై రాధికాదిగోపాంగనలు సు
రాంగనలచూడ్కి కింపు లొసంగి రపుడు. 212

ఉ. చక్కని రాధ బిత్తఱికుచంబుపయిం దన గోరుకొక్క లోఁ
జిక్కిన కుంకుమద్యుతులు చేఁజెలువారుచుఁబశ్చిమాద్రి బెం
పెక్కిన సాంధ్యరాగ లలితేందుకళాకృతి శౌరిచూడ్కికి
న్మక్కువఁగొల్పెఁగట్టె నురమారుతధూతపటాంచలంబునన్.

క. బింకములాడుచుఁ బాడుచు
జంకింపుచు నీరు మీఁదఁజల్లుచుఁ గడఁకన్
బంకజముఖు లెలయించిరి
పంకజనయనుని వసంతపాటవలీలన్. 214

చ. పలుమఱుఁ బొంచిపొంచి తనుఁ బాయక కుంకుమునీరు చల్లఁగా
నలికులవేణి నొక్కరతె నంటఁగఁ బట్టి విభుండు నీటిలోఁ
జెలుచన ముంతునంచు వెఱపించుచుఁ గౌఁగిటఁ జేర్చి దానిగు
బ్బలఁ బరిరంభకేళి[1] నొగిఁ బట్టుచుఁ జేవదలం దలంకెడున్.

గీ. రాధయును మాధవుఁడు మత్సరమునఁ గదిసి
యంగములయందు గుంకుమ లలఁదియలఁది
దర్పకస్థానమునఁ జేయిదాఁక నులికి
నవ్విరిద్దఱు నాలింగనం బొనర్చి. 216

సీ. పవమానవశమునఁ బసిఁడి చీరచెఱంగు
లెడలఁ గ్రొమ్మించుల యొడలు చూచి
బలిమిఁ గర్పూరాను లలఁదెడు నెయ్యంపుఁ
గైలాటములఁ జన్నుఁగవలు దొడికి
సంభ్రమోల్లంఘనసరణి ఝల్లునవిచ్చు
ధమ్మిల్లమునఁ బువ్వుదావిగ్రోలి
యెడనెడఁ దమ్ములమిచ్చుచో నిచ్చలు
తియ్యఁగెమ్మోవులఁ దేనెలాని

తే. యొకరికొక్కరి యంసంబు నోలిఁ జేరి
పలుకు జంకెన మాటలఁ గొలఁది వినుచు
శ్రీవిభుఁడు గోపకన్యలతో వసంత
కేళిఁ బంచేంద్రియోత్సవశ్రీలఁ దేలె. 217

1. నొగిఁబారుచుఁ జేవిదలందలంకుచున్. మూ.

క. పన్నీటఁ దోఁగి వలువలు
కన్నెల మై నంటి లేనికైవడిఁ దోఁపన్
నున్న దొడలు జఘనంబులుఁ
జన్నులు బంగారు తళుకుఁ జల్లెన్ దిశలన్. 218

సీ. ప్రోవులుగొన్న కర్పూర ధూళీపాళి
కుప్పలై రాలిన కుంకుమంబు
మేటులై యొదవిన మృగమదనాభులు
జిట్టలై తొట్టిన తట్టుపునుఁగు
కొండలై నిలిచిన గోరోచనాపంక
మేఱులై ప్రవహించు హిమజలమ్ము
గుంపులై పొదిగొన్న కుసుమగంధంబులు
రాసులై పడియున్న ప్రసవరజము
తే. గలిగి యమునాతరంగిణీపులినతలము
త్రిజగదభిరామమై యొప్పె దేవదేవుఁ
డచ్యుతుఁడు గోపకన్యాసహస్రసహితుఁ
డై వసంతోత్సవము సల్పు నవసరమున. 219

క. హరి[1]కరపుటమున వల్లవ
తరుణీకుచకుంభమధ్యతలములవలనన్
దొరఁగిన కుంకుమరేణువు
తరుణీ సమ్మోహనౌషధము ధరియించెన్. 220

1. హరి హర పల్లవ మూ.

వ. ఇవ్విధంబున లోచనోత్సవంబై మదనాధ్వరావభృథస్నాన సంరంభంబున విజృంభించి మాఱులేక, విరహినమాలోకభీకరంబులై ప్రజ్వరిల్లుచుఁ బరిభ్రమించు నించువిలుకాని యాగ్నేయాస్త్రపరంపర లను సొంపునఁ బెంపారుచుఁ బ్రత్యగ్రసమగ్రఘుసృణరస విసృమరశరీరలైన బింబాధరలును, విటమనఃపుటకుటిక్రోడంబు లను బంధురాంధకారమగ్నంబులు గావింపంబడిన సిరిపట్టి దట్టని మాయాతమోవికారధూమరేఖ లనుచొప్పున నొప్పుచు నస్తోకకస్తూరి పంకంబులమూరులై యాకర్షించు చంచరీకవేణులును బాంధసంతానధుర్యధైర్యాంతరిక్షంబులు పెంపుసొంపున ముంపుదుర్వారసమాకీర్ణసుధాసముద్రకల్లోల వల్లికలను పెల్లునసుల్లసిల్లుచు ఘనసారకర్పూర వారిధారాభిషేకనిషిక్తగాత్రలై, మైత్రిం జెందునిందుముఖులును, విస్రస్తకబరీభారపరిగళదవిరళకుసుమవిసరంబుల వలనను సమున్నత ఘనస్తనస్తబకవికీర్ణపుష్పపరాగంబులవలనను గర్ణావతంసకహ్లార మధురమధూళీసంభ్రమద్భ్రమరచారు ఝుంకారంబులవలనను బల్లవాయుధుని మోహవల్లికలపెల్లున నల్లిబిల్లిగొనుచు విరసంపుమాటలలోనికీలును గసరుఁ జూపులలోని బిత్తరంబులును నొయ్యారంపు నడకలలోని గరువంబులును మెలపులలోని మెలపులును జిఱునగవులలోని కలికితనంబును బలుకులలోని పలుకును దొడువులలోని నిలుకడలును

జిక్కుపాటులలోని చనవులును రారాపులలోని నిరాకరణంబులును దమకంపుడగ్గఱింతలలోని కౌఁగిలిమేలును రహస్యవర్ణంబులలోని చిక్కులును జరణకరపీడనాదులలోని సరసత్వంబును బరిచ్ఛటకరాకర్షంబులలోని యనుసరణంబులును బరస్పరసంజ్ఞాభంగులలోని సమ్మతంబును గలిగి వినయగౌరవస్నేహంబులు చెలువార సంభ్రమోల్లంఘనధావనంబుల మనంబు రంజిల్లఁ బయ్యెదలుజాఱియుఁ బోఁకముళ్లూడియు వసంతగంధతోయంబులఁ దడిసియు జిలుఁగుమువ్వలువలు సడలిన నిగనిగలు నిగుడు మృదూరుకాండజఘననాభిమూల పయోధరకక్షప్రదేశంబుల మెఱుఁగుఁదీఁగెలందఱకనుదోయిచుయ్యాల లూఁగుచు నేపుమాపుఁ బూవుంబ్రాయఁపు గొల్లగుబ్బెతల కందఱు కన్నిరూపంబులై విహరించి యనంతరంబ ప్రాణవల్లభాతిలకంబగు రాధికకుఁ గైదండయిచ్చి మెలుపున మరకతమణిసోపానమార్గంబుల డిగ్గి యగ్గోపాలమన్మథుండు నదీప్రవాహంబుఁ బ్రవేశించిన. 221

క. జలజాక్షుల తెలిగన్నుల
తళుకులుఁ దనురుచులుఁ బులినతలముల నిగుడన్
గలహంసకలితయమునో
ర్మ్ముల [1]సవిబమునీఁ దిమొుక తెరేము [2]నుకలు సలిపెన్. 222

---

1. సలిబయాలించెనొకతె. 2. ప్రోడవులు. మూ.

సీ. భాగ్యమున నేటిలోఁ జొరకమదిఁ గలంగి
తనువు గరుపాఱ నొకతె మాధవుని గాంచి
యెంత బంటని యడిగిన నింత బంటి
యనుచు నాజాడ చనుగుబ్బలంటి చెప్పె. 223

క. నవచంద్రకాంతసోపా
నవితానము మెట్టిప్రౌఢనలినాక్షులు నా
ట్యవిధిజ్ఞ లరిగి రొక్కట
జవమున యమునాతరంగసంఘము లందున్. 224

క. పొలఁతులు యమునానదిలో
పల నుఱుకుట యొప్పెఁ బుష్పబాణుఁడు హరితూ
పులఁ జిక్కనదీదేవతఁ
బెలుచన నాటించు నంపపింజను బోలెన్. 225

సీ. తమకేళి నవమరాళము లంచు నంచలు
రాకలు గని యనురాగ మొందెఁ
దమతోడి చక్రవాకము లంచుఁ గోకముల్
చన్నుగుబ్బలు గని సంతసించెఁ
దమజోక చంచరీకము లంచుఁ దుమ్మెదల్
భ్రమరకంబులు గని పరిణమించెఁ
దమలోని జలచరతతు లంచు మీనముల్
దృక్పరంపరఁ గని తిప్పుటఁ బొదలెఁ

తే. గాని బెదరవ యింపైన మానసముల
గొల్లగుబ్బెత లుల్లంబు లుల్లసిల్ల
నాత్మవల్లభుఁ గూడి యయ్యమునఁ జొచ్చి
కలికి తరఁగలఁ బడి యీఁదుక్రందు దగిలి. 226

క. ఆ లోలాక్షుల చలదృ
గ్జాలములకు స్రుక్కుఁ జక్రచయమిందురుచి
శ్రీలని యిందీవరదళ
మాలిక లని సుడియు మత్తమధుకరరాజుల్. 227

క. తరుణీకంకణ నినద
స్ఫురణలు గాదంబ చక్రములరవము మదో
ద్ధుర మధుకరోత్కరశ్రుతి
విరావములు యమున లోనపీనులు దనిపెన్. 228

సీ. కలువరేకులుగావు కలికి బేడిసలివి
కావు చంచలకటాక్షములు కాని
క్రొన్నురువులుగావు కుముదషండములివి
కావు క్రొమ్మించునగవులుగాని
వీచికల్ గావరవిందనాళములివి
కావు దోర్వల్లీయుగములుగాని
చక్రముల్ గావు కంజాతకోశములివి
కావు బిత్తరిచన్నుఁగవలుగాని

తే. యనఁగఁ గల్హారమీన కటాక్షఫేన
కుముదదరహాస వీచికాకమలనాళ
హస్త కోకాంబురుహముకుళ స్తనములు
పడఁతుకలు నీళులాడ వీడ్వడఁ దొడంగె. 229

క. వనజాక్షు లోలలాడఁగఁ
జనుగుబ్బలువచ్చి తాఁకి జర్జరితములై
చనువీచులు కొండలుదాఁ
కిన యట్టుల బిందుతతులు కెలఁకులఁ జిందెన్. 230

చ. మలయుచు వల్లవాంగనలు మధ్యమదఘ్ననదీజలంబులో
పలనిత రేతరాకలితబాహులఁ బాయగ నాచరింపఁ ద
ద్విలసమరోజకంఠముఖ విభ్రమమోలిఁ దనర్చె వీచికాం
తలలిత చక్రచంచు సముదంచిత నాళయుతాబ్జసంగతిన్.

చ. జలరుహకోరకంబులని సంతసమారనొకర్తు చూచుకం
బుల నెలదేఁటులున్న నొకముద్దియ యబ్బురమంది చూచి యా
నలినదళాక్షుతోడ నలనాఁటికిఁ జాలుఘటిల్లెఁ జూడు నీ
కలికి విరాళిసేఁత ననఁగా విని నవ్విరి ప్రౌఢకామినుల్.

వ. అప్పుడు. 233

గీ. పసిఁడి యనఁటులు నవహేమ పద్మనాళ
జాలములఁ బువ్వుఁదెప్పలు సంఘటించి
జలజ కర్పూరఖండ పుష్పప్రవాళ
ఫలము లొడఁగూర్చి యెక్కె నప్పతియుఁ దాను. 234

క. కాంతలు వెల్వడఁ దరఁగల
బంతులు తద్గురుకుచములపైఁ బడి చెదరెన్
బంతమున సమతకధికుల
నంతరమెఱుఁగక యెదుర్చు నల్పులువోలెన్. 235

ఉ. ముప్పిరిగొన్న వేడుకల మూఁకలుగట్టి మరాళచక్రముల్
తెప్పలఁగట్టినట్టి నవదీర్ఘ మృణాళులు వట్టి యెల్లెడన్
దెప్పలనుల్లసిల్లి సిరిదీకొని పువ్వులఁ బువ్వుఁ దేనెలన్
బుప్పొడిఁ బల్లవంబులను భూపతిముంచిరి మిండగోపికల్.

చ. జలరుహనేత్రలున్ హరియుఁ జల్లఁగఁ బెల్లుగఁ దూలు[1] సాంద్రనీ
రలసితమైన పంకజపరాగముఁ దద్రమణీయ సార భో
చ్ఛ్వలదళినీరజాలముఁ బొసంగ హితంబునఁ బొత్తుగూడి యు
చ్చలనలచంద్రికాంధతమసంబులువర్తిలుచున్నవోయనన్.

సీ. ప్రియయుడ్డకలువపూఁ బేరుల నెలదేఁటి
దండులఁ దాపింఛ తరువువోలె
దయిత గుప్పినపైఁడి తమ్మిపుప్పొడి నరు
ణారుణాంశువుల నీలాద్రివోలె
రామద్రోచిన మకరంద పూరంబుల
దానధారల మత్త దంతివోలెఁ
బ్రమద వైచిన నవకుముదజాలమున న
క్షత్రజాలమున నాకసమువోలెఁ

1 చంద్రనీ, రలభయంబు.

ఆ. గోమరు మిగులు మదన గోపాలకృష్ణుఁడా
రమణిఁ గౌఁగిలింప రాధమొప్పె
సజల జలధర ప్రసక్తమై మహనీయ
దీప్తి వెలుఁగు మెఱుఁగుఁ దీఁగవోలె. 238

సీ. వడినొండొరులఁ ద్రోవ సుడిగుండములఁబడ్డ
లీలమైఁ ద్రిప్పి పులినముచేర్పు
[1]నీఁదీఁదియలసి కా లూఁదిననడిలోఁతు
పట్టుననైనను మెట్టుఁజూపు
గుఱుతెఱుఁగక మడుఁగున లోఁతుపట్లకుఁ
జొరఁబోవఁ దరఁగలఁ దిరుగఁద్రోచు
వడిపెట్టునందెప్ప వెడలిపోవచ్చిన
వక్రభంగులఁదొంటి వలననిలుపు

తే. నందసూనుండు గోపికాబృందములును
సరసగతులను జలకేళి సలుపునపుడు
తత్కృపాశ్రీలు వడయఁ దద్భావలీల
కనుగుణంబుగ యమున నెయ్యంబుచూపె. 239

సీ. నాభితలమునఁ జన్గవఁజేతు లిడియెత్తి
యీఁతనేరనినాఁతి కీఁతగఱపుఁ
దగుపాటి నీఁదుసుందరి యీఁదియలయు వే
ళను దెప్పకుంజేర్ప లంచమడుగుఁ

1 నిందిందిరలలసి. మూ.

దనతోడఁగూడి పంతమున నెక్కటియాఁడు
గరువంపు సతిమెచ్చి కౌఁగిలించుఁ
గడుఁగోలయైన యంగన నురస్థలి నుంచి
వెన్నునఁ దగనీఁది వేడ్కసలుపుఁ

తే. దానెయొక్కఁడు నీఁది యద్దరిఁ జరించి
కమిచియచ్చటఁ జక్రవాకములఁ దెచ్చి
తమకుఁ దమకనివచ్చి హస్తములుసాఁచి
నందఱకుఁ నన్ని పంచిచ్చు నచ్యుతుండు. 240

క. తమపోషిత రాజమరా
ళముల నదీహంసికలఁ గలపి యవి మదనో
ద్యమమతిఁ గవగూడఁగ నా
ప్రమదలు నవ్వుదురు గోపపతి వీక్షింపన్. 241

క. ఇందుద్రవ కుంకుమరస
చందన మృగనాభిపంకసంకలనలఁ గా
ళిందీ సలిలోర్మి ఘటా
బృందంబులు వేడ్కఁ దేల్చె బృందారకులన్. 242

క. కమలాక్షుని దేహస్ప
ర్శమునుం గోపాంగనాంగ చందనశశికుం
కుమసౌరభ్యముఁ గలిగెను
యమున సుకృతభాగ్యమహిమ లలపియె పొగడన్. 243

క. వనమాణిక్యము బృందా
వనము; నదీజనని యమున; వనరుహనయనా
జనతిలకము రాధిక; య
వ్వనజాక్షుఁడు దేవదేవ వల్లభుఁ డౌరా! 243

వ. ఇవ్విధంబున బహువిధప్రియ విహారణంబుల రాధయుఁ దాను మాధవుండును వల్లవవధూజన సహస్రంబుల తోడఁ గూడి జలక్రీడలవధరించి తీరభూమికి విజయంచేసెనప్పుడు. 244

క. తడి పసుపుటొల్లె లంటినఁ
దొడలు నితంబములుఁ జన్ను దోయియుఁ గడు నే
ర్పడ నోసరిలుచు నగుచుం
బడఁతులు నది వెడలి రాత్మ పతి దముఁజూడన్. 245

క. ఆతడివన్నెలసికలును
వాతెఱ తెలుపులును బసుపు వన్నెయొడళ్లున్
బ్రీతి యొనర్చె మురారికి
నాతరుణులు తీరభూమి కరుదేరంగన్. 246

క. ముదుకై సేసినయవిగా
వని వేఁడినఁ గల్పతరువు లాయాభీరాం
గనలకొసఁగెఁ బుష్పాంబర
ఘనకనకవిభూషణములు కల్పితములుగన్. 2 7

గీ. కోమల శ్యామలాంగకి ధామమడర
రామయొక్కతె పీతాంబరంబుఁ గట్టి
యల్లనాఁ డమరవరుల కమృతమొసఁగి
నట్టిహరిమోహనస్త్రీత్వ మభినయించె. 248

గీ. చంద్రముఖి యొర్తు సంపూర్ణచంద్రచంద్రి
కానిభంబైన వెలిపట్టుఁ గట్టి నిలిచె
దీప్తిపుంజంబు దిక్కులఁ దేజరిల్ల
దర్పకునికీర్తి శుచిమూర్తిఁ దాల్చినట్లు. 249

గీ. మేలుముత్యాల నిద్దంపుఁజేలఁ గట్టి
చూడనొప్పారె నెలదీఁగెఁబోఁడియొకతె
విమల కలికావళీకీర్ణవిశదరేఖ
నుల్లసిల్లెడు మల్లికావల్లిఁబోలె. 250

క. నారీమణి యొక్కతె సం
ధ్యారాగము పట్టుఁ గట్టి తనరె మనోభూ
వీరశ్రీనిలిచిన దిదె
శౌరివరించుటకు ననెడు చందము దోఁపన్. 251

వ. మఱియుండక్కినవారు పెక్కువన్నెల మనోహరాంశుకంబులు ధరించి పుండరీకదళవిలాసంబును నపహసించు వెడంద నిడువాలుఁ గన్నుల నల్లగలువఱేకుల మురిపెంబు చూపినం గాని ముఖచంద్రచంద్రికలకు సౌహార్దంబు లేదనియుం బోలె వాలికగాటుక రేఖలు దీర్చి, 252

క. సరసపుఁ గొన గోళుల వే
కురులు వడిం దీర్చి సురభికుసుమంబులు ని
బ్బరముగ నిడి ముడిచిరి మధు
కరవేణులు వింతవింతగతులన్ గొప్పల్. 253

గీ. రామయొక్క తె కాశ్మీర రజమలంది
పసుపుఁజాయల నునుమేనఁ బొసఁగెఁ జూడ
బాగుగా జాజు చేసినఁ బ్రజ్వరిల్లు
కనకనిర్మితపాంచాలికయును బోలె. 254

గీ. కప్పురపు గందవొడి యొక్క కాంత నుదుటఁ
బొందుగా వ్రేల నొసపరి బొట్టువెట్టె
కంఠకక్షకుచాగ్రభాగములఁ జల్లెఁ
గమ్మగాడ్పులు ప్రియుమీఁదఁ గ్రమ్ముకొనఁగ. 255

గీ. కప్పురపుధూళి పన్నీటఁ గరఁగి యొక్క
ముదిత నెలవంక తిరునామ నుదుటఁ దీర్చె
నందసుతునకు లోచనానంద మొసఁగె
ననమబాణుని యర్ధచంద్రాస్త్ర మట్లు. 256

గీ. సలిలకేళీవినిర్మలచారుమూర్తు
లై విభూషణపుష్పగంధాదు లంది
పొలఁతుకలు చూడ నొప్పిరి పుష్పశరుఁడు
పూజచేసినదివ్యాస్త్రములును బోలె. 257

వ. ఇట్లు మనోజ్ఞ మండన మండలాభిరామ వేషంబుల రాధాది ఘోషయోషాలలామంబులు కర్పూరవీటికామధురరసరంజితంబులై కోమలారుణబీజసుందరంబులగు పరిపక్వదాడిమ ఫలభిన్నదళప్రదేశంబులుం బోలెఁ బాటలప్రభాపటలకాంత దంతంబులం గలిగి పరిమిళితంబు లగుచు వాతెఱలు సొంపారఁ బ్రాణవల్లభు డగ్గఱి యయ్యైవిధంబుల సేవలు గైకొని రటమున్న యవ్విభుండును, 258

గీ. పసిఁడికఃప్పటి రింగులుగ వాఱఁ గట్టి
మృగమదంబునఁ దిరునామముదగ నొనర్చి
దివ్యగంధమలఁది యభినవ్యపుష్ప
మాలికలు దాల్చె మదన గోపాలుఁ డపుడు. 259

గీ. నీలవర్ణుని తనురుచిశ్రీలలోన
లలితనాసాగ్రముక్తాఫలంబు వెలిఁగెఁ
జారు శృంగార రసమున సంభవించు
హాస్యరసమును బోలె నం దంద మొుది. 260

క. శ్యామల కోమల పల్లవ
ధామశ్రీతులసిమాల్యధరుఁడై రాధా
కాముఁడు దనరెఁ బయోధా
రాముండల నీలజలధరంబును బోలెన్. 261

గీ. గోపకాంతల నవనీలకుంతలములు
దువ్వి కూర్చిన యట్టి తద్రుచులువోలె
నలరిఁ జెంగల్వరేకుల నలరు శౌరి
మే[1]ను సుమగర్భమున నిడ్డమృగమదంబు. 262

వ. ఇట్లు సముచితాలంకార భాసితుండై, 263

సీ. యమునాతటంబున నమరభూజము నీడ
మహనీయ కర్పూర మండపమునఁ
బుష్పసింహాసనంబున రాధవామాంక
పాళిక లీలాంకపాళిఁ దనర
ధవళముక్తాతపత్రద్యుతుల్ నిగుడఁ జా
మరములనునుగాలిఁ గురులుదూల
నాభీరకన్యాసహస్రదృక్చంద్రిక
లర్చనాపుష్పోపహారములుగ

తే. హారకేయూర మకుటమంజీర మకర
కుండలశ్రీలు దిక్కుల మెండుకొనఁ గఁ
గొలువు గూర్చుండె గోగోపకులము గొలువ
సమధికస్ఫూర్తి గోపాలచక్రవర్తి. 264

1. నపమ. మా.

సీ. ఆకిరీటప్రభ | లాపింఛరింఛోళి
యాశ్రవణావతం | సాబ్జయుగళి
యాకుంతలశ్రేణి | యాతిరునామము సాం
పావర్ణితభ్రూల | తావిలాస
మాసుందరఘ్రాణ | మాకృపావీక్షణం
[1]బాదరహాస మా | యధరబింబ
మాకోమలశ్మశ్రు | లాకపోలద్వయ
మాకంఠ మాబాహు | లానఖాళి

తే. యాయురస్థలకౌస్తుభ | మాకటీర
భర్మశృంఖల మాపచ్చ | పట్టుదుప్ప
టాశుభాంఘ్రుల రత్నంబు | లందెదోయి
మన్మనశ్శ్రీకి నభిరామ | మండనంబు. 265

సీ. బహురూపధర మనో | భవధనుర్లతికావి
నిర్ముక్తనారాచ | నికరమట్లు
పవమానవశపరి | ప్లవబాలమల్లికా
గళదచ్ఛసూనని | కాయమట్లు
కలశపాథోధి రం | గద్వీచికోద్వాంత
లలితముక్తాఫల | కులములట్లు
కనకారవింద రే | ఖాసముదంచన్మ
దస్ఫారభృంగ బృం | దములయట్లు

1. దరహాసయధరదనము. మూ.

ఆ. కారుమెఱుఁగు లట్లు కలువఱేకుల యట్లు
లుల్లసిల్లి వలపు వెల్లివిరిసి
కడఁగి ముంచె రాధికామాధవులగోప
బాలికాకటాక్షజాలకములు. 266

గీ. ఊరులతికలఁ గదిసి కూర్చుండిరాధ
మేలమునఁ జన్నుమొనఁ బ్రియుమేనువొడిచి
తరళ కందర్ప గర్భనేత్రములఁ జూపెఁ
బ్రథమరతికేళి సంకేతభవనసీమ. 267

సీ. బ్రహ్మాదిసురముని ప్రకరంబులకుఁ బర
బ్రహ్మస్వరూపమున్ భావశుద్ధ
యారూఢయోగక్రియా శుద్ధబుద్ధుల
కానందరసపూర మనెడుతెలివి
సహచరగోపాలజనులకు నిజసుహృ
ద్వరుఁడను వత్సలత్వంబుకలిమి
రాధికాప్రముఖ నీరజలోచనలకును
బ్రాణవల్లభుఁ డను ప్రణయభంగి

తే. గలుఁగఁ జేయుచుఁ గారుణ్యకలితలీల
దృష్టి భక్తుల కమృతంపువృష్టిగురియ

నలరు శృంగారి నటిమోహనమురారిఁ
దగిలి వర్తించు ధన్యుల దలఁపు దలఁపు. 268

శా. ఆరాధాముఖగోపకామినులతో నబ్జాయతాక్షుండు బృం
దారణ్యంబున నవ్విధంబున సముద్యల్లీలలన్ మన్మథో
దారప్రక్రియఁ గ్రీడసల్పుట మదిం దర్కించుటల్ బ్రహ్మవి
ద్యారంభం బొనరించుటల్ సకలవిద్యా కోవిదశ్రేణికిన్.

వ. ఇవ్విధంబున సంతతంబును ననంతతేజోవిలాసంబున రాధావి
లాసినియుం దానును మాధవుండు మదనసహస్రశృంగార
రేఖ యంగీకరించి సకలలోకహృదయనయనాహ్లాదకరచ
రణకరలాఘవంబు లగు ద్వాత్రింశన్మదనగోపాల లీలా
రూపంబులఁ గ్రీడింపుచుఁ ద్రిభువనపాలనపరాయణుండై
నిజభక్తజనమనోరథపరంపరలఁ గరుణింపుచు నిజనిశ్చల
ధ్యానయోగారూఢులయందు దర్పణమండలంబులఁ బ్రతి
ఫలించు నమృతకరుండునుంబోలె శుభకరమూర్తిం బ్రవ
ర్తింపుచు నాత్మారామాభిమతక్రీడల విహరించె.

సీ. వేదాంత చింతాతపోదాననియతులఁ
బడయరాని పదంబుఁ బడయఁజేయు
గంగాదిపుణ్యతరంగిణీ తీర్థాళిఁ
బోనిపాపంబులఁ బోవఁద్రోచు

సీశ్వరబ్రహ్మ సురేంద్రాదిదేవత
లీలేనిసంపద లెల్లనిచ్చు
ననుపమదివ్యమహామంత్రజపములఁ
బొందనివిద్యలు పొందఁజేయు

తే. నిరవలోకనతత్పరనిష్ఠులకును
జూపరానట్టి నిజమూర్తి చూపునెపుడు
రాధికామాధవ ప్రబంధాధినాథ
కృష్ణలీలావిహార సంకీర్తనంబు. 271

క. అని శుకమునిమౌళి వచిం
చిన శ్రీకృష్ణునకుఁజెప్పెఁ జింతలపూడె
ల్లన రాధామాధవమి
ట్లనుపమమధురముగ నాశశాంకార్కముగన్. 272

శా. దీవ్యచ్ఛంఖసుదర్శనాంబుజగదాదీప్తప్రభామండలీ
భవ్యోద్దండభుజాచతుష్టయ రమాపద్మాయతాక్షీమనో
జ్ఞవ్యాపారవిరాజమానఘనవక్షః పీత వేణుస్వన
న్నవ్యశ్రావ్యనినాదమాధురికథానందజ్జగన్మానసా. 273

క. లాలితరాధాఘనకుచ
పాళీకస్తూరిపంకపంకిలవిలస
త్కాళిందీతటినీక
ల్లోలాంబువిహారసౌఖ్యలోలమనస్కా. 274

మాలిని. కనకపటకటీరా । కంధర శ్రీశరీరా !
మునిహృదయవిహారా ! మోహనిర్మగ్నదూరా !
సనయగుణవిచారా ! సర్వవేదాంతసారా!
మనసిజజయధారా ! మానినీచిత్తచోరా ! 275

గద్య. ఇది శ్రీమన్మదనగోపాలచరణకమలసేవాధురీణ సత్కళా
పారీణ కృష్ణభట్టారకపౌత్ర చింతలపూడి కామయప్రభు
సుపుత్ర సుకవివర్య రాధామాధవయెల్లనార్య
ప్రణీతంబైన రాధామాధవం బను
శృంగారప్రబంధంబు నందుఁ
బంచమాశ్వాసము.

సంపూర్ణము.

ఉ. సంతతభావశుద్ధియుతసంస్థితియున్ [1]సదయక్రియాపరి
శ్రాంతియు సర్వలక్షణవిచారణయున్ ఫలియించె రాధికా
కాంతుఁడు ప్రాణవల్లభుఁడు గావునఁ బావనమూర్తియైనయా
చింతలపూడి యెల్లకవిశేఖరు కోమలకావ్యకన్యకున్.

---

1. సనయ (మూ).

## తప్పొప్పులపట్టిక.

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 3 | 18 | వచస్ఫూర్తి | వచస్స్ఫూర్తి |
| 5 | 5 | చాటను | చోటను |
| 6 | 7 | తోడ | తోడఁ |
| 18 | 12 | వోంగినక్రొ | వోంగినఁగ్రొ |
| 21 | 20 | గృష్ణవర్మ | గృష్ణవర్త్మ |
| 25 | 8 | పాప | పాఁప |
| 30 | 6 | లోదవె | లోదవెఁ |
| ,, | 7 | పుష్ప | బుష్ప |
| ,, | 11 | సమ్ముఖుడ | సమ్ముఖుఁడ |
| 33 | 12 | జవ్వనంబు | జేవ్వనంబు |
| 34 | 6 | మందలము | మండలము |
| 40 | 2 | గొలసులఁ | గొలుసులఁ |
| ,, | 10 | నెఱకులు | నెఱఁకులు |
| 43 | 17 | అనినపలికిన | అనిపలికి |
| 46 | 5 | బోలగ | బోలఁగఁ |
| 47 | 5 | కలువలు | కలువలుఁ |
| 54 | 20 | సేయఁడయ్యె | సేయఁడయ్యెఁ |
| 55 | 1 | త్రిజగ | ద్రిజగ |
| ,, | 19 | కృష్ణుఁడు | గృష్ణుఁడు |

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 58 | 17 | వరింతు | వరింతుఁ |
| 61 | 17 | ముణిగింపఁ | ముణిఁగింపఁ |
| 73 | 14 | చత్కుల్ | జత్కుల్ |
| 81 | 3 | లెరి | లైరి |
| ,, | 6 | దేవీంద్రుల | దేవేంద్రుల |
| 87 | 17 | శ్రీలలో | శ్రీలలోఁ |
| 88 | 2 | బొప్పగ | బొప్పఁగ |
| 92 | 2 | బూదావి | బూఁదావి |
| 93 | 17 | పొగరుగుత్తు | పొగరుఁగుత్తు |
| 94 | 15 | భారంబునజ | భారంబునఁజ |
| 97 | 19 | లనుచు | లనుచుఁ |
| ,, | 20 | కొఱుక | గొఱుక |
| 99 | 18 | బెసిర | బెరసి |
| 109 | 6 | పూ | పూఁ |
| 119 | 5 | కూఁతుఁరని | కూఁతురని |
| 124 | 3 | విన్నాఁడ | విన్నాఁడఁ |
| 126 | 7 | నిండు | నిండుఁ |
| 129 | 17 | హారి | హార |
| 132 | 6 | నభవు | నభవుఁ |
| 138 | 10 | పట్టణంబు | బట్టణంబు |

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 139 | 5 | నొకడిదుఁ | నొకఁడిదుఁ |
| ,, | 6 | గొటికిపడఁగ | గొటికిఁబడఁగ |
| 140 | 17 | యనఁగ | యనఁగఁ |
| 143 | 15 | నునుగెంపు | నునుఁగెంపు |
| 145 | 4 | జల్ల | జేల్లఁ |
| ,, | 12 | వ్రేగువడి | వ్రేఁగువడి |
| 146 | 11 | మొఱయు | మొరయు |
| 153 | 7 | బువ్వపాన్పుగ | బువ్వఁబాన్పుగ |
| 155 | 17 | తెఱఁగుతత్పరి | తెఱఁగుఁదత్పరి |
| 157 | 12 | యొత్తుచు | నొత్తుచు |
| 161 | F. N. | వరలన్ | వఱలన్ |
| 162 | 5 | యనుచుఁ | అనుచుఁ |
| 165 | గద్య | సంహతృతీ | సంహఁదృతీ |
| 178 | 5 | వంధి | వంది |
| 182 | 21 | మగువుల | మగువల |
| 186 | 16 | బవిత్రంబు | పవిత్రంబు |
| 187 | 12 | 61 | 71 |
| 192 | 11 | మగడూ | మ్రగఁడూ |
| 195 | 1 | నయ్యది | నయ్యవి |
| 196 | 10 | సంధులజిక్కి | సంధులఁజిక్కి |

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| ,, | 19 | వోయుజమీ | వోయుఁజమీ |
| 218 | 14 | త్రాళంబు | తాళంబు |
| 222 | 13 | పూర్లేందు | పూర్ణేందు |
| ,, | 14 | పక్షచ్చవి | పక్షచ్ఛవి |
| 224 | 3 | సూరసేన | శూరసేన |
| ,, | 4 | చోట | చోళ |
| 258 | 13 | బైపె | బైపై |
| 261 | 21 | అనుచు | అనుచుఁ |
| 268 | 14 | దానికిఁ | దానికి |
| 278 | 10 | దూతకొమ్మ | దూఁతకొమ్మ |
| ,, | 15 | వీరరసావేశంబున | వీరరసావేశంబునఁ |
| 280 | 7 | దఱుచుగ | దఱుచుగఁ |
| 281 | 18 | భంగి | భంగ |
| 287 | 9 | యొడ్డగడవై | యొడ్డగెడవై |
| 294 | 5 | జోఁదల | జోదల |
| 301 | 3 | గాలిదూలి | గాలిఁదూలి |
| 302 | 14 | లెసగ | లెసఁగ |
| 305 | 11 | బువ్వదేనె | బువ్వఁదేనె |
| 306 | 13 | పుష్పరాగ | పుష్యరాగ |
| 310 | 8 | నలఁదెకోమలాంగి | నలఁదేఁగోమలాంగి |

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
| --- | --- | --- | --- |
| 326 | 2 | నిల | నిలఁ |
| 327 | 2 | నొక్కరతె | నొక్కరితె |
| ,, | 6 | యందు | యందుఁ |
| ,, | 7 | స్త్రా. | స్థా |
| ,, | 14 | బువ్వదావి | బువ్వఁదావి |

A0UA105B101

మనము ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | AOUA105B101 |
| పుస్తకం పేరు | రాధామాధవము |
| తారీఖు | 31 December 2025 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 407 |
| పెద్ద సైజు పేజీలు | no |
| ఖాళీ పేజీలు | 166 |
| లేని పేజీలు | no |
| తయారు చేసినది | kethura |
| పేజీలు విడదీసినది | kethura |
| స్కాన్ చేసినది | Teja |
| పరీక్ష చేసినది | anusha |
| పేజీలు సరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| పరిస్థితి | good |